# పునాదులు

# క్రైస్తవ విశ్వాస క్షేమాభివృద్ధి

# FOUNDATIONS
(Telugu)

Authours:

First Edition:

Printed & Published by:

# పునాదులు

## క్రైస్తవ విశ్వాస క్షేమాభివృద్ధి


పాస్టర్ డ్రూ ఫ్రీమన్, MBL

*(Pastor Drue Freeman, MBL)*

సంపాదకులు

**డానియెల్ ఆర్. హాకిన్స్**

*(Daniel R. Hawkins)*

**జోసెఫ్ ఎమ్. బ్రౌన్,** MBL

*(Joseph M. Brown, MBL)*



విలేజి మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్

వారి ప్రచురణ

# విషయసూచిక


కృతజ్ఞతలు ..... 9

ముందుమాట ..... 11

**అధ్యాయం 1- ఆరంభం ..... 13**

విభాగం 1 : వ్యక్తిగత సన్నద్ధత ..... 15

విభాగం 2 : బైబిలు ..... 17

విభాగం 3 : చారిత్రిక సమీక్షణం ..... 19

విభాగం 4 : కాలక్రమ సమీక్షణం ..... 23

విభాగం 5 : బైబిలు పఠనకు సిద్ధబాటు ..... 27

**అధ్యాయం 2- పాత నిబంధన సమీక్ష ..... 31**

విభాగం 1 : పరిచయం ..... 33

- ఆదికాండము ..... 35
- నిర్గమకాండము ..... 36
- లేవీయకాండము ..... 38
- సంఖ్యాకాండము ..... 39
- ద్వితీయోపదేశకాండము ..... 41

విభాగం 2 : చారిత్రాత్మక గ్రంథాలు ..... 43

- యెహోషువ ..... 44
- న్యాయాధిపతులు ..... 45
- రూతు ..... 47
- 1 సమూయేలు ..... 49
- 2 సమూయేలు ..... 51
- 1 రాజులు ..... 52
- 2 రాజులు ..... 54
- 1 దినవృత్తాంతములు ..... 57
- 2 దినవృత్తాంతములు ..... 59
- ఎజ్రా ..... 61
- నెహెమ్యా ..... 63
- ఎస్తేరు ..... 64

విభాగం 3 : కావ్య గ్రంథాలు ..... 67

- యోబు ..... 69
- కీర్తనలు ..... 72
- సామెతలు ..... 80
- ప్రసంగి ..... 82
- పరమగీతము ..... 84

విభాగం 4 : పెద్ద ప్రవక్తలు ..... 87

- పరిచయం ..... 87
- యెషయా ..... 89

యిర్మీయా ....................................................................................92

విలాపవాక్యములు ....................................................................................94

యెహెజ్కేలు ....................................................................................95

దానియేలు ....................................................................................97

విభాగం 5 : చిన్న ప్రవక్తలు ....................................................................................99

పరిచయం ....................................................................................99

హోషేయ ....................................................................................101

యోవేలు ....................................................................................103

ఆమోసు ....................................................................................104

ఓబద్యా ....................................................................................106

యోనా ....................................................................................107

మీకా ....................................................................................108

నహూము ....................................................................................111

హబక్కూకు ....................................................................................112

జెఫన్యా ....................................................................................113

హగ్గయి ....................................................................................115

జెకర్యా ....................................................................................117

మలాకీ ....................................................................................119

**అధ్యాయం 3- కొత్త నిబంధన సమీక్ష ....................................................................................123**

పరిచయం ....................................................................................125

విభాగం 1 : చారిత్రాత్మక గ్రంథాలు: పరిచయం ....................................................................................131

మత్తయి ....................................................................................133

మార్కు ....................................................................................135

లూకా ....................................................................................138

యోహాను ....................................................................................140

అపొస్తలుల కార్యములు ....................................................................................143

విభాగం 2 : పౌలు పత్రికలు : పరిచయం ....................................................................................147

రోమీయులకు వ్రాసిన పత్రిక ....................................................................................151

1 కొరింథీయులకు ....................................................................................153

2 కొరింథీయులకు ....................................................................................156

గలతీయలకు ....................................................................................157

ఎఫెసీయులకు ....................................................................................159

ఫిలిప్పీయులకు ....................................................................................161

కొలస్సీయులకు ....................................................................................162

1 థెస్సలొనీకయులకు ....................................................................................164

2 థెస్సలొనీకయులకు ....................................................................................165

1 తిమోతికి ....................................................................................167

2 తిమోతికి ....................................................................................168

తీతుకు ....................................................................................170

ఫిలేమోనుకు ....................................................................................171

విభాగం 3 : సార్వత్రిక పత్రికలు : పరిచయం ....173
హెబ్రీయులకు వ్రాసిన పత్రిక ....174
యాకోబు పత్రిక ....176
1 పేతురు ....179
2 పేతురు ....181
1 యోహాను ....182
2 యోహాను ....184
3 యోహాను ....185
యూదా ....186

విభాగం 4 : ప్రవచనాత్మక గ్రంథము : ప్రకటన ....189

**అధ్యాయం 4– లేఖనాల వివరణను గూర్చిన స్థూలమైన అంశాలు ....195**
ఉపోద్ఘాతము ....197

విభాగం 1 : నియమం 1 – లేఖనాలన్నిటినీ పరిశోధించడం ....199
సూత్రం 1. దేవుని తత్త్వాన్ని పఠించండి ....199
సూత్రం 2. క్రీస్తు వెల్లడి అయిన విధానాన్ని అన్వేషించండి ....200

విభాగం 2 : నియమం 2 – స్పష్టమైన వాక్యభాగాన్ని మార్గదర్శకంగా ఉంచుకోవడం ....203
సూత్రం 3. వెల్లడింపు క్రమేణా కలిగిందని గ్రహించండి ....203
సూత్రం 4. అక్షరార్థంగా వివరణ ఇచ్చుకోండి ....203
సూత్రం 5. ప్రత్యేక విషయాలను పరిగణించండి ....204
సూత్రం 6. మూల భాగాలను పఠించండి ....204
సూత్రం 7. మానవ స్వతంత్ర సంకల్పాన్ని గుర్తించండి ....205
సూత్రం 8. నిబంధనలను గుర్తుంచుకోండి ....206

విభాగం 3 : నియమం 3 – లేఖనాన్ని లేఖనంతో పోల్చడం ....209
సూత్రం 9. తేడాల కోసం చూడండి ....209
సూత్రం 10. సందర్భాన్ని పరిగణనలోనికి తీసుకోండి ....210
సూత్రం 11. తులనాత్మకంగా వివరణ ఇవ్వండి ....211
సూత్రం 12. సుమభావం కోసం వెదకండి ....212
సూత్రం 13. దైవ వ్యవహార పద్ధతులను పరిగణించండి ....213
సూత్రం 14. ప్రవచనాల విషయం జాగ్రత్త ....214

విభాగం 4 : నియమం 4 – దేవుని వాక్కును సవ్యంగా అన్వయించడం ....217
సూత్రం 15. సరియైన అన్వయానికి ఆధారం సరియైన వివరణే ....217
సూత్రం 16. సరియైన వివరణకు ఐదు మెట్లు ....217
సూత్రం 17. సరియైన వివరణకు ఆరు అడ్డంకులు ....218
సూత్రం 18. అన్వయంలో వైఫల్యానికి దారితీసే ఎనిమిది మార్గాలు ....220

**అధ్యాయం 5– దైవ వ్యక్తిత్వ సిద్ధాంతాలు ....225**
విభాగం 1 : త్రిత్వం ....227
విభాగం 2 : దైవ నామాలు ....231

విభాగం 3 : తండ్రియైన దేవుడు ....................................................................................235
విభాగం 4 : కుమారుడైన దేవుడు ....................................................................................241
విభాగం 5 : పరిశుద్ధాత్మ దేవుడు ....................................................................................253

**అధ్యాయం 6- దైవ సృష్టి సిద్ధాంతాలు ....................................................................................265**
విభాగం 1 : సృష్టి ....................................................................................267
విభాగం 2 : దూతలు ....................................................................................269
విభాగం 3 : మానవుడు ....................................................................................275
విభాగం 4 : దూతల సంగ్రామం ....................................................................................287

**అధ్యాయం 7- దైవ వ్యక్తిత్వ సిద్ధాంతాలు ....................................................................................291**
విభాగం 1 : ప్రత్యక్షత, బైబిలు ....................................................................................293
విభాగం 2 : సమస్య పాపము ....................................................................................295
విభాగం 3 : పరిష్కారం, రక్షణ ....................................................................................297
విభాగం 4 : భద్రత, దైవ వాగ్దానం ....................................................................................301
విభాగం 5 : భవిషత్ ప్రవచనములు ....................................................................................303

**అధ్యాయం 8- దైవ వ్యక్తిత్వ సిద్ధాంతాలు ....................................................................................309**
విభాగం 1 : వ్యక్తిగత క్రైస్తవ జీవితం ....................................................................................311
విభాగం 2 : సామూహిక క్రైస్తవ జీవితం ....................................................................................321

**అధ్యాయం 9- దైవ వ్యక్తిత్వ సిద్ధాంతాలు ....................................................................................327**
ఉపోద్ఘాతము ....................................................................................329
విభాగం 1 : పుస్తక విభాగం ....................................................................................331
విభాగం 2 : పుస్తక సంక్షేపాన్ని తయారుచేయడం ....................................................................................333
విభాగం 3 : అధ్యయన పరిధిని సంకుచితం చేయడం ....................................................................................335
విభాగం 4 : సంబంధాల కొరకు అన్వేషణ ....................................................................................337
విభాగం 5 : సుదూర సంబంధాన్ని విశ్లేషించడం ....................................................................................341
విభాగం 6 : నీ అధ్యయనాన్ని విస్తరించడం ....................................................................................345
విభాగం 7 : అంశాలను తయారుచేయడం ....................................................................................349

సంపాదకుల సూచన ....................................................................................351

Bibliography ....................................................................................353

# కృతజ్ఞతలు

'పునాదులు' గ్రంథం విలేజి మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తయారయింది. ఆరంభం నుంచీ వి.యమ్.ఐ. ముఖ్యోద్దేశం ప్రపంచంలోని మారుమూల ప్రాంతాలకు, గ్రామాలకు యేసుక్రీస్తు సువార్తను అందజేయడమే. ఇలా సువార్త ప్రకటన అవకాశాలు తరచుగా కొద్ది కాల పరిమితి వరకే అందుబాటులో ఉంటాయి. ఈ ప్రాంతాలలో వరం గల మనుషులను గుర్తించి ఎక్కడైనా విదేశీ బోధకుల పాత్ర ముగిసిన వెంటనే ఆయా ప్రాంతాలలో నివసించే వరం గల వ్యక్తులను గుర్తించి వాక్యానుసారమైన బైబిలు బోధను జరిగించడానికి వారిని సమర్థులుగా చేయడమనేది మా సంస్థ లక్ష్యం. ఆ విధంగా మన ప్రభువు, రక్షకుడు మనకు ఇచ్చిన గొప్ప ఆజ్ఞను నిర్వర్తించడంలో శిష్యులను తయారుచేసే ప్రక్రియ నెరవేరుతుంది.

ఇందులోని 2,3 అధ్యాయాలను జె. హేంప్టన్ కీత్‌లీ గారి "ది కన్‌సైజ్ ఓల్డు అండ్ న్యూ టెస్టమెంట్ సర్వే" నుండి పరిగ్రహించాము. కీత్ లీ గారి పుస్తకం పూర్తి పాఠం మీ వాడకం కోసం ఇంటర్నెట్‌లో www.bible.org. వద్ద లభిస్తుంది. బిబ్లికల్ స్టడీస్ ఫౌండేషన్ అనే లాభాపేక్ష లేని సంస్థ సౌజన్యంతో ఇది లభ్యమవుతున్నది.

ఈ బైబిల్ సర్వే పుస్తకాన్ని వాడుకోనిచ్చినందుకు విలేజి మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ కీత్ లీ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నది. ఇది బైబిల్ స్టడీకి చాలా విలువైన సహాయకారి. ఇంతకు ముందు విడుదల అయిన పునాదులు ప్రచురణకు అనుగుణంగా (ముఖ్యంగా బైబిలు చరిత్ర తేదీల విషయం) కీత్ లీ గారి బైబిలు సర్వేలోని విషయాలను కొంత మార్పులు, చేర్పులు చేయడం జరిగింది.

బైబిలు శిక్షణ ఎంతగానో అవసరముండి, అందుబాటులో లేని ప్రాంతాలలో బైబిలు శిక్షణ గ్రంథాన్ని అందుబాటులోకి తేవాలని వి.యమ్.ఐ. వారి ఆశయం. ఈ పరిచర్య ద్వారా వి.యమ్.ఐ. సంస్థ త్వరితంగా సంఖ్యలో విస్తరిస్తున్న స్థానిక, దేశీయ, కాపరులకు, ఉపదేశకులకు సమర్థవంతమైన చేయూతనివ్వగలుగుతున్నది. వారికి వాక్యానుసారమైన బైబిలు శిక్షణ బోధన పరికరాలను అందించగలుగుతున్నది.

ఈ గ్రంథాన్ని తయారుచేయడంలో వివిధ వ్యక్తులు చూపిన అంకిత భావాన్ని బట్టి, శ్రద్ధను బట్టి వారికి కృతజ్ఞతలు తెలపవలసి ఉంది. మున్ముందుగా మన యేసుక్రీస్తు ప్రభువు తన కృప చొప్పున ఇంత గొప్ప రక్షణను జీవితానికీ, భక్తికీ కావలసిన సమస్తాన్నీ అనుగ్రహించినందుకు (2 పేతురు 1:3) ఆయనకు కృతజ్ఞతాంజలి సమర్పిస్తున్నాము. రెండవదిగా దేవుని వాక్యం పట్ల ప్రేరణాజనకమైన అభినివేశం, ప్రీతి గల పాస్టర్ డ్రూ ఫ్రీమన్ గారికి మా కృతజ్ఞతలు. లేఖనాలను పఠించడంలో ఆయనకున్న శ్రద్ధ, వాటికి సరియైన భాష్యం చెప్పాలన్న కృత నిశ్చయం ఈ పుస్తకంలో చక్కగా కనిపిస్తాయి. చివరగా ఇలాటి ఏ ప్రయత్నంలోనైనా నిస్వార్థపూరితంగా తమ సహాయాన్నీ, సామర్థ్యతలనూ, వరాలనూ ఈ దర్శనాన్ని వాస్తవం చేయడంలో చేయూతనిచ్చిన అనేకమంది పాత్ర ఉంటుంది. వారు అదృశ్య యోధులు.

# ముందుమాట

వి.యమ్.ఐ. వారి ఆయత్తపరిచే కార్యక్రమంలోని ఈ భాగానికి "పునాదులు" అని పేరు. దేవుని వాక్యాన్ని కొత్తగా నేర్చుకునే విద్యార్థులకు సహాయంగా ఉండాలని దీన్ని రూపొందించాము. తద్వారా "మన ప్రభువును, రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును, జ్ఞానమందును" (2 పేతురు 3:18) వారు అభివృద్ధి పొందగలుగుతారు. కాబట్టి 'పునాదులు' గ్రంథమంతటిలోనూ దేవుని వాక్యపు లోతులను, ప్రాధాన్యతలను ఆకళింపు చేసుకోవడానికే గాక, విద్యార్థి తన వ్యక్తిగత ఆధ్యాత్మిక జీవనాన్ని పెంపొందించుకోవడానికి కూడా ప్రాముఖ్యత ఇవ్వడం కనిపిస్తుంది.

విద్యార్థి ఇందులోని సూత్రాలను తన ఆత్మలో ఇముడ్చుకున్న తరువాత ఇతరులకు బోధించే సామర్థ్యం సంపాదించుకొనేలా 'పునాదులు' తోడ్పడుతుంది. ప్రభువు ఇచ్చిన గొప్ప ఆజ్ఞ (మత్తయి 28:18-20) అనగా "శిష్యులనుగా" చేయడాన్ని నెరవేర్చడంలో ఇది విలువైన సాధనం.

ఈ పుస్తకంలో దేవుని వాక్య విద్యార్థి తెలుసుకోవలసిన ప్రాథమిక సమాచారం నిక్షిప్తమై యుంది. మొదటి అధ్యాయం "ఆరంభం"లో ఆత్మలో సిద్ధబాటు యొక్క ప్రాధాన్యత, దేవుని వాక్యం గురించిన స్థూలమైన అవగాహన ఉన్నాయి.

రెండు, మూడు అధ్యాయాల్లో బైబిల్లోని ఒక్కొక్క పుస్తకం గురించి సంక్షిప్త అవలోకన ఉంది. ప్రతి గ్రంథంలోని విషయం, గ్రంథకర్త మొదలైన వాటిని గురించిన సాధారణ సమాచారం విద్యార్థికి లభ్యమవుతుంది. 4వ అధ్యాయం విద్యార్థిని వాక్య వివరణ సూత్రాలకు పరిచయం చేస్తుంది. లేఖనాల అవగాహనలో మనలను నడిపించడానికి ఇవి దోహదం చేస్తాయి.

ఐదవ అధ్యాయం నుండి ఎనిమిదవ అధ్యాయం వరకు విద్యార్థిని సాధారణ దైవ శాస్త్రానికి పరిచయం చేసే ప్రయత్నం ఉంది. బైబిలు పారిభాషిక పదాలు, భావనలు ఉన్నాయి. 9వ అధ్యాయం విద్యార్థి తాను నేర్చుకున్న వాటిని ఆచరణలో పెట్టడమెలానో నేర్పించేలా రూపొందింది. తాను స్వంతంగా బైబిలు పాఠం సిద్ధపరచడమెలానో విద్యార్థి నేర్చుకుంటాడు.

దేవుని వాక్యంలో వెల్లడైన ఆధ్యాత్మిక విశ్వాసయాత్ర మూలంగా మన యేసుక్రీస్తు ప్రభువును మీరు మరింత హృదయపూర్వకంగా హత్తుకొనేలా ఈ 'పునాదులు' మిమ్మల్ని సిద్ధపరచాలన్నది మా ప్రార్థన.

ఉత్తేజపూర్వకమైన దేవుని వాక్య ప్రపంచంలోకి సుస్వాగతం!

# అధ్యాయం 1

# ఆరంభం

# విభాగం 1

## వ్యక్తిగత సన్నద్ధత

### A. బైబిలు అధ్యయనంలో వ్యక్తిగత సన్నద్ధతకై ఆరు సూత్రాలు

**1.** యేసుక్రీస్తుపై విశ్వాసముంచు

లేఖనాల అధ్యయనంలో వ్యక్తిగత సిద్ధబాటు ఆవశ్యకత గురించి ఎంత నొక్కి చెప్పినా చాలదు. విద్యార్థి మొదటగా యేసుక్రీస్తును తన రక్షకునిగా అంగీకరించాలి. ఎందుకంటే "ప్రకృతి సంబంధి" (క్రీస్తు లేని మనిషి) దేవుని విషయాలను గ్రహించలేడు, సమ్మతించలేడు (1 కొరింథీ 2:14). కాబట్టి కేవలం క్రీస్తులో విశ్వాసముంచడం ద్వారా రక్షణ కలుగుతుంది (ఎఫెసీ 2:8–9). వాక్యాన్ని పఠించే విద్యార్థి ఆధాత్మిక విషయాలను గ్రహించేలా దేవుని ఆత్మ వీలు కలిగిస్తాడు.

**2.** బైబిలు దైవ ప్రేరితమని సమ్మతించు

దేవుని వాక్యం తాను దైవ ప్రేరితమన్న సంగతిని తానే ప్రకటిస్తున్నది (2 తిమోతి 3:16–17). బైబిలు అధ్యయన ప్రయత్నమేదైనా ఈ వాస్తవాన్ని అంగీకరించడంతోనే మొదలుకావాలి. గుడ్డి నమ్మకమేమీ అవసరం లేదు గానీ కేవలం బైబిలు సత్యమూ, లోపరహితమూ అనే వాస్తవాన్ని అంగీకరించాలి.

**3.** ప్రార్థించు

వాక్యాన్ని అర్థం చేసుకొనేందుకు ప్రార్థన అవసరం. ఎవరికైనా జ్ఞానం లోటుగా ఉంటే అతడు దేవుణ్ణి అడగాలని దేవుని వాక్యం నేర్పిస్తున్నది. దేవుడు ఉచితంగా దాన్ని దయచేస్తాడు (యాకోబు 1:5). సరైన జ్ఞానం, వివేచనల కోసం యథార్థంగా ప్రార్థిస్తే, ఇది స్పష్టంగా దేవుని చిత్తం గనక ఆ ప్రార్థనకు జవాబు లభిస్తుంది (1 యోహాను 5:14; మత్తయి 7:7–8 పోల్చి చూడండి).

**4.** శ్రద్ధగా పఠించి, సహనం వహించు

దేవుని వాక్యంలో అనేక భాగాలు సులభంగా అర్థమయ్యేవి కావు గనక పఠనలో శ్రద్ధ, ఓపిక చాలా అవసరం (2 తిమోతి 2:15). పరిమితులు గల మానవమాత్రులుగా మనం దేవుని అపరిమితమైన మనస్సును అర్థం చేసుకొనేందుకు ప్రయత్నిస్తుంటాము. కొంతవరకైనా అలాటి ప్రయత్నం నెరవేరడానికి కొంత సమయం పడుతుంది.

**5.** పాపాలను అస్తమానమూ ఒప్పుకుంటూ ఉండు

పాపాలను ఎడతెగక ఒప్పుకొంటూ ఉండడం అవసరం. దేవునితో మరింత సహవాసం అందుబాటులోకి వచ్చేలా దేవుడు మన బ్రతుకులను కడిగేలా దేవునికి అవకాశం ఇవ్వాలి (1 యోహాను 1:6–10). మన పాపాలను ఒప్పుకోవలసిన అవసరత ఉన్నదని గ్రహించడం దైవ చిత్తానుసారమైన తలంపు. మాట, చర్య ఏదైనా మనలో ఉంటే వాటిని మనం గుర్తించేలా తోడ్పడుతుంది.

**6.** దేవుని చిత్తానుసారంగా జీవించడానికి ఇష్టపడు

యేసుక్రీస్తు ప్రభువు చెప్పాడు, "ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనిన యెడల, ఆ బోధ దేవుని వలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించుచున్నానో, వాడు తెలిసికొనును" (యోహాను 7:17). దీని వెనక ఉన్న ఉద్దేశమేమిటంటే సజీవ దేవునితో సంబంధమేర్పరచుకోవడమే. ఆపైన మనం సంపాదించే జ్ఞానమేదైనా ఆ సంబంధాన్ని మరింత స్పష్టం చేయడానికీ, దానికి ఆసరాగా ఉండడానికీ ఉపయోగపడాలి. ప్రేమ లేని జ్ఞానమేదైనా అతిశయానికే దారితీస్తుంది (1 కొరింథీ 8:1). నీ ఉద్దేశం కేవలం మేధో సంబంధమైనదే అయి ఉండి సజీవ దేవునితో సంబంధం పెట్టుకోవాలని కాకుంటే నీవు సంపాదించే జ్ఞానం కొదువ గలదిగా, వక్రమమైనదిగా ఉంటుంది.

## B. దేవుని వాక్యం వ్యక్తిగత అధ్యయనం వల్ల కలిగే అయిదు లాభాలు

**1.** మరింత విశ్వాసం

క్రైస్తవ సంఘంలో మహా వేదాంతి అపొస్తలుడు పౌలు తాను "వెలిచూపు వలన గాక విశ్వాసము వలననే" నడుచుకొంటున్నానని చెప్పాడు (2 కొరింథీ 5:6). మనందరం విశ్వాసం ద్వారానే కృప మూలంగా రక్షణలో ప్రవేశిస్తున్నాము (ఎఫెసీ 2:8-9). పౌలు అభిప్రాయమేమిటంటే మనం ఏ విధంగా ప్రవేశించామో ఆ విధంగా నడుచుకోవాలి (కొలస్సీ 2:6-7).

**2.** నూతన విజ్ఞానం

మనం "మన ప్రభువు, రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించిన కృపయందును, జ్ఞానమందును" అభివృద్ధి పొందుతుండగా దేవుని వాక్యం నుండి నూతన విజ్ఞానం మనకు అబ్బుతూ ఉంటుంది. ఈ విజ్ఞానం దేవుని కృపను మనం మరింత ప్రశంసించగలిగేలా తోడ్పడుతుంది. అయితే ఈ విజ్ఞానంలో ఎదగడంతోబాటు లేఖనాల నుండి దేవుని వాక్యాన్ని మనం 'ఆలకిస్తూ' ఉండగా (రోమా 10:17) మనం విశ్వాసంలో ఎదుగుతాము. ప్రతిదానిలోనూ ఆయనపై ఆధారపడతాము.

**3.** మన జీవితం పవిత్రీకరణ

మన జీవితాల పవిత్రీకరణకు దేవుని వాక్యం ఆవశ్యకం. ఎందుకంటే ఆయన వాక్కు సత్యం (యోహాను 17:17). మనం విశ్వాసులమైనప్పటికీ మన జీవితాలలో పాపంతో మనకు సమస్య ఎదురవుతూ ఉంటుంది (1 యోహాను 1:6-10). ఎలాటి పాపాలు మన జీవితంలో ఉన్నాయో గ్రహించేటందుకు దేవుని వాక్యం మనం నేర్చుకోవలసి ఉంది. ఆపైన స్వస్థత, శుద్ధి కొరకు తెలివి కలిగి మనం ప్రార్థించగలుగుతాము (కీర్తన 51). క్రైస్తవులు చాలాసార్లు దేవుని వాక్యానికి ఏదేదో కలుపుతూ ఉంటారు. ఈ కలిపిన వాటిని నీతికి ప్రాతిపదికలుగా తయారుచేస్తారు. ఇది వాక్యం కంటే మానవ నియమాలకు ప్రాధాన్యత ఇవ్వడం. మనుషులు తాము కల్పించిన వాటిని నీతి న్యాయాలకు ప్రమాణాలుగా నియమిస్తారు. ఈ ధోరణిని క్రీస్తు చాలా స్పష్టంగా సవాలు చేశాడు (మార్కు 7:1-13). కాబట్టి దేవుడు నిర్దేశించిన ప్రమాణాల పట్ల చాలా శ్రద్ధ చూపించాలి.

**4.** పరిచర్యలో ప్రభావం

మనం "క్రీస్తు మనస్సు"ను (1 కొరింథీ 2:14-16) అధ్యయనం చేస్తుండగా, మన జీవితాలలో పరిశుద్ధాత్ముడు పని జరిగిస్తూ ఉంటే మన పరిచర్యలో కూడా ప్రభావం ద్యోతకం అవుతుంది (ఎఫెసీ 2:10). మనం సాతానుతోను, అతడి సేనతోనూ యుద్ధంలో ఉన్నాము. కాబట్టి మన శక్తి సామర్థ్యాలకు మించిన ప్రభావం మనకు అవసరం (ఎఫెసీ 6:10-18). ఆ ప్రభావం మనం దేవుని చిత్తానికి లోబడడం ద్వారా కలుగుతుంది. ఎందుకంటే "మీరు ఇచ్ఛయించుటకును, తన దయా సంకల్పము నెరవేరుటకై మీలో కార్యసిద్ధ కలుగజేయుటకు" (ఫిలిప్పీ 2:13) దేవుడే మనలో పనిచేస్తాడు.

**5.** సేవకు సమకూర్పు

దేవుని వాక్యాన్ని ఈ విధంగా ఎరిగియుండి యేసు ప్రభువు నామంలో ఆ సత్యాన్ని మనం అభ్యాసం చేయవచ్చు (కొలస్సీ 3:16-17). నశించిన మృత లోకంలో దానిని ప్రకటించవచ్చు (యోహాను 17:17-19; హెబ్రీ 5:12). దేవుని వాక్కును ప్రకటించడంలో ఒక ప్రాథమిక గురి ఏమిటంటే "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును" (ఎఫెసీ 4:11-13) ఇతరులను సిద్ధపరచడానికి ముందుగా మనం సిద్ధపడడం అవసరం.

# విభాగం 2

## బైబిలు

### A. బైబిలు అంటే ఏమిటి?

**1.** దేవుని లిఖితవాక్కు

బైబిలు కేవలం ఏదో సామాన్య గ్రంథం కాదు. 1500 సంవత్సరాల కాలంలో వివిధ సమయాలలో జీవించిన 40మంది రచయితలు దీన్ని వ్రాశారు. యేసుక్రీస్తు దీనిని "గ్రంథపు చుట్ట" (హెబ్రీ 10:7) అన్నాడు. అది లేకుంటే మనిషి నీతిన్యాయాల అమోఘ ప్రమాణాలను ఎరుగలేడు. అంతేగాక తన బ్రతుకులో కృప అవసరతను కూడా గ్రహించలేడు. దేవుడు తన ప్రమాణాలు స్పష్టంగా ఉండాలన్న ఉద్దేశంతో తన వాక్కులను లిఖితపూర్వకంగా ఉండాలని నిర్ణయించాడు. లిఖిత వాక్కును విశ్వాసంతో అంగీకరించాలి. (ఇప్పటికే జరిగిన) చరిత్ర సంభవాలు దీనిని రుజువు చేస్తున్నాయి. మనిషి ప్రార్థన ద్వారా దేవునితో మాట్లాడతాడు. దేవుడు ప్రాముఖ్యంగా తన లిఖిత వాక్కు ద్వారా మనిషితో మాట్లాడతాడు.

లేఖనాలను మొదట్లో రాసిన మూలభాషల నుండి వేరు భాషల్లోకి చేసిన తర్జుమాలను అనేకమంది ఉపయోగిస్తారు. పాత నిబంధనలో అధిక భాగం హెబ్రీలో రాశారు. దీనికి మినహాయింపులు కేవలం దానియేలు – 2 నుండి 7వ అధ్యాయం వరకు, ఎజ్రా – 4 నుండి 7వ అధ్యాయం వరకు మాత్రం ఉన్నాయి. ఈ భాగాలను హీబ్రూకు సోదర భాష అనదగిన అరమేయిక్‌లో రాశారు. ఆ పుస్తకాలు రాసినప్పుడు యూదుల్లో అధిక శాతం ఈ భాష మాట్లాడేవారు. కొత్త నిబంధన అంతటినీ 'కొయినే' (సాధారణ) గ్రీకు భాషలో రాశారు.

స్వతహాగా దైవప్రేరణ మూలంగా రాయడం అయిపోయిన తరువాత అధ్యాయాలుగా, వచనాలుగా విభజించడం మనుషులే చేశారు. ఆయా వాక్య భాగాలను త్వరగా వెదకడం కోసం ఈ సౌలభ్యం కలిగించారు. కాబట్టి ఈ విభజనలు దైవప్రేరితాలు కావు. అయినప్పటికీ సాంప్రదాయికంగా వాక్యభాగాలను దేవుని ప్రజలు ఎలా అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి ఈ విభజనలు తోడ్పడతాయి.

**2.** దైవప్రేరిత వాక్కు

బైబిల్లోని ప్రతి భాగాన్నీ దేవుడు ప్రేరేపించి రాయించాడు (2 తిమోతి 3:16–17). కాబట్టి అదంతా ప్రయోజనకరమే. 'ప్రేరణ' అంటే మానవ మేధస్సునకు, తెలివికి, వెల్లడింపుకూ మించినది. ఎందుకంటే దానికి కర్త దేవుడే. "దేవుని ఊపిరి" మానవ వ్యక్తిత్వాల ద్వారా తనను తాను వ్యక్తీకరించుకున్నది.

**3.** దేవుని సజీవ వాక్కు వెల్లడింపు

బైబిలు దేవుని సజీవ వాక్కు యొక్క లిఖితపూర్వకమైన వెల్లడింపు. ఆ సజీవ వాక్కు మన యేసుక్రీస్తు ప్రభువే. 'వెల్లడింపు' అంటే కొత్తగా సమాచారాన్ని ఇవ్వడం. పరిశుద్ధాత్ముడు మనలో పనిచేస్తుండగా 'ప్రకాశం' కలుగుతుంది. వాక్య పఠితకు ఆ 'వెల్లడింపు' అర్థమయ్యేలా చేస్తుంది. లిఖిత వాక్కు, సజీవ వాక్కు ఒకటి కాదు. లిఖిత వాక్కు అంటే యేసుక్రీస్తు ప్రభువును దేవుడు వర్ణించిన పద్ధతి (హెబ్రీ 4:12; యోహాను 5:39–47 పోల్చి చూడండి).

ఈ తేడాలు గుర్తించడం చాలా ప్రాముఖ్యం. కాగితం, సిరాల్లో శక్తి లేదు. వాటి వెనుకనున్న శక్తి దేవుని ఆత్మే. ఆ ఆత్మే మనుషుల జీవితాలలో మార్పు కలిగిస్తుంది. గ్రంథకర్తను విస్మరించి ఆ గ్రంథంలోని వాక్కులకే శక్తి ఉన్నదనుకోవడం పొరపాటు (హెబ్రీ 12:2).

### B. బైబిలు కూర్పు

**1.** రెండు ముఖ్య విభాగాలు

బైబిలును రెండు నిబంధనలుగా విభజించారు. కొత్త నిబంధన, పాత నిబంధన

బైబిల్లో మొత్తం 66 పుస్తకాలున్నాయి. 30 మంది వివిధ రచయితలు రాసిన 39 గ్రంథాలు పాత నిబంధనలో ఉన్నాయి. 10 మంది రచయితలు రాసిన 27 పుస్తకాలు కొత్త నిబంధనలో ఉన్నాయి. బైబిల్లో 1,189 అధ్యాయాలు ఉన్నాయి. పాత నిబంధనలో 929, కొత్త నిబంధనలో 260 ఉన్నాయి. పాత నిబంధనలో 23,214 వచనాలు, కొత్త నిబంధనలో 7,959 వచనాలు ఉన్నాయి (మొత్తం 31,173 లేఖన వచనాలు).

‘నిబంధన’ అంటే ఒప్పందం, లేక ఒడంబడిక. విలువైనదేదో ఒకదానికి ఒకరు ఇవ్వజూపితే వేరొకరు దానిని స్వీకరించడమనేది ఇందులో ఉంది. ఉదాహరణకు ఎవరైనా ఒక వస్తువును కొనాలంటే బేరం చెబుతారు. దాన్ని అంగీకరించడమో, నిరాకరించడమో జరుగుతుంది. బేరాన్ని అంగీకరిస్తే ఒప్పందం కుదుర్చుకుంటారు. ఈ నిబంధనలో ఇరుపక్షాల మధ్య ఏర్పడిన సంబంధాన్ని శాసించే వాగ్దానాలు ఉంటాయి. ఇలాటి నిబంధనకు ఒక మంచి ఉదాహరణగా పెళ్ళినాటి ప్రమాణాలను చెప్పుకోవచ్చు. ఈ ప్రమాణాలు పెళ్ళికూతురు, పెళ్ళికొడుకుల మధ్య చేసుకునే నిబంధన. ఇది వారిమధ్య ఉండబోయే సంబంధానికి పునాది.

పాత నిబంధనలో రానున్న మెస్సీయ రాక గురించి దేవుడు మనిషితో చేసి నిబంధనలున్నాయి. ఈ నిబంధనలను ఈ అధ్యయనంలో తరువాత చూస్తాము.

**2.** పాత నిబంధన 5 భాగాలు

పాత నిబంధనను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు –

a) దీనిని “తోరా” (హీబ్రూలో) అని, “పంచకాండాలు” (అయిదు గ్రంథాలు అని అర్థమిచ్చే గ్రీకు పదం ‘పెంటాట్యూక్’) అంటారు. ఇందులో 5 పుస్తకాలున్నాయి: ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము మరియు ద్వితీయోపదేశకాండము.

b) చారిత్రాత్మక గ్రంథాలు (పన్నెండు): యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, 1,2 సమూయేలు, 1,2 రాజులు, 1,2 దినవృత్తాంతములు, ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు.

c) కావ్య గ్రంథాలు (అయిదు): యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి, పరమగీతము.

d) పెద్ద ప్రవక్తలు (అయిదు): యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు.

e) చిన్న ప్రవక్తలు (పన్నెండు): హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మలాకీ.

**3.** కొత్త నిబంధనలో 3 భాగాలు

కొత్త నిబంధన గ్రంథం మెస్సీయ రాకడను, ఆపైన జరిగిన కొత్త నిబంధనను గ్రంథస్థం చేస్తున్నది.

ఒక్కొక్క పుస్తకంలో రకరకాల అంశాలున్నాయి. ఉదాహరణకు చరిత్ర పుస్తకాలలో కొంత ప్రవచన భాగం ఉంది (మత్తయి 24; మార్కు 13; లూకా 13). ప్రవచన గ్రంథంలో కొన్ని లేఖనాలున్నాయి (ప్రకటన 2,3). ఏ పుస్తకం గురించైనా ఇచ్చిన సాధారణ వర్ణన మొత్తంగా అందులోని విషయానికి సంబంధించినది. కొత్త నిబంధన 3 వర్గాలుగా ఉంది.

a) అయిదు చారిత్రాత్మక గ్రంథాలు: మత్తయి, మార్కు, లూకా, యోహాను, అపొస్తలుల కార్యములు

b) చారిత్రాత్మక గ్రంథాల వెంట 21 పత్రికలు (లేఖలు): రోమా, 1,2 కొరింథీయులకు, గలతీయులకు, ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, కొలస్సీయులకు, 1, 2 థెస్సలొనీకీయులకు, 1, 2 తిమోతికి, తీతుకు, ఫిలేమోనుకు, హెబ్రీయులకు, 1,2,3 యోహాను, 1,2 పేతురు, యాకోబు, యూదా పత్రికలు.

c) ఒక ప్రవచన గ్రంథముంది: ప్రకటన గ్రంథం.

# విభాగం 3
# చారిత్రిక సమీక్షణం

దేవుని వాక్కులోని రమ్యత కొంతవరకు అందులో నిక్షిప్తమైయున్న సమగ్రతలో ఉంది. సుదీర్ఘ దేవుని వాక్కులోని వివిధ వ్యక్తులు రాసినదైనప్పటికీ అందులో ఏకీభావం ఉంది. చరిత్ర అంటే గతంలో జరిగిన సంభవాల వీక్షణం.

ఈ క్రింద ఇచ్చిన సంభవాలు ఒక ఆశ్చర్యకరమైన శ్రేణిలో ఒకదాని వెంట ఒకటి ప్రత్యక్షమౌతూ వచ్చినవి. ఇవి మానవ చరిత్రను సంపూర్తి చేస్తూ సంభవించాయి. ఈ ముఖ్య సంభవాలను చూడడం ద్వారా ఈ అద్భుత గాథకు మొదలు, ముగింపు స్పష్టంగా గ్రహించవచ్చు. "మనమిక్కడ ఎందుకున్నాము?" అని తత్త్వవేత్తలు శతాబ్దాలుగా అడుగుతున్న ప్రశ్నకు స్పష్టమైన ఆధారాలు కూడా చూడవచ్చు.

ఈ క్రింద ఇచ్చినది కేవలం ఒక విహంగ వీక్షణం. దీనిలోని వివరాలను సేకరించుకుంటూ జీవిత కాలమంతా గడిపివేయవచ్చు. ప్రస్తుతానికి మాత్రం ప్రాముఖ్యమైన చారిత్రిక సంభవాల ద్వారా దేవుడు మన ముందుంచిన వాటి నుండి నేర్చుకుందాము. ఈ పాఠంలో తరువాత భాగంలో దేవుని అద్భుత సమగ్ర పథకం యొక్క స్థూల స్వరూపాన్ని చూద్దాము.

## A. సంభవాల వర్ణన

### 1. సృష్టి

బైబిలు ఆరంభంలో ఆదికాండం భూమ్యాకాశాల సృష్టిని వివరిస్తున్నది (ఆది 1:1; 2 పేతురు 3:6). బైబిలు చివరలో ప్రకటన గ్రంథంలో సృష్టి వినాశనం జరిగి "కొత్త భూమి, కొత్త ఆకాశం" సృష్టి జరగడానికి వీలు ఏర్పడడం చూస్తాము (ప్రకటన 21-22).

### 2. సాతాను తిరుగుబాటు

మానవ సృష్టికి ముందు సాతాను దేవునిపై తిరగబడ్డాడు (యెషయా 14:12-14; యెహె 28). ఈ మొదటి తిరుగుబాటు యొక్క ఉద్దేశం లేఖనాలంతటిలో అల్లుకుపోయి ఉంది. ఈ సంఘర్షణ మూలంగా తలెత్తిన పరిణామాలు ఎంత దూరం వ్యాపించాయో అర్థం చేసుకోవడం కష్టం. మనం అర్థం చేసుకోగలిగినదేమిటంటే మానవ సృష్టికి ముందునుంచీ దేవునికీ, సాతానుకూ సమరం చెలరేగుతున్నది (ప్రకటన 12). సాతాను అంతిమ తిరుగుబాటు యేసుక్రీస్తు ఈ భూమిపై జరిపే వెయ్యేళ్ళ పాలన అనంతరం, కొత్త భూమి, కొత్త ఆకాశాల సృష్టికి ముందు (ప్రకటన 20:7-10) చోటు చేసుకుంటుంది.

### 3. భూమి, మానవుడు

మనిషికి నివాస స్థలంగా దేవుడు భూమిని సిద్ధపరిచాడు (ఆది 1:2-2:3). ఈ వచనాలలో హీబ్రీ పదం 'తోహు' అంటే నిరాకారం. హీబ్రూ పదం 'బోహు' అంటే శూన్యం. అంటే నివాసయోగ్యం కానిది, మనుషులెవరూ నివాసముండనిది అని అర్థం. సమస్య ఏమిటంటే ఒక దురాక్రమణదారుడు, సాతాను అస్తమానం దేవుణ్ణి ఎదిరిస్తూ ఉన్నాడు. రానున్న వెయ్యేళ్ళ పాలన సమయంలో దేవుడు సాతానును బంధించినప్పుడు (ప్రకటన 20:1-3 చూడండి) ఆయన మనిషి కోసం భూమిని పరిపూర్ణంగా తీర్చిదిద్దుతాడు (యెషయా 60-66).

### 4. మొదటి, చివరి ఆదాము

మొదటి మానవుడు ఆదాము సృష్టి అంతటికీ అధిపతిగా ఉండాలని దేవుని ఉద్దేశం (ఆది 1:28; 2:4-25). ఏదేను వనాన్ని సేద్యం చేయడానికీ, నిర్వహించడానికీ దేవుడు అతణ్ణి అందులో ఉంచాడు. చివరి ఆదాము యేసుక్రీస్తు ప్రభువు (1 కొరింథీ 15:45). వెయ్యి సంవత్సరాలు అక్షరాలా ఈ ఆధిపత్యాన్ని పునరుద్ధరిస్తాడు (ప్రకటన 20:4). ఆయన చివరివాడు. ఎలాగంటే ఆయన తరువాత పరిపూర్ణుడుగా మరి ఎవ్వరూ ఉనికిలోకి రారు.

### 5. సాతానుతో మనిషి సంగ్రామం

ఏదేను వనంలో ఆదాము పతనం చెందినప్పుడు అతడు 'లోకాధికారి' అయిన సాతానుకు బానిస అయిపోయాడు (ఆది 3; యోహాను 12:31; 16:11). వెయ్యేళ్ళ పాలనకు ముందు దేవుడు సాతానును క్రీస్తుకు లోబరుస్తాడు (ప్రకటన 20:1-3).

**6.** మానవాళి అంతటికీ న్యాయతీర్పు

మనిషి దుర్మార్గతలోకి దిగిపోవడాన్ని దేవుడు అనుమతించాడు. అయితే ఎట్టకేలకు మానవాళి అంతటినీ ఆయన చక్కబరుస్తాడు. ఆది 4-10లో మహా జలప్రళయానికి దారితీసిన పరిస్థితులు మనం చూడగలం. మానవాళి అవిధేయత గురించి దేవునికి కలిగిన కోపం మూలంగా అది సంభవించింది (ఆది 6:1-13). యేసుక్రీస్తు రెండవ రాకడలో వచ్చినప్పుడు, ఏడేళ్ళ బాధల కాలం తరువాత దేవుడు మరొకసారి మనుషుల విషయం చూస్తాడు. ఆ సమయంలో మిగిలిఉన్న మానవ జాతినంతటినీ గొర్రెలుగా (విశ్వాసులు), మేకలుగా (అవిశ్వాసులు) విడదీస్తాడు (మత్తయి 25:31-46).

**7.** బబులోను

నోవహు జలప్రళయం తరువాత భూమి మళ్ళీ మనుషులతో నిండింది. అయితే త్వరలోనే మళ్ళీ తప్పుదారి పట్టారు. దేవునికి దూరమైపోయారు. బబులోనులో బాబెలు గోపురం నిర్మించారు (ఆది 11). తమను తామే రక్షించుకుంటామన్న వారి ప్రయత్నానికి ఇది ప్రతీక. ఎత్తైన గోపురం నిర్మించడం ద్వారా (జలప్రళయం వంటి) దేవుడు పంపించే ఉగ్రత నుండి ఆకాశానికి ఎక్కిపోయి తప్పించుకోగలమనుకున్నారు. వారు ఆ గోపురాన్ని మానవీయత అనే మత పునాదిపై నిర్మించారు. మతం, లేదా ఆర్థిక పద్ధతుల ద్వారా మనిషి తనను తాను రక్షించుకోగలడన్నది ఈ మానవతావాదం సారాంశం. ప్రపంచ మతాలన్నిటి పునాదీ ఇలాటి నమ్మకాలే. కేవలం క్రైస్తవ మార్గమొక్కటే మనిషి తనను తాను రక్షించుకోలేడని గుర్తిస్తుంది. కాబట్టి మనిషికి ఒక రక్షకుడు అవసరం. సజీవ దేవునికి ఎదురు నిలిచినవారు కొందరిలో ఇలాటి మానవాతీత వాదం లక్షణాలు కనిపించాయి. ఇలాటి ప్రవృత్తులు గతంలో ఉండిన బబులోనులోను (యెషయా 47), తూరు (యెహె 26-27) లోను కనిపించాయి. ఇప్పటికీ ఆ ధోరణులు వర్ధిల్లుతూనే ఉన్నాయి. ప్రపంచ మతాలలో ఇదే ధోరణులు కనిపిస్తాయి. దశలవారీగా మనిషి దైవత్వానికి ఎదిగి తనను తాను రక్షించుకోగలడని ఈ మతావలంబుల నమ్మకం. మహా బాధల కాలంలో దేవుడు ఈ బబులోను కూటములను ధ్వంసం చేస్తాడు (ప్రకటన 17-18).

**8.** ఇశ్రాయేలు

బాబెలు ప్రాంతం నుండి మానవజాతిని చెల్లాచెదురు చేసి జాతులకు వివిధ భాషలను ఏర్పరచిన తరువాత దేవుడు ఒక నూతన జాతి మూల పురుషుడుగా అబ్రాహామును పిలిచాడు (ఇశ్రాయేలు - ఆది 12). అద్భుత రీతిగా అతనికి కుమారుని ఇవ్వడం ద్వారా, మనవడు యాకోబును ఇవ్వడం ద్వారా అబ్రాహాముకు ఇచ్చిన మెస్సీయ వాగ్దానాన్ని కొనసాగించాడు (ఆది 22:1-18; 28:14). ఇశ్రాయేలు ప్రజలు కొంతకాలానికి తమ దేశం నుండి చెదరిపోవలసి వచ్చింది. వారి విగ్రహారాధక దురాచారాల మూలంగా ప్రపంచ దేశాల్లోకి చెదిరిపోయారు. అయితే దేవుని వాగ్దానం నిలిచే ఉంది. మహా బాధల కాలం తరువాత ఇశ్రాయేలు ప్రజలు అద్భుత రీతిలో తిరిగి స్వదేశం చేరుకుంటారు. వెయ్యేళ్ళ పరిపాలనలో వారు దీవెనలు పొందుతారు (మత్తయి 24:29-31).

**9.** యేసుక్రీస్తు ఆగమనం

యేసుక్రీస్తు మొదటి రాక చరిత్ర గురించి దేవుడు ఏర్పరచిన పథకంలో సరియైన సమయంలో జరిగింది (1 తిమోతి 2:6). మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలు యేసు జననం, పరిచర్య, మరణం, భూస్థాపన, పునరుత్థానం గురించిన అద్భుత కథనాన్ని తెలుపుతున్నాయి. యెషయా 53లో అభివర్ణించిన 'బాధలపాలైన సేవకుడు' యేసేనన్నది స్పష్టం. యేసుక్రీస్తు రెండవ రాకడ మహా బాధల కాలం తరువాత జరుగుతుంది. ఆ సమయంలో క్రీస్తు అక్షరాలా భూమిపై మరొకసారి పాదం మోపుతాడు. తన శత్రువులను ఓడిస్తాడు (జెకర్యా 18:1-8; ప్రకటన 19:11-19). ఆ విధంగా వెయ్యేళ్ళ పాలన ప్రవేశపెడతాడు. ఆ సమయంలో ఆయన "విజేత అయిన అధిపతి"గా వస్తాడు.

**10.** పరస్పర విరుద్ధ పరిచర్యలు

యేసుక్రీస్తు బహిరంగ పరిచర్యను కూడా సువార్తలు (మత్తయి, మార్కు, లూకా, యోహాను) మనోహరంగా చిత్రీకరిస్తున్నాయి. క్రీస్తు పరిచర్య ఇతరులకు సేవా పరిచర్య (మత్తయి 20:28). ఇది క్రీస్తు విరోధి కార్యక్రమాలకు పూర్తిగా భిన్నం. (ఇతణ్ణి పాప పురుషుడు అని కూడా అంటారు). క్రీస్తు విరోధిది పూర్తిగా స్వార్థపూరితమైన కార్యక్రమం. అందరి దృష్టినీ, పూజనూ తనవైపు మళ్ళించుకుంటాడు (2 థెస్స 2:1-12; ప్రకటన 6-16).

**11.** సంఘం

యేసుక్రీస్తు పునరుత్థానం, తండ్రి దేవుని కుడివైపుకు ఆరోహణం తరువాత సంఘాన్ని బయటికి పిలవడం జరిగింది. యేసుక్రీస్తు త్యాగబలి ద్వారా సాధ్యపడిన పాప క్షమాపణకు సంబంధించిన శుభవార్తను వ్యాప్తి చెందించడానికే ఈ పిలుపు (అపొస్తలుల కార్యములు). "సకల జాతులను శిష్యులనుగా" చేయడం సంఘం బాధ్యత (మత్తయి 28:18-20). ఆపైన సంఘం వధువుగా తన భర్తను వివాహమాడేందుకు పైకి వెళ్ళిపోతుంది (1 థెస్స 4:13-18; 1 కొరింథీ 15:50-58; ప్రకటన 19:7-10).

## B. సమీక్ష

ఇప్పటివరకు ఇచ్చిన సంఘటనల వివరణను విశ్లేషిస్తే ఒక అమోఘమైన, సౌష్టవపూరితమైన సరళి గోచరమవుతున్నది. మానవ చరిత్ర వికసించి తిరిగి ముకుళించడం ఇందులో ఉంది. ఈ క్రింది చార్టులో దీనిని గమనించవచ్చు. సంఖ్యలను సరిపోలిస్తే దేవుని పథకం స్థూల స్వరూపం ఆవిష్కృతమవుతుంది.

**1.** మొదటి భూమి, ఆకాశం సృష్టి – ఆది 1:1; 2 పేతురు 3:6

**2.** సాతాను మొదటి తిరుగుబాటు – యెషయా 14:12-14; యెహె 28

**3.** మానవుని కోసం భూమి సిద్ధబాటు – ఆది 1:2-2:3

**4.** మొదటి ఆదాము ఆధిపత్యం – ఆది 2:4-25

**5.** సాతాను కాడి క్రింద మనిషి – ఆది 3

**6.** మానవాళి అంతటి మీదికీ తీర్పు – ఆది 4-10

**7.** బాబెలు గోపురం నిర్మాణం – ఆది 11

**8.** ఒక జాతిగా ఇశ్రాయేలు పిలుపు – ఆది 12

**9.** యేసుక్రీస్తు మొదటి రాక – మత్తయి, మార్కు, లూకా, యోహాను

**10.** యేసుక్రీస్తు పరిచర్య

**11.** సంఘానికి అందిన పిలుపు – అపొస్తలుల కార్యములు

**11.** సంఘారోహణానికి పిలుపు – 1 థెస్స 4:13-18; 1 కొరింథీ 15:50-58

**10.** క్రీస్తు విరోధి కార్యకలాపాలు – 2 థెస్స 2:1-12; ప్రకటన 6-16

**9.** యేసుక్రీస్తు రెండవ రాక – ప్రకటన 19:11-19

**8.** జాతిగా ఇశ్రాయేలు సమకూర్పు – మత్తయి 24:29-31

**7.** బబులోను కూటముల వినాశనం – ప్రకటన 17-18

**6.** మానవాళి అంతటి మీదికీ తీర్పు – మత్తయి 25:31-46

**5.** సాతానును క్రీస్తుకు లోబరచడం – ప్రకటన 20:1-3

**4.** చివరి ఆదాము ఆధిపత్యం – ప్రకటన 20:4

**3.** మనిషి కోసం భూమిని సిద్ధపరచడం – యెషయా 60-66

**2.** సాతాను చివరి తిరుగుబాటు – ప్రకటన 20:7-10

**1.** కొత్త భూమి, కొత్త ఆకాశాల సృష్టి – ప్రకటన 21-22

# విభాగం 4
# కాలక్రమ సమీక్షణం

బైబిలు విద్యార్థులు అనేక కీలక చారిత్రిక సంభవాల వరుస క్రమం, తేదీలు, వాటి పరస్పర సంబంధాలు ఎరిగి ఉండాలి. ఆ ప్రకారం ఈ విభాగంలో మూడు కాలక్రమాలు రాసి ఉన్నాయి. మొదటిదానిలో బైబిల్లోని పది ప్రాముఖ్యమైన సంభవాలు, వాటి తేదీలు రాసి ఉన్నాయి. ప్రతి దాని ప్రాముఖ్యతా సంక్షిప్తంగా వివరించడం జరిగింది. రెండవ కాలక్రమం పాత నిబంధనలోని కొన్ని కీలక సంఘటనలను, అది కనిపించే పాత నిబంధన గ్రంథాల పేర్లను ఇస్తున్నది. మూడవ జాబితాలో కొత్త నిబంధన గ్రంథాల వరుస క్రమం ఉంది.

క్రీ.పూ. అని రాసి ఉంటే అది క్రీస్తు పుట్టక ముందు సంవత్సరం అని అర్థం చేసుకోవాలి. క్రీ.శ. అని రాసి ఉంటే క్రీస్తు తరువాత అన్ని సంవత్సరాలకు అని అర్థం చేసుకోవాలి. (**A.D.** అనేది అన్నో డామినో అనే లాటిన్ పదం. "మన ప్రభువు యొక్క సంవత్సరం" అని దీని అర్థం).

దేవుని వాక్యాన్ని అక్షరార్థ విశ్లేషణపై ఆధారపడిన తేదీలు ఇక్కడ ఇస్తున్నాము. దేవుని వాక్యాన్ని చదివిన చాలామంది వివిధ కారణాల వల్ల రకరకాల తేదీలు సూచించారు. ఆ కారణాలను ఇక్కడ చెప్పడం వీలుపడదు. ఇలా తేదీల్లో తేడాలను బట్టి కలవరపడవద్దు. ఈ భాగంలో ప్రాముఖ్యమైన విషయం సంఘటనల వరుస క్రమాన్ని గుర్తించడమే.

## A. ప్రాముఖ్యమైన సంభవాలు, తేదీలు

**1.** ఆదాము పతనం (క్రీ.పూ. 3898)

దేవుని వాక్యంలో ఇచ్చిన వంశవృక్షాలను అక్షరార్థంగా విశ్లేషిస్తే దరిదాపుగా 3898 సంవత్సరాలు లెక్క తేలుతాయి. ఆదాము పతనం క్రీస్తుకు పుట్టుకకు ముందు 3898 సంవత్సరాల క్రితం జరిగి ఉండాలి. బైబిలు కాలక్రమాన్ని ఇచ్చిన విధమేదంటే ఆదాము ఆరంభ కాలంనుండి ముందుకు లెక్కించాలి, అంతేగాక సొలొమోను పరిపాలనా కాలంలో 4వ సంవత్సరం నుండి వెనక్కి లెక్కించాలి (1 రాజులు 6:1). ముఖ్య సంఘటనల మధ్య గల కాల పరిమితిని గురించి బైబిలు సమాచారాన్ని ఇస్తున్నది. బైబిలు సంభవాలను, మనకు తెలిసిన బైబిలేతర చరిత్ర సంభవాలతో సమన్వయం చేస్తూ వెళితే ఈ రెండు చరిత్రాంశాలనూ ఒకటిగా కలుపుతూ పోవచ్చు.

**2.** నోవహు కాలంలో జలప్రళయం (క్రీ.పూ. 2242)

ఆది 5లోని వంశవృక్షాలను అనుసరించి లెక్కిస్తే ఆదాము నుండి నోవహు జలప్రళయందాకా 1,658 సంవత్సరాలు గడిచాయని గ్రహించగలం. కాబట్టి ఈ తేదీ క్రీ.పూ. 2242 అవుతుంది.

**3.** అబ్రాహాముకు చేసిన వాగ్దానం (క్రీ.పూ. 1875)

ఆదికాండం 11:10–26 లో ఇచ్చిన వంశావళిని బట్టి అబ్రాహాము జలప్రళయం తరువాత 292 సంవత్సరాలకు జన్మించాడని తెలుస్తున్నది. లేక ఆదాము తరువాత 1948 సంవత్సరాలకు జన్మించాడు. అంటే అతడు క్రీ.పూ. 1950లో జన్మించి ఉండాలి. ఆది 12:4ను బట్టి దేవుని నుండి వాగ్దానం పొంది, అదే ఒక నిబంధనగా రూపొందే సమయంలో అతని వయసు 75 అని అర్థమవుతున్నది. అంటే ఆ వాగ్దానం వచ్చినది క్రీ.పూ. 1875లో అయి ఉండాలి.

**4.** ఇస్రాయేలీయుల నిర్గమనం (క్రీ.పూ. 1445)

ఆదికాండం 12–50 అధ్యాయాలు అబ్రాహాము సంతతి గురించిన సమాచారం మనకు అందిస్తున్నాయి. యాకోబు (అబ్రాహాము మనవడు) కుమారులు ఈజిప్టుకు వలసపోయారు. కొంతకాలానికి ఈజిప్టువారు వీరిని బానిసలుగా మార్చేశారు (నిర్గమ 1). మోషే ద్వారా దేవుడు వారిని ఈజిప్టు దాస్యం నుండి విడిపించాడు. అబ్రాహాముకు వాగ్దానం వచ్చినప్పటి నుండి ధర్మశాస్త్రం ఇచ్చిన కాలం వరకు 430 సంవత్సరాలు అని అపొస్తలుడు పౌలు చెప్పాడు (గలతీ 3:17). దీన్నిబట్టి నిర్గమనం క్రీ.పూ. 1445లో, అంటే ఆదాము తరువాత 2,378 సంవత్సరాలకు జరిగి ఉండాలి.

**5.** సొలొమోను పాలనలో నాలుగవ సంవత్సరం (క్రీ.పూ. 965)

సొలొమోను ఇశ్రాయేలీయుల 3వ రాజు. ఇతనికి ముందు ఇతని తండ్రి దావీదు, సౌలు రాజ్యపాలన చేశారు. 1 రాజులు 6:1లో నిర్గమనం నుండి సొలొమోను పరిపాలనా కాలంలో నాలుగవ యేట ఆలయ నిర్మాణం ఆరంభం వరకు 480 సంవత్సరాలు గడిచాయని రాసి ఉంది. కాబట్టి లెక్క ప్రకారం ఇది క్రీ.పూ. 965. లేక ఆదాము తరువాత 2,858 సంవత్సరాలు.

సొలొమోను పరిపాలనలో నాలుగో సంవత్సరాన్ని ఇతర చరిత్ర గ్రంథాల నుంచి కూడా నిర్ణయించవచ్చు. ఇది మనకొక స్థిరమైన తేదీని ఇస్తున్నది. దీని ఆధారంగా వెనక్కి లెక్కించుకుంటూ పోయి నిర్గమకాండంలోను, అబ్రాహాము వాగ్దానం విషయంలోనూ నోవహు జలప్రళయం, ఆదాము గురించీ చెప్పిన కొన్ని తేదీలను నిర్ణయించవచ్చు. గత 100 సంవత్సరాలుగా వెలుగు చూసిన పురావస్తు పరిశోధనాంశాలను బట్టి బైబిలేతర చరిత్రలో క్రీస్తు పూర్వపు తేదీలలో కొన్ని మార్పులు చేసుకోవలసి వచ్చింది. వివిధ కాల నిర్ణయాలలో కనిపించే తేడాలకు కారణం ఇదే.

**6.** ఉత్తర రాజ్య పతనం (క్రీ.పూ. 721)

సొలొమోను మరణం తరువాత ఇశ్రాయేలు రెండు వేరువేరు రాజ్యాలుగా చీలింది. ఒకటి ఉత్తర రాజ్యం, లేక ఇశ్రాయేలు. రెండవది దక్షిణ రాజ్యం, లేక యూదా. ఉత్తర రాజ్యం క్రీ.పూ. 721లో అష్షూరు సామ్రాజ్యం చేతిలో పతనమై ఒక రాజ్యంగా ఉండకుండా పోయింది.

**7.** దక్షిణ రాజ్య పతనం (క్రీ.పూ. 586)

దక్షిణ రాజ్యం క్రీ.పూ. 586లో బబులోను వారి మూలంగా పతనమయింది. 70 సంవత్సరాలపాటు ప్రజలు శత్రు రాజ్యంలో ప్రవాసులుగా ఉన్నారు. ఆ తరువాత క్రీ.పూ. 516లో స్వదేశం తిరిగి చేరుకున్నారు.

**8.** యేసుక్రీస్తు జననం (క్రీ.పూ. 1)

మన ప్రభువు రాకడ తరువాత 6వ శతాబ్దానికి గానీ క్రీ.శ., క్రీ.పూ. వ్యవస్థను కనుగొనడం జరగలేదు. చారిత్రక సంభవాలన్నిటికీ ఆయన జననంతో సమన్వయపరచడం దీని ఉద్దేశం. సంఘం ఈ పద్ధతిని ప్రవేశపెట్టినప్పుడు హేరోదు రాజు పరిపాలనా కాలం గురించిన పొరపాటు అంచనాతో చేశారు (ఈ హేరోదు యేసు ప్రభువు పుట్టిన సమయంలో రాజు – లూకా 1:5). చాలా కాలం తరువాత 1 లేక 2 సంవత్సరాల తేడా వచ్చినట్టు కనుగొన్నారు. అయితే ఈ వ్యవస్థ అప్పటికే బాగా అలవాటైపోయింది. తేదీలన్నిటినీ మార్చడానికి బదులు, యేసు క్రీ.పూ. 1 లేక 2 లో జన్మించినట్టుగా చెప్పాలని నిర్ణయమయింది.

జనవరి 1 న ఆరంభమయ్యే జూలియస్ కేలెండరుకు, సెప్టెంబరుతో ఆరంభమయ్యే యూదు కేలెండరుకూ తేడా ఉంది. ఈ కారణం వల్లనే క్రీ.పూ. 1–2, లేక క్రీ.పూ. 966–965 వంటి తేదీలను మీరు చూస్తారు.

**9.** యేసుక్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానం (క్రీ.శ. 32–33)

బైబిలు పండితులలో ఎక్కువమంది యేసుక్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానాలకు క్రీ.శ. 32–33 ను స్థిరపరిచారు.

**10.** బైబిలు ఆఖరు పుస్తకం (క్రీ.శ. 96)

అపొస్తలుడు యోహాను పత్మసులో ద్వీపాంతర వాసం (ప్రకటన 1:9) ని ఈ తేదీ సూచిస్తున్నది. ఇది డొమిషియన్ చక్రవర్తి కాలంలో జరిగింది. దీనితో బైబిలు రచన పూర్తి అయింది (ప్రకటన 22:18–19).

## B. పాత నిబంధన గ్రంథాల కాలక్రమం

**1.** ఆదాము నుండి జలప్రళయం దాకా (క్రీ.పూ. 3898–2242) ఆది 1–5

**2.** జలప్రళయం నుండి అబ్రాహాముకు వాగ్దానం దాకా (క్రీ.పూ. 2242–1875) ఆది 6–12

**3.** అబ్రాహాము వాగ్దానం నుండి ఇశ్రాయేలీయుల నిర్గమం దాకా (క్రీ.పూ. 1875–1445) ఆది 12–50; యోబు గ్రంథం

**4.** నిర్గమం నుండి సొలొమోను పాలన 4వ యేడు దాకా (క్రీ.పూ. 1445–965)

1) నిర్గమకాండము

2) లేవీయకాండము

3) సంఖ్యాకాండముమ

4) ద్వితీయోపదేశకాండము

5) యెహోషువ

6) న్యాయాధిపతులు

7) రూతు

8) 1 సమూయేలు

9) 2 సమూయేలు

10) 1 రాజులు 1-5

11) కీర్తనలు

12) 1 దినవృత్తాంతములు

**5.** సొలొమోను పాలన 4వ యేడు నుండి యూదా పతనం దాకా (క్రీ.పూ. 965-586)

1) 1 రాజులు 6:22

2) 2 రాజులు

3) 2 దినవృత్తాంతములు

4) సామెతలు

5) ప్రసంగి

6) పరమగీతము

7) ఓబద్యా

8) యోవేలు

9) యోనా

10) ఆమోసు

11) హోషేయా

12) మీకా

**6.** బబులోను ప్రవాసకాలం (క్రీ.పూ. 586-516)

1) యిర్మీయా

2) విలాపవాక్యములు

3) యెహెజ్కేలు

4) దానియేలు

**7.** బబులోను చెర తరువాత కాలం - పాత నిబంధన ముగింపు (క్రీ.పూ. 516-400)

1) ఎజ్రా

2) నెహెమ్యా

3) జెకర్యా

4) హగ్గయి

5) మలాకీ

## C. పాత నిబంధన గ్రంథాల కాలక్రమం

కొత్త నిబంధన ప్రేరిత గ్రంథాలను ఆయా రచయితలు వివరించిన కాలాలను సాధారణంగా ఈ విధంగా పరిగణిస్తారు.

**1.** క్రీస్తు జీవితం, ఆది సంఘ కాలం చరిత్రాంశాలు (క్రీ.శ. 55-85)

1). మత్తయి

2) మార్కు

3) లూకా

4) యోహాను

5) అపొస్తలుల కార్యములు

**2.** సంఘం కోసం రాసిన పత్రికలు (క్రీ.శ. 46-85)

1) యాకోబు

2) గలతీయులకు

3) 1 థెస్సలొనీకయులకు

4) 2 థెస్సలొనీకయులకు

5) 1 కొరింథీయులకు

6) 2 కొరింథీయులకు

7) రోమీయులకు

8) ఫిలేమోను

9) ఎఫెసీయులకు

10) కొలొస్సయులకు

11) 1 తిమోతి

12) తీతు

13) 2 తిమోతి

14) హెబ్రీయులకు

15) 1 పేతురు

16) 2 పేతురు

17) యూదా

18) 1 యోహాను

19) 1 యోహాను

20) 2 యోహాను

21) 3 యోహాను

**3.** ప్రవచనం (క్రీ.శ. 96)

ప్రకటన

# విభాగం 5

## బైబిలు పఠనకు సిద్ధబాటు

గత రెండు విభాగాలలో గత కాలంలో జరిగిన ప్రధాన సంభవాలను ఎరిగి ఉండడంలోని ప్రాధాన్యతను నేర్చుకున్నాము (విభాగం 3). అంతేగాక వాటి వరుస క్రమాన్ని కూడా గుర్తించాలని నేర్చుకున్నాము (విభాగం 4). బైబిలు చదివేటప్పుడు తప్పకుండా అడగవలసిన ముఖ్యమైన ప్రశ్నకు జవాబును పొందడానికి సాయపడే పునాదిని ఇక్కడ నిర్మిస్తున్నాము. “ఎప్పుడు?’ అనేదే ఆ ప్రశ్న. మనం బైబిలును అర్థం చేసుకొనేందుకు ప్రయత్నిస్తుండగా “సత్య వాక్యమును సరిగా” విభజించడానికి (2 తిమోతి 2:15) అవసరమైన ప్రశ్నలకు అస్తమానం జవాబులు వెదుకుతూ ఉంటాము. మన ప్రశ్నలన్నిటినీ దేవుడు తన చెంతకు తీసుకు రమ్మంటున్నాడు (మత్తయి 7:7–8).

ప్రతి వచనంలోనూ మనం అడగవలసిన ప్రాథమికమైన ప్రశ్నలు ఎవరు, ఏమిటి, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు, ఎలా అనే సాధారణ ప్రశ్నలే. క్రైస్తవ జీవితం గురించిన రెండు మౌలికమైన ప్రశ్నలను మనసులో ఉంచుకొని వీటికి జవాబులు పరిశీలించాలి. ఇవి మన యేసుక్రీస్తు ప్రభువుతో మరింత సన్నిహితమైన వ్యక్తిగత నడకకు మనకెలా సహాయపడతాయి? (ఫిలిప్పీ 3:10). మనం ఎలా జీవించాలి? (యోహాను 7:17).

### A. ప్రతి వచనం కోసమూ ఆరు ప్రాథమిక ప్రశ్నలు

**1.** “ఎవరు?”

“ఎవరు?” అనే ప్రశ్న అడుగుతున్నప్పుడు మాట్లాడుతున్నదెవరు? మాట్లాడుతున్నది ఎవరితో అని తెలుసుకోగోరుతున్నాము. ఆది 22:2 లో ఒక ఉదాహరణ. అతని ఏకైక కుమారుని తనకు బలిగా అర్పించమని దేవుడు అబ్రాహాముతో మాట్లాడుతున్నాడు. ఈ సన్నివేశంలో దేవుడు వేరెవరితోనో గాక అబ్రాహాముతో నేరుగా మాట్లాడాడు. కాబట్టి వాక్యం వినేవారుగా ఆ ఆజ్ఞకు మనం బద్ధులం కాదు.

**2.** “ఏమిటి?”

ఈ ప్రశ్న అక్కడ చెబుతున్నదాని వాస్తవికతను ఎత్తి చూపుతున్నది. ప్రకటన 5లో యేసుక్రీస్తును ‘గొర్రెపిల్ల’ అనడం కనిపిస్తున్నది. అంటే ఆయన బొచ్చుతో ఉండి నాలుగు కాళ్ళున్న జంతువని కాదు. ఇది పాపం కోసం ఆయన బలి అయిపోయిన సంగతినే సూచిస్తున్నది (యోహాను 1:29). ఇది వాస్తవం.

**3.** “ఎప్పుడు?”

“ఎప్పుడు?” అన్న ప్రశ్న ఒక వాక్యభాగం సూచిస్తున్న సమయ పరిస్థితి తెలుపుతుంది. ఉదాహరణకు అబ్రాహాము తన సవతి చెల్లెలు శారాని వివాహమాడడం అక్రమంగా అనిపించవచ్చు. అయితే మోషే ధర్మశాస్త్రం రాకమునుపు ఇలాటి వివాహం జరిగిందని పఠిత అర్థం చేసుకుంటే సమస్య ఉండదు. ధర్మశాస్త్రంలో ఇలాటి వివాహాలు నిషేధించారు. ధర్మశాస్త్రం లేనప్పుడు ఇలాటి వ్యక్తిగత పాపం ఒక సమస్య కాదు (రోమా 4:15). అబ్రాహాము విషయంలో ఇలాటి రక్త సంబంధిని వివాహమాడడం పాపం కాదు. ‘ఎప్పుడు?’ అనే ప్రశ్నకు స్పష్టమైన జవాబు పూర్తి అవగాహనకు చాలా కీలకం.

**4.** “ఎక్కడ?”

ఒక వాక్యభాగం భౌగోళికంగా ఏ ప్రాంతంల, ఏ సంస్కృతిలో రాయడిందో ‘ఎక్కడ’ అనే ప్రశ్న సూచిస్తుంది. తరచుగా బైబిల్లో ‘యెరూషలేమునకు ఎక్కిపోయి’ వంటి పదబంధాలు కనిపిస్తాయి. అనేక సంస్కృతుల్లో ఎక్కిపోవడం అంటే ఉత్తర దిశగా ప్రయాణించడం అని అర్థం. అయితే ఇక్కడ బైబిలు ఉద్దేశం ఎత్తు ప్రదేశానికి వెళ్ళడమే తప్ప దిశ గురించి కాదు. యేసు గలిలయ నుండి బయలుదేరి యెరూషలేముకు వెళ్తున్నాడంటే ఆయన నిజానికి దక్షిణానికి పయనిస్తున్నాడు. అయితే పైపైకి ఎత్తు ప్రదేశాలకు వెళ్తున్నాడు.

**5.** “ఎందుకు?”

‘ఎందుకు?’ అనేది తరచుగా జవాబివ్వడానికి కష్టమైన ప్రశ్న. ఎక్కువసార్లు వేరే వాక్యభాగాలు చదవడం ద్వారా జవాబు లభిస్తుంది. యెషయా 7:14లో ఉన్న “కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును” అనే వాక్యభాగాన్ని చదివితే కన్యక ఎందుకు? అనే ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి జవాబుగా “దేవుడు అలా జరగాలని ఉద్దేశించాడు” అని జవాబు చెప్పవచ్చు. అయితే అది సరైన జవాబే అయినా పూర్తి జవాబు కాదు.

దీనికి జవాబు వెదుకుతుండగా మనం రోమా 5లోని వాక్యభాగం చూడవచ్చు. మానవజాతిపై ఆదాము పాపం ఎలాంటి ప్రభావం చూపిందో అక్కడ తెలుస్తుంది. ఆదాము ద్వారా మానవజాతికి చెందిన ప్రతివానికీ పాప స్వభావం సంక్రమించింది. యేసుకు మానవమాత్రుడైన తండ్రి ఉన్నట్టయితే ఆయనకు కూడా పాప స్వభావం ఉండేది. ఈ విషయంలో “ఎందుకు?” అనే ప్రశ్నకు జవాబు పాప పరిహారం చెల్లించడానికి క్రీస్తుకు ఉన్న అర్హతల దృష్ట్యా చాలా కీలకం.

**6.** “ఎలా?”

‘ఎలా?’ అనే ప్రశ్నకు కూడా కొన్నిసార్లు జవాబు కష్టం. “యేసు నీటిపై ఎలా నడిచాడు?” అని అడిగామనుకోండి. ఆయన పరిశుద్ధాత్మపై ఆధారపడ్డాడు (లూకా 4:18) అని చెప్పి ఊరుకోవలసి వస్తుంది. “మానవజాతికి స్వంతగా నిర్ణయించుకునే అధికారం ఉన్నప్పుడు దేవుడు చరిత్రను ఎలా అదుపు చేయగలడు? అని అడగవచ్చు. దీనికి జవాబు అంత సులభం కాదు. దీనిని తరువాత అధ్యయనం చేద్దాము.

## B. రెండు ప్రాముఖ్యమైన వ్యక్తిగత ప్రశ్నలు

**1.** మనం యేసుక్రీస్తు ప్రభువుతో మరింత సన్నిహిత సంబంధం ఏర్పడేందుకు ఇదెలా తోడ్పడుతుంది?

మనం అడగదగిన అత్యంత ప్రాముఖ్యమైన ప్రశ్న ఇది. దేవుని వాక్య పఠన ద్వారా మనం సంపాదించిన జ్ఞానాన్ని మన విశ్వాసానికి జోడించాలి (హెబ్రీ 11:6). తద్వారా ప్రభువుతో మన సంబంధం ఎదుగుతుంది. దేవుని వాక్యం నిర్దోషమైనదిగా, ఆధారపడినదిగా మనం ఎంచి నమ్మకముంచాలి. తత్ఫలితంగా ప్రభువుతో సంబంధం ఆయన ప్రేమలో పునాదులు కలిగి, మానవ అవగాహనకు మించి ఉంటుంది. అపొస్తలుడు పౌలు ఎఫెసీ 3:14–19 లో దీనినే స్పష్టంగా చెప్పాడు.

*“ఈ హేతువు చేత పరలోకమునందును, భూమి మీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్లూని మీరు అంతరంగ పురుషుని యందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తి గలవారు కావలెనని ప్రార్థించుచున్నాను.”*

దేవుని వాక్కును కేవలం మేధోసంబంధమైన కారణాలతో, దేవుని పట్ల, ఇతరుల పట్ల ప్రేమలో ఎదగడం కోసం కాకుండా పఠిస్తున్నట్టయితే (మార్కు 12:29–31) మనం అహంకారులంగా మారుతున్నామన్నమాట (1 కొరింథీ 8:1). ఈ భూమిపై ఉన్న వారందరికంటే ఎక్కువగా దైవశాస్త్రం ఎరిగియున్న అపొస్తలుడు పౌలు (2 కొరింథీ 12:1–4), “ఆయనను ఎరుగు నిమిత్తము” (ఫిలిప్పీ 3:10) అనడంలో తనకున్న కోరికలన్నిటిలోకీ అతి ప్రాముఖ్యమైన దానిని వ్యక్తపరిచాడు. పరిసయ్యుడుగా పౌలు ఇంతకుముందే మేధో సంబంధమైన ప్రయాణాలు జరిగించాడు. కాని ఇప్పుడు క్రైస్తవుడుగా సజీవ దేవునితో అత్యంత ప్రధానమైన సంబంధాన్ని వెంటాడడం ఆరంభించాడు.

దేవుని వాగ్దానాల కోసం చూడండి. “మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును, జ్ఞానమందును అభివృద్ధి” పొందగలిగేలా (2 పేతురు 3:18) వాటిపై నమ్మకముంచండి.

## 2. మనమెలా జీవించాలి?

మనం పరిస్తున్న వచనాలను మనం అర్థం చేసుకోవడం మొదలుపెట్టాక అది మన దైనందిన జీవితానికి ఎలా అన్వయిస్తుందో అర్థం చేసుకోవాలి. హెబ్రీ 12:1–3 లో ఈ విషయం గురించి చక్కగా రాసి ఉంది. 1,2 వచనాలు ఇలా చెబుతున్నాయి,

*"ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘము వలె మనలను ఆవరించి యున్నందున మనము కూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దాని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆశీనుడైయున్నాడు."*

ఈ రెండు వచనాలలో హీబ్రూ పత్రిక రచయిత ఎన్నుకొన్న పదచిత్రం పరుగు పందెం. కూర్చుని ఉన్న జనం చూస్తూ ఉన్నారు (11వ అధ్యాయంలో ఉన్న వీరులు). పరుగు పందెంలో దూరం వెళ్ళాలి. వేగం కూడా అవసరం. గెలిచిన వ్యక్తికి గౌరవనీయమైన స్థానం దక్కుతుంది. తనకు బరువుగా ఉండే వాటన్నిటినీ, తూలి పడేలా చేసే అడ్డంకులన్నింటినీ అతడు వదిలించుకుంటాడు. అతని కన్నులు గురి మీదనే ఉంటాయి. అక్కడ ఆ పందెం ఇప్పటికే ముగించినవాడు (యేసుక్రీస్తు) నిలబడి ఉన్నాడు. తనకు కలగనున్న ఆనందం ఎలాటి అలసటనైనా అధిగమిస్తుంది. కాబట్టి పందెగాడు సహిస్తాడు.

3 వ వచనంలో ఇలా రాయడం ద్వారా పై రెండు వచనాలను మన జీవితాలకు అన్వయిస్తాడు,

*"మీరు అలసటపడకయు మీ ప్రాణములు విసుకకయు ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి."*

మనం క్రీస్తు నిమిత్తం పరీక్షలను, వ్యతిరేకతలను, నొప్పిని, వేదనను, అవమానాన్నీ, అప్రతిష్ఠనూ ఎదుర్కొంటున్నప్పుడు మన నాయకుణ్ణి మనసులోకి తెచ్చుకుని ఆయన మూలంగా ప్రోత్సాహం పొందాలి. " మన ప్రధాన యాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను" (హెబ్రీ 4:15) అని గ్రహించాలి.

## C. అన్ని ప్రశ్నలకూ జవాబు చెప్పలేకపోతే ఏం?

ప్రశ్నలు, వాటి జవాబులు ప్రాముఖ్యమే. అయితే సజీవ దేవునితో మన సంబంధం విశ్వాసంపై ఆధారపడిందని మనం గుర్తుంచుకోవాలి (ఎఫెసీ 2:8–9; కొలస్సీ 2:6). ఈ జీవిత కాలంలో మనం వెదికే జవాబులన్నీ మనకు లభించవు. అయితే మన ప్రశ్నలన్నిటికీ ఒకానొక సమయంలో జవాబు దొరుకుతుందని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు (1 కొరింథీ 13:12). మనలను జీవితంలో నడిపించడానికి సరిపడినంత సమాచారం లేఖనాలలో ఉంది.

అధ్యాయం 2

# పాత నిబంధన అవలోకనం

# పరిచయం

ఇది పాత, కొత్త నిబంధన గ్రంథాల సంక్షిప్త అవలోకన. పఠితకు గ్రంథకర్త, రచనా కాలం, ముఖ్య పాత్రలు, ముఖ్యాంశాలు మొదలైన వాటితోబాటు పుస్తకంలో క్రీస్తు ఏ విధంగా సాక్షాత్కరిస్తున్నాడో తెలియపరచడం దీని లక్ష్యం. ప్రతి పుస్తకానికీ స్థూల వివరణ కూడా ఇవ్వడం జరిగింది.

బైబిల్లోని ప్రతి గ్రంథాన్నీ అవలోకించడం ప్రతి బైబిలు విద్యార్థికీ ఎంతో ప్రాముఖ్యం. తద్వారా బైబిల్లోని ముఖ్య సంఘటనల గురించీ, ముఖ్యాంశాల గురించీ ఒక స్థూలమైన అవగాహనకు అతడు చేరుకోగలుగుతాడు. దేవుని వాక్య పఠనలో మనం ఎంత సమయం గడిపితే అంతగా పరిచయం ఏర్పడుతుందన్నది స్పష్టమే. అయితే ఈ పాఠ్యాంశాల కూర్పును బట్టి మొదటగా ఒక సమగ్రమైన అవగాహన కలగాలన్నది మా గురి. ఆ తరువాత వివరాలలోకి వెళ్ళవచ్చు. మొదటి అధ్యాయంలో మొత్తంగా బైబిలంతటి గురించిన సమీక్ష ఉంది. ఈ అధ్యాయంలో ఒక్కొక్క పుస్తకం గురించి సమీక్షించడంపై దృష్టి కేంద్రీకరించబోతున్నాము.

## పాత, కొత్త నిబంధనల తులనాత్మక విశ్లేషణ

బైబిల్లోని పుస్తకాలన్నిటిలోనూ అంతర్గతంగా కనిపించే మూలాంశం, నిరీక్షణ క్రీస్తే. అనేక సందర్భాలలో లేఖనాలన్నిటి ముఖ్యాంశం తానేనని క్రీస్తు చెప్పాడు.

1. మత్తయి 5:17 లో ఇలా అన్నాడు : “లేఖనములను నేరవేర్చుటకే గాని, కొట్టివేయుటకు నేను రాలేదు.”
2. ఎమ్మాయి దారిలో శిష్యులతో నడుస్తూ ఉన్న సన్నివేశం గురించి లూకా ఇలా రాశాడు : “మోషేయు, సకల ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెను.”
3. ఆ సాయంత్రం ప్రభువు తన పదిమంది శిష్యులతో మాట్లాడాడు. దీన్ని గురించి లూకా 24:44–47లో ఇలా రాశాడు, “అంతట ఆయన – మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను. అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరిచి – క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది.”
4. యోహాను 5:39,40లో యూదులతో వాదిస్తూ యేసు ఇలా అన్నాడు, “లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. అయితే మీకు నిత్యజీవము కలుగునట్లు మీరు నా యొద్దకు రానొల్లరు.”

ఇది గాక ప్రకటన 19:10 లో “యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచన సారము” అని రాసి ఉంది. వేరే మాటల్లో చెప్పాలంటే అసలు ప్రవచనం ప్రయోజనం, స్వభావం, ఆ మాటకొస్తే మొత్తంగా లేఖనాల ఉద్దేశం యేసుక్రీస్తును వెల్లడించడమే. మనిషి పతనం, అతనికి ఉన్న అవసరం దృష్ట్యా పాత కొత్త నిబంధనల ముఖ్యాంశం క్రీస్తేనన్నది స్పష్టం. ఎందుకంటే మనకు శాశ్వత జీవం, సమృద్ధి జీవం ఆయన ద్వారానే సాధ్యం (యోహాను 10:10).

| పాత నిబంధన | | |
|---|---|---|
| ధర్మశాస్త్రం – క్రీస్తుకు పునాది<br>చరిత్ర – క్రీస్తుకు సిద్ధబాటు<br>కావ్యం – క్రీస్తుకై ఆశాభావం<br>ప్రవచనం – క్రీస్తుకై ఎదురుచూపు | సిద్ధబాటు<br>పునాది | మెస్సీయ రక్షకుని రాకకు పాత నిబంధన పునాది వేస్తుంది.<br>ప్రవక్తగా, యాజకునిగా, రాజుగా హింసలపాలయ్యే రక్షకునిగా వస్తాడని ఎదురుచూస్తున్నది.<br>పరిపాలించక మునుపు మానవ పాపం కోసం ఆయన మరణించాలి. |

# విభాగం 1

## ధర్మశాస్త్రం : మొదటి అయిదు పుస్తకాలు

బైబిల్లోని మొదటి 5 పుస్తకాలను పంచ కాండాలు అంటారు. వీటిని ధర్మశాస్త్ర గ్రంథాలు అని కూడా అంటారు. ఎందుకంటే ఇశ్రాయేలు వారికి దేవుడు మోషే ద్వారా ఇచ్చిన ధర్మశాస్త్రం, ఆజ్ఞలు ఇందులో ఉన్నాయి. వీటిని మోషే రాశాడు. ద్వితీయోపదేశకాండం చివరి భాగం అతని మరణం గురించి తెలుపుతున్నది గనుక అది తప్ప మిగతా భాగాలన్నీ మోషే వ్రాశాడు. క్రీస్తు రాకడకు ఈ 5 పుస్తకాలూ పునాది వేస్తున్నాయి. ఎందుకంటే ఇశ్రాయేలు జాతిని ఉనికిలోకి తేవాలని దేవుడు సంకల్పించాడు. దేవుడు ఎన్నుకున్న ప్రజగా ఇశ్రాయేలీయులు పాత నిబంధనకు సంరక్షకులయ్యారు. నిబంధన వాగ్దానాలను వారు అందుకున్నారు. మెస్సీయ జన్మించనున్న జాతి అయ్యారు (రోమా 3:2; 9:1-5).

## ఆదికాండం
## (ఆరంభాల గ్రంథం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

మోషే ఈ గ్రంథం రాశాడు. ఆదికాండం అంటే 'ఆరంభాలు.' దీనిని సెప్టువజింటు అనువాదం నుంచి తీసుకున్నారు. ఇది హీబ్రూ పాత నిబంధనకు గ్రీకు అనువాదం.

### రచనా కాలం

క్రీ.పూ. 1450-1410

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ఆదికాండాన్ని యథాలాపంగా చదివినా అందులోని దీవెన, శాపాలు అనే ముఖ్యాంశం వ్యక్తమవుతుంది. విధేయత విశ్వాసాలకు ఏదేను వనంలో వలెనే దీవెనలున్నాయి. అవిధేయతకు శాపముంది. గ్రంథమంతా ఈ అంశం మీదా, దానికి వ్యతిరేకాంశం, అంటే శాపం మీదా ఆధారపడింది. అయితే ఒకవేళ దీని ముఖ్యాంశం అబ్రాహాము, అబ్రాహాము నిబంధన సాయంతో ఒక జాతిని ఎంపిక చేసుకోవడం అనుకోవచ్చు. అబ్రాహాము ద్వారా దేవుడు జాతులను ఆశీర్వదించనున్నానని వాగ్దానం చేశాడు (ఆది 12:1-3; 15:1-21).

ఆదికాండం అంటే 'ఆరంభాలు' మాత్రమే కాదు. ఇది అన్నిటి ఆరంభాల పుస్తకం. ఆదికాండం గ్రంథం చారిత్రకంగా ఆరంభ గ్రంథం. తరువాత వచ్చిన వెల్లడింపు అంతా ఇందులోనుండే మొదలవుతుంది. ఆదికాండంలో బైబిల్లోని ముఖ్యాంశాలన్నిటి మూలం ఉంది. ఇందులో అనేక ఆరంభాలు ఉన్నాయి. ఈ విశ్వం ఆరంభం అయింది. స్త్రీ పురుషులు, మానవ పాపం, మానవజాతి పతనం, దేవుని రక్షణ వాగ్దానం; మెస్సీయ, రక్షకుని జాతిగా ఇశ్రాయేలు గురించి దేవుని ప్రత్యేక ప్రయోజనాన్ని బట్టి ఆయన ఎన్నుకొన్న జాతిగా వారి ఆరంభం, ఇవన్నీ ఆదికాండంలో ఉన్నాయి. ఆదికాండంలో మనం ఆదాము, హవ్వ, శోధకుడైన సాతాను, నోవహు, జల ప్రళయం, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు, అతని సోదరులు మొదలైనవారి గురించి నేర్చుకుంటాము. వివాహం, కుటుంబం, పని, పాపం, హత్య, మరణదండన, బలులు, జాతులు, భాషలు, నాగరికత, విశ్రాంతి దినం, ఒకే ప్రపంచ ప్రభుత్వానికై మొదటి ప్రయత్నం, బబులోనులో ఆరంభమైన మొట్టమొదటి మతం మొదలైనవి ఉన్నాయి. బైబిలు చారిత్రిక వెల్లడి. చరిత్రలో దేవుని కార్యకలాపాలను ఇది గ్రంథస్థం చేస్తున్నది.

ఆదికాండంలో సామాన్యంగా కనిపించే మాటలు "(ఫలానా వ్యక్తి) వంశావళి ఇదే." భూమ్యాకాశాల సృష్టితో మొదలై ఇశ్రాయేలు పితరుల కాలందాకా ముఖ్యమైన సంఘటనల, వ్యక్తుల విషయంలో ఏమి జరిగిందో ఆ సమాచారాన్ని ఇచ్చేందుకు తరువాతి విభాగాన్ని పఠితకు పరిచయం చేసేటందుకు ఈ మాటలు 11 సార్లు ఆదికాండంలో కనిపిస్తాయి.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

నిర్గమ కాండంలో రెండు అంశాలు ఉంటాయి (1) విమోచనం పస్కా ఆచారంలో వ్యక్తమవుతున్నది. (2) ఈజిప్టు బానిసత్వం నుండి విడుదల ఎర్ర సముద్రం దాటడం ద్వారా వ్యక్తమయింది.

ఈజిప్టులో రెండు వందలకన్నా ఎక్కువ సంవత్సరాలు అభివృద్ధి చెందిన తరువాత దేవుడెన్నుకున్న ప్రజలు అంటే ఇశ్రాయేలు జాతి కథనాన్ని నిర్గమకాండం కొనసాగిస్తున్నది. ఈజిప్టు నుండి వారి విమోచన, ధర్మశాస్త్రం ఇవ్వడం ఈ పుస్తకంలో ఉన్నాయి. ప్రజలను ఈజిప్టు దాస్యంలో నుంచి విడిపించి కనాను వాగ్దాన భూమికి నడిపించనున్న మోషే జననం, చరిత్ర, దేవుని పిలుపు ఈ గ్రంథంలో రాసి ఉన్నాయి. పస్కా గొర్రెపిల్ల మూలంగా తొలిచూలు సంతానం చనిపోకుండా కాపాడడం, పది తెగుళ్ళు, ఎర్ర సముద్రం దాటడం మొదలైన కార్యాల ద్వారా దేవుడు తాను ఏ ఫరో కంటే కూడా శక్తిమంతుడే గాక, సార్వభౌమిక ప్రభువైన యెహోవాననీ, విమోచన, వెల్లడింపు ఇచ్చే దేవుడననీ తన ప్రజలకు కనపరచుకొంటున్నాడు.

ప్రజలు ఎర్ర సముద్రం దాటి అరణ్య ప్రాంతంలో ప్రవేశించాక దేవుడు తన న్యాయవంతమైన ధర్మశాస్త్రాన్ని వారికిచ్చి వారు తనకు ప్రియమైన సొత్తు అనీ, యాజక రాజ్యంగా, పరిశుద్ధ ప్రజగా, జాతులందరికీ తన సాక్షులుగా (నిర్గమ 19:4-7) ఉండాలనీ ప్రకటించాడు. పది ఆజ్ఞలతో సహా ఈ పవిత్ర ధర్మశాస్త్రం దేవుని పవిత్రతను ప్రదర్శిస్తున్నది. దేవుణ్ణెలా ప్రేమించాలో, ఒకరినొకరు ఎలా ప్రేమించుకోవాలో నేర్పిస్తున్నది. ఈ వరుస క్రమంలో అందరూ దేవుని పరిశుద్ధత ప్రమాణాలను చేరుకోలేకపోతున్న సత్యాన్ని కూడా ఇది చూపిస్తున్నది. క్షమాపణ దయచేసే దేవుణ్ణి సమీపించవలసిన ఉపాయం ప్రతి ఒక్కరికీ అవసరం. ఇది ప్రత్యక్ష గుడారంలో, బలులలో, లేవీయ యాజకత్వంలో లభ్యమయింది.

## ముఖ్యపాత్రలు

మోషే, అహరోను, మిర్యాము, ఫరో

## నిర్గమకాండంలో క్రీస్తు దర్శనం

నిర్గమ కాండంలో క్రీస్తును గురించిన సూటియైన ప్రవచనం లేకున్నా రక్షకుని రమ్య సాదృశ్యాలెన్నో ఉన్నాయి. అనేక విధాలుగా మోషే క్రీస్తుకు సాదృశ్యం. ద్వితీ 18:15 ప్రవక్తగా మోషే క్రీస్తుకు ముంగుర్తు అని తెలుపుతున్నది. ఈ ఇద్దరూ విమోచనకర్తలే. ఇద్దరికీ పుట్టుకలోనే గండం ఉంది. ఇద్దరూ తమ అధికారం వదులుకుని ప్రజలను ఆదుకున్నారు. మధ్యవర్తులుగా, ధర్మశాస్త్ర ప్రదాతలుగా, విమోచకులుగా ఉన్నారు.

పస్కా ఆచారం పాపరహితమైన దేవుని గొర్రెపిల్ల క్రీస్తుకు స్పష్టమైన సాదృశ్యం (యోహాను 1:29,36; 1 కొరింథీ 5:7).

<u>ఏడు పండుగలు</u>, ప్రతిదీ రక్షకుని ఏదో ఒక లక్షణాన్ని ప్రతిబింబిస్తుంది.

అసలు <u>నిర్గమనమే</u> క్రీస్తు మరణం, సమాధి, పునరుత్థానాలలో మన ఐక్యతను సూచిస్తున్నది. పౌలు దీనిని మన బాప్తిస్మంతో ముడిపెట్టాడు (1 కొరింథీ 10:1-2; రోమా 6:2-3).

<u>మన్నా, మంచి నీరు</u> ఇవి రెండూ క్రీస్తుకు సాదృశ్యాలు (యోహాను 6:31-35; 48-63; 1 కొరింథీ 10:3-4).

<u>ప్రత్యక్ష గుడారం</u> నిర్మించిన సరంజామా, రంగులు, ఉపకరణాలు, ఏర్పాటు, అందులో అర్పించిన బలులు, ఇవన్నీ రక్షకుణ్ణే సూచిస్తున్నాయి (హెబ్రీ 9:1-10:18).

ప్రధాన యాజకుడు చాలా స్పష్టంగా క్రీస్తు వ్యక్తిత్వానికీ, పరిచర్యకూ ముంగుర్తు (హెబ్రీ 4:14-16; 9:11-12,24-28).

## స్థూల వివరణ

**1.** ఈజిప్టు నుండి విముక్తి -1:1-18:27

1. బానిసత్వంలో (అణచివేతలో) (1:1-12:32)
2. విడుదల (రక్తం మూలంగా, శక్తిమూలంగా విమోచన) (12:33-14:31)

ఆయనతో నడవడం (2) యాజక జాతిగా తన పిలుపును ఆ జాతి నిలుపుకోవడం, ఎలానో నేర్పించడం లేవీకాండం ఉద్దేశం. లేవీకాండంలోని మూల అంశం పరిశుద్ధత. శుద్ధీకరణ అంటే ఒక వ్యక్తిని పవిత్రునిగా చేయడం. యాజకుని మధ్యవర్తిత్వం ద్వారా, బలి మూలంగా మాత్రమే పవిత్రుడైన దేవుణ్ణి మనం సమీపించగలం.

### ముఖ్యపాత్రలు

మోషే, అహరోను

### లేవీయకాండంలో క్రీస్తు దర్శనం

నిర్గమకాండంలో వలె లేవీకాండంలో క్రీస్తు సూచనలెన్నో కనిపిస్తాయి.

ఐదు బలి అర్పణలూ క్రీస్తు పాపరహిత జీవితంలో, తండ్రి పట్ల చూపిన విధేయతలో, మనం దేవునితో సహవాసం చేయగలిగేటందుకు ఆయన చేసిన పనినీ, ఆయన వ్యక్తిత్వాన్నీ ప్రతిబింబిస్తున్నాయి.

ప్రధాన యాజకుడు లేవీకాండంలో క్రీస్తుకు ముఖ్య సాదృశ్యం.

ఏడు పండుగలు రక్షకునికి చక్కని సాదృశ్యాలు. ఆయన పరిపూర్ణత, మనకు బదులుగా ఆయన చేసిన బలి, పునరుత్థానం, విమోచన కార్యం గురించి మనకు నేర్పిస్తున్నాయి.

### స్థూల వివరణ

**1.** బలి అర్పణ విధులు – 1:1–17:16

1. దేవుని సమీపించడం కొరకు (1:1–17:16)
2. యాజకుల కొరకు (8:1–10:20)
3. పవిత్రత గురించి (11:1–15:33)
4. జాతీయ విమోచన గురించి (16:1–17:16)

**2.** పవిత్రీకరణ విధులు

1. దేవుని ప్రజల కొరకు (18:1–27:34)
2. దేవుని యాజకుల కొరకు (18:1–20:27)
3. ఆరాధనలో (23:1–24:23)
4. కనాను దేశంలో (25:1–26:46)
5. మొక్కుబడుల విషయం (27:1–34)

## సంఖ్యాకాండము
## (ఎడారి ప్రయాణాలు)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఈ పుస్తకం మోషే రాశాడు. మొదట సీనాయి పర్వతం దగ్గరా, మరలా మోయాబు మైదాన భూముల్లో ఇశ్రాయేలు ప్రజల జనాభా లెక్కలు తీసుకొన్నదానిని బట్టి (1, 26 అధ్యాయాలలో) దీనికి ఈ పేరు వచ్చింది.

### రచనా కాలం

క్రీ.పూ. 1450–1410

# ద్వితీయోపదేశకాండము
# (ధర్మశాస్త్రం పునస్సమీక్ష)

## గ్రంథకర్త, గ్రంథ నామము

ఈ పుస్తకం మోషే రాశాడు. రెండవసారి ధర్మశాస్త్రాన్ని ఇవ్వడం అని ఈ శీర్షిక అర్థం. 17:18 నుండి ఈ పేరు వచ్చింది. ద్వితీయోపదేశకాండం రెండవ ధర్మశాస్త్రం కాదు. సీనాయి వద్ద ఇచ్చిన మొదటి దాని సమీక్ష, విస్తరణ మాత్రమే.

## రచనా కాలం

క్రీ.పూ. 1410

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

మరచిపోతావేమో జాగ్రత్త. అరణ్యంలో 40 యేళ్ళు తిరుగులాడిన తరువాత ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశంలో ప్రవేశించబోతున్నారు. అంతకు ముందుగా దేవుడు వారికి చేసినదంతా వారు గుర్తు చేసుకోవలసి ఉంది (తామెవరో, దేవుడు తమకేం చేశాడో మర్చిపోయే ప్రమాదం ఉంది). దేశంలో తాము నిలిచి ఉండాలంటే దేవుని పవిత్ర ప్రజగా యాజక రాజ్యంగా పనిచేయాలంటే (ద్వితీ 4:1-8) వారు దేవుడు తమకు చేసిన దానినీ, ఆయన పవిత్ర చట్టాన్నీ విస్మరించకూడదు. ఈ ముఖ్యాంశంలో, ప్రయోజనంలో భాగంగా దేవుణ్ణి ప్రేమించి లోబడడం ఎంత ప్రాముఖ్యమో పిల్లలకు చెప్పవలసిన అవసరం కూడా ఈ పుస్తకం వివరిస్తున్నది. ఇశ్రాయేలుతో దేవుని నిబంధన తిరిగి వక్కాణించడంతో ద్వితీయోపదేశకాండం ముగుస్తున్నది (అధ్యా. 28). ఇంకా కొత్త నాయకునిగా యెహోషువ నియామకం (అధ్యా. 31), మోషే మరణం (అధ్యా. 34) ఇందులో ఉన్నాయి.

## ముఖ్యపాత్రలు

మోషే, యెహోషువ

## ద్వితీయోపదేశకాండంలో క్రీస్తు దర్శనం

18:16 లో మోషేను గురించిన మాటలు క్రీస్తు చిత్తరువులన్నిటిలోకీ బహు స్పష్టమైనది. “నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నావంటి ప్రవక్తను సహోదరులలో నుండి నీ కొరకు పుట్టించును అను మాట నీవు వినవలెను.” అంతేగాక క్రీస్తుకు ముంగుర్తుగా మోషే, క్రీస్తు కాకుండా మూడు పాత్రలనూ అంటే ప్రవక్త (34:10-12), యాజకుడు (నిర్గమ 32:31-35), రాజు (మోషే రాజు కాకపోయినా ఇశ్రాయేలుకు పరిపాలకుడుగా ఉన్నాడు - 344-5) గా వ్యవహరించిన ఏకైక వ్యక్తి.

## స్థూల వివరణ

**1.** పరిచయం - 1:1-5

**2.** చరిత్ర సమీక్ష - 1:6-4:43

1. సీనాయి కొండనుంచి కాదేషు బర్నేయ వరకు (1:6-16)
2. కాదేషు బర్నేయ వద్ద (1:19-46)
3. కాదేషు బర్నేయ నుండి మోయాబుకు (2:1-23)
4. యొర్దాను తూర్పు ప్రాంతం స్వాధీనం (2:24-3:20)
5. నాయకత్వం మార్పు (3:21-29)
6. నిబంధన సంక్షిప్త వివరణ (4:1-43)

# విభాగం 2
## చారిత్రక గ్రంథాలు

### పరిచయం

పాత నిబంధన వివిధ విభాగాలు ప్రతిదీ క్రీస్తును గురించి ప్రత్యేకమైన సమాచారాన్ని అందిస్తూ ఉంటాయి. యెహోషువ నుండి ఎస్తేరు వరకు రెండవ విభాగానికి చెందిన పుస్తకాలు ఉన్నాయి. వీటిలో ఇశ్రాయేలు జాతి చరిత్ర ఉంది. వీరు తమ వాగ్దాన దేశాన్ని స్వాధీన పరచుకున్న తరువాత అపనమ్మకం, అవిధేయత మూలంగా రెండు విడతలుగా చెరలోకి వెళ్ళిపోయి ఆ దేశాన్ని కోల్పోవడం ఈ పుస్తకాలు తెలియజేస్తున్నాయి. 800 సంవత్సరాల ఇశ్రాయేలు చరిత్రను తెలుపుతూ ఉన్న 12 గ్రంథాలు కనానును జయించి స్వాధీన పరచుకోవడం, న్యాయాధిపతుల పాలన, రాజుల ఏర్పాటు, ఉత్తర దక్షిణ రాజ్యాలుగా ఇశ్రాయేలు వేర్పాటు, ఉత్తర రాజ్యం అష్షూరువారి చేతిలో పతనం చెందడం, దక్షిణ రాజ్యం బబులోను చెరకు వెళ్ళిపోవడం, నెహెమ్యా, ఎజ్రా వంటివారి నేతృత్వంలో వారు యెరూషలేముకు తిరిగి రావడం మొదలైన విషయాలున్నాయి.

క్రీస్తు, లేక మెస్సీయ రాకకు ఈ గ్రంథాలు మనలను సిద్ధపరుస్తున్నాయి గనుక ఈ క్రింది విషయాలను ఇవి ప్రస్తావిస్తున్నాయి:

| చారిత్ర గ్రంథాలు - క్రీస్తుకై సిద్ధబాటు | | |
|---|---|---|
| యెహోషువ<br>న్యాయాధిపతులు<br>రూతు | జాతి తమ వాగ్దాన దేశాన్ని<br>వశపరచుకోవడం<br>పరపీడన | దేవుని పరిపాలన. జాతి దేవుని పరిపాలన కింద ఉన్న కాలం ఈ గ్రంథాలలో కనిపిస్తున్నది (1405–1443) |
| 1 సమూయేలు<br>2 సమూయేలు<br>1 రాజులు 1–10<br>1 రాజులు 1–10<br>2 రాజులు 1–17<br>2 రాజులు 18–25<br>1 దినవృత్తాంతములు<br>2 దినవృత్తాంతములు | జాతి స్థిరత్వం<br>జాతి పురోగతి<br>జాతి ఘనత<br>జాతి చీలిక<br>ఉత్తర రాజ్యం శిథిలం<br>దక్షిణ రాజ్యం చెర<br>ఆలయం ఏర్పాటు<br>ఆలయం నాశనం | రాజరికం. ఇశ్రాయేలు రాజరికం స్థాపనతో మొదలై క్రీ.పూ. 586 లో జాతి విధ్వంసం వరకు సమాచారం ఈ పుస్తకాలలో ఉంది |
| ఎజ్రా<br>నెహెమ్యా<br>ఎస్తేరు | ఆలయం పునరుద్ధరణ<br>యెరూషలేము పునర్నిర్మాణం<br>జాతి ప్రజల భద్రత | పునర్నిర్మాణం. 70 యేళ్ళ చెర (క్రీ.పూ. 605–536) తరువాత శేషించిన ప్రజ తమ మాతృభూమికి తిరిగి రావడం ఈ పుస్తకాలు వివరిస్తున్నాయి. |

### స్థూల వివరణ

**1.** కనానుపై దాడి – 1:1–5:12

1. యెహోషువ నియామకం (1:1–9)
2. ప్రజలకు యెహోషువ ఆజ్ఞ, వారి జవాబు (1:10–18)
3. యెరికో ఓటమి (2:1–24)
4. యొర్దాను దాటడం (3:1–17)
5. దాటిన సంఘటన స్మారకోత్సవం (4:1–24)
6. ప్రజానీకం ప్రతిష్ఠ (5:1–12)

**2.** కనాను ఆక్రమణ – 5:13–12:24

1. విజయానికై హెచ్చరిక. దివ్య సైన్యాధిపతి (5:13–15)
2. కేంద్రప్రాంతాల యుద్ధం (6:1–8:35)
3. దక్షిణ ప్రాంతాల యుద్ధం (9:1–10:43)
4. ఉత్తర ప్రాంతాల యుద్ధం (11:1–15)
5. విజయాల సమీక్ష (11:16–12:24)

**3.** కనాను పంపకాలు – 13:1–21:45

1. రెండున్నర గోత్రాల వారసత్వం (13:1–33)
2. కాలేబు వారసత్వం (14:1–15)
3. తొమ్మిదిన్నర గోత్రాల వారసత్వం (15:1–10:48)
4. ఆశ్రయ పురాలు (20:1–9)
5. లేవీయుల కోసం కొన్ని పట్టణాలు (21:1–45)

**4.** ముగింపు – 22:1–24:33

1. బలిపీఠం గురించి వివాదం (22:1–34)
2. యెహోషువ ఉపన్యాసం (23:1–24:28)
3. యెహోషువ మరణం (24:39–33)

## న్యాయాధిపతులు

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఈ గ్రంథం సమూయేలు రాశాడని సంప్రదాయ గాథలను బట్టి తెలుస్తున్నది. అయితే దీని గ్రంథకర్తృత్వం కొంత అనిశ్చితమే. న్యాయాధిపతుల కాలంలో రాసిన ఆయా వివరాలను సమూయేలు క్రోడీకరించి ఉండవచ్చు. నాతాను, గాదు వంటి ప్రవక్తలు కూడా ఈ సమాచారాన్ని సవరించి ఉండవచ్చు (1 దిన 29:29).

**2.** విమోచన - న్యాయాధిపతుల కాలం చరిత్ర, పరిపాలన - 3:1-16:31

1. మెసపొటేమియా జాతుల పీడ. ఒత్నీయేలు కలిగించిన విడుదల (3:7-11)
2. మోయాబీయుల పీడ, ఏహూదు కలిగించిన విడుదల (3:12-30)
3. ఫిలిష్తీయులపై షమ్గరు విజయం (3:31)
4. కనానీయుల పీడ. దెబోరా బారాకులు తెచ్చిన విడుదల (4:1-5:31)
5. మిద్యానీయుల పీడ. గిద్యోను విడుదల (6:1-8:35)
6. అబీమెలెకు నిరంకుశత్వం (9:1-2)
7. తోలా న్యాయాధిపతి పరిచర్య (10:1-2)
8. యాయీరు న్యాయాధిపతి పరిచర్య (10:3-5)
9. అమ్మోనీయుల పీడ. యెఫ్తా కలిగించిన విడుదల (10:6-12:7)
10. ఇబ్సాను న్యాయాధిపతి పరిచర్య (12:8-10)
11. అబ్దోను న్యాయాధిపతి పరిచర్య (12:13-15)
12. ఫిలిష్తీయుల పీడ. సంసోను పరిచర్య (13:1-16:31)

**3.** దుర్మార్గత - భ్రష్టత్వం, అరాచకం, న్యాయాధిపతుల కాలం క్షీణదశ - 17:1-21:25

1. మీకా, దాను గోత్రికుల వలస (17:1-18:31)
2. బెన్యామీనీయుల యుద్ధం (19:1-21:25)

## రూతు
## (న్యాయాధిపతులు కు అనుబంధం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

న్యాయాధిపతులు లాగానే ఈ గ్రంథ రచయిత ఎవరో స్పష్టంగా తెలియదు. యూదుల సంప్రదాయం సమూయేలు రాశాడని చెబుతున్నది. పుస్తకంలోని ముఖ్య పాత్రను బట్టి ఈ పేరు వచ్చింది. ఈమె మోయాబు యువతి. దావీదుకు అవ్వ. రక్షకుని వంశవృక్షానికి చెందినది (మత్తయి 1:5). ఒక స్త్రీ పేరుతో ఉన్న వేరొక పుస్తకం ఎస్తేరు.

### రచనా కాలం

క్రీ.పూ. 1050

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

కరువు కాలంలో మోయాబుకు తరలిపోయిన ఒక జంట కథ ఇది. అక్కడ భర్త, ఇద్దరు కుమారులు మరణించారు. ఆ స్త్రీ, ఇద్దరు కోడళ్ళు (ఓర్పా, రూతు) మిగిలిపోయారు. నయోమి ఇశ్రాయేలుకు తిరిగి వెళ్ళాలని నిర్ణయించుకోగా ఆమెతో కలిసి వెళ్ళాలని రూతు నిశ్చయించుకుంది. ఇశ్రాయేలు దేశంలో బోయజు అనే ఒక బంధువు సహాయం వారు కోరారు. ఎట్టకేలకు రూతు బోయజును వివాహమాడింది.

2. రూతు కార్యాచరణ (3:5-9)
3. బోయజు ఆమోదం (3:10-18)

**4.** రూతుకు ప్రతిఫలం - 4:1-22
1. ఒక భర్త (4:1-12)
2. ఒక కుమారుడు (4:13-17)
3. ఒక వంశవృక్షం (4:18-22)

# సమూయేలు మొదటి గ్రంథం

## (న్యాయాధిపతుల నుండి రాజరికానికి మార్పు)

### గ్రంథకర్త, గ్రంథ నామం

1, 2 సమూయేలు ఎవరు రాశారో స్పష్టంగా తెలియదు. యూదుల తాల్ముద్ సంప్రదాయ గ్రంథాలు సమూయేలు రాశాడని సూచిస్తున్నాయి. 1, 2 సమూయేలు గ్రంథాలకు సమూయేలు ప్రవక్త మూలంగా పేరు వచ్చినప్పటికీ 1 సమూయేలు కొంత భాగం మించి సమూయేలు ప్రవక్త రాసే అవకాశం లేదు. ఎందుకంటే 25 వ అధ్యాయంలో అతని మరణం గురించి రాసి ఉంది. 1 సమూ 10:25 లో సమూయేలు ఈ పుస్తకం రాశాడని ఉంది. అంతేగాక 1 దిన 29:29 నాతాను, గాదు కూడా ఇందులో గ్రంథస్థం చేసిన సంఘటనలు రాశారని చెబుతున్నది.

1, 2 సమూయేలు గ్రంథాలు హీబ్రూ బైబిల్లో ఒకే పుస్తకంగా ఉన్నాయి. రాజరికం ఆరంభ దశలో రాజుల చరిత్రను ఇవి తెలుపుతున్నాయి. ముఖ్యంగా 1 సమూయేలు సౌలును గురించి, 2 సమూయేలు దావీదును గురించి చెబుతున్నాయి.

రెండూ ఒకే పుస్తకమైనప్పటికీ సెప్టువజింట్ (పాత నిబంధన గ్రీకు అనువాదం) తర్జుమా చేసినవారు దీనిని రెండుగా చేశారు. లాటిన్ వల్గేట్ (బైబిలు లాటిన్ అనువాదం) లో జెరోమ్ కూడా దీన్ని అనువదించాడు. ఆధునిక తర్జుమాలు కూడా ఈ పద్ధతినే కొనసాగించాయి.

### రచనా కాలం

క్రీ.పూ. 1010, ఆ తరువాత

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

సమూయేలు పుట్టుక, ఆలయంలో అతని శిక్షణలతో ఆరంభమై సమూయేలు మొదటి గ్రంథం ఈ గొప్ప దైవజనుడు ఇశ్రాయేలులో ప్రవక్తగా, యాజకుడుగా, చివరి న్యాయాధిపతిగా ఎలా పనిచేశాడో వివరిస్తున్నది. సమూయేలు నాయకత్వంలో ఇశ్రాయేలు ప్రజలు ఇతర జాతుల వలె ఉండగోరి తమకొక రాజు కావాలని కోరారు. దేవుని మార్గదర్శకత్వం కింద సమూయేలు వారికి మొదటి రాజుగా సౌలును అభిషేకించాడు. అయితే అతని అవిధేయతను బట్టి దేవుడు సౌలును తిరస్కరించాడు. సౌలు స్థానంలో దేవుని సూచనల మేరకు సమూయేలు దావీదును అభిషేకించాడు. దేవుని హృదయానుసారిగా అతడు ఇశ్రాయేలుకు రాజయ్యాడు. తక్కిన గ్రంథమంతా అసూయపరుడైన సౌలుకు భక్త దావీదుకు జరిగిన ఘర్షణను వర్ణిస్తున్నది.

2. అహీమెలెకు భద్రత (21:10-15)
3. ఆకీషు భద్రత (21:10-15)
4. దావీదు, అతని మనుషులు (22:1-28:2)

**5.** ఫిలిష్తీయుల దేశంలో దావీదు ఆశ్రయం - 27:1-31:13
1. దావీదు ఫిలిష్తీయుల కొలువులో (17:1-28:2)
2. ఎన్‌దోరులో సౌలు కర్ణపిశాచిని సంప్రదించడం (28:3-25)
3. ఫిలిష్తీయులు దావీదును వెళ్ళిపోనివ్వడం (29:1-11)
4. దావీదు అమాలేకీయులను నాశనం చేయడం (30:1-31)
5. ఫిలిష్తీయుల చేతిలో సౌలు మరణం (31:1-3)

## సమూయేలు రెండవ గ్రంథం

### (దావీదు పాలన - జాతి విస్తరణ)

**గ్రంథకర్త, గ్రంథ నామం**

సమూయేలు రెండు గ్రంథాలూ ఆరంభంలో ఒకటే గ్రంథం. ఈ రెంటినీ కృత్రిమంగా విడదీయడం జరిగింది. గ్రంథకర్త గురించి మొదటి సమూయేలు గ్రంథం అధ్యాయంలో రాసినది చదవండి.

**రచనా కాలం**

క్రీ.పూ. 1010, లేక ఆ తరువాత

**ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం**

ఇశ్రాయేలు రాజ్య చరిత్రలో ఎలాటి విరామం లేకుండా సౌలు మరణంతో మొదలై దావీదు పరిపాలన అంతంతో ఈ పుస్తకం ముగుస్తుంది. ఇది ప్రాముఖ్యంగా దావీదు 40 యేళ్ళ పరిపాలనను (5:4-5) వివరిస్తున్నది. అతని విజయాలు, విషాదాలు, అతని పాపాలు, వ్యభిచారం, నరహత్యలు, వాటి మూలంగా కుటుంబంపై, జాతిపై పడిన ప్రభావం ఈ పుస్తకం వర్ణిస్తున్నది. ఇది దావీదు పాలనను తెలుపుతున్నది గనక ముఖ్యాంశం “పాపం విజయాలను కష్టాలుగా మార్చివేసే విధానం” అని చెప్పవచ్చు. సౌలు పాలనలో అది విస్తరించింది. న్యాయాధిపతుల కాలం అనంతరం సౌలు రాజ్యం జాతికి నిలకడనిచ్చింది. దావీదు పాలన ప్రగతి, విస్తరణలు తెచ్చింది. నాయకుల చరిత్రలను ఎలాటి దాపరికం లేకుండా చెప్పే బైబిలు శైలి ప్రకారం 2 సమూయేలు కూడా మహా రాజు దావీదులోని మంచినీ, చెడునూ కూడా మనముందు ఉంచుతున్నది.

**ముఖ్యపాత్రలు**

దావీదు, బత్షెబ, నాతాను, అబ్షాలోము, యోవాబు, అమ్నోను, అహీతోపెలు

చెరసాల నుండి యెహోయాకీనును విడుదల చేయడం 2 రాజులలో ఆఖరు సన్నివేశం. అది అతని చెర కాలంలో 37 వ సంవత్సరంలో జరిగింది (క్రీ.పూ. 560). కాబట్టి ఈ రెండు గ్రంథాలు ఈ సంఘటనకు ముందు రాసినవి కాదు. ఈ రెండు గ్రంథాల రచనా కాలానికి యూదులు చెరనుండి తిరిగి వచ్చారని అనుకోలేము. ఒకవేళ అది జరిగినట్టయితే గ్రంథకర్త దానిని ప్రస్తావించేవాడే. 1, 2 రాజులు బహుశా క్రీ.పూ. 560-516 కాలంలో పూర్తిచేయబడి ఉండవచ్చు.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

దావీదు మరణం తరువాత (1-2 అధ్యా.) అతని కుమారుడు సొలొమోను రాజయ్యాడు. 1-11 అధ్యాయాలు అతని పాలనను వర్ణిస్తున్నాయి. ఇశ్రాయేలు తన వైభవంలో ఉచ్ఛదశకం చేరుకొంది. రాజ్య విస్తరణ, యెరూషలేములో ఆలయం, అంతఃపురాల నిర్మాణం జరిగింది. అయితే సొలొమోను చివరి సంవత్సరాలలో యెహోవా నుండి తొలగిపోయాడు. అతని విగ్రహారాధక భార్యలు అతని హృదయాన్ని దేవుని నుండి పక్కదారి పట్టించారు.

ఇలా విభజించబడిన హృదయం గల ఈ రాజు రాజ్య విభజనకు కూడా కారణభూతుడయ్యాడు. తరువాతి శతాబ్దమంతటిలో 1 రాజులు గ్రంథం రెండు జాతులకు చెందిన అవిధేయ ప్రజానీకం గురించీ, వారి రాజుల గురించి అభివర్ణించింది. దేవుని ప్రవక్తలను, నీతి నియమాలను వారు పట్టించుకోలేదు.

తరువాతి రాజు రెహబాము. ఇతడు రాజ్యం ఉత్తర భాగాన్ని వదులుకున్నాడు. దీని తరువాత పది గోత్రాలున్న ఉత్తర రాజ్యాన్ని ఇశ్రాయేలు అనీ, యూదా, బెన్యామీను గోత్రాలున్న దక్షిణ రాజ్యాన్ని యూదా అనీ పిలిచారు. 1 రాజులు ఆఖరు అధ్యాయాలలో దుష్టరాజు ఆహాబు, భక్తుడైన ప్రవక్త ఏలీయాలపై మన దృష్టి ఉంటుంది. ఆహాబు దుర్మార్గాన్నీ, ఇశ్రాయేలు అవిధేయతను ఏలీయా ఖండించాడు.

కాబట్టి దీని ముఖ్యాంశం అవిధేయత ఏ విధంగా రాజ్య విభజనకు దారితీసింది అన్నదే. రాజ్య సంక్షేమం దేవుని నిబంధన పట్ల దాని పాలకుల, ప్రజలకు నమ్మకత్వంపై ఆధారపడింది. రాజులు మొదటి గ్రంథం ఈ రాజుల చరిత్రనే గాక ఒక్కొక్క రాజు (మొత్తంగా జాతి అంతా) సఫలీకృతమైన విధానాన్ని కూడా సూచించింది. ఇది దేవుని ధర్మశాస్త్రం, సత్యం పట్ల ఆ రాజు విధేయతపై ఆధారపడింది. "నీతి జనములు ఘనతకెక్కుటకు కారణము, పాపము ప్రజలకు అవమానము తెచ్చును" (సామెత 14:34) అనే సత్యాన్ని ఈ పుస్తకం కళ్ళకు కట్టింది. దేవుని నిబంధనకు కట్టుబడకపోవడం వల్ల ప్రజలకు క్షీణత, చెర ప్రాప్తించాయి.

## ముఖ్యపాత్రలు

సొలొమోను, యరొబాము, రెహబాము, ఏలీయా, ఎలీషా, ఆహాబు, యెజెబెలు

## 1 రాజులులో క్రీస్తు దర్శనం

దావీదు వలె సొలొమోను కూడా పాత నిబంధనలో క్రీస్తుకు గొప్ప సాదృశ్యం. భావి కాలంలో మెస్సీయ ఏలబోయే సామ్రాజ్యం ఇక్కడ ముంగుర్తుగా కనిపిస్తుంది. సొలొమోను కీర్తి, మహిమ, సంపద, ఘనత ఇవన్నీ క్రీస్తు ఏలనున్న భూరాజ్యాన్ని సూచిస్తున్నాయి. సొలొమోను ప్రదర్శించిన గొప్ప జ్ఞానం విషయంలో కూడా అతడు క్రీస్తును సూచిస్తున్నాడు.

## స్థూల వివరణ

**1.** ఐక్యరాజ్యం. సొలొమోను 40 యేళ్ళ పాలన - 1:1-11:43

1. సొలొమోను సింహాసనమెక్కడం (1:1-3:1)
2. సొలొమోను జ్ఞానం (3:2-4:34)
3. సొలొమోను కీర్తి (9:1-10:29)
4. సొలొమోను క్షీణత, పతనం (11:1-43)

ఒక జాతి ఉద్దేశపూర్వకంగా పాపం చేస్తూ ఉంటే దానికి విషాదకరమైన అంతం ఉంటుంది అని 2 రాజులు నేర్పిస్తున్నది. 1, 2 సమూయేలులో జాతి జన్మించింది. 1 రాజుల్లో అది రెండుగా చీలింది. 2 రాజుల్లో అవి చెల్లాచెదురైపోయాయి. దేవుడు తన ప్రవక్తల ద్వారా ప్రజలను బ్రతిమాలీ, బ్రతిమాలీ చివరకు ఆయన ఓపిక నశించింది. తాను చెప్పినట్టుగా ఆయన శిక్ష అమలు జరపడం మొదలుపెట్టాడు. రాజులు రెండు గ్రంథాలూ మొదట్లో ఒకటే గనక 1, 2 రాజులు గ్రంథాలకు ముఖ్యాంశం, లక్ష్యం ఒక్కటే. స్వామిద్రోహం (దేవుని ధర్మశాస్త్రం పట్ల అవిధేయత, తిరుగుబాటు) ఏ విధంగా దేవుని క్రమశిక్షణకు దారితీస్తుందో రాజరికం కుప్పగూలడానికి సైతం ఎలా దారితీస్తుందో అవి బోధిస్తున్నాయి. రాజులు న్యాయవంతంగా పరిపాలించలేకపోయినందుకు, దేవుని సత్యాన్ని విస్మరించినందుకు ఈ రెండు రాజ్యాలూ పతనమైనాయి.

### ముఖ్యపాత్రలు

ఏలీయా, ఎలీషా, యోషీయా, నయమాను, హిజ్కియా

### 2 రాజులులో క్రీస్తు దర్శనం

క్రీస్తు రాకడను ప్రకటించే వైతాళికుడు బాప్తిస్మమిచ్చే యోహానుకు ఏలీయా సహజమైన ముంగుర్తు (మత్తయి 11:14; 17:10-12; లూకా 1:17). ఎలీషా కూడా యేసుప్రభువు పరిచర్యను అనేక విధాలుగా స్ఫురింపజేస్తాడు. వీరి పరిచర్యను ఇర్వింగ్ జెన్సన్ ఈ క్రింది విధంగా పోలుస్తూ సమీక్షించాడు -

> ఏలీయా బహిరంగంగా జరిగించిన మహత్కార్యాల ద్వారా ప్రసిద్ధుడు. ఎలీషా అయితే అనేక అద్భుతాలు జరిగించాడు. వాటిలో చాలా వరకు వ్యక్తిగత అవసరాలు తీర్చేవే. ఏలీయా పరిచర్య దేవుని ధర్మశాస్త్రం, తీర్పు, కాఠిన్యం మొదలైనవాటిని నొక్కి చెప్పింది. ఎలీషా దీనికి అనుబంధంగా దేవుని కృప, ప్రేమ, మృదుత్వం అనేవాటిని ప్రదర్శించాడు. ఏలీయా యోహాను వంటివాడు. పాపానికి పశ్చాత్తాపపడమని ఉరిమాడు. ఆ వెనుక వచ్చిన ఎలీషా క్రీస్తు వలె దయాపూరిత క్రియలు జరిగిస్తూ ప్రవక్తల వాక్కులు దైవ ప్రేరితాలని రుజువు చేసే అద్భుతాలు జరిగించాడు.

1, 2 రాజులు గ్రంథాల భిన్నత్వాన్ని రైరీ (Ryrie) మన కోసం ఏ విధంగా విశ్లేషించాడో చూడండి. ఉద్దేశపూర్వక పాపం, దానికి ప్రతిఫలంగా వచ్చే విషాదాంతం ఈ రెంటినీ ఈ తేడాలు చూపుతున్నాయి.

| 1, 2 రాజులు తేడా | |
|---|---|
| **1 రాజులు** | **2 రాజులు** |
| దావీదుతో ఆరంభం | బబులోను రాజుతో ఆరంభం |
| సొలొమోను మహిమతో ఆరంభం | యెహోయాకీను హీనదశతో అంతం |
| విధేయత, దీవెనతో ఆరంభం | అవిధేయత, శాపంతో అంతం |
| ఆలయ నిర్మాణంతో ఆరంభం | ఆలయం దగ్ధంతో అంతం |
| భ్రష్టత్వం పెరిగిన తీరును వర్ణించింది | భ్రష్టత్వం పరిణామాలను వర్ణించింది |
| రాజులు పరిపాలన వైఫల్యం | ఆ వైఫల్యం తాలూకు ఫలితాల వర్ణన |
| ఏలీయా ప్రవక్త పరిచయం | ఎలీషా ప్రవక్త పరిచయం |
| యెహోవా సహనం | పాపానికి శిక్ష తప్పదన్న సత్యం |

6. యెహోయాకీము పాలన (23:34-24:7)

7. యెహోయాకీను పాలన (24:8-16)

8. సిద్కియా పాలన (24:17-25:21)

   (1) బబులోనుపై తిరుగుబాటు, ఆలయం విధ్వంసం (24:17-25:10)

   (2) బబులోను చెర (25:11-21)

9. గెదల్యా గవర్నరుగా నియామకం. కీలుబొమ్మ పాలకుడు (25:22-28)

10. బబులోనులో యెహోయాకీను విడుదల (25:27-30)

# దినవృత్తాంతములు మొదటి గ్రంథం

## (ఆలయం సిద్ధబాటు)

### గ్రంథకర్త, గ్రంథ నామం

దినవృత్తాంతములు (1, 2 దినవృత్తాంతములు) గ్రంథాలు నిజానికి ఒకటే గ్రంథం. దీని గ్రంథకర్త ఎవరో ఈ గ్రంథం ద్వారా తెలియదు. అయితే యూదుల సంప్రదాయాన్ని బట్టి రచయిత ఎజ్రా అని తెలుస్తున్నది. గ్రంథమంతటిలో శైలి ఏక రూపకంగా ఉండడాన్ని బట్టి పుస్తకం కూర్పుకు వివిధ మూలాల నుండి విషయ సేకరణ చేసినప్పటికీ ఒకే కూర్పరి వాటన్నిటినీ క్రోడీకరించినట్టు అర్థమవుతున్నది. ఆ వివిధ మూలాలు సమూయేలు ప్రవక్త రాతలు (1 దిన 29:29), యెషయా (2 దిన 32:32), ఇతరులు (2 దిన 9:29; 12:15; 20:34; 33:19) రాసినవి. అయితే ప్రత్యేకంగా యూదా, ఇశ్రాయేలు రాజుల గ్రంథం (2 దిన 16:11; 25:26) అనే దాని నుండి సమాచాన్ని గ్రహించి ఉండవచ్చు. ఇందులోని విషయాన్ని బట్టి అంటే ఆలయం, యాజకత్వం, దావీదు రాజవంశం, యూదా దక్షిణ రాజ్యం మొదలైనవాటికి ప్రాధాన్యత ఇవ్వడాన్ని బట్టి యాజకుడెవరో రచించాడని అర్థమవుతున్నది. ఈ గ్రంథాన్ని కూర్చినది ఎజ్రా అనే నమ్మకాన్ని ఎజ్రా, దినవృత్తాంతాలు గ్రంథాలలో కనిపించే అంశాల సారూప్యత బలపరుస్తున్నది. ఆయన నిర్మాణం, ప్రతిష్ఠ వంటి అంశాలు రెంటిలోనూ ఉన్నాయి.

1, 2 దినవృత్తాంతాలు, 1, 2 రాజులు గ్రంథాలు యూదా చరిత్రలో ఒకే కాలాన్ని అభివర్ణిస్తున్నప్పటికీ రెండింటి దృక్పథాలలో తేడా ఉంది. విషయం ఒకటే అయినా చెప్పినదే చెప్పడం ఇక్కడ జరగలేదు. ఇశ్రాయేలు ప్రజల ఆధ్యాత్మిక స్థితిని గురించిన వ్యాఖ్యానం దినవృత్తాంతాలు గ్రంథాలలో ఉంది. రాజులు గ్రంథాలు మానవ దృక్పథాన్ని చూపిస్తే దినవృత్తాంతములు గ్రంథాలు దైవ దృక్పథాన్ని తెలుపుతున్నాయి.

మొదట్లో 1 దినవృత్తాంతములు 2 వ దినవృత్తాంతములతో కలిసిపోయి ఉండేది (క్రీ.పూ. 180 వరకు). ఈ పుస్తకం హీబ్రూ పేరుకు అర్థం “రోజుల వ్యవహారాలు” (దిన వృత్తాంతాలు). అంటే ఆదాము నుండి బబులోను చెరదాకా, ఆపైన ప్రవాసంలో ఉన్న యూదులు తిరిగి వెళ్ళవచ్చని కోరెషు ఆజ్ఞ వచ్చేదాకా ఇశ్రాయేలు జాతి చరిత్ర. ఒక రకంగా ఇది పాత నిబంధన సమగ్ర చరిత్ర. పాత నిబంధన చరిత్ర అంతటినీ సంక్షిప్తంగా మన ఎదుట ఉంచుతుంది.

సెప్టువజింట్ గ్రీకు అనువాదం చేస్తున్న సమయంలో అనువాదకులు దీనిని రెండుగా విభజించారు. ఆ సమయంలో దీనికి వేరొక పేరు పెట్టారు – “విడిచిపెట్టిన భాగాలు.” అంటే సమూయేలు, రాజులు గ్రంథాలలో చెప్పకుండా వదిలివేసిన వాటిని ఇందులో చేర్చారు. బైబిలు లాటిన్ అనువాదం వల్గేట్‌లో జెరోమ్ దీనికి పెట్టిన పేరును బట్టి దినవృత్తాంతములు అనే పేరు స్థిరపడింది (క్రీ.పూ. 384-405). ఈ పేరు పెట్టడంలో జెరోమ్ ఉద్దేశం “మొత్తంగా పవిత్ర చరిత్ర అనుదిన అంశాలు” అనేదే.

1. దావీదు, మందసం (13:1–17:27)

(1) మందసాన్ని కీదోను వరకు తేవడం, ఉజ్జా మరణం (13:1–14)

(2) దావీదు కీర్తి, ఫిలిష్తీయులపై విజయం (14:1–17)

(3) దావీదు మందసాన్ని యెరూషలేముకు తేవడం (15:1–29)

(4) మందసం గురించిన ఉత్సవం, ఏర్పాట్లు (16:1–43)

(5) ఆలయం నిర్మించాలన్న దావీదు అభిలాష. దావీదు నిబంధన (17:1–27)

2. దావీదు యుద్ధాలు (18:1–20:8)

3. దావీదు తలపెట్టిన పాపపూరితమైన జనాభా లెక్కలు (21:1–30)

4. ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు (22:1–23:1)

5. లేవీయుల క్రమం (23:2–26:32)

(1) లేవీయుల లెక్క, వారి విధులు (23:2–32)

(2) లేవీయులను 24 గుంపులుగా చేయడం (24:1–31)

(3) సంగీత విద్వాంసులను ఏర్పాటు చేయడం (25:1–31)

(4) ద్వారపాలకుల ఏర్పాటు (26:1–19)

(5) ఖజానా కేటాయింపులు (26:20–28)

(6) న్యాయమూర్తులు నియామకాలు (26:29–32)

6. దావీదు పురపాలక అధికారులు (27:1–34)

7. ప్రజలకు, సొలొమోనుకు దావీదు అప్పగింతలు (28:1–21)

8. దావీదు కానుకలు, ఆరాధన (29:1–21)

**4.** సొలొమోను పట్టాభిషేకం, దావీదు మరణం – 29:22–30

## దినవృత్తాంతములు రెండవ గ్రంథం

### (ఆలయ విధ్వంసం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఇంతకుముందు చెప్పినట్టు 1, 2 దినవృత్తాంతములు మొదట్లో ఒకే పుస్తకం. 1 దినవృత్తాంతములు లాగానే ఇది కూడా గ్రంథకర్త ఎవరో చెప్పడం లేదు. యూదుల సంప్రదాయం ఎజ్రాను గ్రంథకర్తగా గుర్తిస్తున్నది. దీన్లోని దృక్పథం, శైలి ఏకాండంగా ఉండడం వల్ల ఇదంతా ఒకే వ్యక్తి పని అని తెలుస్తున్నది. విస్తృతమైన వంశావళులు, లేవీయుల జాబితాలు, ఆలయం వివరాలు ఎజ్రా గ్రంథం వలెనే ఇందులో కూడా ఉన్నాయి. రచయిత ఎవరైనప్పటికీ అతనికి అనేక అధికారిక మూల పత్రాలు అందుబాటులో ఉన్నట్టుగా గమనించవచ్చు. అవి :

1. ఇశ్రాయేలు, యూదా రాజుల గ్రంథము (27:7; 36:27; 36:8)

2. యూదా ఇశ్రాయేలు రాజుల గ్రంథము (16:11; 25:26; 28:26; 32:32)

3. ఇశ్రాయేలు రాజుల గ్రంథము (20:34; 33:18)

**స్థూల వివరణ :**

**1.** సొలొమోను పాలన - 1:1-9:31

1. సొలొమోను పట్టాభిషేకం (1:1-17)
2. సొలొమోను ఆలయం (2:1-7:22)
3. సొలొమోను కీర్తి (8:1-9:28)
4. సొలొమోను మరణం (9:29-31)

**2.** యూదా రాజులు - 10:1-36:21

1. రెహబాము (10:1-12:16)
2. అబీయా (13:1-22)
3. ఆసా (14:1-16:14)
4. యెహోషాపాతు (17:1-20:37)
5. యెహోరాము (21:1-20)
6. అహజ్యా (22:1-9)
7. అతల్యా (22:10-23:15)
8. యోవాషు (23:16-24:27)
9. అమజ్యా (25:1-28)
10. ఉజ్జీయా (26:1-23)
11. యోతాము (27:1-9)
12. ఆహాజు (28:1-27)
13. హిజ్కియా (29:1-32:33)
14. మనష్షే (33:1-20)
15. ఆమోను (33:21-25)
16. యోషీయా (34:1-35:27)
17. యెహోయాహాజు (36:1-4)
18. యెహోయాకీము (35:5-8)
19. యెహోయాకీను (36:9-10)
20. సిద్కియా (36:11-21)

**3.** కోరెషు శాసనం - 36:22-23

## ఎజ్రా

### (ఆలయ పునర్నిర్మాణం, ప్రజల పునరుద్ధరణ)

**గ్రంథకర్త, గ్రంథ నామము**

ఎజ్రా గ్రంథం తన రచయితను ప్రస్తావించకపోయినప్పటికీ తాల్మూద్ సంప్రదాయ గ్రంథాల ప్రకారం గ్రంథకర్త ఎజ్రా. వివిధ వ్రాతప్రతుల (4:27-9:15) సాయంతో ఇతడు గ్రంథ రచన గావించాడు.

3. ఆలయ నిర్మాణం మొదలు (3:1–13)
4. వ్యతిరేకత (4:1–24)
5. నిర్మాణం మళ్ళీ ఆరంభం (5:1–6:12)
6. ఆలయం పూర్తి (6:13–22)

**2.** ప్రజల సంస్కరణ. ఎజ్రా నాయకత్వంలో రెండవ పునరాగమనం – 7:1–10:44

1. యెరూషలేముకు తిరిగి రాక (7:1–8:36)
2. యెరూషలేము ఉజ్జీవం (9:1–10:44)

# నెహెమ్యా
## (నగరం పునర్నిర్మాణం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

"హకల్యా కుమారుడైన నెహెమ్యా యొక్క చర్యలు" (1:1) అనే మాటను బట్టి ఈ గ్రంథాన్ని నెహెమ్యా రాశాడని కొందరు నమ్ముతున్నప్పటికీ, ఇందులోని సాక్షాధారాలు దీని రచయిత ఎజ్రా అని తెలియజేస్తున్నాయి. ఇతడు నెహెమ్యా రాతలను ఆధారంగా ఉపయోగించుకుని అతని మాటలను ఉటంకిస్తూ గ్రంథ రచన గావించాడు. నెహెమ్యా పేరున్న ఈ పుస్తకం నెహెమ్యాయే రాశాడని అనేకమంది పండితులు అంటున్నారు. తాను యెరూషలేముకు తిరిగి రావడం వెనుక ఉన్న పరిస్థితులన్నీ అతడు వ్యక్తిగతంగా రాశాడని వారు నమ్ముతున్నారు.

ఎజ్రా నెహెమ్యాలు స్వతహాగా ఒకే పుస్తకమైనప్పటికీ, దీని రెండవ అర్థ భాగానికి నెహెమ్యా అనే పేరు వచ్చింది. ఇతడు ఎజ్రా సమకాలికుడు. పర్షియా రాజుకు గిన్నెనందించేవాడు. నెహెమ్యా అంటే "యెహోవా ఓదారుస్తాడు."

### రచనా కాలం

ఇది హీబ్రూ పుస్తకం ఎజ్రా – నెహెమ్యాలో రెండవ అర్థభాగానికి చెందిన చారిత్రిక నేపథ్యం. అంటే దీనిని సుమారు క్రీ.పూ. 445–425 కాలంలో రాసి ఉండవచ్చు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

చెర నుండి తిరిగి వచ్చిన యూదుల చరిత్రను నెహెమ్యా గ్రంథం కొనసాగిస్తున్నది. పర్షియా రాజు అర్తహషస్తకు పాన పాత్ర అందించే తన ఉద్యోగాన్ని నెహెమ్యా వదులుకుంటాడు. యెరూషలేము గవర్నరుగా నియమితుడై నగర ప్రాకారం నిర్మించడంలో ప్రజలకు నాయకత్వం వహిస్తాడు. ఎజ్రా, నెహెమ్యాలు సమకాలికులు (నెహెమ్యా 8:2,9). ఈ ఇద్దరూ దేవుణ్ణి వివిధ సామర్థ్యతలతో సేవించిన దైవ సేవకులు. ఎజ్రా యాజకుడు. తిరిగి వచ్చిన శేష ప్రజను మత పునరుజ్జీవనంలో నడిపించాడు. నెహెమ్యా గవర్నరుగా రాజకీయ పదవిలో ఉండి యెరూషలేము గోడలు తిరిగి కట్టే పని చేపట్టాడు.

దేవుని ప్రజలు ప్రవాసంలో చాలా ఏళ్ళుండి తమ స్వదేశానికి తిరిగి రావడంలో దేవుని హస్తాన్ని తేటతెల్లంగా చూపేందుకు నెహెమ్యా రాయబడింది. జెరుబ్బాబెలు నాయకత్వంలో తిరిగి వచ్చినవారు 94 సంవత్సరాల కాలంలో చేయలేని దానిని ప్రజలు నెహెమ్యా నాయకత్వంలో 52 రోజుల్లో చేశారు. విధేయత గల విశ్వాసం ద్వారా అసాధ్యమనిపించిన అడ్డంకులు అధిగమించగలిగారు.

ప్రాణాలకు తెగించి ఆమె రాజ సన్నిధికి వెళ్ళి యూదులను రక్షిస్తుంది. దేవుని పేరు కనిపించని పుస్తకం బైబిలంతటిలోకీ ఇదొక్కటే అయినప్పటికీ దీని ముఖ్యాంశం, ప్రయోజనం తన ప్రజల బాధలలో, కష్టాలలో దేవుని ఆపన్న హస్తం స్పష్టంగా కనిపిస్తుంది అనేదే.

### ముఖ్యపాత్రలు

ఎస్తేరు, హామాను, మొర్దెకై, అహష్వేరోషు (ఇది పర్షియా రాజు జెరిజిస్ యొక్క హీబ్రూ నామం)

## ఎస్తేరులో క్రీస్తు దర్శనం

ఎస్తేరు క్రీస్తుకు చక్కని ముంగుర్తు. తన ప్రజల రక్షణకై తన ప్రాణం ఫణంగా పెట్టడానికీ, వారి పక్షంగా బ్రతిమాలడానికీ ఆమె ఇష్టపడింది. అంతేగాక ఎవరి ద్వారా తాను మెస్సీయను పంపించనున్నాడో ఆ ప్రజలను దేవుడు సంరక్షిస్తూ రావడం కూడా ఇందులో చూస్తాము.

### స్థూల వివరణ :

**1.** యూదులకు ముంచుకు వచ్చిన ప్రమాదం - 1:1-3:15

1. వష్తి స్థానంలో రాణిగా ఎస్తేరు నియామకం (1:1-2:23)
2. యూదులకు వ్యతిరేకంగా హామాను కుట్ర (3:1-15)

**2.** యూదుల రక్షణ - 4:1-10:3

1. యూదుల పక్షంగా ఎస్తేరు నిర్ణయం (4:1-5:14)
2. హామాను ఓటమి (6:1-7:10)
3. అహష్వేరోషు, మొర్దెకైల శాసనం (8:1-17)
4. యూదుల శత్రువులపై విజయం (9:1-19)
5. పూరీము పండుగ దినాలు (9:20-32)
6. మొర్దెకై కీర్తి, రాజాస్థానంలో అతని ఘనత (10:1-3)

# విభాగం 3
## కావ్యగ్రంథాలు

### పరిచయం

మొదటి పదిహేను పుస్తకాల (ధర్మశాస్త్రం, చరిత్ర) అవలోకనం, అంటే ఆదికాండం నుంచి నెహెమ్యా దాకా, పాత నిబంధన చరిత్ర అంతటినీ పూర్తి చేసింది. మిగిలిన గ్రంథాలన్నీ కావ్యాలు, లేక ప్రవచనాలు. ఇవి మొదటి 17 గ్రంథ చరిత్రలో ఇముడుతాయి. ఇప్పుడు పరిశీలించబోయే విభాగం ఐదు కావ్యగ్రంథాలు ఉన్న చిన్న విభాగం – అవి యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి, పరమగీతము. వీటిని పరీక్షించక మునుపు ఈ ఐదు పుస్తకాలలోనూ కనిపించే లక్షణాలను చూద్దాము.

కావ్యగ్రంథం అనే మాట కేవలం ఈ గ్రంథాల శైలికి మాత్రమే వర్తిస్తుందని విద్యార్థులు అర్థం చేసుకోవాలి. అవి మానవ కల్పితాలు కావు. వీటిలో వాస్తవికమైన మానవ అనుభవాలు ఉన్నాయి.

### సంబంధాలు

ఇంతకుముందే చూసిన 17 గ్రంథాలూ చారిత్రాత్మకమైనవైతే ఈ ఐదు కావ్యగ్రంథాలు అనుభవాత్మక గ్రంథాలు. వ్యక్తులకు వాటిల్లిన సంభవాలను ఇవి వర్ణిస్తున్నాయి. చారిత్రక గ్రంథాలు ఒక జాతి చారిత్రకతకు చెందినవైతే కావ్యగ్రంథాలు వ్యక్తుల మనోభావాలకు, ప్రవృత్తులకూ సంబంధించినవి. చరిత్ర గ్రంథాలు హీబ్రూ జాతికి చెందినవి. కావ్యగ్రంథాలు మానవ హృదయానికి చెందినవి.

కావ్యగ్రంథాలు మాత్రమే పాత నిబంధన లేఖనాలంతటిలో కావ్యభాషలో ఉన్న పుస్తకాలు అనుకోరాదు. దీని తరువాత మనం చూడబోయే ప్రవక్తల గ్రంథాలలో పెద్ద పెద్ద కావ్యధోరణి గల భాగాలున్నాయి.

పాత నిబంధన గ్రంథాలలోని స్థూలమైన లక్షణాలు, దృక్పథం బట్టి చూస్తే దేవుడెన్నుకొన్న ఇశ్రాయేలు జాతికి సంబంధించి వాటిని నాలుగు వర్గాలుగా చూడవచ్చు.

**1.** ధర్మశాస్త్రము – ఇశ్రాయేలు నైతిక జీవితానికి సంబంధించినది

**2.** చరిత్ర – ఇశ్రాయేలు జాతీయ ఎదుగుదల, జీవన సరళికి సంబంధించినది

**3.** కావ్యాలు – ఇశ్రాయేలు ఆధ్యాత్మిక జీవనానికి సంబంధించినవి

**4.** ప్రవచనాలు – ఇశ్రాయేలు భవితవ్యానికి సంబంధించినవి. ఇది మెస్సీయలో నెరవేరింది.

కావ్యగ్రంథాల మధ్య పరస్పర సంబంధం దృష్టితో కూడా వాటిని పరిశీలించవచ్చు.

**1.** యోబు – బాధల ద్వారా దీవెనలు

**2.** కీర్తనలు – ప్రార్థన ద్వారా స్తుతి

**3.** సామెతలు – నీతి బోధల ద్వారా జ్ఞానం

**4.** ప్రసంగి – వాస్తవికత ద్వారా సత్యం

**5.** పరమగీతము – సంగమం ద్వారా సంతోషం

### హీబ్రూ కావ్య యుగాలు

పాత నిబంధన చరిత్ర అంతటా హీబ్రూ కావ్య రచన జరిగినప్పటికీ మూడు ముఖ్యమైన కావ్య యుగాలు ఉన్నాయి.

**1.** పితరుల కాలం – యోబు (సుమారు క్రీ.పూ. 1750)

**2.** దావీదు కాలం – కీర్తనలు (సుమారు క్రీ.పూ. 1050)

**3.** సమ్మేళనార్థకాలు – మొదటి పాదంలోని భావనను రెండవ పాదం వివరించి విస్తరిస్తుంది (కీర్తన 1:3; 95:3).

**4.** పరాకాష్ఠ – రెండవ పాదం మొదటి పాదంలోని చివరి అంశాలను విడిచిపెట్టి తక్కిన భాగాన్ని పునరావృతం చేస్తుంది.

**5.** వివరణాత్మకం – ఒక పాదం ముఖ్యాంశాన్ని తెలిపితే, రెండవది ఒక అలంకారం ద్వారా దానిని ఉదాహరణ రూపంలో వివరిస్తుంది (కీర్తన 42:1; 23:1).

అలంకారిక భాష రెండవది. ఒకదానిని చెప్పడం కోసం వేరొకదానిని ఉపయోగించడమే అలంకారిక శైలి. భావాలను, అనుభూతులను తెలపడానికి హీబ్రూ కావ్యం ఈ అలంకారాలను ఉపయోగిస్తుంది.

ఉదాహరణకు, "యెహోవా ధర్మశాస్త్రంలో ఆనందించేవారు", "నీటి కాలువల యోరను నాటబడిన... చెట్టువలె ఉంటాడు" (కీర్తన 1:2-3). ఆనందించేది చెట్టు కాదు. ఆ వ్యక్తిని చెట్టుతో పోల్చడం జరుగుతుంది. ఇలాటి వాక్యాలలో 'వలె', 'వంటి' పదాలు ఉంటాయి (కీర్తన 5:12; 17:8; 131:2).

మరొక అలంకారం ఒక వస్తువును మరొక వస్తువుగా చెబుతుంది. కీర్తన 23:1 లో "యెహోవా నా కాపరి" అని ఉంటుంది. దావీదు బొచ్చు ఉండి నాలుగు కాళ్ళున్న జంతువు కాదు. అయితే ఒక గొర్రెల కాపరి తన గొర్రెలను ఎలా సంరక్షిస్తాడో అలానే యెహోవా అతణ్ణి సంరక్షిస్తాడు.

కొన్నిసార్లు ఒక అంశాన్ని నొక్కి చెప్పడానికి అతిశయోక్తి వాడడం ఉంటుంది. కీర్తన 6:6 లో దావీదు "ప్రతి రాత్రియు కన్నీరు విడుచుచు నా పరుపు తేలజేయుచున్నాను. నా కన్నీళ్ళ చేత నా పడక కొట్టుకొనిపోవుచున్నది" అంటున్నాడు. ఈ మాటలు అతని దుఃఖాన్ని నొక్కి చెబుతున్నాయి. నిజంగా అతని పరుపు తేలియాడేటంతగా దావీదు కన్నీరు కార్చలేదు (కీర్తన 78:27; 107:26).

కొన్నిసార్లు తెలుసుకుందామనే ఉద్దేశంతో కాక ఒక వాస్తవాన్ని స్థిరపరచడానికో, నిరాకరించడానికో ఒక ప్రశ్న అడగడం ఉంటుంది. "నీవంటి వాడెవడు?" అని దావీదు కీర్తన 35:10లో అడగడంలో దేవుని గొప్పతనాన్ని నొక్కి చెప్పడమే అతని ఉద్దేశం, 'ఎవరూ లేరు' అనే జవాబును ఆశించి కాదు.

అలంకారిక భాషకు చివరి ఉదాహరణ దేవుని వ్యక్తిగత లక్షణం చెప్పడం కోసం ఒక జంతువును చెప్పడం. దేవుని గురించిన కొన్ని సత్యాలు చెప్పడానికి ఇలా చేస్తారు. ఉదాహరణకు కీర్తన 17:8 లో దావీదు దేవుణ్ణి "నీ రెక్కల నీడ క్రింద నన్ను దాచుము" అని అడుగుతాడు. దేవుడు పక్షి కాదు. అయితే తల్లిపక్షి తన పిల్లలను కాపాడినట్టు దేవుడు తనను కాపాడాలన్నది దావీదు ఉద్దేశం (కీర్తన 91:4).

# యోబు
## (బాధల ద్వారా దీవెన)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఈ గ్రంథానికి పేరు ఇందులోని ముఖ్యపాత్ర అయిన యోబు ద్వారా వచ్చిందని మనకు తెలుసు. అతడు చారిత్రిక పురుషుడని కూడా తెలుసు (యెహె 14:14,20; యాకోబు 5:11). అయితే దీని గ్రంథకర్త ఎవరో మనకు తెలియదు. ఇతని గురించి గ్రంథంలో ఎలాటి సమాచారం లేదు. దీనిని యోబే రాశాడనీ, ఎలీహు, మోషే, సొలొమోను తదితరులు రాశారనీ రకరకాల అభిప్రాయాలున్నాయి.

అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపుల కాలంలో ఈ వైనం జరిగింది. యోబు అనే వ్యక్తిని బట్టి ఈ పుస్తకానికి ఈ పేరు వచ్చింది. ఇతడు తీవ్రమైన నష్టాలను (సంపదలను, కుటుంబాన్నీ, ఆరోగ్యాన్నీ కోల్పోవడం) అనుభవించి, ఇదంతా ఎందుకు? అనే ప్రశ్నతో సతమతమయ్యాడు.

1. అతని పరిస్థితులు, వ్యక్తిత్వం (1:1-5)
2. అతని సమస్యలు, సమస్యలకు కారకుడు - సాతాను (1:6-2:10)
3. అతనిని ఓదార్చబూనుకున్నవారు (2:11-13)

**2.** సంభాషణలు. అతని ముగ్గురు మిత్రుల మధ్య, ఓదార్పు

1. మొదట విడత వాదనలు (3:1-14:22)
    1. యోబు విలాపం (3:1-26)
    2. ఎలీఫజు జవాబు (4:1-5:27)
    3. యోబు జవాబు (6:1-7:21)
    4. బిల్దదు జవాబు (8:1-22)
    5. జోఫరు జవాబు (11:1-20)
    6. యోబు జవాబు (12:1-14:22)
2. రెండవ విడత వాదనలు
    1. ఎలీఫజు జవాబు (15:1-35)
    2. యోబు జవాబు (16:1-17:16)
    3. బిల్దదు జవాబు (18:1-21)
    4. యోబు జవాబు (19:1-29)
    5. జోఫరు జవాబు (20:1-29)
    6. యోబు జవాబు (21:1-34)
3. మూడవ విడత వాదనలు (22:1-31:40)
    1. ఎలీఫజు జవాబు (22:1-30)
    2. యోబు జవాబు (23:1-24:25)
    3. బిల్దదు జవాబు (25:1-6)
    4. యోబు జవాబు 26:1-31:40)

**3.** ఎలీహు మాటలు - 32:1-37:24

1. మొదటి ఉపన్యాసం. బాధల ద్వారా మనిషికి దేవుడిచ్చే బోధ (32:1-33:33)
2. రెండవ ఉపన్యాసం. దేవుని న్యాయనిరతికి, సుబుద్ధికి రుజువులు (34:1-37)
3. మూడవ ఉపన్యాసం. శుద్ధమైన, ఎడతెగని పవిత్రతలోని లాభాలు (35:1-16)
4. నాలుగవ ఉపన్యాసం. దేవుని గొప్పతనం. ఆయన అన్యాపరుడని యోబు ఆయనపై నేరం మోపడంలోని దోషం (36:1-37:24)

**4.** సుడిగాలి నుండి దేవుని వెల్లడింపు - 38:1-42:6

1. మొదటి వెల్లడింపు (38:1-40:5)
    1. సృష్టిలో ప్రకటితమైన దేవుని సర్వాతీత శక్తి (38:1-39:30)
    2. తనపై తాను నేరం మోపుకుంటూ యోబు ఒప్పందం (40:1-5)
2. రెండవ వెల్లడింపు. దేవుని శక్తి, మానవ బలహీనత, యోబు దీనమైన ప్రతిస్పందన (40:6-42:6)

**5.** అంతిమ వ్యాఖ్యలు - 42:7-17

1. మిధ్యా ఓదార్పుదారులకు దేవుని గద్దింపు (42:7-9)
2. యోబుకు పూర్వ క్షేమస్థితి, ప్రతిఫలం (42:10-17)

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ఆరాధన అనే సాధారణ అంశం ద్వారా కీర్తనలు ఆశాభావం, ఆదరణ సందేశాలనందిస్తాయి. ముఖ్యంగా అవి భయానికీ, ఫిర్యాదులకూ విరుగుడుగా పనిచేస్తాయి. దేవుని వ్యక్తిత్వానికీ పనికీ వ్యక్తిగత ప్రతిస్పందనలుగా పఠితలలో ఈ ఆదరణ కలుగుతుంది. కీర్తనల్లో ఇశ్రాయేలు వారి ఆరాధన, విశ్వాసం వ్యక్తమవుతూ ఉంటాయి. కీర్తనల్లో సాధారణ సార్వత్రిక మానవ అనుభవాలను దేవుని వ్యక్తిత్వం, వాగ్దానాలు, పథకాలు, సన్నిధి వెలుగులో గ్రంథస్థం చేయడం జరిగింది గనుక ఈ గ్రంథంలో దేవుని ప్రజల హృదయ స్పందన ప్రతిబింబిస్తూ ఉంటుంది.

ఈ 150 కీర్తనల కూర్పులో వివిధ అనుభూతులు, పరిస్థితులు, అంశాలు దర్శనమిస్తాయి. కాబట్టి ముఖ్యాంశం గురించి గానీ గ్రంథ ప్రయోజనం గురించి గానీ స్థూలంగా చెప్పడం సాధ్యం కాదు. అయితే కీర్తనలన్నీ దేవుని మంచితనానికీ, కృపకూ విశ్వాసిలో కలిగే ప్రతిస్పందనలని మాత్రం చెప్పవచ్చు. కొన్నిసార్లు వాటిల్లో కీర్తనకారుని స్వంత భావ వీచికలు, నిరుత్సాహాలు, ఆందోళనలు, లేదా దేవుని శత్రువుల నుండి ప్రతిఘటన ఎదురైనప్పుడు సైతం కృతజ్ఞతార్పణలు కనిపిస్తాయి. దేవుని వైవిధ్యభరిత చర్యలను బట్టి ఇలాటి స్పందన వస్తుంది. మొత్తంమీద కీర్తనకారుడు విషాదంలో ఉన్నా, ఆనందంలో ఉన్నా సజీవ దేవుని వినికిడిలో అతడు తన భావాలను వ్యక్తపరుస్తూ ఉంటాడు. కొన్ని కీర్తనలలో మాత్రం (2 వ కీర్తన మొ॥) దేవుడు తన గురించి వెల్లడించుకున్న సంగతులు ఉన్నాయి. ఇలాటి కీర్తనలు చాలా తక్కువ.

కీర్తనలనేకం దేవుని వాక్కును, ఆయన లక్షణాలను సమీక్షిస్తుంటాయి. రానున్న మెస్సీయ కొరకు ఎదురుతెన్నులతో ఆ పరిధిలో వాటిని రచించడం జరిగింది.

## కీర్తనలు వర్గీకరణ

కీర్తనలు గ్రంథం నిజానికి ఒకటిగా కూర్చిన ఐదు పుస్తకాలు. ప్రతి పుస్తకం స్తోత్ర పాఠంతో ముగుస్తుంది. 150 వ కీర్తన మొత్తం గ్రంథానికి స్తోత్రపాఠం. కీర్తనల కూర్పు అంతటికీ ఇది తగిన ముగింపు.

ఎపిఫనేయస్ అనే భక్తుడు "హెబ్రీయులు కీర్తన గ్రంథాన్ని ఐదు పుస్తకాలుగా చూస్తారు. అది మరొక పంచ కాండాల గ్రంథం" అన్నాడు. కీర్తన 1:1 పై రాసిన యూదుల వ్యాఖ్యాన గ్రంథంలో "మోషే ఇశ్రాయేలీయులకు ఐదు గ్రంథాలతో కూడిన ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు. వీటికి సరిపోయేలా దావీదు వారికి ఐదు సంపుటాలుగా కీర్తనలనిచ్చాడు" అని వ్యాఖ్యానించాడు.

పంచ కాండాలకు కీర్తన 5 సంపుటాలు ఈ క్రింది విధంగా సరిపోతున్నాయి :

1. మానవుని గురించి, సృష్టి గురించీ కీర్తనలు (1–41) – ఆదికాండంతో
2. ఇశ్రాయేలు, వారి విమోచన గురించి కీర్తనలు (42–72) – నిర్గమకాండంతో
3. ఆరాధన, ఆలయం గురించి కీర్తనలు (73–89) – లేవీయకాండంతో
4. లోకంలో మన ప్రయాణం గురించి కీర్తనలు (90–106) – సంఖ్యాకాండంతో
5. స్తుతి, దేవుని వాక్కు గురించి కీర్తనలు (107–150) – ద్వితీయోపదేశకాండంతో

**ఈ గ్రంథ వర్గీకరణ గురించి వేరొక దృక్పథం**

| సంపుటి | కీర్తనలు | గ్రంథకర్త | విషయం |
|---|---|---|---|
| I | 1–41 కీర్తనలు | దావీదు | ఆరాధన కీర్తనలు |
| II | 42–72 | దావీదు, కోరహు | విన్నప కీర్తనలు |
| III | 73–89 | ముఖ్యంగా ఆసాపు | విన్నప కీర్తనలు |
| IV | 90–106 | రచయితలు తెలియదు | స్తుతి కీర్తనలు |
| V | 107–150 | దావీదు, తదితరులు | స్తుతి కీర్తనలు |

## క్రీస్తుకు ఆపాదించబడిన కొన్ని ప్రవచనాలు

| ప్రవచనం | కీర్తన | కొత్త నిబంధన భాగం |
|---|---|---|
| 1. జననం | 104:4 | హెబ్రీ 1:7 |
| 2. అవమానం | 8:4 | హెబ్రీ 2:6 |
| 3. దైవత్వం | 45:6 | హెబ్రీ 1:8 |
| 4. పరిచర్య | 69:9 | యోహాను 2:17 |
| 5. తిరస్కారం | 118:22 | మత్తయి 21:42 |
| 6. ద్రోహం | 41:9 | యోహాను 13:18 |
| 7. సిలువ సంఘటనలు | 22 | మత్తయి 27:39,43; లూకా 23:35 |
| 8. పునరుత్థానం | 2, 16 | అపొ.కా. 2:27 |
| 9. ఆరోహణం | 68:18 | ఎఫెసీ 4:8 |
| 10. పరిపాలన | 102:28 | హెబ్రీ 1:11 |

**స్థూల వివరణ**

**1. మొదటి పుస్తకం : ఆరాధన కీర్తనలు - కీర్తనలు 1:41**

కీర్తన 1: ధన్యజీవి. రెండు జీవిత విధానాల భిన్నత్వం. దేవుని వాక్కు, లోకం
2: మెస్సీయ రాజు. దేవునికీ, క్రీస్తుకూ వ్యతిరేకంగా ఏర్పడిన కూటమి
3: కష్టాల మధ్యలో నెమ్మది. ప్రమాదంలో భద్రత
4: దేవుని పట్ల నమ్మకం కనపరిచే సాయం కీర్తన
5: దైవసన్నిధిలో ఆయనపై నమ్మకం ప్రకటించే ఉదయ కీర్తన
6: తీవ్ర వేదనలో ఉన్న ఆత్మ చేసిన ప్రార్థన
7: ఆశ్రయం కొరకు ప్రార్థన
8: సృష్టికర్త మహిమ, మనిషి హుందాతనం
9: దేవుని న్యాయనిరతికై కృతజ్ఞత ప్రార్థన
10: దుష్టుల వినాశనానికై ప్రార్థన
11: యెహోవాయే ఆశ్రయం, సంరక్షణ
12: అబద్ధమాడే నాలుక నుండి భద్రతకై ప్రార్థన
13: కష్ట సమయంలో సాయం కోసం ప్రార్థన
14: మనిషి దుర్మార్గత, కపటం వర్ణన
15: భక్తిపరుని వర్ణన

50: కృతజ్ఞతార్పణ బలులు
51: పాపపు ఒప్పుకోలు, క్షమాపణ
52: దంబాలతో కూడిన దుర్మార్గత వ్యర్థం
53: దేవుడు లేనివారి లక్షణాలు
54: యెహోవాయే సహాయకుడు
55: నీతిపరులను యెహోవా పోషిస్తాడు
56: మన భయాల మధ్య నమ్మిక
57: ఒంటరితనంలో యెహోవాను ఘనపరచడం
58: నీతిపరులకు తప్పక ప్రతిఫలం ఉంటుంది
59: శత్రువుల నుండి విడుదలకై ప్రార్థన
60: జాతి విడుదలకై ప్రార్థన
61: సొమ్మసిల్లిన హృదయంలో నుండి వెలువడిన ప్రార్థన
62: యెహోవా కొరకు కనిపెట్టడం
63: దేవుని ప్రేమకై దప్పిక
64: సంరక్షణకై ప్రార్థన
65: భూమి కోసం, మనిషి కోసం దేవుని సమృద్ధి
66: దేవుడు చేసిన దాని జ్ఞాపకం
67: అందరూ దేవుణ్ణి స్తుతించాలని పిలుపు
68: నలిగినవారికి దేవుడు తండ్రి
69: దేవుని కనికరం చొప్పున విడుదల కోసం ప్రార్థన
70: పేదల కోసం, అవసరతలో ఉన్నవారి కోసం ప్రార్థన
71: వృద్ధుల కోసం ప్రార్థన
72: మెస్సీయ మహిమాన్విత ప్రార్థన

**3. మూడవ పుస్తకం : విన్నప కీర్తనలు - కీర్తనలు 73-89**

కీర్తన 73: శాశ్వత దృక్పథానికై ప్రార్థన
74: జాతీయ కష్ట సమయంలో సహాయం నిమిత్తం విన్నపం
75: న్యాయం యెహోవాదే
76: యాకోబు దేవుని విజయవంతమైన శక్తి
77: కష్ట సమయంలో దేవుని గొప్పతనాన్ని స్మరించడం
78: ఇశ్రాయేలు చరిత్ర నుండి పాఠాలు
79: దేవుడు తన మైదానపు గొర్రెల మందను జ్ఞాపకముంచుకోవాలని ప్రార్థన
80: దేవుని కృపకై ఇశ్రాయేలీయుల విన్నపం
81: యెహోవా మాట వినాలని ఇశ్రాయేలుకు వినతి
82: అన్యాయస్థులైన న్యాయాధికారులకు గద్దింపు
83: ఇశ్రాయేలీయుల శత్రువులపై తీర్పు రావాలని విజ్ఞప్తి

116: విడుదలకై దేవునికి స్తుతి
117: ప్రజలందరి స్తుతి
118: యెహోవా యొక్క రక్షణార్థమైన మంచితనం కొరకు స్తుతి
119: లేఖనాల ప్రశంస
120: అపహాసకుల నుండి విడుదలకై ప్రార్థన
121: యెహోవా నా సంరక్షకుడు
122: యెరూషలేము క్షేమానికై ప్రార్థన
123: కరుణకై వేడికోలు
124: మన సహాయకుడు భూమ్యాకాశాల సృష్టికర్త
125: ఇశ్రాయేలుకు విశ్రాంతి
126: పూర్వ క్షేమస్థితి కలిగినందుకై స్తుతి
127: పిల్లల కొరకు స్తుతి. వారు యెహోవా ఇచ్చే బహుమతి
128: యెహోవా చేత దీవెననొందిన కుటుంబం
129: పీడితుల ప్రార్థన
130: దేవుని విడుదలకై ఎదురుచూపులు
131: యెహోవాపై చిన్నపిల్లల వంటి విశ్వాసం
132: సీయోనుపై యెహోవా ఆశీర్వాదం కొరకు ప్రార్థన
133: సహోదర ఐక్యతలోని ధన్యత
134: రాత్రి వేళ యెహోవాకు స్తుతి
135: దేవుని ఆశ్చర్య క్రియలకై స్తుతి
136: నిత్యం నిలిచి ఉండే దేవుని కృపకై స్తుతి
137: చెర గురించి కన్నీరు
138: ప్రభువు ప్రార్థనలకు జవాబిస్తాడు, దీనులను విడిపిస్తాడు
139: ప్రభువు నన్ను ఎరుగును
140: విడుదలకై ప్రార్థన. నీవు నా దేవుడవు
141: నా ప్రార్థన ధూపం వలె ఉండుగాక
142: యెహోవా తప్ప ఆదుకొనేవారు లేరు. ఆయనే నా భాగం
143: నడిపింపుకై ప్రార్థన : సమతలంపైనున్న యెహోవా
144: యెహోవా నా ఆధారశిల, నా యోధుడు
145: యెహోవా గొప్పతనాన్ని, ఆశ్చర్యక్రియలను స్తుతించండి
146: పుష్కలమైన సహాయాన్ని అందించే యెహోవాకు స్తుతి
147: గుండె పగిలిన వారిని బాగుచేసే యెహోవాకు స్తుతి
148: జ్ఞాని అయిన సృష్టికర్త యెహోవాకు స్తుతి
149: తన ప్రజల విషయం ఆనందించే యెహోవా
150: యెహోవాను స్తుతించండి

## సామెతలు లో క్రీస్తు దర్శనం

8 వ అధ్యాయంలో జ్ఞానాన్ని ఒక పరిపూర్ణ వ్యక్తిగా అభివర్ణించడం ఉంది. అది దైవ సంబంధమైనది (8:22-31). జీవ, ఆత్మ సంబంధితమైన వాటికి అది మూలం (3:18; 8:35-36). అది న్యాయవంతమైనది, నీతి గలది (8:6-9). పొందగోరే వారందరికీ అది అందుతుంది (8:1-6; 32:35). ఈ జ్ఞానం శరీరం దాల్చి క్రీస్తుగా అవతరించింది. “బుద్ధి విజ్ఞాన సర్వ సంపదలు ఆయన యందు గుప్తమైయున్నవి” (కొలస్సీ 2:3). ఆయన మూలంగా మీరు క్రీస్తు యేసునందున్నారు ... క్రీస్తు దేవుని శక్తియు దేవుని జ్ఞానమునైయున్నాడు (1 కొరింథీ 1:30; 1 కొరింథీ 1:22-24 పోల్చి చూడండి).

## స్థూల వివరణ

**1.** ఉపోద్ఘాతం. సామెతలు గ్రంథ ప్రయోజనం - 1:1-7

**2.** జ్ఞాన బోధనాంశాలు. యువతకు సామెతలు - 1:8-9:18

1. తల్లిదండ్రుల పట్ల విధేయత (1:8-9)
2. చెడు సహవాసాలను విసర్జించడం (1:10-19)
3. జ్ఞానం ఇస్తున్న పిలుపును, సలహాను ఆలకించడం (1:20-33)
4. వ్యభిచారిణి నుండి దూరం తొలగిపోవడం (2:1-22)
5. దేవునిపై నమ్మకముంచి సన్మానించడం (3:1-12)
6. జ్ఞానం మూలంగా కలిగే దీవెనలు (3:13-20)
7. ఇతరుల పట్ల దయగా, ఉదారంగా ఉండు (3:21-35)
8. జ్ఞానం సంపాదించుకో (4:1-9)
9. చెడు సహవాసాలు విసర్జించు (4:10-19)
10. అన్నిటికీ మించి నీ హృదయాన్ని కాపాడుకో (4:20-27)
11. వ్యభిచరించవద్దు (5:1-14)
12. నీ భర్త/భార్య పట్ల నమ్మకంగా ఉండు (5:15-23)
13. ఇతరులకు హామీగా ఉండవద్దు (6:1-5)
14. సోమరితనం తగదు (6:6-19)
15. వ్యభిచారం తగదు (6:20-35)
16. వ్యభిచారిణి నుండి తప్పించుకో (7:1-27)
17. జ్ఞానం, అజ్ఞానం మధ్య ఉండే తేడా (8:1-9:18)

**3.** సొలొమోను సామెతలు - 10:1-24:34

1. భక్తిపరులకు, దుష్టులకు తేడా చూపే సామెతలు (10:1-15:33)
2. భక్తిగల జీవితాన్ని ప్రోత్సహించే సామెతలు (16:1-22:6)
3. వివిధ కర్మల గురించిన సామెతలు (22:17-33:35)
4. వివిధ వ్యక్తుల గురించిన సామెతలు (24:1-34)

**4.** హిజ్కియా ఉద్యోగులు సేకరించిన సొలొమోను సామెతలు - 25:1-29:27

1. ఇతరులతో సంబంధాల గురించినవి (25:1-26:28)
2. చర్యల గురించినవి (27:1-29:27)

సార్వభౌమిక జ్ఞానం మీదా, ఆయన క్రియల మీదా ఆధారపడి హాయిగా ఉండవచ్చు. యోబు గ్రంథం లాగానే ప్రసంగి కూడా మనిషి పరిమితి గలవాడనీ, మర్మాలను అంగీకరించి నిశ్చింతగా కాలం గడపాలనీ చెబుతున్నది.

భూమిపై జీవితం, లేక "సూర్యుని క్రింద" జీవితం ఆ జీవితానికి తాళపు చెవిని మనకు ఇవ్వదు. ఈ దృక్పథంతో చూస్తే మనిషి కేవలం ఇహ లోకంపైన మాత్రమే దృష్టి పెట్టుకుని జీవించరాదు. ఊర్ధ్వ ముఖంలో దేవునివైపు చూస్తూ ఆయన పట్ల భయభక్తులు, విశ్వాసం కలిగి జీవించాలి.

మూడవదిగా, సామెతలు గ్రంథానికి భిన్నంగా ప్రసంగి గ్రంథం జీవితాన్ని ఒక వాస్తవిక దృక్పథంలో చూస్తుంది. సామెతలు లోని ఆదర్శాలకు నిజ జీవితం భిన్నమైనదని చెబుతుంది. సామెతలు 10:16 న్యాయమనేది నీతిపరులకు, దుర్మార్గులకు ఒకేలా ఉంటుందని చెప్పింది. అయితే ప్రసంగి 8:14 లో ఇది ఎప్పుడూ ఇలానే జరగకపోవచ్చుననీ, కనీసం ఈ జీవిత కాలంలో కొంత భిన్నంగా జరుగుతుందనీ రాసి ఉంది. ఇవి పరస్పరం విరుద్ధంగా ఉన్నాయా? కాదు. ఎందుకంటే సామెతలు దేవుని సాధారణ సూత్రాలను తెలుపుతున్నది. అయితే మనం పతిత, పాప లోకంలో జీవిస్తున్నందువలన ఈ సూత్రం కొన్నిసార్లు విఫలమవుతున్న సంగతిని అది చూడదు. ప్రసంగి అయితే సామెతలులో చెప్పినట్టు నీతి సూత్రాలు ఉన్నాయి గానీ, మనిషి "సూర్యుని క్రింద" జీవితాన్ని తన పరిమిత దృష్టితో గమనించినప్పుడు అవి అంత స్పష్టంగా కనిపించడం లేదని చెబుతుంది.

నాలుగవదిగా, మనిషి తన ఉపాయాలతో తానుంటే గనక జీవితం ఎప్పుడూ శూన్యంగా, నిరాశాజనకంగా, మార్మికంగా ఉన్నట్టు కనుగొంటాడని సొలొమోను చూపిస్తున్నాడు. అలాగని జీవితంలో ఎలాటి జవాబులూ లేవు అని ఈ పుస్తకం చెప్పడం లేదు. జీవితం పూర్తిగా నిరర్థకం, నిరుపయోగం అనడం లేదు. దేవునికి భయపడడంలోనే బ్రతుకుకు సార్థకత, అర్థం కనుగొనగలం. దేవునితో సహవాసం ద్వారా నైరాశ్యాల స్థానంలో సంతృప్తి నింపుకోవచ్చు.

## ముఖ్యపాత్రలు

ఈ గ్రంథంలో ముఖ్య వ్యక్తి సొలొమోను రాజు.

## ప్రసంగి లో క్రీస్తు దర్శనం

మనిషి దేవుని కనుగొనడంలో క్రీస్తే ఏకైక మార్గం గనక, పరిపూర్ణత, ఆత్మ తృప్తి ఆయన మూలంగానే గనక, సమృద్ధి జీవితం కనుగొనగలిగేది ఆయనలోనే గనక (యోహాను 10:10; 7:37-38) జీవితంలో వ్యక్తమయ్యే శూన్యం కేవలం యేసుప్రభువుతో సంబంధం వలన మాత్రమే భర్తీ అవుతుంది. ప్రాధాన్యత కోసం, సంతృప్తి కోసం మనిషి పడే తాపత్రయం కేవలం ఆ రక్షకునిలోనే నెరవేరుతుంది.

**స్థూల వివరణ** :

**1.** పరిచయం. సమస్య - 1:1-3

**2.** సమస్యను వివరించి చూపడం - 1:4-2:26

1. జీవన వలయం వ్యర్థం (1:4-11)
2. మానవ జ్ఞానం వ్యర్థం (1:12-18)
3. సుఖ సంపదలు వ్యర్థం (2:12-23)
4. వస్తు వాహనాలపై మమకారం వ్యర్థం (2:12-13)
5. తీర్మానం. దేవుడిచ్చిన దానిని అనుభవిస్తూ తృప్తిగా ఉండు (2:24-28)

**3.** జీవితం కోసం దేవునికి ఉన్న మార్పులేని పథకం - 3:1-22

1. జీవన సంభవాలను దేవుడు ముందుగా నిర్ణయిస్తాడు (3:1-11)
2. జీవన పరిస్థితులను దేవుడు ముందుగా నిర్ణయిస్తాడు (3:12-13)
3. ఆయన అందరికీ తీర్పు తీరుస్తాడు (3:14-21)
4. ఫలితార్థం (3:22)

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

పరమగీతం ఒక ప్రేమగీతిక. దేవునికి ప్రేమ, వివాహం పట్ల ఉన్న అభిప్రాయాన్ని చిత్రీకరించే ఉద్దేశంలో అనేక భాషాలంకారాలతో నిండినది. స్త్రీ పురుషుల మధ్య శారీరిక వలపులోని మనోహరత్వాన్ని ఇది చూపిస్తుంది. ఈ పుస్తకం ఒక నాటకం వలె ఉండి అనేక రంగాలతో కనిపిస్తుంది.

సొలొమోను పరిపాలన ఆరంభంలో దీనిని రాసి ఉండవచ్చు. అంటే క్రీ.పూ. 965 ప్రాంతాలలో ఆ దశలో సొలొమోనుకు 60 మంది రాణులు, 80 మంది ఉంపుడుగత్తెలు ఉన్నారు (6:8). అయితే తన జీవితం తరువాతి దశలో అతనికి 700 మంది రాణులు, 3 వేలమంది ఉంపుడుగత్తెలు సమకూడారు (1 రాజులు 11:3).

## ముఖ్యపాత్రలు

వధువు (షూలం ఊరి పడుచు), రాజు (సొలొమోను), చెలికత్తెలు (యెరూషలేము కన్యలు).

## పరమగీతము లో క్రీస్తు దర్శనం

విశ్వాసులకై క్రీస్తు ప్రేమను ఈ గ్రంథం తెలియజేస్తున్నది.

## స్థూల వివరణ

**1.** శీర్షిక - 1:1

**2.** ప్రేమ ఉదయించడం - 1:2-3:5

1. వలపుకై వధువు అభిలాష (1:1-8)
2. పరస్పర ప్రేమభాషణం (1:9-2:7)
3. రాజు వధువు గృహాన్ని సందర్శించడం (2:8-17)
4. వియోగం గురించి వధువు మొదటి స్వప్నం (3:1-5)

**3.** ప్రేమలో ఏకం కావడం - 3:6-5:1

1. పెండ్లి ఊరేగింపు (3:6-11)
2. వధువు అందానికి ప్రశంస (4:1-15)
3. వివాహం ఈడేరింది (4:16-5:1)

**4.** ప్రేమలో ఇబ్బందులు - 5:2-7:10

1. వధువు వియోగం గురించి వధువు రెండవ స్వప్నం (5:2-7)
2. వరుని చక్కదనం గురించి ప్రశంస (5:8-6:3)
3. వధువు అందచందాల ప్రశంస (6:4-7:10)

**5.** ప్రేమలో పరిణతి - 7:11-8:14

1. తన గృహాన్ని సందర్శించాలని వధువు అభిలాష (7:11-8:4)
2. ప్రయాణం, ఇల్లు చేరడం (8:5-14).

# విభాగం 4

# పెద్ద ప్రవక్తలు

## ఇశ్రాయేలు ప్రవక్తలందరి గురించి

### పరిచయం

మన పాత నిబంధన అవలోకనంలో మనం ధర్మశాస్త్ర గ్రంథాలు, చరిత్ర గ్రంథాలు, కావ్య గ్రంథాలు పరిశీలించాము. ఇప్పుడు చివరి భాగం ఆరంభిస్తున్నాము. 'ప్రవక్తలు' అని దీని పేరు.

ప్రవక్తల గ్రంథాలను సాధారణంగా పెద్ద ప్రవక్తలు, చిన్న ప్రవక్తలుగా విభజిస్తూ ఉంటారు. పెద్ద ప్రవక్తల గ్రంథాలు యెషయా, యిర్మీయా, విలాపవాక్యాలు, యెహెజ్కేలు, దానియేలు అనే ఐదు. పన్నెండు చిన్న ప్రవక్తల గ్రంథాలు హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మలాకీ.

వీరిని రాసే ప్రవక్తలు అని కూడా అంటారు. ఎందుకంటే వీరు తమ మాటలను గ్రంథస్థం చేశారు. కేవలం పలికిన ప్రవక్తలు కూడా ఉన్నారు. నాతాను, అహీయా, ఇద్దో, యెహు, ఏలీయా, ఎలీషా, ఓదేరు, షెమయా, అజర్యా, హనానీ, యహజీయేలు, హుల్దా అనేవారు తమ ప్రవచనాలను రాసి భద్రపరచలేదు.

### రచయితలు

ప్రవచన గ్రంథాల రచయితలను రకరకాల పేర్లతో పిలిచారు. వారి పరిచర్య, పిలుపులను బట్టి ఇలా జరిగింది. ప్రవక్తలు, దీర్ఘదర్శులు, కావలివారు, దైవజనులు, వార్తాహరులు, యెహోవా సేవకులు తదితర పేర్లు వారికి ఉన్నాయి.

ప్రవక్త అనే పేరులో ఉన్న ముఖ్యోద్దేశం అధికారికంగా ప్రకటించేవాడు. కాబట్టి దేవుని పక్షంగా మనుషులతో మాట్లాడేవాడు నిజమైన ప్రవక్త. పాత నిబంధనలో మూడు చోట్ల ప్రవక్తను గురించి ఇచ్చిన వర్ణనలో ఇది స్పష్టమవుతున్నది (1) నిర్గమ 6:28–7:2. దేవుని పక్షంగా ఫరోతో మాట్లాడేందుకు మోషే ఇష్టపడకపోతే దేవుడు అహరోనును మోషేకు ప్రవక్తగా నియమించాడు. అంటే సాధికారికంగా అతని తరుపున మాట్లాడేవాడు. ఇక్కడున్న విషయం ఒక మనిషి పక్షంగా ఇంకొకడు మాట్లాడడం. (2) సంఖ్యా 12:1–8. అహరోను, మిర్యాము, బహుశా అసూయ కొద్దీ దేవునికి మనుషులకూ మధ్యవర్తిగా మోషే స్థానంలో ఉండాలని చూశారు. అయితే దేవుడు నాటకీయంగా జోక్యం చేసుకుని తాను మోషేతో మాత్రమే సూటిగా మాట్లాడతాననీ, అంతేగాక ప్రవక్తలనబడిన వారితో కలల ద్వారా, దర్శనాల ద్వారా మాట్లాడతాననీ చెప్పాడు. ప్రవక్త అనే పదానికి అర్థం స్పష్టం. (3) ద్వితీ 18:9–22. మోషే మరణానికి ముందు ప్రవక్త పరిచర్య కొనసాగింపు గురించి లాంఛనప్రాయంగా ఒక ప్రకటన వెలువడింది. ప్రవక్త అంటే దేవుడు తనకు వెల్లడి చేసిన సందేశాలను ప్రకటించేవాడు అని ఈ వచనాలు స్పష్టం చేస్తున్నాయి.

### వారి ఆదేశం, లేదా సందేశం

దేవుని పక్షంగా పలికేవారుగా ప్రవక్తల ప్రధాన విధి ఏమిటంటే దేవుని సందేశాన్ని దేవుని ప్రజల మధ్య జరుగుతున్న విషయాల దృష్ట్యా, ఆ చారిత్రిక నేపథ్యంలో వారికి తెలియజేయడమే. ప్రవచానికి స్థూలమైన అర్థాన్ని గమనిస్తే సమకాలీన విషయాల గురించి మాట్లాడడం. దీనిని 'ప్రచారం' అనవచ్చు. ఈ పదానికి మరింత సంకుచితార్థం ఏమిటంటే కొన్ని విషయాలు జరగకముందే వాటిని తెలియజెప్పడం. దీనిని కాలజ్ఞానం అంటారు. ప్రచారం అనేదానికి దేవుని చిత్తమెరిగి ఉండడం అవసరం. అది అత్యవసర సందేశం, ప్రజలు దానికి విధేయులు కావాలి అని వారికి సవాలు విసురుతాడు ప్రవక్త. దానితో పోలిస్తే కాలజ్ఞానమనేది దేవుని పథకాలను ముందుగా దర్శించడమే. భవిష్యద్విషయాలను ముందుగా తెలుపుతూ నీతిపరులను దేవుని వాగ్దానాలను బట్టి ప్రోత్సహించడానికి, లేక రానున్న తీర్పులను బట్టి హెచ్చరించడానికీ ఇది ఉపయోగపడుతుంది. దేవుని సందేశాన్ని ప్రకటించే ప్రయత్నంలో ప్రవక్త కొన్నిసార్లు భవిషత్తుకు చెందిన దానిని వెల్లడించవచ్చు. అయితే ప్రవక్త సందేశాలలో ఇది ఒక చిన్న భాగం మాత్రమే. కాబట్టి ప్రవక్త అంటే దేవుడెన్నుకున్న ప్రతినిధి. దేవుని సందేశాన్ని అందుకుని మౌఖికంగా, దర్శనీయంగా, లేక లిఖితంగా దేవుని ప్రజలకు తెలియజేస్తాడు. ఈ కారణం చేత ప్రవక్తలు ఉపయోగించే సాధారణ వాక్కులు "యెహోవా సెలవిచ్చునదేమనగా..."

### పాత నిబంధనలో క్రీస్తుకై ఎదురుతెన్నుల సమీక్షణం

ధర్మశాస్త్రం ఇశ్రాయేలు జాతి విషయంలో దేవుని వాక్కు నిర్వాహకులుగా (రోమా 8:1) వారి ఎంపిక (ఆదికాండం), విమోచన (నిర్గమకాండం), పవిత్రీకరణ (లేవీకాండం), దిశానిర్దేశనం (సంఖ్యాకాండం), ఉపదేశం (ద్వితీయోపదేశకాండం) మూలంగా క్రీస్తు రాకడకు పునాది వేసింది. ఇశ్రాయేలీయులు మెస్సీయను లోకానికి తెచ్చే జాతి (ఆది 12:13; రోమా 9:45).

క్రీస్తు విషయంలో మరికొంత సిద్ధబాటు చరిత్ర గ్రంథాలలో వారు స్వాధీనపరచుకొనేలా ఇశ్రాయేలు భూభాగాన్ని వారికి ఇవ్వడం (యెహోషువ) ద్వారా జరిగింది. ఆ తరువాత ఆ జాతిని విదేశీ శక్తులు పీడించాయి. వారు నమ్మకం కోల్పోయారు. అయినా ఆయన వారిలో న్యాయాధిపతులను పుట్టించాడు. జాతి పట్ల తన విశ్వాస్యతను ప్రకటించాడు (రూతు). సౌలు రాజు కింద జాతికి ఒక నిలకడ లభించింది (1 సమూ.). దావీదు హయాంలో రాజ్యం విస్తరించింది (2 సమూ.). తదనంతరం రాజ్యం రెండుగా చీలింది (1 రాజులు 11-22). ఉత్తరాన పది గోత్రాలు, దక్షిణాన యూదా, బెన్యామీను రెండు గోత్రాలు వేరైనాయి. ఈ రెండూ శిథిలమైనాయి (2 దిన). చివరకు అష్షూరులోకి, బబులోనులోకి (2 రాజులు) ప్రవాసులుగా వెళ్ళిపోయారు. తత్ఫలితంగా ఆలయానికి చేటు (1 దిన), వినాశనం (2 దిన) సంప్రాప్తించాయి. అయినప్పటికీ తన వాగ్దానాల విషయంలో దేవుని నమ్మకత్వం అలానే ఉంది కాబట్టి ఆలయ పునర్నిర్మాణం జరిగింది (ఎజ్రా), శేషించిన ప్రజ స్వదేశానికి తిరిగివచ్చారు (నెహెమ్యా). దేవుని ప్రజలకు భద్రత ఉంది (ఎస్తేరు).

ధర్మశాస్త్రంలో వేయబడిన నైతిక పునాదుల సహాయంతో చరిత్ర గ్రంథాలలో జాతి నిర్మాణం క్రమపడిన ఫలితంగా క్రీస్తును గురించిన ఆధ్యాత్మిక దాహం కావ్య గ్రంథాలలో ప్రస్ఫుటంగా ద్యోతకమయింది.

ప్రవచన గ్రంథాలైతే గొప్ప ఆశాభావంతో క్రీస్తు కోసం ఎదురుచూశాయి. ఈ క్రింది పద్ధతుల్లో ఇది జరిగింది,

“ఆరంభ ప్రవక్తలు (హోషేయ, యోవేలు, ఆమోసు) మెస్సీయ ద్వారా జాతి పునరుజ్జీవనాన్ని ఊహించారు. రానున్న క్రీస్తు ద్వారా అంతర్జాతీయ రక్షణను యెషయా, మీకా ఊహించారు. కాని ఓబద్యా, యోనా, నహూము, హబక్కూకు, జెఫన్యా ఇతర జాతులపై దేవుని ప్రతీకారాన్ని ప్రకటించారు. ఇశ్రాయేలు ప్రజలపై దేవుని ప్రతీకారం గురించి విలాపవాక్యములు గ్రంథం శోకించింది. యిర్మీయా అయితే క్రీస్తులో నిబంధన వినూత్నీకరణ కలుగుతుందని భావించాడు. జాతి యొక్క మత పునరుద్ధరణను యెహెజ్కేలు, దాని రాజకీయ పునరుద్ధరణను దానియేలు ప్రకటించారు. బబులోను చెర తరువాత హగ్గయి, జెకర్యా ప్రజలను మతపరంగా సన్నద్ధులు కమ్మని ప్రోత్సహించారు. మలాకీ వారిని సాంఘిక, నైతిక పునర్నిర్మాణానికై ప్రోత్సహించాడు *“నా నామమందు భయభక్తులు గలవారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును; అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును గనుక మీరు బయలుదేరి క్రొవ్విన దూడలు గంతులు వేయునట్లు గంతులు వేయుదురు”* (మలాకీ 4:2).

## యెషయా
## (యెహోవా ఇచ్చే రక్షణ)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఈ పుస్తకం స్పష్టంగా సూచిస్తున్నట్టు దీని రచయిత ఆమోజు కుమారుడు యెషయా. ఇతడు అధికారం, ప్రభావం ఉన్న ఉన్నత యూదు కుటుంబ పెద్ద. ఆహాజు పరిపాలనలో సైతం యెషయా రాజాస్థానంలో మంచి స్థానంలో ఉన్నట్టు అర్థమవుతున్నది. ఇతడు అంతర్జాతీయ వ్యవహారాలలో ఆరితేరిన చదువరి. ఎక్కువ భాగం తన సమయం యెరూషలేములో గడిపేవాడు. రాజవంశంవారితో సన్నిహితంగా ఉంటూ అంతర్జాతీయ వ్యవహారాలలో సలహాదారుగా ఉండేవాడు. యెషయాను దేవుడు నడిపిస్తూ వచ్చినప్పటికీ విదేశీ శక్తులతో (అష్షూరు, ఈజిప్టు) ఎలాటి పొత్తూ పెట్టుకోరాదని అతడు ఇచ్చే సలహాలను బట్టి అతడు హేళనకు గురిఅవుతూ ఉండేవాడు. 6 వ అధ్యాయంలో యెహోవా హెచ్చరించినట్టుగా అతని ప్రయత్నం కుప్పగూలిపోయింది. ప్రభుత్వమూ, ప్రజలూ రాజకీయ సంధి ఒప్పందాలనే నమ్ముకున్నారు. దేవుని నిఖార్సయిన వ్యక్తిత్వాన్నీ, వాగ్దానాలనూ లెక్క చేయలేదు.

2) ప్రవక్త నియామకం (6:1-13)

3) మెస్సీయ రాక (7:1-12:6)

2. యూదేతర జాతులకు వ్యతిరేకంగా (13:1-23:18)

1) బబులోనుకు వ్యతిరేకంగా (13:1-14:23)

2) అష్షూరుకు వ్యతిరేకంగా (14:24-27)

3) ఫిలిష్తీయులకు వ్యతిరేకంగా (14:28-32)

4) మోయాబుకు వ్యతిరేకంగా (15:1-16:14)

5) దమస్కు, దాని మిత్రరాజ్యం ఇశ్రాయేలుకు వ్యతిరేకంగా (17:1-14)

6) ఇతియోపియాకు వ్యతిరేకంగా (18:1-7)

7) ఈజిప్టుకు వ్యతిరేకంగా (19:1-20:6)

8) బబులోనుకు వ్యతిరేకంగా (21:1-10)

9) ఏదోముకు వ్యతిరేకంగా (21:11-12)

10) అరేబియాకు వ్యతిరేకంగా (21:13-17)

11) యెరూషలేముకు వ్యతిరేకంగా (22:1-25)

12) తూరుకు వ్యతిరేకంగా (23:1-18)

3. యెహోవా దినం గురించిన ప్రవచనాలు (24:1-27:13)

1) మహా బాధల కాలం తీర్పులు (24:1-23)

2) రాజ్య విజయాలు, దీవెనలు (25:1-27:13)

4. ఇశ్రాయేలు, యూదాలకు వ్యతిరేకంగా (యాతనలు, దీవెనలు) (28:1-35:10)

1) సమరయకు యాతన (28:1-29)

2) యూదాకు యాతన (29:1-31:9)

3) మెస్సీయ, ఆయన రాజ్య దర్శనం (32:1-20)

4) యెరూషలేమును పాడుచేసిన అష్షూరు రాజుకు యాతన (33:1-4)

5) జాతులకు యాతన (34:1-17)

6) రానున్న రాజ్యం (35:1-10)

5. సన్హెరీబుకు వ్యతిరేకంగా ప్రవచనాలు (36:1-39:8)

1) అష్షూరుకు హేళన గీతం (36:1-22)

2) దేవుని గురించిన సత్యం (37:1-7)

3) అష్షూరు నుండి ప్రమాదం (37:8-35)

4) అష్షూరుపై విజయం (37:36-38)

5) హిజ్కియా అస్వస్థత (38:1-22)

6) హిజ్కియా బుద్ధిహీతన (39:1-8)

**2.** ఆదరణ, ఓదార్పు ప్రచనాలు - 40:1-66:24

1. ఇశ్రాయేలుకు విడుదల, దేవుని గొప్పతనం ( 40:1-48:22)

2. ఇశ్రాయేలు విమోచకుని గురించి, బాధలు పడే సేవకుడు తెచ్చే రక్షణ గురించి (49:1-57:21)

3. ఇశ్రాయేలు మహిమాన్విత భవిత గురించీ, శాంతి నిమిత్తం దేవుని పథకం గురించీ ప్రవచనాలు (58:1-66:29)

**స్థూల వివరణ**

**1.** యిర్మీయా పిలుపు, నియామకం - 1:1-19

1. పిలుపు (1:1-10)
2. పిలుపు నిర్ధారణ (1:11-19)

**2.** యూదాకు ప్రవచనాలు - 2:1-45:5

1. యూదాపై నేరారోపణ
   1) యూదా బుద్ధిపూర్వకంగా చేసిన పాపాలు (2:1-3:5)
   2) యూదాకు వచ్చే శిక్ష (3:6-6:30)
   3) యూదా కపట మతం (7:1-10:25)
   4) యూదా దేవుని నిబంధన ఉల్లంఘన (11:1-13:27)
   5) యూదాపైకి రానున్న కరువు (14:1-15:9)
   6) యూదా ప్రవక్తల పునర్నియామకం (15:10-16:9)
   7) యూదా పాపాలు (16:10-17:27)
   8) యూదా, సర్వాధికారియైన కుమ్మరి (18:1-23)
   9) పగిలిన పాత్రగా యూదా (19:1-20:18)
   10) యూదా రాజులు (21:1-23:8)
   11) యూదా కపట ప్రవక్తలు (23:9-40)
   12) యూదా చెర (24:1-25:38)
2. యిర్మీయా సంఘర్షణ (26:1-29:32)
   1) యిర్మీయా పరిచర్యకు యూదా ప్రతిస్పందన (26:1-24)
   2) నెబుకద్నెజరుకు లొంగిపోవాలని యూదాకు యిర్మీయా సలహా (27:1-29:32)
   3) యూదాకు పూర్వ క్షేమస్థితి ప్రాప్తిస్తుందన్న ఆశాభావం (30:1-33:26)
   4) యూదా పతనానికి ముందటి సంఘర్షణలు (34:1-38:28)
   5) యెరూషలేము ఓటమి (39:1-18)
   6) యెరూషలేము ఓటమి తరువాత సంఘటనలు (40:1-45:5)

**3.** యూదేతరులకు ప్రవచనాలు - 46:1-51:64

1. ఈజిప్టుకు వ్యతిరేకంగా (46:1-28)
2. ఫిలిష్తీయులకు వ్యతిరేకంగా (47:1-7)
3. మోయాబుకు వ్యతిరేకంగా (48:1-47)
4. అమ్మోనుకు వ్యతిరేకంగా (49:1-6)
5. ఎదోముకు వ్యతిరేకంగా (49:7-22)
6. దమస్కుకు వ్యతిరేకంగా (49:23-27)
7. అరేబియాకు వ్యతిరేకంగా (49:28-33)
8. ఏలాముకు వ్యతిరేకంగా (49:34-39)
9. బబులోనుకు వ్యతిరేకంగా (50:1-51:64)

### విలావవాక్యాలలో క్రీస్తు దర్శనం

రక్షకుని చిత్రీకరణలో విలాప వాక్యములు రెండు మూల విషయాలను ఉపయోగించింది: (1) ఆయనను దుఃఖితునిగా, దుఃఖాన్ని ఎగినవానిగా, బాధలపాలై, శత్రువుల తిరస్కారానికీ, అపహాస్యానికీ గురైనవానిగా చిత్రీకరించింది (1:12; 2:15-16; 3:14,19,30).

**స్థూల వివరణ** :

**1.** యెరూషలేము వినాశనం - 1:1-22

1. ప్రవక్త విలాపం (1:1-11)
2. యెరూషలేము నగర విలాపం (1:12-22)

**2.** తన ప్రజలకు వ్యతిరేకంగా ప్రభువు కోపం - 2:1-22

1. దేవుని కోపం (2:1-10)
2. గ్రంథకర్త విలాపం (2:11-22)

**3.** ఆందోళన చెందిన ప్రవక్త - 3:1-66

1. అతని విలాపం (3:1-18)
2. అతని ఆశాభావం (3:19-42)
3. అతని యాతన (3:43-54)
4. అతని ప్రార్థన (3:55-66)

**4.** ఓటమిపాలైన యెరూషలేము ప్రజ - 4:1-22

1. నగరం ముట్టడి (4:1-12)
2. ముట్టడికి కారణం (4:13-20)
3. భవిషత్తులో నిరీక్షణ (4:21-22)

**5.** పూర్వ క్షేమస్థితికై ప్రార్థన - 5:1-22

1. ఒప్పుకోలు (5:1-18)
2. విజ్ఞప్తి (5:19-22)

## యెహెజ్కేలు

### (నేను యెహోవానని వారు తెలిసికొంటారు)

### గ్రంథకర్త, గ్రంథ నామం

గ్రంథకర్త బూజీ కుమారుడైన యాజకుడు యెహెజ్కేలు. బబులోనులో ప్రవాసంలో ఉండగా (1:1-3) ప్రవక్తగా అతనికి పిలుపు వచ్చింది. ప్రవక్తగా అతని పరిచర్యకు యాజక ధర్మమే కేంద్రం. ఎందుకంటే ఆలయం, యాజకత్వం, బలులు, దేవుని మహిమ మొదలైనవాటి పట్ల అతనికి శ్రద్ధ ఉంది. యెహెజ్కేలు గురించి మనకు తెలిసినదంతా పూర్తిగా ఈ గ్రంథం నుంచే. ఇతనికి పెండ్లి అయింది (24:15-18). తన స్వంత ఇంటిలో ఉండేవాడు (3:24; 8:1). ఇతర ప్రవాసుల వలెనే కొంతవరకు స్వతంత్ర జీవనం గడిపాడు.

5. తూరుకు వ్యతిరేకంగా (26:1-28:19)
6. సీదోనుకు వ్యతిరేకంగా (28:20-26)
7. ఈజిప్టుకు వ్యతిరేకంగా (29:1-32:32)

**4.** ఇశ్రాయేలుకు కలగనున్న పూర్వ క్షేమస్థితిని గురించిన ప్రవచనాలు
1. ఇశ్రాయేలు స్వదేశానికి తిరిగి రావడం (33:1-39:29)
2. ఇశ్రాయేలు రాజ్యం తిరిగి స్థాపన (40:1-48:35)

# దానియేలు

## (ఇశ్రాయేలు అంతిమ భవితవ్యం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

దానియేలు స్వయంగా చెప్పినట్టు (12:4), అంతేగాక 7:2 నుండి మొదలైన 'నేను' అనే మాట అతడు వాడడాన్ని బట్టి ఈ ప్రవచన గ్రంథ రచయిత దానియేలే. యువకుడుగా ఉన్నప్పుడే ఇతనిని క్రీ.పూ. 605 లో నెబుకద్నెజరు బబులోనుకు ఎత్తుకుపోయాడు. అక్కడ అతడు నెబుకద్నెజరు మొదలు దర్యావేషు వరకు రాజాస్థానంలో అధికారిగా ఉన్నాడు. ఇతడు ప్రవక్త హోదా ధరించకపోయినా, క్రీస్తు ఇతనిని ప్రవక్తగా గుర్తించాడు (మత్తయి 24:15; మార్కు 13:14).

ఈ పుస్తకానికి గ్రంథకర్త పేరుమీదుగానే దానియేలు అనే పేరు వచ్చింది. దానియేలు అంటే "దేవుడే న్యాయాధిపతి", లేదా " దేవుడు నా న్యాయాధిపతి."

### రచనా కాలం

క్రీ.పూ. 537

క్రీ.పూ. 605 లో నెబుకద్నెజరు యెరూషలేమును వశపరచుకొని దానియేలు తదితర యువకులను బబులోను చెరలోకి తీసుకుపోయిన తరువాత చెర కాలంలో గ్రంథ రచన జరిగింది.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

దానియేలు గ్రంథం ముఖ్యాంశం ఏకైక సజీవ దేవుడు తిరుగుబాటు చేసే లోక శక్తులన్నిటినీ తీర్పు తీర్చి నాశనం చేస్తాడు. తనపై నమ్మకం పెట్టుకునే తన ప్రజలను ఆయన తప్పక విడిపిస్తాడు. యూదేతర ప్రపంచ సామ్రాజ్యాలు యూదు జాతిపై పెత్తనం చెలాయిస్తున్న కాలంలో ఇశ్రాయేలు కొరకు దేవునికి ఉన్న సార్వభౌమిక పథకాన్ని వెల్లడించడం ద్వారా యూదులను ప్రోత్సాహపరచాలని దానియేలు ఈ గ్రంథం రాశాడు.

### ముఖ్యపాత్రలు

యువకుడుగా బబులోను చెరకు పోయిన దానియేలు ప్రభుత్వోద్యోగిగా పనిచేసి యూదులకు, యూదేతర ప్రజలకు దేవుని ప్రత్యేక ప్రతినిధిగా ఉన్నాడు. దానియేలుతోబాటు ప్రత్యేక శిక్షణకు ఎంపిక అయిన షద్రకు, మెషకు, అబెద్నెగో (వారి పేర్లు హనన్యా, మిషాయేలు,

# విభాగం 5
# చిన్న ప్రవక్తలు

## పరిచయం

"చిన్న ప్రవక్తలు" అనే శీర్షిక

బైబిల్లోని ఈ 12 పుస్తకాలనూ కలిపి సామాన్యంగా 'చిన్న ప్రవక్తలు' అని పిలుస్తారు. క్రీ.శ. 4 వ శతాబ్ది అంతంలో ఈ పేరు ప్రాచుర్యం లోకి వచ్చింది. పెద్ద ప్రవక్తలు అని పిలుస్తున్న యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు ల ప్రవచనాల కంటే చాలా తక్కువ ప్రవచనాలు ఉన్నాయి గనుక వీటిని చిన్న ప్రవక్తలు అన్నారు. పాత, కొత్త నిబంధనల కాలంలో పాత నిబంధన గ్రంథాన్ని 'ధర్మశాస్త్రము, ప్రవక్తలు" అని పిలిచేవారు.

## ప్రవచన పదవి ఆరంభం

జాతిగా ఇశ్రాయేలు మూలంగా జాతులన్నిటికీ దీవెనలు కలగాలి. ఇశ్రాయేలు విషయంలో దేవుని ఉద్దేశాలకు సంబంధించి ప్రవచన పరిచర్య మొదలయింది. దేవుడు ఇశ్రాయేలుకు ధర్మశాస్త్రాన్ని ఇచ్చినప్పుడు, వారు గనక తనకు విధేయులుగా ఉంటే వారు ఆయన "స్వకీయ సంపాద్యము" (ఆయన ప్రత్యేక సొత్తు) అవుతారని దేవుడు మాట ఇచ్చాడు. వారు జాతులన్నిటిలోకీ తనకు 'యాజక రాజ్యంగా, పవిత్ర ప్రజగా' (నిర్గమ 19:5-6; ద్వితీ 4:6-8) ఉండాలని ఆయన ఉద్దేశం. అయితే వారు ఇతర జాతుల నమ్మకాలను, విధానాలను అనుసరిస్తే ఈ ప్రయోజనం నెరవేరదు. మోషే మరణానికి ముందు వారు వాగ్దాన దేశంలో ప్రవేశించడానికి సిద్ధపడుతూ ఉండగా భవిష్తును దైవ సంకల్పాన్ని తెలుసుకోవడానికి ఇతర ప్రజలు ఉపయోగించేవారు. చట్ట విరుద్ధమైన దురాత్మ సంబంధమైన విధానాలను అంటే సోదెను దేవుడు మోషే ద్వారా తీవ్రంగా ఖండించాడు (ద్వితీ 18:9-14). మరి అలాగైతే దైవ సంకల్పం తెలుసుకోవడమెలా? దేవుని సంకల్పం ఆయన ప్రజలకు అందే "యథార్థమైన, చట్టపరమైన పద్ధతి తరువాతి వచనంలోనే అంటే ద్వితీ 18:15-22 లోనే ఉంది.

*"హోరేబులో ఆ సమాజ దినమున నీవు – నేను చావకయుండునట్లు మళ్లీ నా దేవుడైన యెహోవా స్వరము నాకు వినబడకుండును గాక, ఈ గొప్ప అగ్ని నాకు ఇకను కనబడకుండును గాక అని చెప్పితివి. ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీ కొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను. మరియు యెహోవా నాతో ఇట్లనెను, వారు చెప్పిన మాట మంచిది; వారి సహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారి కొరకు పుట్టించెదను; అతని నోట నా మాటల నుంచుదును; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును. అతడు నా నామమున చెప్పు నా మాటలు విననివానిని దాని గూర్చి విచారణ చేసెదను. అంతేకాదు, ఏ ప్రవక్తయు అహంకారము పూని, నేను చెప్పునిది తన కాజ్ఞాపించని మాటను నా నామమును చెప్పునో, యితర దేవతల నామమును చెప్పునో ఆ ప్రవక్తయును చావవలెను. మరియు – నాదొక మాట యెహోవా చెప్పినది కాదని మేమెట్లు తెలిసికొనగలమని మీరనుకొనిన యెడల, ప్రవక్త యెహోవా నామమున చెప్పినప్పుడు ఆ మాట జరుగకపోయిన యెడలను ఎన్నడును నెరవేరకపోయిన యెడలను అది యెహోవా చెప్పిన మాట కాదు, ఆ ప్రవక్త అహంకారము చేతనే దాని చెప్పెను గనుక దానికి భయపడవద్దు."*

ఈ వెల్లడింపు ప్రవచన పరిచర్యకు ఆరంభం, హేతువు కూడా. అంతేగాక అబ్రాహాము నిబంధనలో (ఆది 12:1-3) చెప్పిన దేవుని ఉద్దేశాలను ఆ జాతి నెరవేర్చాలంటే ఇది అవసరం. దేవుడు వారికి స్పష్టమైన వాగ్దానాలు, హెచ్చరికలు ఇచ్చాడు. ఇవి ద్వితీ 28-30 లలో దీవెనలు, శాపాల రూపంలో రాసి ఉన్నాయి (దీనిని పాలస్తీనా నిబంధన అని కూడా అంటారు). విధేయతకు ప్రతిఫలంగా దీవెనలుంటాయి. అవిధేయత చూపితే శాపాలే గతి. కాగా ఈ నేపథ్యంలో ప్రవక్తల పాత్ర ఏమిటి? వారు ప్రజలతో "మీరు నిబంధన ఉల్లంఘింటారు గనక, నిబంధన శాపాలు మీ మీదికి వచ్చాయి" అని చెబుతారు. అంటే ద్వితీ 28-30 లలో దేవుడు హెచ్చరించి నట్టుగానే జరిగింది. ప్రవక్తలు పలికే 'పాపానికి తీర్పు' సందేశాలు ఈ నేపథ్యంలో, పాత నిబంధన అవగాహనలో చదవాలి.

# హోషేయ

## (నిలకడైన ప్రేమ)

### గ్రంథకర్త, గ్రంథ నామం

మొదటి వచనంలో ప్రకటించినట్టు గ్రంథకర్త బేరీ కుమారుడైన హోషేయ. గొమెరు భర్త (1-3). ఇతడు ఉత్తర ఇశ్రాయేలు రాజ్య పౌరుడు అనిపిస్తున్నది. ఎందుకంటే సమరయలో ఏలుతున్న రాజును ఇతడు “మన రాజు” (7:5) అన్నాడు. ఉత్తర రాజ్యం గురించి ఇతనిలో చాలా శ్రద్ధ కనిపిస్తున్నది. హోషేయ గురించి మనకు తెలిసినదంతా ఈ గ్రంథం మూలంగానే.

ఈ పుస్తకానికి దీని గ్రంథకర్త మూలంగానే పేరు వచ్చింది. ఉత్తర రాజ్యం చివరి రాజు పేరు కూడా ఇదే. హోషేయ, యెహోషువ, యేసు, ఈ పేర్లన్నీ ‘హోషేయ’ అనే హీబ్రూ మూలం నుండే వచ్చాయి. దీని అర్థం “రక్షణ.” అయితే యెహోషువ, యేసు అనే రెండు పేర్లలో అదనంగా “యెహోవాయే రక్షణ” అనే అర్థం వస్తుంది. దేవుని వార్తాహరునిగా హోషేయ ఆ జాతికి రక్షణ అందుబాటులోకి తెస్తున్నాడు. అయితే వారు తన విగ్రహారాధన మానుకుని యెహోవా వైపు తిరగాలి.

### రచనా కాలం

క్రీ.పూ. 755-715

1:1 ప్రకారం హోషేయ ఉజ్జీయా (క్రీ.పూ. 767-739), యోతాము (క్రీ.పూ. 739-731), ఆహాజు (క్రీ.పూ. 731-715), హిజ్కియా (క్రీ.పూ. 715-686) యూదా రాజులుగా ఉన్నప్పుడు ప్రవక్త పరిచర్య జరిగించాడు. ఆ కాలంలో ఇశ్రాయేలు రాజు రెండవ యరొబాము (క్రీ.పూ. 782-752).

హోషేయ పరిచర్య అనేక దశాబ్దాలు కొనసాగింది. యూదా రాజు ఉజ్జీయా పరిపాలన అంతంలో (క్రీ.పూ. 790-739), ఇశ్రాయేలు రాజు 2 వ యరొబాము (క్రీ.పూ 793-752) కాలంలో ఆరంభమై హిజ్కియా పరిపాలన ఆరంభం వరకు కొనసాగింది. హిజ్కియా పాలన క్రీ.పూ. 715 లో మొదలయింది. తన తండ్రి ఆహాజుతో కలిసి ఇతడు కొంతకాలం పరిపాలన చేశాడు. హోషేయ నివాస స్థలం ఇశ్రాయేలు. అయినా 1:1 లో నలుగురు యూదా రాజులను, ఒకే ఇశ్రాయేలు రాజును ప్రస్తావించడం విచిత్రమే. 2 వ యరొబాము తరువాత వచ్చిన ఆరుగురు ఇశ్రాయేలు రాజులను ఇతడు విస్మరించడానికి కారణం తెలియదు. ఇది దావీదు రాజవంశం చట్టబద్ధమని తెలియజేసే పద్ధతి కావచ్చు (3:5). ఉత్తరాన రాజరికమైతే అస్థిరంగా, ఎప్పటికప్పుడు కుప్పకూలుతూ వచ్చింది (7:3-7).

ఒకవేళ 2 వ యరొబాము తరువాత వచ్చిన ఆరుగురు ఇశ్రాయేలు రాజులను వదిలిపెట్టడానికి మరొక కారణం వారు అంత ప్రధానమైనవారు కాకపోవడమే. అయితే వీరిలో ప్రతి ఒక్కరూ నెబాతు కుమారుడైన యరొబాము పాపాన్ని కొనసాగించారు. మొత్తంమీద దక్షిణ యూదా రాజుల వలె మత సంస్కరణలు ప్రవేశపెట్టిన ఉత్తర రాజ్య రాజులెవరూ లేరు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ఇశ్రాయేలు ప్రజలు అపనమ్మకంలో అలానే కొనసాగుతున్నప్పటికీ వారిపట్ల నిలకడైన దేవుని ప్రేమను తెలియపరచడానికి హోషేయ గ్రంథం రాయబడింది. హోషేయ వివాహ అనుభవం మూలంగా ప్రేమ వాత్సల్యాలు గల దేవుని హృదయం మనకు బహిర్గతమవుతున్నది. ఆయన తన గురించి వెల్లడి పరచుకోవడం ద్వారానూ, అలా తనను ఎరగడం వల్ల మనిషికి కలిగే మేలుల ద్వారానూ తన ప్రజలను దీవించాలని తహతహలాడుతున్నాడు. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని హోషేయ గ్రంథంలోని ముఖ్యాంశం ఉత్తర రాజ్యానికి వ్యతిరేకంగా బలమైన సాక్ష్యం చూపడం జరిగింది. ఎందుకంటే బాహ్య జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ దుర్మార్గత సర్వత్రా వ్యాపించింది. యెహోవాతో నిబంధన సంబంధం పట్ల వారు ద్రోహులయ్యారు. ఆ విధంగా తన దేశస్థులు పశ్చాత్తాపపడి సహన ప్రేమలు గల తమ దేవుని వైపుకు తిరిగేలా చేయడం ప్రవక్త గురి. ఇశ్రాయేలును తన ప్రియమైన పిల్లలుగా, నిబంధన చేసుకున్న భార్యగా ఎంచి దేవుడు వారి పట్ల చూపిన ప్రేమ దృక్పథంలో ఈ గ్రంథ రచన జరిగింది.

# యోవేలు

## (యెహోవా దినం రాక)

### గ్రంథకర్త, గ్రంథ నామం

1:1 లో సూచించినట్టు గ్రంథకర్త యోవేలు. ఈ పేరుకు అర్థం 'యెహోవాయే దేవుడు.' ఇతని తండ్రి పేరు పెతూయేలు అన్నది తప్ప ఇతర వివరాలేమీ తెలియవు.

యోవేలులో ఉన్న సందేశాన్ని బట్టి చూస్తే ఈ పేరు చక్కగా సరిపోతున్నది. ఎందుకంటే దేవుడు చరిత్రకు కర్తగా జాతులన్నిటిపై అదుపు, అధికారం కలిగియున్న సార్వభౌముడుగా ఇందులో ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాడు.

### రచనా కాలం

క్రీ.పూ. 835-796

పుస్తకంలో ఎలాటి కాలక్రమాన్నీ ప్రస్తావించకపోవడం వల్ల అందులో కనిపించే కొన్ని అంతర్గత సాక్షాధారాలను బట్టి తెలిసిన ఇతర సంఘటనలకు వాటిని జోడించడం ద్వారా కాల నిర్ణయం చేయవలసి ఉంటుంది. క్రీ.పూ. 835-400 మధ్య ఆయా తేదీలు అనేకమంది నిర్ణయించారు. అయితే ఈ కాల నిర్ణయం చాలా కష్టం. ఇందులో తూరు, సీదోను, ఫిలిష్తియ, ఈజిప్టు, ఎదోము లను శత్రువులుగా పేర్కొనడాన్ని బట్టి క్రీ.పూ. 835-796 మేము నిర్ణయించాము (3:4,19). ఈ జాతులు దక్షిణ రాజ్యం బబులోను చెరకు వెళ్ళకముందు దానికి శత్రువులు. చెర తరువాత ఈ రాజ్యానికి అష్షూరు, బబులోను, పర్షియా రాజ్యాలు శత్రువులు అవుతారు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ముందు హెచ్చరిక లేకుండా యూదాపై విరుచుకుపడిన కరువు, మిడతల తెగులును యోవేలు ఆ జాతికి ఒక గుణపాఠంగా ఉపయోగిస్తూ, యెహోవా కోప దినాన ఇశ్రాయేలుపై జరగనున్న దాడిని గురించి చెబుతున్నాడు. కొద్ది గంటల సమయంలోనే పచ్చదనమంతటినీ మిడతలు తుడిచిపెట్టేశాయి. జాతి పశ్చాత్తాపపడి యెహోవా తట్టు తిరిగితే ఆయన వారితో తన సంబంధాన్ని పునరుద్ధరించి దీవిస్తాడు. యోవేలు రాసిన సమయంలోనే గాక భవిషత్తులో సైతం ఏ సమయంలోనైనా ఇది చారిత్రిక సత్యం.

యోవేలు వాగ్దానం చేసిన అంతిమ దీవెనలు, పూర్వ క్షేమస్థితి కలగాలంటే యూదులు మొదట మహా బాధల కాలపు తీర్పులు అనుభవించాలి. ఆ తరువాత దేవుని ఆత్మ కుమ్మరింపును అనుభవించాలి. ఈ రెంటి కలయికే వారిని తిరిగి యెహోవా చెంతకు వచ్చేలా చేస్తుంది.

### ముఖ్యపాత్రలు

యోవేలు

### యోవేలు లో క్రీస్తు దర్శనం

యోవేలు లో క్రీస్తును పరిశుద్ధాత్మను అనుగ్రహించేవానిగా చూపించడం జరిగింది (2:28; యోహాను 16:7-15; అపో.కా. 1:8). జాతుల తీర్పరి (3:2,12), ఇశ్రాయేలుకు ఆశ్రయం, దుర్గం (3:16) ఆయనే.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ఆమోసుకు అందిన దైవ సందేశం ముఖ్యంగా తీర్పు సందేశం. అయితే ఇది నిరీక్షణ వాక్కులతో అంతమవుతున్నది. విశ్వమంతటికీ సార్వభౌమ పాలకుడు, దేవుడు అయిన యెహోవా యుద్ధశూరుడుగా వచ్చి ఆయన అధికారంపై తిరగబడిన జాతులకు తీర్పు తీరుస్తాడు. దేవుని నిబంధనకు ద్రోహం చేసిన ఇశ్రాయేలు ముఖ్యంగా శిక్షపాలవుతుంది. యరొబాము పాలనలో సిరిసంపదలతో తులతూగుతున్న ఉత్తర రాజ్య గోత్రాలను పశ్చాత్తాపంలోకి నడిపించడానికి ప్రయత్నించాడు. ఎందుకంటే ముంచుకు వస్తున్న తీర్పును తప్పించుకొనే మార్గం అదొక్కటే. ఈ ప్రయత్నంలో ఈ గ్రంథంలో కొన్ని విషయాలు స్పష్టమవుతున్నాయి. దేవుడు తన పవిత్రతను బట్టి దుష్టత్వమంతటినీ అసహ్యించుకొంటాడు. పాపాన్ని శిక్షించకుండా పోనియ్యడు గనక ఆయన తన న్యాయం చొప్పున ఇశ్రాయేలు పాపాన్ని బట్టి వారిని శిక్షించకతప్పదు.

అయితే జాతి నాశనమైపోయినా ఇశ్రాయేలు వారిలో ఒక చిన్న గుంపును (దీనిని 'శేషం' అంటారు) ఆయన నిలిపి ఉంచుతాడు. ఒక దినాన ఈ చిన్న గుంపు తమ నిబంధన దీవెనలను తిరిగి పొందుతుంది. రాజకీయ ప్రాధాన్యత తిరిగి సంపాదించుకుంటుంది. ఆ దినాన యెహోవా అన్ని జాతులనూ తనవైపుకు ఆకర్షించుకొంటాడు.

## ముఖ్యపాత్రలు

ఆమోసు, యూదా రాజు ఉజ్జీయా, ఇశ్రాయేలు రాజు యరొబాము

## ఆమోసు లో క్రీస్తు దర్శనం

క్రీస్తును దావీదు రాజ వంశాన్ని పునరుద్ధరించేవాడుగా (9:11), తన ప్రజలను తిరిగి చేరదీసేవాడుగా (9:11-15) ఆమోసు చూపిస్తున్నాడు.

## స్థూల వివరణ :

**1.** పరిచయం, గ్రంథకర్త ముఖ్యాంశం - 1:1-2

**2.** ఆమోసు ప్రవచించిన 8 తీర్పులు - 1:3-2:16

1. దమస్కు గురించి (1:3-5)
2. ఫిలిష్తియ గురించి (1:6-8)
3. తూరు గురించి (1:9-10)
4. ఎదోము గురించి (1:11-12)
5. అమ్మోను గురించి (1:13-15)
6. మోయాబు గురించి (2:1-3)
7. యూదా గురించి (2:4-5)
8. ఇశ్రాయేలు గురించి (2:6-16)

**3.** ఆమోసు ఉపన్యాసాలు - 3:1-6:14

1. ఇశ్రాయేలు వినాశనం (3:1-15)
2. ఇశ్రాయేలు భ్రష్టత్వం (4:1-13)
3. ఇశ్రాయేలు మృత్యుగీతిక (5:1-6:14)
4. రానున్న తీర్పులో ఇశ్రాయేలు వినాశనం (5:1-17)
5. మత సంబంధిత వ్యక్తులకు గద్దింపు (5:19-27)
6. జాతి మొత్తానికి గద్దింపు (6:1-14)

## ఓబద్యా లో క్రీస్తు దర్శనం

జాతులన్నిటి తీర్పరిగా (15-16), ఇశ్రాయేలు రక్షకునిగా (17-20), రాజ్యాన్ని పొందేవాడుగా (21) క్రీస్తు ఇందులో కనిపిస్తున్నాడు.

## స్థూల వివరణ :

**1.** ఎదోముపై తీర్పు ప్రవచనాలు - 1:1-9
   1. తీర్పు తప్పనిసరి (1:1-4)
   2. తీర్పు సంపూర్ణం (1:5-9)

**2.** ఎదోము పైకి తీర్పు రావడానికి కారణాలు - 1:10-14
   1. సహోదర ప్రేమ లోపం (1:10)
   2. అహంకారం (1:11-12)
   3. పొగరు (1:13-14)

**3.** తీర్పు కాలం - 1:15

**4.** తీర్పు ఫలితాలు - 1:16-18

**5.** ఇశ్రాయేలు విడుదల - 1:19-21

# యోనా

## (దేవుని చిత్తం నుండి పలాయనం)

## గ్రంథకర్త, గ్రంథ నామం

గ్రంథకర్త అమిత్తయి కుమారుడు యోనా. ఇశ్రాయేలు ఉత్తర రాజ్యంలో గలిలయ ప్రాంతీయుడు. ఈ సంగతి ఈ పుస్తకంలోనే తెలుస్తున్నది (1:1). నిజమైన ప్రదేశాలను, వ్యక్తులను ప్రస్తావించడం ద్వారా, ఇతర మూలాల నుండి నిర్ధారణల ద్వారా (2 రాజులు 14:25), కొత్త నిబంధనలో యేసు ప్రభువు ఇచ్చిన సాక్షం ద్వారా (మత్తయి 12:40) ఈ పుస్తకం చారిత్రికత అర్థమవుతున్నది. యోనా అంటే 'పావురం' అని అర్థం.

## రచనా కాలం

క్రీ.పూ. 793-753

2 రాజులు 14:27 లో యోనాకీ, ఇశ్రాయేలు రాజు 2వ యరొబాము (క్రీ.పూ. 793-753) కీ సంబంధమున్నట్టు కనిపిస్తున్నది. ఎలీషా కాలం తరువాత ఆమోసు, హోషేయలకు ముందు యోనా ప్రవక్తగా ఉన్నాడు.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

(1) హెబ్రీయుల దేవునికి లోకమంతటిపైనా సానుభూతి ఉన్నదనీ, పశ్చాత్తాపపడి తనవైపు తిరిగిన వారందరినీ ఆయన రక్షిస్తాడనీ; (2) ప్రకృతి మీదా, మానవ వ్యవహారాలన్నిటి మీదా ఆయనకు సార్వభౌమికాధికారం ఉన్నదనీ; (3) వివిధ జాతుల పట్ల ప్రేమ రాహిత్యం దేవుని చిత్తాన్ని అనుసరించనీయకుండా మనకు అడ్డు పడుతుందనీ యోనా గ్రంథం స్పష్టంగా చూపిస్తున్నది.

మీకా స్వగ్రామం మోరెషెతు (మీకా 1:1; 7:14). యెరూషలేము తూర్పు దక్షిణంగా 25 మైళ్ళ దూరాన ఫిలిష్తీయుల గాతు పట్టణం సమీపంలో ఈ ఊరు ఉంది. అంతర్జాతీయ వాణిజ్య పట్టణం లాకీషు దగ్గర యూదియ సారవంతమైన మెరక భూముల్లో ఈ ఊరు ఉంది.

## రచనా కాలం

క్రీ.పూ. 700

తాను యోతాము (క్రీ.పూ. 750-732), ఆహాజు (క్రీ.పూ. 736-716), హిజ్కియా (క్రీ.పూ 716-687) రాజుల కాలంలో ప్రవచించానని మీకా చెప్పాడు. మీకా ముఖ్యంగా యూదయను గురించి ప్రవచించాడు. అయితే ఉత్తర రాజ్యం గురించి కూడా పలుకుతూ సమరయ పతనాన్ని (1:6) ప్రకటించాడు గనక అతని పరిచర్యలో అధిక భాగం క్రీ.పూ. 772 లో అష్షూరు చెరకు ముందు, లేక క్రీ.పూ 700 ప్రాంతంలో జరిగి ఉండవచ్చు.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ఇశ్రాయేలీయులతో దేవుడు చేసుకొన్న ఒప్పందాన్ని ప్రజలు ఎలా ఉల్లంఘించారో మీకు తెలియజేస్తున్నాడు. దానిపట్ల విధేయులైతే దీవెనలు (ద్వితీ 28:1-14), అవిధేయత చూపితే శాపాలు, చివరికి వాగ్దాన దేశం నుండి బహిష్కారం (ద్వితీ 28:15-68) ఉంటాయి. ఇలా చెయ్యడంలో యూదాలోని అక్రమాలను మీకా బహిర్గతం చేశాడు. వారిని క్రమశిక్షణలో పెట్టడంలో యెహోవా న్యాయనిరతి వెల్లడి అవుతున్నది. న్యాయమూర్తులలో, ప్రవక్తలలో, యాజకులలో కనిపిస్తున్న పరపీడన, లంచగొండితనం బయటపెట్టాడు. ప్రజలలో పేరాశ, మోసం, అహంకారం, హింస చెలరేగాయి. అయితే జాతిపై దేవుడు విధిస్తున్న క్రమశిక్షణ వెనుక ఆయన వారిని తిరిగి ఆదరిస్తాడని ఉద్దేశించడంలో ఆయన ప్రేమ కనిపిస్తున్నది.

మీకా మూడు సందేశాలలో కూడా తీర్పు అనే అంశం స్పష్టంగా కనిపిస్తున్నది. అదే సమయంలో పూర్వ క్షేమస్థితి కలుగుతుందన్న సత్యం కూడా నొక్కి చెప్పబడింది. తన సందేశాలన్నిటిలోనూ శేషం అనే సూత్రాన్ని మీకా ప్రకటిస్తున్నాడు (మీకా 2:12; 4:7; 5:7-8; 7:18). రానున్న దినాలలో యెహోవా ఇశ్రాయేలీయులను ప్రపంచమంతటిలోకీ ప్రముఖంగా హెచ్చిస్తాడు. రానున్న మెస్సీయ మూలంగా ఇది జరుగుతుంది.

మీకా ముగింపు సన్నివేశం కోర్టు దృశ్యంలాగా ఉంటుంది. దేవునికి తన ప్రజలపై ఫిర్యాదు ఉంది. తన వాదన వినిపించేటప్పుడు నిర్ణేతలుగా కొండలను, పర్వతాలను ఆయన పిలుస్తున్నాడు. ఆయన ప్రజలు హృదయపూర్వక ఆరాధన స్థానే శూన్యాచారాలను తెచ్చిపెట్టుకున్నారు. దేవుడు కోరేది అదేననుకున్నాడు. తమ అనుదిన జీవితాలలో తమ న్యాయవర్తనను కప్పుకొనేందుకు దేవుని న్యాయ ప్రమాణాలకు ఉద్వాసన పలికారు. మనిషి నుండి యెహోవా కోరేదేమిమిటో వారు గ్రహించలేకపోయారు. తీర్పు వేరే విధంగా వచ్చే అవకాశం లేదు. వారు దోషులే.

ఈ పుస్తకం ఒక నిరీక్షణతో అంతమవుతున్నది. తీర్పు పంపించే ఆ దేవుడే కరుణ చూపడానికి కూడా సంతోషిస్తాడు. “తన స్వాస్థ్యములో శేషించినవారి దోషమును పరిహరించి, వారు చేసిన అతిక్రమముల విషయమై వారిని క్షమించు దేవుడవైన నీతో సముడైన దేవుడున్నాడా?” (7:18). అందుకే ప్రవక్త “అయినను యెహోవా కొరకు నేను ఎదురు చూచెదను, రక్షణ కర్తయగు నా దేవుని కొరకు నేను కనిపెట్టియుందును, నా దేవుడు నా ప్రార్థన నాలకించును” (7:7) అనడంలో ఆశ్చర్యమేముంది?

## ముఖ్యపాత్రలు

మీకా, యోతాము, ఆహాజు, హిజ్కియా

## మీకా లో క్రీస్తు దర్శనం

మీకా క్రీస్తును యాకోబు దేవునిగా (4:2), జాతులన్నిటికీ తీర్పరిగా (4:3), బేత్లెహేములో జన్మించనున్న పరిపాలకునిగా (5:2; మత్తయి **2**:1-6) చూపిస్తున్నాడు. మెస్సీయ జన్మస్థలం గురించి అడిగితే శాస్త్రులు మీకా 5:2 ను ప్రస్తావించారు.

# నహూము
## (నీనెవె వినాశనం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఎల్కోషీయుడైన నహూము దేవోక్తి, లేక నహూము దర్శన గ్రంథం అది 1:1 లో నహూము రాసిన దానికి మించి ఈ ప్రవక్త గురించి మనకు పెద్దగా తెలియదు. నహూము అంటే "ఓదార్పు." అయితే ఇందులోని సందేశం మాత్రం నీనెవెను పరిపాలిస్తున్న అష్షూరు వారికి ఆదరణకరమైనది కాదు. అయితే ఇది యూదావారికి ఆదరణ సందేశం. 1:15 ను బట్టి చూస్తే ఇతడు యూదా ప్రవక్తే గానీ ఎల్కోషు అనే ఊరు ఎక్కడున్నదో సరిగా తెలియదు. ఇది దక్షిణ యూదయలో ఉన్నదని పండితులు అంటున్నారు.

ఇతర చిన్న ప్రవక్తల గ్రంథం వలెనే ఈ ప్రవచనాలు చెప్పిన ప్రవక్త పేరు మీదనే ఈ పుస్తకానికి పేరు వచ్చింది.

### రచనా కాలం

క్రీ.పూ. 663-612

తేబేసు (ఈజిప్టులో ఉన్న పట్టణం) విధ్వంసం జరిగిపోయినట్టుగా 3:8-10 లో నహూము మాట్లాడాడు. తేబేసు క్రీ.పూ 663 లో నాశనమయింది. మొత్తం మూడు అధ్యాయాలలో నహూము నీనెవె పతనం గురించి రాశాడు. ఇది క్రీ.పూ. 612 లో జరిగింది. తన జీవితం చివరి భాగంలో నహూము ఈ ప్రవచనాలు పలికి ఉంటాడు. ఎందుకంటే ఆ సంఘటన ఇంకెంతో దూరం లేదన్నట్టు (2:1; 3:14,19) నహూము రాస్తున్నాడు. దీన్నిబట్టి ఇతని పరిచర్య యోషీయా పరిపాలన దినాలలో జరిగి ఉండాలి. అంటే ఇతడు జెఫన్యా, యిర్మీయాల సమకాలికుడు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

నీనెవెలోని దుష్ట అష్షూరీయులపై యెహోవా విధించే శిక్షగా నీనెవె పతనం అనేదే నహూము గ్రంథం ముఖ్యాంశం. యోనా దేన్నైతే చూడాలనుకున్నాడో (అష్షూరుపై దేవుని తీర్పు) దానినే నహూము సరిగ్గా వంద సంవత్సరాల తరువాత ప్రవచించాడు.

యోనా సందేశానికి నీనెవె వారి ప్రతిస్పందన ఎక్కువకాలం నిలిచినట్టు లేదు. త్వరలోనే వారు మళ్ళీ నిర్దయులుగా తమ పాత దుర్మార్గ విధానాలకు మళ్ళుకొన్నారు. క్రీ.పూ. 722 లో అష్షూరు రాజు 2 వ సర్గోను సమరయను నాశనం చేసి ఇశ్రాయేలు ఉత్తర రాజ్యం పది గోత్రాలను చెరగొనిపోయాడు. అటు తరువాత అష్షూరు రాజు సన్హెరీబు క్రీ.పూ. 701 లో హిజ్కియా పాలన సమయంలో యెరూషలేమును దాదాపుగా పట్టుకొన్నంత పనిచేశాడు. నీనెవె రాజ్య ప్రభావం, ప్రాధాన్యత ఎలాటిదైనప్పటికీ పరిశుద్ధ దేవుడు స్పష్టంగా దానికి శిక్ష విధించాడు. అష్షూరు వారి క్రౌర్యం, అధికారం, అహంకారం దేవుని శక్తి మూలంగా అంతమైపోయింది. ఈ పుస్తకంలో అష్షూరు పతనం అనేది ముఖ్యాంశమైనప్పటికీ యూదాకు ఆదరణ కలిగించడమే దీని ఉద్దేశం.

### ముఖ్యపాత్రలు

నహూము

### నహూము లో క్రీస్తు దర్శనం

నహూములో మెస్సీయ గురించి సూటిగా ప్రస్తావన లేకున్నప్పటికీ, ప్రవచన ముఖ్య లక్షణం దృష్ట్యా తన శత్రువులందరినీ శిక్షించే దేవునిగా క్రీస్తు కనిపిస్తున్నాడు.

ఎందుకు వదిలేస్తున్నాడు (1:2-4)? పవిత్రుడైన దేవుడు (1:13) బబులోను వంటి దుష్టజాతిని తీర్పు సాధనంగా ఎందుకు ఉపయోగించుకుంటున్నాడు (1:12-27)? వీటిని అర్థం చేసుకోవడం హబక్కూకుకు కష్టం అయింది. అయితే దేవుడు జవాబులను వెల్లడించిన తరువాత ప్రవక్త ఆనందగీతంతో ముగిస్తున్నాడు. దుర్మార్గత అనే సమస్యను పురస్కరించుకుని దేవుని మంచితనానికి ఈ పుస్తకం ఒక ప్రతీక.

### ముఖ్యపాత్రలు

హబక్కూకు

### హబక్కూకు లో క్రీస్తు దర్శనం

ఈ ప్రవచనాల తీరును బట్టి క్రీస్తు ఇందులో రక్షకుడుగా దర్శనమిస్తున్నాడు. 3:13,18 లో రక్షణ అనే పదం 3 సార్లు కనిపిస్తున్నది. ఈ మూల పదంనుంచే "యేసు" అనే పేరు వచ్చింది (మత్తయి 1:21). ఆయన ఇందులో పరిశుద్ధునిగా (1:12; 1 యోహాను 1:9) కూడా కనిపిస్తున్నాడు. విశ్వాసం ద్వారా న్యాయవంతులను నిర్దోషులుగా తీరుస్తాడు (2:4). ఆయనే ఒకనాడు "సముద్రము జలములతో నిండినట్లు భూమి యెహోవా మహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును" (2:14).

### స్థూల వివరణ

**1.** హబక్కూకు అయోమయం: విశ్వాస పరీక్ష, ఉపదేశం - 1:1-20

1. మొదటి సమస్య : యూదాలో దుర్మార్గతను దేవుడు ఎందుకు ఉండనిస్తున్నాడు? (1:2-4)
2. దేవుని మొదటి జవాబు (1:5-11)
3. రెండవ సమస్య : యూదాను శిక్షించడానికి దేవుడు దుర్మార్గులను ఎందుకు వాడుకుంటున్నాడు? (1:12-2:1)
4. దేవుని రెండవ జవాబు (2:2-20)

**2.** హబక్కూకు స్తుతి. విశ్వాసానికి విజయం - 3:1-19

1. దేవుని వ్యక్తిత్వానికి స్తుతి (3:1-3)
2. దేవుని శక్తికై స్తుతి (3:4-7)
3. దేవుని ఉద్దేశాలకై స్తుతి (3:8-16)
4. దేవునిపై విశ్వాసానికై స్తుతి (3:17-19)

## జెఫన్యా
## (తీర్పు ద్వారా దీవెనలు)

### గ్రంథకర్త, గ్రంథ నామం

1:1 లో రాసి ఉన్నట్టు ఈ పుస్తకాన్ని జెఫన్యా రచించాడు. ఇతడు కూషీ కుమారుడు. కూషీ గెదల్యా కుమారుడు. గెదల్యా అమర్యా కుమారుడు. అమర్యా హిజ్కియా కుమారుడు. గ్రంథకర్త వంశాన్ని నాలుగు తరాలు ఇలా ప్రస్తావించడం చాలా ప్రత్యేకంగా ఉంది. సాధారణంగా ప్రవక్త వంశ సమాచారాన్ని ఇవ్వాలంటే తండ్రి పేరు మాత్రం చెబుతారు (యెషయా 1:1; యిర్మీయా 1:1; యెహె 1:3; హోషేయ 1:1; యోవేలు 1:1). ఇంత సుదీర్ఘమైన వంశవృక్షాన్ని బట్టి జెఫన్యా రాజ వంశీకుడని అర్థమవుతున్నది. మంచి రాజు హిజ్కియా ఇతని ముత్తాత.

4. యెరూషలేముపై తీర్పు (3:1-7)
   1. ప్రవక్త నేరారోపణ (3:1-5)
   2. యెహోవా తీర్పు (3:6-7)
5. లోకమంతటిపై తీర్పు (3:8)

**4.** యెహోవా దినాన పూర్వ క్షేమస్థితి - 3:9-20
1. జాతులన్నిటికీ క్షేమస్థితి (3:9-10
2. ఇశ్రాయేలుకు క్షేమస్థితి (3:11-20)

# హగ్గయి
## (ప్రోత్సాహం)

### పరిచయం

బబులోను చెర తరువాతి ముగ్గురు ప్రవక్తల అధ్యయనానికి వచ్చాము. వారు హగ్గయి, జెకర్యా, మలాకీ వీరంతా ఇశ్రాయేలు దేశానికి తిరిగి వచ్చిన యూదులతో మాట్లాడారు. శేషించిన కొద్దిమంది సమూహం యొక్క ఆధ్యాత్మిక, నైతిక జీవనాన్ని పురిగొల్పడమే వారి ఉద్దేశం. వారిప్పుడు తమ మాతృభూమికి తిరిగి వచ్చి తమ ఆలయాన్ని, జాతిని పునర్నిర్మించుకోవాలని చూస్తున్నారు.

హగ్గయి, జెకర్యా ఆలయ పునర్నిర్మాణం సందర్భంలో ప్రజల ఆధ్యాత్మిక అవసరాల విషయం దృష్టి నిలిపారు. మలాకీ అయితే ముఖ్యంగా జాతి పునర్నిర్మాణం విషయంలో ప్రజల నైతిక, సాంఘిక అవసరతలను పరిశీలించాడు.

### గ్రంథకర్త, గ్రంథ నామం

హగ్గయి అంటే ఉత్సవం. ఒకవేళ ఇతడు ఒక పెద్ద పండగ రోజున జన్మించాడేమో. అయితే ఈ పుస్తకంలో దీన్ని సూచించే సమాచారమేమీ లేదు. ఈ పుస్తకంలో రాసినది తప్ప హగ్గయి గురించి మరేమీ తెలియదు. పుస్తకంలో ఇతని పేరు 9 సార్లు ఉంది. ఎజ్రా 5:1-2; 6:14 లో కూడా ఇతని పేరు కనిపిస్తున్నప్పటికీ ఇతణ్ణి గురించిన వివరాలేవీ లేవు. ఇతడు తన గురించి "ప్రవక్తయైన హగ్గయి" (1:1) అని రాసుకున్నాడు గానీ ఇతని తల్లిదండ్రులు, వంశవృక్షం గురించి ఏమీ సమాచారం లేదు. ప్రవక్త జెకర్యాకు, గవర్నరు జెరుబ్బాబెలుకు ఇతడు సమకాలికుడు.

పుస్తకం రాసిన ప్రవక్తలందరి విషయంలో లాగానే ఈ పుస్తకానికి దాని రాసిన ప్రవక్త పేరే వచ్చింది.

### రచనా కాలం

క్రీ.పూ. 520

పర్షియా రాజు ఘనుడైన కోరెషు రాజకీయ విధానాల క్రింద దాదాపు 50,000 మంది యూదులు యెరూషలేముకు తిరిగి వెళ్ళడానికి అనుమతి లభించింది (ఎజ్రా 1:24; యెషయా 44:28). అతనికి తోడుగా ప్రధాన యాజకుడు యేషూవ, హగ్గయి, జెకర్యా ప్రవక్తలున్నారు.

**2.** రెండవ సందేశం : దేవుని వాగ్దానాలను బట్టి ప్రోత్సాహం పొందమని పిలుపు - 2:1-9

1. పరిచయం (1:1-2)
2. సామర్థ్యం, భవిషత్తులో మహిమలను ఇస్తానన్న వాగ్దానాలు (2:3-9)

**3.** మూడవ సందేశం : పరిశుద్ధమైన జీవితానికి పిలుపు - 2:10-19

1. పరిచయం (2:10)
2. సమస్య : శేషించిన ప్రజల అవిధేయత (2:11-14)
3. పరిష్కారం : శేషించిన ప్రజల విధేయత (2:15-19)

**4.** నాలుగవ సందేశం : భవిషత్తు గురించి నిబ్బరంగా ఉండమని పిలుపు - 2:21-22

1. పరిచయం (2:20-21)
2. లోకరాజ్యాలు ఓడిపోతాయన్న వాగ్దానం (2:21-22)
3. దావీదు రాజ్యం పునఃస్థాపన జరుగుతుందన్న వాగ్దానం (2:23)

# జెకర్యా

## (యెహోవా యొక్క రోషం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ప్రవక్త జెకర్యా తండ్రి బెరెక్యా. బెరక్యా తండ్రి లేవీయుల నాయకుడైన ఇద్దో అనే యాజకుడు (నెహెమ్యా 12:4). ఇంతకు ముందటి ప్రవక్తకు ఇతడు సమకాలికుడు (6:14).

'జెకర్యా' అంటే యెహోవా జ్ఞాపకం చేసుకొంటాడు' అని అర్థం. లేక "యెహోవా జ్ఞాపకం చేసుకున్నాడు." ఈ పుస్తకం అంతటా ఈ అంశమే కనిపిస్తుంది

### రచనా కాలం

క్రీ.పూ. 520-516

మొదటి వచనం జెకర్యా బెరెక్యా కుమారుడనీ, ఇద్దో మనుమడనీ తెలియజేస్తున్నది. జెరుబ్బాబెలు సమకాలికునిగా నెహెమ్యా 12:4 లో పేర్కొన్నది. జెకర్యా 2:4 లో ప్రవక్త యువకుడన్నట్టుగా రాసి ఉంది. క్రీ.పూ. 520 లో హగ్గయితో కలిసి ఆలయ నిర్మాణం విషయంలో ప్రజలను ప్రోత్సహించినప్పుడు ఇతడు యువకుడేమో. ఇతడు చెప్పిన ప్రవచనాలలో చివరిది (7:1-14) రెండేళ్ళ తరువాత వచ్చింది. అంటే క్రీ.పూ. 518 లో. 9-14 అధ్యాయాలు కొన్ని శతాబ్దాల తరువాత బహుశా క్రీ.పూ. 480 లో వచ్చి ఉండవచ్చు. ఎందుకంటే ఇందులో గ్రీసు దేశం ప్రస్తావన ఉంది (9:13).

# మలాకీ

## (పశ్చాత్తాపడి తిరిగి రండి)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఈ వచనం రచయితగా 1:1 లో మాత్రమే మలాకీ పేరు రాసి ఉంది. ఇతని పేరుకు అర్థం 'నా సందేశకుడు.' నిబంధన సందేశకుని రాకనుఈ గ్రంథం వ్యక్తపరుస్తున్నది. గనుక ఈ పేరు సమంజసమే (3:1). ఇది బాప్తిస్మమిచ్చే యోహాను ప్రవచనం (మత్తయి 11:10).

### రచనా కాలం

క్రీ.పూ. 450–400

అంతర్గత సాక్షాధారాలను బట్టి చూస్తే ఈ ప్రవచనాలు 5వ శతాబ్ది రెండవ అర్థభాగంలో బహుశా క్రీ.పూ. 435 లో వచ్చి ఉండాలి. ఈ క్రింది సూచనలను బట్టి ఈ నిర్ణయానికి రావలసి వస్తున్నది (1) ఆలయం నిర్మాణం ఆగిపోయింది. ధర్మశాస్త్ర సంబంధమైన బలులు ఆరంభమయ్యాయి (1:7,10; 3:1). (2) ఆ సమయంలో పర్షియా గవర్నరు పరిపాలన చేస్తున్నాడు కాబట్టి ఇది నెహెమ్యా గవర్నరుగా ఉన్న కాలం అయ్యే అవకాశం లేదు (క్రీ.పూ. 445, 443). (3) మలాకీ తెగనాడిన పాపాలు నెహెమ్యా తన రెండవ విడత పాలన సమయంలో చక్కబెట్టినవే. అవేమిటంటే 1) యాజకుల నిర్లక్ష్యం (1:6; నెహెమ్యా 13:4–9); 2) దశమ భాగాల విషయంలో నిర్లక్ష్యం, తద్వారా లేవీయుల పేదరికం (3:7–12; నెహెమ్యా 13:10–13); 3) విదేశీ స్త్రీలతో వివాహాలు (2:10; నెహెమ్యా 13:23–28). నెహెమ్యా రెండవసారి రాకముందు అప్పటికే మలాకీ ఈ పాపాల గురించి ప్రజలను గద్దించి ఉంటాడు. కాబట్టి రచనా కాలం క్రీ.పూ. 435 అనడం భావ్యంగా ఉంటుంది.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

నెహెమ్యా నాయకత్వంలో ఉజ్జీవ కాలం వచ్చింది (నెహెమ్యా 10:28–29). అయితే యాజకులు, ప్రజలు కూడా దేవునితో తమ నడక విషయంలో చల్లారిపోయారు. ధర్మశాస్త్రం ఆచరణ విషయంలో ఆచారాలకు, యదాలాపమైన ప్రవర్తనకు అలవాటు పడ్డారు. మలాకీ ఎత్తిచూపిన పాపాల విషయంలో వారు దోషులైనప్పటికీ (యాజకుల బద్ధకం, దశమ భాగాలు విస్మరించడం, విదేశీ స్త్రీలతో వివాహాలు) దేవునికి తమపట్ల అసంతృప్తి ఎందుకో ప్రజలకు అర్థం కాలేదు. యాజకుల, ప్రజల ప్రశ్నలకు మలాకీ జవాబులిచ్చాడు. వారి పాపాలు, దిగజారుడు ధోరణి, తప్పుడు మనస్తత్వాలను బయటపెట్టి గద్దించాడు. మెస్సీయకు మార్గం సిద్ధపరిచే యెహోవా వార్తాహరుని రాకను గురించిన ప్రోత్సాహ వచనాలతో మలాకీ తన పుస్తకం ముగించాడు.

ఆ విధంగా  మలాకీ యెహోవా నిజ ఆరాధనను ప్రజలు విస్మరించడం వల్ల ప్రజలను గద్దించి, పశ్చాత్తాపానికై పిలుపునిచ్చాడు (1:6; 3:7). ఈ అంశాన్ని గ్లీసన్ ఆర్చర్ ఈ విధంగా సంక్షిప్త పరిచాడు,

> మలాకీలో ముఖ్యాంశం దేవుని పట్ల యథార్థత, యెహోవా దృష్టిలో అత్యంత ప్రాముఖ్యమైన పవిత్ర జీవనశైలి. వారి పాడిపంటల మీదా, ఆర్థిక సంక్షేమం మీదా ఆయన అనుగ్రహం ఉండాలంటే ఇది అవసరం. పవిత్ర ప్రజగా తమకు అందిన ఉన్నతమైన పిలుపుకు తగినట్టుగా వారు ప్రవర్తించాలి. అలా వారు మెస్సీయ రాకకై కనిపెట్టాలి. ఆయన తన స్వస్థత పరిచర్య మూలంగానూ, తన తీర్పుల మూలంగానూ ఆ జాతికి అతి ప్రియమైన నిరీక్షణను ఫలింపజేస్తాడు.

### ముఖ్యపాత్రలు

మలాకీ

### మలాకీ లో క్రీస్తు దర్శనం

మలాకీలో మెస్సీయ దర్శనం గురించి విల్కిన్సన్, బోవా అనే భక్తులు ఇలా వ్యాఖ్యానించారు,

## అధ్యాయం 3

# కొత్త నిబంధన సమీక్ష

# పరిచయం

కొత్త నిబంధన చారిత్రిక సంఘటనల కూర్పు. యేసుక్రీస్తు ప్రభువు రక్షణ కారకమైన జీవితం, మరణం, పునరుత్థానం, ఆరోహణం, ఈ లోకంలో ఆయన కొనసాగిస్తున్న పరిచర్య, వీటన్నిటిని గురించిన శుభవార్త సంఘటనలు. దీనంతటినీ ఆయన ఎన్నుకొని లోకంలోకి పంపిన ఆయన అపొస్తలులు వివరించి అన్వయించారు. ఎంతోకాలం క్రితం పాత నిబంధనలో చెప్పిన వాటికి ఇవి నెరవేర్పులు. అంతేగాక ఇది పవిత్ర చరిత్ర. లౌకిక చరిత్రకు భిన్నంగా పరిశుద్ధాత్మ దివ్య మార్గదర్శకత్వం కింద వ్రాయబడినది. పాత నిబంధన వలెనే ఇది కూడా మానవ సహజమైన పొరపాట్లు లేకుండా నేటి సంఘానికి ప్రభువు తానే తిరిగి వచ్చేవరకు దైవిక అధికారం గల పుస్తకం.

## 'కొత్త నిబంధన' అనే పదం మూలం, భావం

బైబిలు పాత నిబంధన, కొత్త నిబంధన అని రెండు భాగాలుగా ఉంది. అయితే దీని భావమేమిటి? 'నిబంధన' అనే పదానికి గ్రీకు సమానార్థం ఒప్పందం, వీలునామా, లేక ఒడంబడిక. పాత నిబంధన లేక ఒడంబడిక ముఖ్యంగా సీనాయి కొండవద్ద ఇచ్చిన మోషే నిబంధనపై ఆధారపడి ఇశ్రాయేలు ప్రజలతో దేవుడు వ్యవహరించిన తీరుకు అద్దం పడుతున్నది. అలా కాక కొత్త నిబంధన లేక ఒడంబడిక (యిర్మీయా 31:31 లో ప్రస్తావించబడి, యేసు ప్రభువుచే స్థాపించబడినది – 1 కొరింథీ 11:25) అనేది దేవుడు అన్ని మానవ జాతులతో, భాషా సమూహాలతో దేవుడు చేసిన కొత్త ఏర్పాటు. క్రీస్తులో విశ్వాసముంచడం అనే ప్రాతిపదికపై పాప విముక్తిని స్వీకరించే వారందరికీ ఇది వర్తిస్తుంది.

పాత నిబంధన దేవుని పరిశుద్ధతనూ, ధర్మశాస్త్రంలో దేవుని నీతియుక్తమైన ప్రమాణాలనూ, రానున్న విమోచకుణ్ణీ వెల్లడి చేసింది. కొత్త నిబంధన దేవుని న్యాయవంతమైన కుమారుని ద్వారా అంటే మానవులకై వేంచేసిన విమోచకుని మూలంగా దేవుని పరిశుద్ధతను చూపుతున్నది. కాబట్టి కొత్త నిబంధనలో ఈ నూతన ఒప్పందం వివరాలను వెల్లడించే వ్రాతలున్నాయి.

కొత్త నిబంధన సందేశానికి కేంద్ర బిందువు ఇది : (1) పాపాల నిమిత్తం తనను తాను ఇచ్చేసుకున్న వ్యక్తి (మత్తయి 26:28). (2) ఆ రక్షణను అందుకున్న ప్రజలు (సంఘం). ఈ విధంగా కొత్త నిబంధన కేంద్రాంశం పాప విముక్తి.

ఆ విధంగా పాత నిబంధన, కొత్త నిబంధన అనేవి మొదట దేవుడు మనుషులతో పెట్టుకున్న రెండు సంబంధాలకు, ఆ తరువాత ఈ రెండు సంబంధాల వైనాన్ని తెలియపరిచే పుస్తకాలకు వర్తిస్తాయి. కొత్త నిబంధన దేవుడు మనలను తన వద్దకు చేర్చుకొనడం కోసం చేసిన ఒప్పందం.

## కొత్త నిబంధనకై దేవుడు చేసిన ఏర్పాట్లు

కొత్త నిబంధన కాలంలో మంచి ప్రాభవంలో ఉన్న రాజ్యం రోమ్. ప్రాచీన ప్రపంచంలో అధిక భాగం వీరి పరిపాలన కింద ఉంది. అయితే పాలస్తీనాలో ఒక చిన్న గ్రామం యూదయ బేత్లెహేములో లోకాన్ని మార్చగలిగిన ఒక వ్యక్తి జన్మించాడు. ఈ వ్యక్తిని గురించి అపొస్తలుడు పౌలు "అయితే కాలము సంపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు జన్మించి, ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను" (అంటే పాత నిబంధనకు) అని రాశాడు. అనేక ప్రత్యేక అద్భుత రీతుల్లో రానున్న మెస్సీయ నిమిత్తం దేవుడు ప్రపంచాన్ని సిద్ధపరిచాడు. ఈ సిద్ధబాటుకు అనేక అంశాలు దోహదం చేశాయి.

## కొత్త నిబంధనకై దేవుడు చేసిన ఏర్పాట్లు

రానున్న క్రీస్తుకై సిద్ధబాటు పాత నిబంధన గాథ. అన్ని జాతులలోకీ దేవుడు యూదు జాతిని తన ప్రియమైన సొత్తుగా, యాజక రాజ్యంగా ఎంపిక చేసుకున్నాడు. పవిత్ర ప్రజగా ఎన్నుకున్నాడు (నిర్గమ 1:5–6). పితరులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు దేవుడిచ్చిన వాగ్దానాలతో మొదలై (ఆది 12:1–3; రోమా 9:14) వారు దేవుని వాక్కుకు నిర్వాహకులుగా ఉండాలి (రోమా 3:2). విమోచకుడు జన్మించనున్న వంశం వారిదే (ఆది 12:3; గలతీ 3:8; రోమా 9:5). కాబట్టి పాత నిబంధన అంతా క్రీస్తును గురించీ, అందరూ ఎదురుచూస్తున్న ఆయన రాక గురించీ, ఆయన హింసలపాలై మహిమ పొందనున్నదాని గురించీ పుష్కలమైన సమాచారం ఉంది. పాత నిబంధనలో అనేక ప్రవచనాలలో మెస్సీయ జన్మించనున్న వంశం గురించీ, జన్మస్థలం గురించీ, ఆయన పుట్టుక, జీవితం, మరణం, పునరుత్థానం గురించీ ఖచ్చితమైన వివరాలున్నాయి.

ఇశ్రాయేలు కఠిన హృదయులైపోయి అవిధేయత వల్ల దేవుని తీర్పుగా చెరలోకి వెళ్ళిపోయినప్పటికీ, ఆయన 70 యేళ్ళ తరువాత శేషించిన ప్రజను తమ స్వదేశానికి తీసుకువచ్చాడు. మెస్సీయ రాకకు సిద్ధబాటుగా ఆయన చేసిన వాగ్దానానికి అనుగుణంగానే ఇలా జరిగింది. ఆఖరు పాత నిబంధన పుస్తకం రాసి 400 సంవత్సరాలు గడిచిపోయాయి. మత వాతావరణం పరిసయ్యులకు సంబంధించిన ఆచారాలు, వేషధారణలతో నిండిఉంది. అయితే మెస్సీయ రాకడకై శేషించినవారు ఎదురుచూస్తూ ఉండేవారు.

యూదా మతం సంగతి తీసుకున్నప్పటికీ దాని సంప్రదాయాలు, నిర్లక్షం మూలంగా వెల్లడి అయిన సత్యం మరుగున పడిపోయింది. దేవుని వాక్కుకు వేరుగా ఉన్న విగ్రహ పూజలు, మతాలు అన్నీ దేవుడు మానవులకు వాస్తవంగా వెల్లడి చేసినవాటిని వక్రీకరించడమే చేస్తాయి. సత్యానికి సంబంధించిన మూలాలెన్నో అందులో ఉంటాయి గానీ ఆచరణాత్మకంగా వాటిని అబద్ధాలుగా వక్రీకరించడం ఉంటుంది. దేవుని సార్వభౌమత్వం కర్మ సిద్ధాంతంగా మారిపోతుంది. కృప విచ్చలవిడితనంగా అవతరిస్తుంది. నీతి న్యాయాలనేవి కొన్ని నియమాలను పాటించడానికి పరిమితమైపోతాయి. ఆరాధన శూన్యాచారమైపోతుంది. ప్రార్థన స్వార్థపూరిత యాచనకు దిగజారుతుంది. మానవాతీత దృష్టి మూఢనమ్మకంగా పరిణమిస్తుంది. దేవుని వెలుగు పుక్కిటి పురాణాలుగా, అబద్ధాలుగా అవతారమెత్తుతుంది. దీని ములంగా పుట్టిన నమ్మకాలలో, విలువలలో నెలకొనే అయోమయం మనుషులను అనిశ్చిత స్థితి సాలెగూడుల్లో తడుములాడుతూ తిరిగేలా చేస్తుంది. కొందరికి అవసరమే (వారికి ఏది కావాలో అది) వారి జీవితాన్ని ఏలే వేదాంతమవుతుంది. ఎందుకంటే అంతిమ నిశ్చయత అనేది ఏదీ లేనప్పుడు ప్రవర్తనను శాసించే శాశ్వత సూత్రలేవీ ఉండవు. శాశ్వత నియమాలేవీ లేనప్పుడు ప్రతివాడూ ఎప్పటికేది లాభదాయకమో ఆ ప్రకారం నడుచుకుంటూ ఉంటాడు. సందేహం రాజ్యమేలుతుంటుంది. ఎందుకంటే పాత దేవుళ్ళు గతించిపోతారు, కొత్త దేవుళ్ళు ఇంకా ఎవరూ రాలేదు. ఏవేవో కొత్త మతాలు నలుమూలలా సామ్రాజ్యంపై దాడి చేశాయి. అవి ధనికుల కళాపోషణ సాధనాలుగా, దిక్కుతోచని పేదలు ఆశలు నిలుపుకునే ఆశ్రయాలుగా మారాయి. మనుషులు మొత్తంమీద జీవితానికంటూ ఒక అర్థాన్ని కల్పించే ఆనందానుభూతినీ, జీవిత ప్రయోజనాన్నీ కోల్పోయారు.

## కొత్త నిబంధన కూర్పు, నిర్మాణం

కొత్త నిబంధనలో తొమ్మిదిమంది వివిధ రచయితలు రాసిన 27 పుస్తకాలున్నాయి. వాటి సాహిత్య లక్షణాలను బట్టి ఈ క్రింది మూడు వర్గాలుగా వాటిని విభజిస్తారు.

1. ఐదు చారిత్రిక గ్రంథాలు : సువార్తలు, అపొస్తలుల కార్యములు

2. ఇరవై ఒక్క పత్రికలు : రోమా నుండి యూదా వరకు

3. ఒక ప్రవచన గ్రంథం : ప్రకటన

ఈ రెండు చార్టులు ఈ విభజనను, కొత్త నిబంధనలోని మూడు వర్గాల ముఖ్యాంశాలను వివరిస్తున్నాయి :

| కొత్త నిబంధన పుస్తకాలు | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **చరిత్ర** | **పత్రికలు** | | | | | **ప్రవచనం** |
| | **పౌలు రాసినవి** | | | | **ఇతరులు రాసినవి** | |
| | ఆరంభ పత్రికలు | మిషనరీ యాత్రల సమయంలో | | | | |
| | | **మొదటి చెర** : | **విడుదల** : | **రెండవ చెర** : | | |
| మత్తయి<br>మార్కు<br>లూకా<br>యోహాను<br>అపో.కా. | గలతీయులకు<br>1 థెస్సలొనీకయులకు<br>2 థెస్సలొనీకయులకు<br>1 కొరింథీయులకు<br>2 కొరింథీయులకు<br>రోమీయులకు | కొలస్సీయులకు<br>ఎఫెసీయులకు<br>తీతుకు<br>ఫిలేమోనుకు | 1 తిమోతి<br>ఫిలిప్పీయులకు | 2 తిమోతి | యాకోబు<br>హెబ్రీ<br>యూదా<br>1 పేతురు<br>2 పేతురు<br>1 యోహాను<br>2 యోహాను<br>3 యోహాను | ప్రకటన |

| పుస్తకం | తేదీ క్రీ.శ. | పుస్తకం | తేదీ (క్రీ.శ.) |
|---|---|---|---|
| 1 కొరింథీ | 55 | 2 పేతురు | 67-68 |
| 2 కొరింథీ | 56 | 2 తిమోతి | 66 |
| రోమా | 57-58 | యూదా | 70-78 |
| లూకా | 60 | 1,2,3 యోహాను | 85-90 |
| కొలస్సీ, ఎఫెసీ | 60-61 | ప్రకటన | 96 |
| ఫిలిప్పీ, ఫిలేమోను | 60-61 | | |

ఇదంతా జరగడానికి 350 యేళ్ళు పట్టింది. 2 వ శతాబ్దిలో దుర్బోధలను ప్రోత్సహిస్తున్న చిల్లరమల్లర పుస్తకాలు రావడంతో సాధికారికమైన కొత్త నిబంధన పుస్తకాలను ఇతర క్రైస్తవ సాహిత్యం నుండి వేరుచేసి చూపించవలసిన అవసరం ఏర్పడింది. ఇందులో ఉండదగిన పుస్తకాలను నిర్ణయించేటందుకు కొన్ని పరీక్షలు అవసరమైనయి.

1. పుస్తకాన్ని ఒక అపొస్తలుడు రాశాడా, లేక ఆమోదించాడా?

2. ఇందులోని విషయాలు ఆధ్యాత్మికంగా ఉన్నాయా?

3. దైవప్రేరణను సూచించే లక్షణాలు ఇందులో ఉన్నాయా?

4. సంఘాలు వీటిని విస్తారంగా ఉపయోగించుకున్నారా?

చివరికి ప్రామాణిక గ్రంథాలుగా గుర్తింపు పొందిన 27 పుస్తకాలూ మొదటి శతాబ్దాలలోనే అన్ని సంఘాల ఆమోదమూ పొందలేదు. అలాగని వెనువెంటనే సార్వత్రిక ఆమోదం పొందనంతమాత్రాన ఇవి చెడ్డ పుస్తకాలు కాదు. వ్యక్తులకు రాసిన పత్రికలు (ఫిలేమోను, 2, 3 యోహాను) సంఘాలకు రాసిన వాటికన్నా ఎక్కువగా ప్రచారం కాలేదు. ఎక్కువ వివాదాస్పదమైనవి యాకోబు, యూదా, 2 పేతురు, 2, 3 యోహాను, ఫిలేమోను. అయితే చివరికి వీటిని కూడా చేర్చారు. క్రీ.శ' 397 లో కార్తేజిలో ప్రామాణిక గ్రంథాలకు ఆమోదముద్ర పడింది.

వీటిలో దేనికీ మొదటి వ్రాత ప్రతి లభ్యం కాలేదు. కొత్త నిబంధన వాచకానికి సంబంధించి 4,500 కంటె ఎక్కువ గ్రీకు వ్రాతప్రతులు దొరికాయి. ఇంకా 8,000 లాటిన్ వ్రాతప్రతులు, కనీసం 1,000 ఇతర తర్జుమాలు దొరికాయి. ఈ వివిధ వ్రాతప్రతులను జాగ్రత్తగా పఠించి, పోల్చి చూడడం వల్ల మనకు లోపరహితమైన, నమ్మదగిన కొత్త నిబంధన లభించింది.

# విభాగం 1
## చారిత్రిక గ్రంథాలు

### పరిచయం

ఇంతకు ముందు చెప్పినట్టు కొత్త నిబంధనలో సాహిత్య లక్షణాలను బట్టి మూడు రకాల పుస్తకాలు ఉన్నాయి. చారిత్రిక గ్రంథాలు, లేఖావళి, ప్రవచనం. నాలుగు సువార్తలు కలిసి కొత్త నిబంధనలో 46 శాతం ఆక్రమిస్తున్నాయి. అపోస్తలుల కార్యముల కలిపితే ఇది 60 శాతం అవుతుంది. అంటే కొత్త నిబంధనలో 60 శాతం క్రైస్తవ్యం చారిత్రిక పరిణామాన్ని విశదపరుస్తున్నది. అసలు సువార్తల ముఖ్యాంశమే చరిత్ర. క్రైస్తవ్యం యొక్క పునాదులు చారిత్రిక వాస్తవాలపై నిలిచి ఉన్నాయి.

నాలుగు సువార్తలు యేసు పుట్టుక, జీవితం, మరణం, పునరుత్థానం గురించి వివరిస్తున్నాయి. ఆది సంఘ జీవనంలో అపోస్తలుల పరిచర్య చారిత్రికాంశాలను అపోస్తలులు కార్యాల గ్రంథం వివరిస్తున్నది. ఆ విధంగా పత్రికలలో ఉన్న సంగతులను మనం అర్థం చేసుకోవడంలో అపోస్తలుల కార్యాల గ్రంథం కీలకమైనది. ఈ పత్రికలు సజీవులైన వ్యక్తులు చారిత్రికంగా వాస్తవిక స్థలాలకు రాసిన ఉత్తరాలు. కాబట్టి కొత్త నిబంధన మొత్తంగా మానవ చరిత్రలో సజీవుడైన దేవుని కార్యకలాపాల శుభవార్తను తెలిపే చారిత్రిక గ్రంథం. ఆ కార్యకలాపాలు కేవలం భూతకాలానికే పరిమితం కాలేదు. దేవుని వాగ్దానాలను అనుసరించి ప్రస్తుతానికీ, భవిషత్తుకూ కూడా ఇవి వర్తిస్తున్నాయి.

### సమదృక్పథ సువార్తలు

ఒకొక్క సువార్త సమీక్ష ఆరంభించక ముందు “సమదృక్పథ సువార్తలు” అనే పదాన్ని పరీక్షించుదాం. ఒకొక్క సువార్త పుస్తకానికీ ఒకొక్క ప్రయోజనం, నొక్కి చెప్పిన విషయాలు, ఉన్నప్పటికీ మత్తయి, మార్కు, లూకా లను సమదృక్పథ సువార్తలంటారు. ఎందుకంటే ఇవి మూడూ ఒకే విధమైన దృష్టి కలిగి ఉన్నాయి. అంటే క్రీస్తు జీవితం గురించిన విషయాలు, వాటి క్రమం గురించి ఒకే అభిప్రాయం వీటిలో కనిపిస్తుంది. అంతేగాక యోహాను సువార్తలో కనిపించే క్రీస్తు దృక్పథానికి చక్కగా అమిరే రీతిలో ఆయన జీవిత చరిత్రను తెలియజేస్తాయి. మొదటి 3 సువార్తలలో ఉమ్మడిగా కనిపించే వివరాలను ఈ క్రింది అంశాలు తెలియజేస్తున్నాయి:

- ★ బాప్తిస్మమిచ్చే యోహాను మెస్సీయను గురించి ప్రకటించడం (మత్తయి 3; మార్కు 1; లూకా 3)
- ★ యేసు బాప్తిస్మం (మత్తయి 3; మార్కు 1; లూకా 3)
- ★ యేసుకు అపవాది చెడు ప్రేరేపణలు కలిగించడం (మత్తయి 4; మార్కు 1; లూకా 4)
- ★ యేసు ఉపదేశాలు, అద్భుతాలు (ప్రతి సువార్తలోనూ అధిక భాగం)
- ★ యేసు రూపాంతరం (మత్తయి 17; మార్కు 9; లూకా 9)
- ★ యేసు న్యాయవిమర్శ, మరణం, సమాధి (మత్తయి 26–27; మార్కు 14–15; లూకా 22–23)
- ★ యేసు పునరుత్థానం (మత్తయి 28; మార్కు 16; లూకా 24)

### నాలుగు సువార్తల ఉద్దేశం, ప్రత్యేక దృష్టి

నాలుగు సువార్తల ఉద్దేశం యేసుక్రీస్తును వెల్లడి పరచడం. మత్తయి 16:13–16 ఇలా చెబుతున్నది,

*“యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చి – మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులను అడుగగా వారు – కొందరు బాప్తిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలీయా అనియు, కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి. అందుకాయన – మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారని వారి నడిగెను. అందుకు సీమోను పేతురు – నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.”*

# మత్తయి

## (యూదుల రాజు)

### గ్రంథకర్త, గ్రంథ నామం

సువార్త పుస్తకాలన్నిటికీ వాటిని రాసిన మానవ రచయిత పేరుమీద వాటికి పేరు వచ్చింది. మిగతా సువార్తల వలెనే ఈ మొదటి సువార్త దాని రచయిత పేరును వెల్లడించడం లేదు. అయినప్పటికీ ఆది సంఘంలో సర్వత్రా వినిపించిన సాక్ష్యం ఈ పుస్తకాన్ని అపొస్తలుడైన మత్తయి రచించాడని రూఢి పరుస్తున్నది. దీనికి 'మత్తయి వ్రాసిన' అనే పేరు తగిలించడం ద్వారా ఆరంభం నుంచి కూడా బైబిలు వాచకాలన్నీ దీన్ని మత్తయికే ఆపాదించాయి. యేసు ప్రథమ శిష్యులలో మత్తయి ఒకడు. యూదుడు. యూదుల మెస్సీయ గురించి వారికి తెలిపాడు. మత్తయి అసలు పేరు లేవి. తండ్రి పేరు అల్ఫయి. యేసు పిలిచే సమయం వరకు మత్తయి రోమీయుల కోసం పన్ను వసూలుదారుగా పనిచేశాడు (మత్తయి 9:9,10; మార్కు 2:14-15). యేసు జరిగిస్తున్న పరిచర్య అప్పటికే అతని హృదయాన్ని కదిలించిందని అంత త్వరగా అతడు స్పందించడాన్ని బట్టి అర్థమవుతున్నది.

### రచనా కాలం

క్రీ.శ. 50 లేక 60 వ దశాబ్దము.

మత్తయి సువార్త రచనా కాలాన్ని నిర్ణయించడంలో క్రీ.శ. 40 నుండి 140 వరకు వివిధ అభిప్రాయాలున్నాయి. అయితే క్రీ.శ. 70 లో యెరూషలేము విధ్వంసం భవిషత్తులో జరగబోయే విషయమన్నట్టుగా ఇందులో రాయడం (24:2) వల్ల 70 కి ముందే ఈ పుస్తక రచన జరిగిందనుకోవాలి. రాసిన మొదటి సువార్త పుస్తకం ఇదేనని (క్రీ.శ. 50) కొందరన్నారు. మరికొందరు దీనికి అంగీకరించరు. క్రీ.శ. 60 లో రచన జరిగిందని వారంటారు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

యేసు 16:13-15 లో తన శిష్యులను అడిగిన ప్రకారం యూదుల ప్రశ్నలకు జవాబుగా మత్తయి తన పుస్తకం రాశాడు. అవి నజరేతువాడైన యేసును గురించిన ప్రశ్నలు. తాను మెస్సీయనని యేసు స్పష్టంగా ప్రకటించుకున్నాడు. ప్రవక్తలు చెప్పిన పాత నిబంధన మెస్సీయ నిజంగా ఈయనేనా? అలాగైతే మత నాయకులు ఆయననెందుకు ఆమోదించలేదు? వాగ్దానం చేసిన రాజ్యాన్ని ఆయనెందుకు స్థాపించలేదు? ఆ రాజ్య స్థాపన ఎప్పుడైనా జరుగుతుందా? అలాగైతే ఎప్పుడు? మత్తయి ముఖ్యంగా యూదులను ఉద్దేశించి వారెన్నాళ్లనించో ఎదురుచూస్తున్న మెస్సీయ ఈయనేనని చెప్పడానికి ప్రయత్నించాడు. ఇది యేసు వంశావళిలోను (1:1-17), జ్ఞానుల సందర్శనలోను (2:1-12), ఆయన యెరూషలేము ప్రవేశంలోను (21:5), జాతుల తీర్పులోను (25:31-46) కనిపిస్తుంది. ఇతర సువార్తలతోబాటు ఇందులో తరచుగా పరలోక రాజ్యం అనే మాటలూ పాత నిబంధన ప్రవచనాల నెరవేర్పు కనిపిస్తుంటాయి.

### ముఖ్యపాత్రలు

ఇంతకు ముందు స్పష్టంగా చెప్పినట్టు యేసును పాత నిబంధన ప్రజలు ఎదురుచూసిన మెస్సీయగా చూపించడమే మత్తయి లక్ష్యం. ఆయన అబ్రాహాము కుమారుడు, దావీదు కుమారుడు. రాజ్యాన్ని ఇవ్వడానికి వచ్చిన రాజు. ఈ సువార్తలో "పరలోక రాజు" అనే మాట 32 సార్లు కనిపిస్తుంది. పాత నిబంధన ఆశలను ఈ యేసు నెరవేరుస్తున్నాడని చూపడానికి మత్తయి పదిసార్లు ప్రత్యేకంగా యేసు జీవితంలో పాత నిబంధన నెరవేర్పులు జరిగాయని వక్కాణించాడు. మరి ఏ ఇతర కొత్త నిబంధన పుస్తకం కంటే ఎక్కువగా అంటే 130 సార్లు పాత నిబంధన వచనాలను ఈ పుస్తకంలో ఎత్తి రాయడం కనిపిస్తుంది.

### స్థూల వివరణ

**1.** రాజు వ్యక్తిగత విషయాలు, ఆయన ప్రత్యక్షం - 1:1-4:25

1. ఆయన పుట్టుక (1:1-25)

5. విశ్వాసము, ప్రేమ (18:1-19:12)
6. విశ్వాసము, పిల్లలు (19:13-15)
7. విశ్వాసము, శిష్యత్వం (19:16-39)
8. ఒప్పందాలు నిలబెట్టుకోవడం (20:1-16)
9. అధికారమూ, సేవా (20:17-28)

**6.** రాజు ప్రజల ఎదుటికి రావడం - 20:29-23:39

1. గుడ్డివానికి చూపు (20:29-34)
2. యెరూషలేము ప్రవేశం (21:1-29)
3. ఉపమానాలు (21:28-22:14)
4. మరలా దాడి (22:15-40)
5. పరిసయ్యుల తీరుపై విమర్శ (23:1-39)

**7.** రాజు చెప్పిన ప్రవచనాలు, కాలజ్ఞానం - 24:1-25:46

1. ఆయన పునరాగమనానికై సిద్ధబాటు (24:1-51)
2. సిద్ధబాటు ఉపమానాలు (25:1-30)
3. తీర్పు (25:31-46)

**8.** రాజు పడిన హింసలు, తిరస్కృతి - 26:1-27:66

1. ద్రోహం, అరెస్టు (26:1-56)
2. న్యాయ విమర్శలు (26:57-75)
3. విచారం (27:1-10)
4. సిలువ (27:11-56)
5. సమాధి (27:57-66)

**7.** రాజు రుజువు - 28:1-20

1. ఆయన సజీవంగా లేచాడు (28:1-10)
2. కప్పిపుచ్చే ప్రయత్నం (28:11-15)
3. గొప్ప ఆజ్ఞ (28:16-20)

# మార్కు
# (యెహోవా సేవకుడు)

## గ్రంథకర్త, గ్రంథ నామం

ఈ సువార్తలో దీని రచయిత పేరు కనిపించదు. శీర్షికలో 'మార్కు వ్రాసిన' అనే మాటలను క్రీ.శ. 125 కు ముందు కాలంలో వ్రాతప్రతులను ఎత్తి రాసిన శాస్త్రి ఎవరో చేర్చారు. అయితే అంతర్గతంగానూ, బాహ్యంగానూ దీని రచయిత మార్కు అనడానికి బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఆది సంఘ పితరులు ఏకగ్రీవంగా నమ్మినది ఏమిటంటే పేతురు సహచరుడు మార్కు ఈ గ్రంథం రచయిత.

**స్థూల వివరణ**

**1.** సేవకై సేవకుని సిద్ధబాటు - 1:1-13

1. ఆయన రాకను ప్రకటించే వ్యక్తి (1:1-8)
2. ఆయన బాప్తిస్మం (1:9-11)
3. ఆయన ఎదుర్కొన్న విషమ పరీక్షలు (1:12-13)

**2.** గలిలియలో సేవకుని బోధనలు - 1:14-9:50

1. ఆయన లక్ష్యం (1:14-2:12)
2. ఆరంభంలో వ్యతిరేకత (2:13-3:35)
3. ఉపమానాలు (4:1-34)
4. అద్భుతాలు (4:35-5:43)
5. పెరుగుతున్న వ్యతిరేకత (6:1-8:26)
6. క్రీస్తును గురించి పేతురు ఒప్పుకోలు (8:27-33)
7. శిష్యత్వం వెల (8:34-9:1)
8. రూపాంతరం (9:2-13)
9. దయ్యం పట్టిన కుమారుని విడుదల (9:14-29)
10. యేసు తన మరణం గురించి ముందుగా ప్రవచించడం (9:30-32)

**3.** పెరయలో సేవకుని బోధనలు - 9:33-10:52

1. శిష్యులను సిద్ధపరచడానికై యేసు ఉపదేశాలు (9:33-10:45)
2. గుడ్డి బర్తిమయి స్వస్థత (10:46-52)

**4.** యెరూషలేములో సేవకుని హింసలు - 11:1-15:47

1. ఆయన ప్రజల ఎదుటికి వెళ్ళడం (11:1-19)
2. ప్రార్థన గురించి ఉపదేశం (11:20-26)
3. నాయకుల నుండి వ్యతిరేకత (11:27-12:44)
4. భవిషత్తును గురించిన సూచనలు (13:1-37)
5. ఆయన పడిన హింసలు (14:1-15:47)

**5.** పునరుత్థానంలో సేవకుని సౌభాగ్యం - 16:1-20

1. ఆయన పునరుత్థానం (16:1-8)
2. ఆయన ప్రత్యక్షం (16:9-18)
3. ఆయన ఆరోహణం (16:19-20)

లూకా యూదేతరుడుగా, యూదేతరులకు అందుబాటులో ఉండే విధంగా క్రీస్తు జీవితం గురించి రెండు సంపుటాలను రాయడం తన కర్తవ్యంగా భావించాడు. అరమేయిక్ పదాలను గ్రీకు పదాలుగా మార్చి రాయడాన్ని బట్టీ, యూదుల ఆచారాలను, నైసర్గిక స్థితిని వివరించడాన్ని బట్టీ ఈ విషయం తేటతెల్లమవుతున్నది. తన పుస్తకాలు చదివే గ్రీకు పాఠకులకు సుబోధకంగా ఉండాలని ఇలా చేశాడు.

ప్రియ వైద్యుడు" లూకా రాసిన సువార్త అన్నిటికన్నా సమగ్రమైన, సుదీర్ఘమైన సువార్త పుస్తకం. రక్షకుణ్ణి మనుష్య కుమారునిగా, నశించిన దానిని వెదకి రక్షించేందుకు వచ్చిన (19:10) పరిపూర్ణ మానవునిగా ఈ పుస్తకం చూపిస్తున్నది. మత్తయిలో యేసు దావీదు కుమారునిగా, ఇశ్రాయేలు రాజుగా కనిపిస్తాడు. మార్కులో యెహోవా సేవకునిగా ఇతరులను సేవిస్తూ కనిపిస్తాడు. లూకాలో మనుషుల అవసరాలు తీరుస్తూ మనుషుల మధ్య పరిపూర్ణ మానవునిగా, మనుషులలో ఎన్నదగినవాడిగా, మనుషుల మధ్య పరీక్షలకు గురియైనవాడుగా, మనుషుల రక్షకునిగా, ప్రధాన యాజకునిగా తగిన అర్హత గలవాడుగా, మనుష్య కుమారునిగా కనిపిస్తాడు. మత్తయి సువార్తలో ప్రధానమైన సంభవాలు పోగుచేసినట్టు కనిపిస్తుంది. మార్కులో ప్రధాన సంఘటనలను కుదించి రాసినట్టు కనిపిస్తుంది. లూకాలో ఈ సంఘటనల విస్తృతమైన వివరాలను ఈ వైద్యుడు/చరిత్రకారుడు అందిస్తాడు.

మానవ పుత్రునిగా ఆయన పరిపూర్ణ మానవ స్వభావం, అదే సమయంలో దైవకుమారత్వం ఆయన తల్లి కడుపున పుట్టడంలో వెల్లడి అవుతున్నాయి. ఆయన వంశావళి అబ్రాహాము వరకు ఇయ్యబడింది. ఆయన మానసిక ఎదుగుదల 2:40–52లో రాసి ఉంది. ఆయన నైతిక, ఆధ్యాత్మిక సంపూర్ణత ఆయన బాప్తిస్మం సమయంలో పరలోకం నుండి తండ్రి స్వరం ద్వారానూ, పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారానూ (3:21–22) వెల్లడవుతున్నది. కాబట్టి యేసులో భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక వ్యక్తిత్వపు పరిపూర్ణతను చూస్తాము.

## ముఖ్యపాత్రలు

లూకా సువార్తలో యేసు మానవత్వాన్నీ, కరుణనూ నొక్కి చెప్పడం చూడవచ్చు. క్రీస్తు పూర్వీకుల గురించి, జననం, ఎదుగుదల గురించి సంపూర్ణమైన వివరాలు లూకా అందించాడు. మన దుఃఖాలను భరించడానికీ, రక్షణ అనే వెలలేని బహుమతినందించడానికీ పాప మానవుల దుఃఖాన్ని తనదిగా చేసుకున్న ఆదర్శమూర్తి ఆయన. మానవ పరిపూర్ణత అనే గ్రీకు ఆదర్శాన్ని నెరవేర్చగలిగినది యేసు ఒక్కడే.

## స్థూల వివరణ

**1.** పరిచయం – 1:1–4

**2.** మనుష్య కుమారుడు మనుషులతో ఒక్కటి కావడం – 1:5–4:13

   1. క్రీస్తు జననానికి ముందటి సంఘటనలు (1:5–56)
   2. క్రీస్తు జన్మ వృత్తాంతము (1:57–2:38)
   3. క్రీస్తు బాల్య సంఘటనలు (2:39–52)
   4. క్రీస్తు మనుషుల ఎదుటికి వెళ్ళకముందటి సంఘటనలు (3:1–4:13)

**3.** మనుష్య కుమారుడు మనుషులకు చేసిన పరిచర్య – 4:14–9:50

   1. క్రీస్తు మనుషుల ఎదుటికి రావడం (4:14–30)
   2. క్రీస్తు ప్రభావం ప్రత్యక్షం (4:31–5:28)
   3. క్రీస్తు కార్యాచరణ వివరణ (5:29–6:49)
   4. క్రీస్తు కార్యాచరణ విస్తృతి (7:1–9:50)

**4.** మనుష్య కుమారుని మనుషులు తిరస్కరించడం – 9:51–19:27

   1. క్రీస్తు పట్ల పెరుగుతున్న విరోధం (9:51–11:54)
   2. క్రీస్తు తిరస్కృతి దృష్ట్యా బోధనలు (12:1–19:27)

**5.** మనుషుల కొరకు మనుష్య కుమారుడు పడిన హింసలు – 19:28–23:56

**6.** మనుషుల ఎదుట మనుష్య కుమారుని నిజస్థితి నిరూపణ – 24:1–53

ఆ ఏడు సూచక క్రియలు ఇవి -

1. నీటిని ద్రాక్షరసంగా మార్చడం (2:1-11)
2. అధికారి కుమారుణ్ణి బాగుచేయడం (4:46-54)
3. కుంటివాణ్ణి బాగుచేయడం (5:1-18)
4. ఐదు వేలమందికి ఆహారం (6:6-13)
5. నీటిపై నడవడం (6:16-21)
6. గుడ్డివానికి చూపు (9:1-7)
7. లాజరును బ్రతికించడం (11:1-45)

యోహాను సువార్తలోని ముఖ్యాంశం, ప్రయోజనం ఈ సువార్తను మత్తయి, మార్కు, లూకాలతోపోల్చి చూసినప్పుడు కూడా అర్థమవుతాయి.

యోహాను సువార్తను తక్కిన సువార్తలతో పోలిస్తే యోహాను రచనాశైలి కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. యేసు వంశావళి, జననం, బాప్తిస్మం, విషమపరీక్ష, దయ్యాలను వెళ్ళగొట్టడం, ఉపమానాలు, రూపాంతరం, ప్రభువు భోజనం నియామకం, గేత్సేమనెలో ఆయన వేదన, ఆయన ఆరోహణం ఇందులో కనిపించవు. యేసును యోహాను ప్రదర్శించిన తీరు ఆయన యెరూషలేము పరిచర్యకు, యూదు జాతి పండుగలకు ప్రాధాన్యతనిస్తున్నది. వ్యక్తిగత సంభాషణల ద్వారా వ్యక్తులతో యేసుకున్న సంబంధం (3:1-4; 18:28-19:16), శిష్యులకు ఆయన జరిగించిన పరిచర్య (13:1-17:26) ఇందులో ఉన్నాయి. ఈ సువార్తలో అధిక భాగం సూచక క్రియలతో నిండి ఉంది (2:1-12:50). ఇందులో యేసును మెస్సీయగా, దేవుని కుమారునిగా ప్రకటించే 7 సూచక క్రియలున్నాయి. అద్భుతాల భాగంలో యేసు తన సూచక క్రియల అంతరార్థాన్ని వివరిస్తూ చేసిన గొప్ప ఉపదేశాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు 5 వేలమందికి ఆహారం పెట్టిన తరువాత (6:1-15) లోకానికి జీవం ఇవ్వడం కోసం తండ్రి ఇస్తున్న పరలోక ఆహారంగా యేసు తనను వెల్లడి చేసుకోవడం ఉంది (6:25-35). నాలుగవ సువార్త ప్రత్యేక లక్షణం మరొకటి 'నేనే' అనే యేసు మాటలు (6:35; 8:12; 10:7,9,11,14; 11:25; 14:6; 15:1,5).

ఈ సువార్త ప్రత్యేకతను ఎప్పుడూ దృష్టిలో ఉంచుకోవాలి. సువార్తలను జీవిత చరిత్రలుగా రాయలేదు. సువార్త రచయిత ప్రతివాడూ తనకు అందుబాటులో ఉన్న విస్తారమైన సమాచారం నుండి తన ప్రయోజనాన్ని నెరవేర్చే భాగాలను ఎన్నుకుని రాశాడు. యేసు నోటినుండి వెలువడిన మాటలు మత్తయి, మార్కు, లూకా సువార్తల నుండి బిగ్గరగా చదివితే కేవలం 3 గంటలు సరిపోతుందని అంచనా.

## ముఖ్యపాత్రలు

బైబిల్లో అనేకచోట్ల క్రీస్తు దైవత్వం ముఖ్యాంశంగా కనిపిస్తుండగా, అవతారమెత్తిన దేవుని కుమారునిగా క్రీస్తు దైవత్వం ఈ పుస్తకంలో కనిపించినంత స్పష్టంగా మరి దేనిలోనూ కనిపించదు. యేసు అనే మనుష్యుడు (9:11) గా గుర్తింపబడిన వ్యక్తి ఏకైక దేవుడు (1:18) గా ఉన్నాడు. ఆయనే సజీవుడైన దేవుని కుమారుడైన క్రీస్తు (6:69), దేవుని పరిశుద్ధుడు (6:69).

క్రీస్తును దేవుడుగా ప్రకటించడం ఆయన పలికిన ఏడు 'నేనే' మాటల్లో మరింత విపులంగా ఉంది. ఇవన్నీ యోహాను సువార్తలో గ్రంథస్థం చేయబడినాయి.

1. నేనే జీవాహారమును (6:35)
2. నేను లోకమునకు వెలుగును (6:12)
3. నేనే ద్వారమును (10:7,9)
4. నేను మంచి కాపరిని (10:11,14)
5. నేనే పునరుత్థానమును, జీవమును (11:25)
6. నేనే మార్గమును, సత్యమును, జీవమును (14:6)
7. నేనే నిజమైన ద్రాక్షవల్లిని (15:1,5)

3. తాను వెడలిపోవడం గురించి (13:31-38)

4. పరలోకం గురించి (14:1-14)

5. పరిశుద్ధాత్మ గురించి (14:15-26)

6. శాంతి గురించి (14:27-31)

7. విశ్వాస్యత గురించి (15:1-17)

8. లోకం గురించి (15:18-16:6)

9. పరిశుద్ధాత్మ గురించి (16:7-15)

10. తన పునరాగమనం గురించి (16:16-33)

**5.** దేవుని కుమారుని విజ్ఞాపన - 17:1-26

**6.** దేవుని కుమారుని సిలువ - 18:1-19:42

**7.** దేవుని కుమారుని పునరుత్థానం - 20:1-25

1. ఖాళీ సమాధి (20:1-9)

2. సజీవుడైన ప్రభువు ప్రత్యక్షాలు (20:10-31)

**8.** ముగింపు. సరస్సు వద్ద ప్రత్యక్షం - 21:1-25

1. ఏడుగురు శిష్యులకు (21:1-14)

2. పేతురుతో మాటలు (21:15-28)

3. సువార్త ముగింపు (21:24-25)

# అపొస్తలుల కార్యములు
## (సువార్త వ్యాప్తి)

### గ్రంథకర్త, గ్రంథ నామం

అపొస్తలులు కార్యములు గ్రంథంలో గ్రంథకర్త పేరు లేకపోయినప్పటికీ సాక్ష్యాధారాలను బట్టి గ్రంథకర్త లూకా అని తెలుస్తున్నది. వైద్యుడు లూకా రెండు సంపుటాలుగా రాసిన కథనంలో అపొ.కా. రెండవది. యేసు "చేయుటకును బోధించుటకును ఆరంభించిన వాటన్నిటిని గూర్చి" అతడు థెయొఫిలాకు రాశాడు.

ఇక శీర్షిక విషయానికి వస్తే అందుబాటులో ఉన్న వ్రాతప్రతులన్నిటిలోనూ 'కార్యములు' లేక 'అపొస్తలుల కార్యములు' అనే ఉంది. ఈ శీర్షిక దీనికెలా వచ్చిందో సరిగా తెలియదు. ఇందులో అపొస్తలులందరి చర్యలు వ్రాసి లేవు గనుక బహుశా అపొస్తలుల కార్యములు అనే శీర్షిక దీనికి అంత తగినది కాదేమో. రానున్న ఆత్మ వాగ్దానం శిష్యులందరికీ చేయబడినప్పటికీ (1:2-8) ఈ పుస్తకంలో కేవలం పేతురు, పౌలులే ప్రముఖంగా కనిపిస్తున్నారు. శిష్యులంతా పరిశుద్ధాత్మ శక్తితో లోకమంతటిలోకీ వెళ్ళి సువార్త ప్రకటించవలసి ఉంది. అపొ.కా. 2 లో ఆత్మ దిగిరావడం మొదలుకుని క్రైస్తవ్యం నలుదెసలా వ్యాపించడం గురించి ఇందులో ఉంది గనుక "పరిశుద్ధాత్మ కార్యములు" అనే శీర్షిక దీనికి సరిపోతుందని కొందరు భావించారు. అపొ.కా. గ్రంథంలో ముఖ్య వ్యక్తులు పేతురు, యోహాను, స్తెఫను, ఫిలిప్పు, యాకోబు, బర్నబా, సీల, పౌలు.

ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చున్నారు" (10:43). "మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (4:12).

**స్థూల వివరణ**

**1.** యెరూషలేములో సాక్ష్యం - 1:1-6:7

1. ఎన్నుకోబడిన వారి ఎదురుచూపులు (1:1-2:47). అంతవరకు జరిగిన విషయాలు - 1
2. యెరూషలేములో సంఘ విస్తరణ (3:1-6:7). అంతవరకు జరిగిన విషయాలు - 2

**2.** యూదయ, సమరయ అంతటా సాక్ష్యం - 6:8-9:31

1. స్తెఫను మరణం (6:8-8:1)
   1. స్తెఫను అరెస్టు (6:8-8:1)
   2. స్తెఫను ప్రసంగం (7:2-53)
   3. స్తెఫనుపై దాడి (7:54-81)
2. ఫిలిప్పు పరిచర్య (8:1-40)
3. సౌలు సందేశం (9:1-19)
4. సౌలు సంఘర్షణలు (9:19-31). అంతవరకు జరిగిన విషయాలు - 3

**3.** భూదిగంతాల వరకు సాక్ష్యం - 9:32-28:31

1. అంతియొకయకు సంఘ విస్తరణ (9:32-12:24) అంతవరకు జరిగిన విషయాలు - 4
2. ఆసియామైనర్‌కు సంఘ విస్తరణ (12:25-16:5) అంతవరకు జరిగిన విషయాలు - 5
3. ఏజియన్ తీరప్రాంతాలకు సంఘ విస్తరణ (16:6-19:20) అంతవరకు జరిగిన విషయాలు - 6
4. రోమ్‌కు సంఘ విస్తరణ (19:21-28:31) అంతవరకు జరిగిన విషయాలు - 7

# విభాగం 2

## పౌలు పత్రికలు

### పరిచయం

చారిత్రిక పుస్తకాల (సువార్తలు. అపో.కా.) సర్వేక్షణం పూర్తి చేశాక ఇప్పుడు కొత్త నిబంధనలోని 21 లేఖలకు మనం వస్తున్నాము. ప్రకటన గ్రంథాన్ని కూడా పత్రికగా ఎంచితే ఈ సంఖ్య 22 అవుతుంది. నిజానికి ఇది పత్రికే (ప్రకటన 1:4 చూడండి). అయితే విలక్షణమైన దాని ప్రత్యక్ష సాహిత్య శైలిని పరిగణనలోకి తీసుకుంటే ఈ సమీక్షలో మనం ఈ పుస్తకాన్ని కొత్త నిబంధన ప్రవచన గ్రంథంగా ఎంచవలసి ఉంటుంది. పత్రికలను పౌలు పత్రికలుగా, ఇతరుల పత్రికలుగా విభజించాలి. పౌలు పత్రికలను మళ్ళీ రెండుగా చేయవచ్చు. 9 పత్రికలు సంఘాలకు రాసినవి. నాలుగు కాపరి పత్రికలు. సహజంగానే క్రైస్తవులకు సువార్త అర్థాన్ని అన్వయాన్ని ఆకళింపు చేసుకోవడంలో అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. పత్రికలు ఈ ప్రశ్నలకు జవాబులిస్తాయి. క్రీస్తు వ్యక్తిత్వం, పని గురించి వ్యాఖ్యానమిస్తాయి, సువార్త సత్యాన్ని విశ్వాసులకు ఆపాదిస్తాయి.

### పౌలు జీవిత నేపథ్యం

చాలా సంవత్సరాలపాటు పలు తార్సువాడైన సౌలుగా ఇతడు అందరికీ పరిచయం. కిలికియ ప్రాంతంలోని తార్సు పట్టణంలో ఇతడు యూదు తల్లి దండ్రులకు జన్మించాడు. అతడు కేవలం యూదుడు మాత్రమే కాదు. తాను పరిసయ్యుడిననీ, పరిసయ్యుడి కుమారుడిననీ చెప్పుకున్నాడు (అపో.కా. 23:6). హెబ్రీయులలో హెబ్రీయుడు (హీబ్రూ, లేక అరమేయిక్ భాష మాట్లాడాడు). బెన్యామీను గోత్రికుడు (ఫిలిప్పీ 3:4-5). యువ ప్రాయంలో గుడారాలు కుట్టడం అనే చేతిపని నేర్చుకున్నాడు (అపో.కా. 18:3). పిన్న వయస్కుడుగా అతడు యెరూషలేముకు వెళ్ళిపోయి ఉంటాడు. అతని సాక్ష్యం ప్రకారం ప్రఖ్యాత గురువు గమలీయేలు వద్ద విద్యాభ్యాసం చేశాడు. ఈ గమలీయేలు హిల్లేల్ అధ్యయన వర్గానికి చెందినవాడు (అపో.కా. 22:3). తన సాటి యూదులందరికంటే పౌలు తన విద్యలో బాగా ముందుకు వెళ్ళిపోయాడు. తన పూర్వికుల సంప్రదాయాల విషయంలో అత్యాసక్తిపరుడయ్యాడు (గలతీ 1:14).

మతభక్తి గల యూదుడుగా అతని ఆసక్తి అతణ్ణి క్రైస్తవ సంఘాన్ని హింసించే దిశగా నడిపించింది. యువ పరిసయ్యుడుగా స్తెఫనును రాళ్ళతో కొట్టినచోట ఇతడు ఉండి తన ఆమోదం తెలిపాడు (అపో.కా. 7:58-83). క్రైస్తవులకు వ్యతిరేకంగా ఇతడు చేపట్టిన ఉద్యమంలో ప్రధాన యాజకుని నుండి అధికారిక ఉత్తరాలు తీసుకుని యేసుక్రీస్తు సంఘాన్ని నాశనం చేయడానికి ఇతర పట్టణాలకు ప్రయాణించాడు (అపో.కా. 26:10-11; గలతీ 1:13). ఇటువంటి ఒక ప్రయాణంలో దమస్కు మార్గంలో పౌలు మారుమనస్సు పొందాడు (అపో.కా. 9).

గ్రీకు విద్య అభ్యసించిన కారణంగా పౌలుకు గ్రీకు సంస్కృతి బాగా తెలుసు (అపో.కా. 17:28; తీతు 1:12). గ్రీకు ఆలోచనా ప్రవంతిలో ఆ విధంగా ఇతనికి పరిచయం ఉంది. విద్యార్థిగా తనకు ముందు జీవించినవారు, సమకాలికులు చెప్పిన మాటలు అనేకం అతనికి కంఠస్థంగా వచ్చు. ఇంతేగాక రోమ్ సామ్రాజ్యంలో పుట్టినవాడుగా పౌలు రోమా పౌరుడు (అపో.కా. 22:28). ఈ కారణంగా రోమ్ పౌరుడుగా తనను ఫిలిప్పిలో బంధించినప్పుడు తన హక్కును ప్రస్తావించాడు (అపో.కా. 16:37-39).

ఈ కారణాల వల్ల సువార్త సందేశాన్ని యూదేతరులకు తీసుకుపోవడానికి పౌలు చక్కగా సరిపోయాడు. "బలహీనులను సంపాదించు కొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనైయున్నాను" (1 కొరింథీ 9:22) అని అతడు తేలికగా అనగలిగాడు.

### పౌలు క్రైస్తవుడుగా మారడం

యేసుక్రీస్తు సంఘాన్ని పనిగట్టుకుని అస్తమానం హింసిస్తూ ఉన్న రోజుల్లో దమస్కు మార్గంలో పౌలుకు పునరుత్థాన మహిమ క్రీస్తు తారసపడ్డాడు. ఇది అతని జీవితంలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చింది (అపో.కా. 9:3-30).

కార్య నిర్వహణకు అవసరమైన ఆధ్యాత్మిక, నైతిక పునాదులు అందులోనే ఉన్నాయి. కాబట్టి మన పద్ధతులలో తేడాలున్నప్పటికీ దేవుని వాక్యానికి సంబంధించిన నైతిక, ఆధ్యాత్మిక సూత్రాల విషయంలో విభేదాలు ఉండకూడదు.

ఉదాహరణకు సంఘానికి పోషణ ఇవ్వడం సమూహికంగా, వ్యక్తిగతంగా మన బాధ్యత అయినప్పటికీ, సంఘంలో ధన సేకరణ అనేది కొన్ని బైబిలు సిద్ధాంతాల పరిధిలోనే జరగాలి. విశ్వాసులు స్వచ్ఛందంగా ఇవ్వాలి గాని సూత్రాలకు విఘాతం కలిగించే రీతిలో మసిపూసి మారేడుకాయ చేసే పద్ధతిలో వారి నుండి చందాలు పిండుకోకూడదు (2 కొరింథీ 9:6-10).

**రెండవ జవాబు**

నిర్మాణమనేది సరైన బోధనపై ఆధారపడి ఉండాలి. సరైన బోధన అనేది వాక్యాన్ని సరిగా అర్థం చేసుకోవడంపై ఆధారపడి ఉండాలి (2 తిమోతి 2:15). దేవుని నిర్దిష్ట సత్యాలను అన్వయ సహితంగా ఆధ్యాత్మిక అర్హతలున్నవారు (1 తిమోతి 3:1-10) నేర్పించడం అనేది సంఘం ఆరోగ్యానికి తప్పనిసరి. కేవలం సంప్రదాయం, లేక పూర్వరంగంపై మాత్రమే ఆధారపడి విశ్వాసులు ఒక సంఘాన్ని నడిపించుకోజూస్తే చివరికి మిగిలేది బైబిలుతో సంబంధం లేని ఒక సంస్థ మాత్రమే. అందులో ఆత్మ సంబంధమైన తీవ్రతగానీ, దేవుడు కోరినట్టుగా నడుచుకునే సామర్థ్యంగానీ ఉండవు.

ఈ పత్రికలలో ఇంతకుముందు చెప్పని సంఘక్రమం తదితర విషయాలున్నాయి. సంఘ క్రమం గురించిన కష్టమైన ఆదేశాలు ఇవ్వకముందు దేవుడు రోమా, 1,2 కొరింథీ, గలతీ, ఎఫెసీ, ఫిలిప్పీ, కొలస్సీ పత్రికలు ఇచ్చాడు. అంటే సంఘ నిర్వహణ అంత ప్రాముఖ్యం కాదనా? లేదు, ప్రాముఖ్యమే. అయితే సంఘ ఎదుగుదలకు ఈ నిర్మాణం, నిర్వహణ అనేవి ప్రాథమికం కాదు. దేవుని ప్రమాణాలకు సరిపడేవీ, సేవలో, సువార్త ప్రకటనలో క్రీస్తు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేవీ అయిన పరిచర్యలను సంఘంలో నెలకొల్పేవీ సరియైన సిద్ధాంత బోధన, ఆధ్యాత్మికతలే.

పౌలు పత్రిక ప్రతిదానిలోనూ సమానంగా యేసుక్రీస్తు ప్రభువు గురించీ, విశ్వాసికి ఆయనతో ఉన్న ఐక్యం గురించీ స్పష్టమైన ప్రాధాన్యత కనిపిస్తుంది.

**ఈ క్రింది చార్టు తేడాలను చూపిస్తున్నది**

| పత్రిక | యేసు ప్రభువు ప్రాధాన్యత |
|---|---|
| రోమా | క్రీస్తు మనకు దేవుని శక్తి |
| 1 కొరింథీ | క్రీస్తు మనకు దేవుని జ్ఞానం |
| 2 కొరింథీ | క్రీస్తు మనకు దేవుని ఆదరణ |
| గలతీ | క్రీస్తు మనకు దేవుని నీతి |
| ఎఫెసీ | క్రీస్తు మనకు దేవుని సౌభాగ్యం |
| ఫిలిప్పీ | క్రీస్తు మనకు దేవుని చాలిన గుణం |
| కొలస్సీ | క్రీస్తు మనకు దేవుని పరిపూర్ణత |
| 1 థెస్సలొనీకయ | క్రీస్తు మనకు దేవుని వాగ్దానం |
| 2 థెస్సలొనీకయ | క్రీస్తు మనకు దేవుని ప్రతిఫలం |
| 1 తిమోతి | క్రీస్తు మనకు దేవుని మధ్యవర్తి |
| 2 తిమోతి | క్రీస్తు మనకు దేవుని న్యాయాధిపతి |
| తీతు | క్రీస్తు మనకు దేవుని దయ |
| ఫిలేమోను | క్రీస్తు మనకు దేవుని నిబ్బరం |

# రోమా పత్రిక
## (క్రీస్తు మనకు దేవుని శక్తి)

### గ్రంథకర్త, గ్రంథ నామం

పత్రికలో చెప్పిన రీతిగా ఈ పుస్తక గ్రంథకర్త పౌలు (1:1). దాదాపు ఎలాటి మినహాయింపూ లేకుండా ఆది సంఘ కాలం నుండి పౌలు ఈ పత్రిక రాసినట్టు చెప్పబడినది. పౌలు జీవిత సత్యాలతో ఏకీభవించే కొన్ని చారిత్రాత్మక విషయాలు ఈ పత్రికలో ఉన్నాయి. అపొస్తలులు రాసిన ఇతర పత్రికల్లో స్పష్టంగా కనిపించే పుస్తక సైద్ధాంతిక సారూప్యం ఈ పత్రికలో ఉంది.

పౌలు రోమ్‌లో ఉన్న సంఘానికి ఈ లేఖను రాయడాన్ని బట్టి రోమీయులకు కూడా పేరు వచ్చింది (1:7,15). రోమాలో ఉన్న సంఘాన్ని పౌలు స్థాపించలేదు. అన్యులకు అపొస్తలుడైన ఇతడు రోమాలో ఉన్న విశ్వాసులను దర్శించాలని ఎన్నో సంవత్సరాలపాటు ఆశించి (15:22–23) వారిని విశ్వాసంలో స్థిరపరచి సువార్త ప్రకటించాలని ఆశించాడు (1:13–15).

రోమ్‌లో పరిచర్య చేయాలన్న ఆశ కలిగి తన సందర్శన అవకాశాన్ని స్థిరపరచుకొంటూ ఇతడు రోమా పత్రికను రాశాడు (15:14–17). పాలస్తీనాలో ఉన్న బీదల సహాయార్థం చందాలు సేకరించడాన్ని ప్రస్తావిస్తూ ఈ లేఖను ముగించాడు. కొరింథులో నుండి ఈ లేఖ రాశాడు. అక్కడ నుండి ధనాన్ని తీసుకుని యెరూషలేముకు వెళ్ళి అక్కడి నుండి స్పెయిన్, రోమ్‌లకు తన యాత్ర కొనసాగించాలనుకున్నాడు (15:24). అయితే పౌలు బందీగా రోమ్‌కు వెళ్ళవలసి వచ్చింది. కొరింథు దగ్గర ఉన్న కెంక్రేయ (16:1) సంఘ సభ్యురాలైన ఫీబే ఈ పత్రికను రోమ్‌కు తీసుకువెళ్ళింది.

### రచనా కాలం

క్రీ.శ. 57–58

సుమారు తన మూడవ యాత్ర ముగింపులో (క్రీ.శ. 57–58) ఈ పత్రికను పౌలు రాశాడు (అపో.కా. 18:21–23:14; రోమా 15:19). రోమా 15:26 లో ఉన్న పౌలు ప్రకటన దృష్ట్యా అప్పటికే పౌలు మాసిదోనియా సంఘాల నుండి చందాలు స్వీకరించినట్టు తెలుస్తున్నది. అంటే పౌలు అంతకు ముందే కొరింథులో ఉన్నాడని అర్థం. అతడు సంఘానికి రాసేటప్పుడు కొరింథులో లేనందువల్ల క్రీ.శ. 55లో వ్రాయబడిన 1,2 కొరింథీ పత్రికల తరువాతనే రోమా పత్రికను రాసి ఉంటుంది.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

పౌలు పత్రికలలో కొన్నింటివలే రోమా పత్రిక సమస్యలను ఉద్దేశించి రాసినది కాదు. రోమా పత్రిక రచనలో మూడు ఉద్దేశాలు గోచరిస్తున్నాయి. యెరూషలేము నుండి తిరిగి వచ్చిన తరువాత రోమ్‌ను దర్శించే తన ప్రణాళికను ప్రకటించి యేసు రాక కొరకు వారిని సిద్ధపరచడం మొదటి ఉద్దేశం (15:24,28–29 ని అపో.కా. 19:21తో పోల్చిచూడండి). పౌలు వారికి తన ప్రణాళికలను తెలియజేసి వాటిని గూర్చి నిరీక్షించి, వాటి నెరవేర్పు నిమిత్తం ప్రార్థించాలని ఆశించాడు (15:30–32). దేవుడు తనను ఏ సువార్త ప్రకటించేందుకు పిలిచాడో దానిని వారికి అందించడం రెండవ ఉద్దేశం. "రోమాలో మీకును సువార్త ప్రకటించుటకు" (1:15). అపొస్తలుడైన పౌలు సిద్ధంగా ఉండడమే గాక, భూత (ఉచితంగా నీతిమంతులుగా తీర్చబడుట), వర్తమాన (శుద్ధీకరణ అంటే ప్రతిష్ఠింపబడుట), భవిష్యత్తు (క్రీస్తు మహిమలో పాలుపొందుట) జీవిత కాలం స్పష్టమైన అవగాహన వారు కలిగి ఉండాలని ఆశించాడు. సున్నతి వంటి పాత నిబంధన ఆచారాలకు, ధర్మశాస్త్రానికి సువార్త ఏమి జవాబిస్తుందోనని రోమాలో ఉన్న అన్య క్రైస్తవులకు, యూదులకు మధ్య తలెత్తిన ప్రశ్నలకు సంబంధించినది మూడవ అంశం. దేవుడు యూదులను ఒక పక్కన పెట్టాడా? వారికి ఇచ్చిన వాగ్దానాలను ఆయన మరిచిపోయాడా? అన్న ప్రశ్నలకు పౌలు జవాబులిచ్చి యూదుల, అన్యుల పట్ల దేవుడు కలిగియున్న రక్షణ ప్రణాళికను విశదీకరిస్తున్నాడు.

రోమా 1:16,17 లో ఈ అంశం తేటతెల్లమయింది. దేవుడు పాపిని ఎలా రక్షిస్తాడో అపొస్తలుడు ఇక్కడ చూపిస్తున్నాడు. సువార్త, దేవుని శక్తి, విశ్వసించే ప్రతివానికి రక్షణ, దేవుని నుండి వచ్చే నీతి, యూదులు, అన్యులు తదితర అంశాలు ఈ వచనాలలో కనిపిస్తాయి. ఈ అంశాన్ని గూర్చి చార్లెస్ రైరీ శ్రేష్ఠమైన రీతిలో వివరిస్తున్నారు,

> "ఇతర పత్రికలకంటే క్రమంగా ఉండే రోమా పత్రిక మనిషి విశ్వాసం ద్వారా నీతిమంతుడుగా తీర్చబడే సిద్ధాంతాన్ని క్రమమైన రీతిలో ప్రారంభిస్తున్నది. దేవుని నీతి (1:16–17) ఈ పత్రిక ముఖ్యాంశం. ఇందులో అనేక మౌలిక క్రైస్తవ సిద్ధాంతాలు చర్చించబడ్డాయి. సాధారణ ప్రత్యక్షత (1:19–20), అందరూ పాపం చేసిన విషయం (3:9–20),

**6.** అన్వయం : పరిచర్యలో నీతిని ఆచరించడం - 12:1-15:13

1. దేవునికి సంబంధించి (12:1-2)
2. వ్యక్తికి సంబంధించి (12:3)
3. సంఘానికి సంబంధించి (12:4-8)
4. సమాజానికి సంబంధించి (12:9-21)
5. ప్రభుత్వానికి సంబంధించి (13:1-14)
6. ఇతర క్రైస్తవులకు సంబంధించి (14:1-15:13)

**7.** వ్యక్తిగత సందేశాలు, దీవెనలు - 15:14-16:27

1. పౌలు ప్రణాళికలు (15:14-33)
2. పౌలు వ్యక్తిగత శుభాకాంక్షలు (16:1-16)
3. ముగింపు, దీవెన (16:17-27)

# కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక

## (క్రీస్తు : మనకు దేవుని జ్ఞానం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

బాహ్య, అంతర్గత ఆధారాల వల్ల ఈ పుస్తక రచయిత పౌలు అన్న విషయం తెలుస్తున్నది. పౌలు దీని గ్రంథకర్త అని స్పష్టంగా మనకు తెలియడానికి మొదటి శతాబ్దం నుండి (క్రీ.శ. 96) మనకు తగినంత ఆధారం ఉంది. 1 కొరింథీ పత్రికను గూర్చి "ధన్యుడైన అపొస్తలుని పత్రిక" అని పేర్కొన్న రెండవ శతాబ్దపు సంఘ కాపరి క్లెమెంట్ ఆఫ్ రోమ్ తన స్వంత పత్రికను రాస్తూ దానిలో 1 కొరింథీ పత్రికలో ఉన్న వివాదాలను పేర్కొన్నాడు. గ్రంథకర్త తనను తాను పౌలుగా కొన్నిచోట్ల పిలుచుకోవడాన్ని బట్టి ఈ అంతర్గత ఆధారం స్పష్టంగా తెలుస్తున్నది (1:1; 16:21 ని 1:12-17; 3:4,6,22లతో పోల్చి చూడండి).

అపొస్తలులు కార్యాలు, మరికొన్ని పత్రికలను జాగ్రత్తగా అధ్యయనం చేస్తే కొరింథు సంఘంతో పౌలుకు ఉన్న పరిచయాన్ని ఈ క్రింది విధంగా గ్రహించవచ్చు. 1) మొదటగా పౌలు కొరింథును సందర్శించాడు. 2) ఆ తర్వాత తన లేఖ రాశాడు (ఇది లభ్యం కాలేదు). 3) తరువాత కొరింథీయులకు మొదటి పత్రిక పంపించాడు (1 కొరింథీ). 4) రెండవసారి కొరింతుకు వెళ్ళాడు ("బాధాకరమైన యాత్ర" - 2 కొరింథీ 2:1). 5) ఆ తర్వాత కొరింథుకు మూడవ పత్రిక రాశాడు (ఇది కూడా లభ్యం కాలేదు). 6) తరువాత నాలుగవ లేఖ రాశాడు. ఇది 2 కొరింథీ పత్రిక. 7) చివరగా మూడవసారి కొరింతుకు వెళ్ళాడు (అపొ.కా. 20:2-3).

బైబిలు ప్రామాణిక గ్రంథాలలో భాగంగా ఉండకూడదని దేవునిచిత్తం కాబట్టి పై రెండు పత్రికలు లభ్యం కాలేదని చెప్పవచ్చు.

### రచనా కాలం

క్రీ.శ. 55

క్రీ.శ. 50లో పౌలు తన రెండవ మిషనెరీ యాత్రలో మొదటగా కొరింతులో సువార్త ప్రకటించాడు. ఇతడు ఇక్కడే నివసించి తన డేరాలు కుట్టే వృత్తికి చెందిన అకుల ప్రిస్కిల్లలతో కలిసి పనిచేశాడు (అపొ.కా. 18:3). అతడు తన వాడుక చొప్పున మొదట సమాజ మందిరంలో ప్రసంగించాడు. అయితే యూదుల వ్యతిరేకత వల్ల అక్కడినుంచి వెళ్ళిపోయాడు. తరువాత అదే ప్రాంతంలో ఉన్న తీతియు యూస్తు అనే వ్యక్తి ఇంటిలో తన పరిచర్య కొనసాగించాడు (అపొ.కా. 18:7). రోమా అధిపతియైన గల్లియో ఎదుట యూదులు తనపై మోపిన నేరాన్ని బట్టి 18 నెలలపాటు కొరింతులోనే ఉండిపోయాడు (అపొ.కా. 18:1-17; 1 కొరింథీ 2:3). ఎఫెసులో తన మూడు సంవత్సరాల పరిచర్య ముగింపులో (16:5-9; అపొ.కా. 20:31) సుమారు క్రీ.శ. 55లో ఈ పత్రిక రాసి ఉంటాడు. ఇతని వ్యాఖ్యలను బట్టి పెంతెకొస్తు వరకు అతడు ఎఫెసులో ఉండి (16:8) ఈ పత్రికను వ్రాసేటప్పుడు సంవత్సరంకన్నా కొంచెం తక్కువ సమయం అక్కడే ఉండాలన్న కోరిక వ్యక్తపరచినట్టు కనిపిస్తున్నది.

2) ప్రతిఫలాలు కోల్పోవడం (3:10-4:5)

4. పౌలు ఉద్దేశం మారింది (4:6-21)

**3.** సంఘంలో ఉన్న అక్రమాలు - 5:1-6:20

1. జారత్వం (5:1-13)
2. అన్య న్యాయస్థానాలలో వాజ్యాలు (6:1-8)
3. నైతిక దుర్నీతికి వ్యతిరేకమైన హెచ్చరిక (6:9-20)

**4.** వివాహం గురించిన ఉపదేశాలు - 7:1-40

1. వివాహం, బ్రహ్మచర్యం (7:1-9)
2. వివాహం, విడాకులు (7:10-24)
3. వివాహం, క్రైస్తవ పరిచర్య (7:25-38)
4. వివాహం, పునర్వివాహం (7:39-40)

**5.** విగ్రహాలకు అర్పించిన పదార్థాలను గూర్చిన ఉపదేశాలు - 8:1-11:1

1. ప్రశ్న : అన్య దేవతలకు ప్రతిష్ఠించిన ఆహారాన్ని క్రైస్తవులు స్వీకరించవచ్చా? (8:1-13)
2. పౌలు ఆదర్శం (9:1-27)
3. హెచ్చరికలు (10:1-11:1)

**6.** బహిరంగ ఆరాధనను గూర్చిన ఉపదేశాలు - 11:2-14:10

1. స్త్రీలు ముసుగు వేసుకోవడం (11:2-16)
2. ప్రభురాత్రి సంస్కారం (11:17-34)
3. ఆత్మీయ వరాల వాడుక (12:1-14:40)
   1) వేరువేరు వరాలు (12:1-11)
   2) వరాల ఉద్దేశం, భిన్నత్వంలో ఏకత్వం (12:12-31)
   3) వరాలపై ప్రేమ ఆధిక్యత (13:1-13)
   4) భాషలకన్నా ప్రవచనం శ్రేష్ఠం (14:1-25)
   5) వరాలు వాడుక, నియంత్రణ (14:26-40)

**7.** పునరుత్థాన సిద్ధాంతం - 15:1-58

1. పునరుత్థానం ప్రాముఖ్యత (15:1-11)
2. పునరుత్థానం నిరాకరణ పర్యవసానాలు (15:12-19)
3. క్రైస్తవ నిరీక్షణ (15:20-34)
4. శరీర పునరుత్థానం (15:35-50)
5. క్రీస్తు ద్వారా క్రైస్తవుడు పొందే విజయం (15:51-58)

**8.** యెరూషలేము సంఘం కొరకు చందా వసూలు - 16:1-4

**9.** ముగింపు - 16:5-24

3. పౌలు ఉద్దేశాలు, ప్రవర్తనల యథార్థత (1:12–2:4)
4. కొరింథులో తప్పు చేసినవారిని క్షమించడం (2:5–11)
5. పరిచర్యలో దేవుని నడిపింపు (2:12–17)
6. కొరింథులో విశ్వాసులు – క్రీస్తు నుండి లేఖ (3:1–11)
7. ముసుగు లేని ముఖాలతో దేవుని మహిమను చూడడం (3:12–:6)
8. మంటి ఘటాలలో ఉన్న ఐశ్వర్యం (4:7–16)
9. క్రైస్తవునికి మరణమంటే ఏమిటో తెలియజేసే సూచన (4:16–5:10)
10. సమాధానపరచే పరిచర్య (5:11–6:10)
11. ఆత్మీయ తండ్రి తన పిల్లలకు విజ్ఞప్తి చేయడం (6:11–7:4)
12. తీతును కలుసుకోవడం (7:5–16)

**2.** ప్రేరేపణ : యెరూషలేములో ఉన్న క్రైస్తవుల కొరకు కానుక – 8:1–9:15

1. ఉదారత్వం గురించి ప్రోత్సాహం (8:1–15)
2. తీతును, అతని స్నేహితులను కొరింథుకు పంపడం (8:16–9:5)
3. దాతృత్వం ఫలితాలు (9:6–15)

**3.** పౌలు అవాస్తవిక అధికార నిరూపణ – 10:1–13:14

1. పౌలు అపోస్తలిక అధికారం, పరిచర్యల పరిధి (10:1–18)
2. అనవసరమైన అతిశయం ప్రకటించవలసిరావడం (11:1–12:21)
3. కడపటి హెచ్చరికలు (13:1–10)
4. ముగింపు (13:11–14).

# గలతీయులకు వ్రాసిన పత్రిక

## (క్రీస్తు : మనకు దేవుని నీతి)

### గ్రంథకర్త, గ్రంథ నామం

'అపొస్తలుడైన పౌలను నేను' అని తనను తాను సంబోధించుకోవడం ద్వారా ఈ పత్రిక రచయిత పౌలు అని తెలుస్తున్నది.

### రచనా కాలం

క్రీ.శ. 49

దక్షిణ గలతీ క్రైస్తవులకు ఈ లేఖ రాశాడు. తన మొదటి సువార్త యాత్రలో ఈ సంఘాలను పౌలు స్థాపించాడు. యెరూషలేము మహా సభకు కొద్దిగా ముందు (అపో.కా. 15) తన సువార్త యాత్ర ముగింపు సమయంలో (క్రీ.శ. 49) బహుశా అంతియొకయ నుండి అతడు ఈ లేఖ వ్రాసి ఉండవచ్చు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

చాలామంది వేదాంతులు గలతీ పత్రికను 'క్రైస్తవ స్వేచ్ఛ చిత్రపటం'గా అభివర్ణించారు. కృపకు బదులు ధర్మశాస్త్రం కింద జీవించాలని బోధించే యూదులకు, వారి మత బోధకులకు గలతీ పత్రిక ఒక సవాలు. అనేక పాత నిబంధన ఆచారాలను సంఘం ఇంకా

# ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక

## (క్రీస్తు : మనకు దేవుని ఐశ్వర్యం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

అన్ని చెర పత్రికలలో మొదటి వచనాలలో పేర్కొన్నట్టుగా పౌలు తనను తాను గ్రంథకర్తగా ప్రకటించుకొంటున్నాడు. "ఎఫెసీయులకు" అనే పేరు పారంపర్యంగా వస్తున్నది.

### రచనా కాలం

క్రీ.శ. 60-61

పౌలు ఈ పత్రిక వ్రాసినప్పుడు బందీగా ఉన్నాడు (ఎఫెసీ 3:1; 4:1; 6:20). క్రీ.శ. 60-62 మధ్యలో పౌలు రోమా నుండి లేక క్రీ.శ. 57-59 మధ్యలో కైసరయ నుండి ఎఫెసీ పత్రిక వ్రాసాడా అన్న దానిపై పండితులకు ఏకాభిప్రాయం లేకపోయినప్పటికీ (అపొ.కా. 24:27, 28:30) రోమా ఖైదునుండే వ్రాసాడన్న వాదనకు ఆధారం ఉంది. ఒకే కాల వ్యవధిలో ఎఫెసీ, ఫిలిప్పీ, కొలస్సీ, ఫిలేమోను పత్రికలు వ్రాయబడినాయని అందరూ విశ్వసిస్తారు (ఫిలిప్పీ 1:7; కొలస్సీ 4:10; ఫిలేమోను 9). ఫిలిప్పీ 1:19-26; ఫిలేమోను (వ. 22) ల వలె పౌలు ఖైదు నుండి విడుదలైన సూచనేమీ ఎఫెసీ పత్రిక తెల్పనందున, క్రీ.శ.60 లో అతడు అద్దె ఇంట్లో ఉన్నప్పుడు చెర మొదటి భాగంలో ఇది వ్రాయబడిందని చాలా మంది విశ్వసిస్తారు (అపొ.కా. 28:30). పౌలు విడుదలైన తర్వాత 1 తిమోతి పత్రిక, తీతుకు పత్రిక వ్రాసి మరల చెరలో ఉండి 2 తిమోతి వ్రాసిన తరువాత రోమాలో హతసాక్షి అయ్యాడు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

"క్రీస్తు శరీరమైన సంఘముకు" క్రీస్తు శిరస్సని (1:22-23) తోటి సభ్యులైన విశ్వాసులు క్రీస్తునందు ప్రతి విధమైన ఆత్మీయ ఆశీర్వాదంతో దీవింపబడ్డారన్న మహిమాన్వితమైన మర్మాన్ని పౌలు ఎఫెసీ పత్రికలో రాస్తున్నాడు (1:3; 2:11-12). క్రీస్తు శరీరమైన సంఘానికి అధిపతియైన క్రీస్తులో విశ్వాసులకు అపరిమితమైన దీవెన ఐశ్వర్యాలు ఉన్నాయని తెలపడమే ఈ గ్రంథంలో పౌలు ఉద్దేశం. దీనిలో రెండు గొప్ప ఉద్దేశాలు వెల్లడవుతున్నాయి. క్రీస్తులో విశ్వాసులకున్న కొన్ని దీవెనలను తెలిపి వాటి ద్వారా భూమి పైనా, పరలోకంలోనూ క్రీస్తులో కేంద్రీకృతమైన దేవుని శాశ్వతమైన ఉద్దేశాలను వివరించడం మొదటి ఉద్దేశం (1:3-12). పరలోక స్థితి, క్రీస్తునందున్న పిలుపుకు (1:8-23; 3:14-21; 4:1) తగిన విధంగా ఉండే క్రమాన్ని అర్థం చేసికొని అలా జీవించడం రెండవది (1:18-23; 3:14-21; 4:1).

ఎలాంటి నిర్దిష్టమైన తప్పులను సరిచేయడానికి కాకపోయినా క్రీస్తులో విశ్వాసులు తమ స్థితి అర్థం చేసికొని అన్వయంలో విఫలమై సరియైన పరిపక్వత లేకపోవడం వలన సంభవించిన సమస్యకు నివారణగా ఉండాలని ఈ పత్రికను పౌలు వ్రాశాడు. విశ్వాసి అపవాదితో జరిపే పోరాటాన్ని గూర్చి ఒక క్లుప్త వివరణ ఇచ్చి (6:10-18) పౌలు విశ్వాసి ఐశ్వర్యం, నడక, పోరాటాలను గూర్చి వ్రాస్తున్నాడు.

### ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో క్రీస్తు దర్శనం

'క్రీస్తునందు", "క్రీస్తుతో" అనే పదజాలాలు ఎఫెసీ పత్రికలో 35 సార్లు కనిపిస్తున్నాయి. ఇవి పౌలు సాధారణంగా ఉపయోగించే మాటలైనప్పటికీ, మిగతా లేఖలన్నిటిలో కంటె ఎక్కువగా దీనిలో ఇవి కనిపిస్తున్నాయి. దీనిని బట్టి విశ్వాసులకున్నదంతా రక్షకునిలో ఉన్న స్థితిపై ఆధారపడిందని మనం గమనిస్తాము. క్రీస్తులో ఉండి (1:1) ప్రతి విధమైన ఆశీర్వాదాన్ని పొందుతారు (1:3). ఆయనలో ఎన్నిక అయ్యారు (1:4), క్రీస్తు ద్వారా కుమారులుగా స్వీకరించబడ్డారు (1:5). ఆ ప్రియునిలో ఉచితంగా పొంది (1:6), ఆయన ద్వారా విమోచన (1:7), స్వాస్థ్యం పొందారు (1:11). ఆత్మ స్వాస్థ్యం పొంది (1:11), ఆత్మను సంచకరువుగా (1:13-14) పొంది ఆయనతో లేపబడి పరలోకంలో ఆశీనులై ఉన్నారు (2:5-6), సత్క్రియలు చేయడానికి క్రీస్తులో సృష్టింపబడి (2:10), క్రీస్తునందున్న వాగ్దానంలో పాలివారుగా (3:6), క్రీస్తులోని విశ్వాసాన్ని బట్టి తండ్రి సన్నిధిలోకి ప్రవేశం కలిగినవారుగా (3:12) ఉన్నారు.

# ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక
# (క్రీస్తు : మనకు చాలిన దేవుడు)

### గ్రంథకర్త, గ్రంథ నామం

మాసిదోనియలో స్థాపించబడిన మొదటి సంఘమైన ఫిలిప్పీకి రాసిన పత్రిక ఇది. దీని గ్రంథకర్త పౌలు.

### రచనా కాలం

క్రీ.శ. 60-61

ఎఫెసీ పత్రిక వలె దీనిని కూడా పౌలు చెర నుండి వ్రాసాడు. పేతోర్యం అనే సేన గురించీ (1:13) తన మరణం గురించీ ప్రస్తావించడం (1:20-26) అతడు దీనిని రోమ్ నుండి వ్రాశాడని తెలుస్తున్నది. మరణం ఆవశక్యం అయినా, పౌలు తన విడుదల విషయంలో నమ్మకంగా ఉన్నాడు. క్రీ.శ. 60 లేక 61లో ఈ లేఖ వ్రాయబడినట్లు పై సంఘటన తెలుపుతోంది.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

"సంఘము క్రీస్తు శరీరమని", క్రీస్తు దానికి శిరస్సని (1:22-23), క్రీస్తులోని ఆత్మీయ ఆశీర్వాదాలకు విశ్వాసులందరూ (1:3; 2:11-12) సమాన వారసులన్న మహిమాన్విత సత్యాన్ని ఎఫెసీ పత్రిక తెలుపుతున్నది. దాని అన్వయమే ఫిలిప్పీ పత్రిక. క్రీస్తు అందించే ఐక్యతను ఆచరించకుండా, ఆయనలోని స్థితి, దీవెనలలో సంతోషించడంలో వైఫల్యం చెందే విశ్వాసులకు దాని ప్రాముఖ్యతను తెలపడానికి ఫిలిప్పీ పత్రిక వ్రాయబడింది (ఫిలిప్పీ 1:27; 2:2; 4:11). క్రీస్తులో ఐక్యత, సంతోషమే ఈ పుస్తకం ముఖ్యాంశం.

ఈ పుస్తక రచనలో పౌలుకు కొన్ని స్పష్టమైన ఉద్దేశాలు ఉన్నాయి. 1) వారు పంపిన కానుకను బట్టి వారికి తన ప్రేమ కృతజ్ఞతను వ్యక్తపరచడం (1:5; 4:10-19); 2) తన పరిస్థితుల నివేదిక నివ్వడం (1:12-26; 4:10-19); 3) హింసలలో స్థిరంగా నిలచి పరిస్థితులేమైనా ప్రభువునందు ఆనందించమని ఫిలిప్పీయులను ప్రోత్సాహపరచడం (1:27-30; 4:4); 4) దీనత్వం, ఐక్యతలలో జీవించమని పురికొల్పడం (2:1-11; 4:2-5); 5) తిమోతి, ఎఫఫ్రొదితు లను ఫిలిప్పీ సంఘానికి సిఫారసు చేయడం (2:19-30); 6) వారి నుండి తొలగిపోయిన అనైతిక, మతోన్మాద యూదుల విషయంలో జాగ్రత్త వహించమని ఫిలిప్పీయులకు హెచ్చరించడం (అధ్యాయం 3).

### ఫిలిప్పీ పత్రికలో క్రీస్తు దర్శనం

ఈ గ్రంథంలోని (2:5-8) లేఖన భాగం క్రీస్తు యొక్క స్వభావాన్ని, ఆయన ఉద్దేశాన్ని ప్రకటించినంత స్పష్టంగా మరి ఏ లేఖన భాగం ప్రకటించడం లేదు. క్రీస్తు చేసిన దానినీ, చేయబోయే దానినీ, ఆయన స్వభావాన్నీ దృష్టిలో ఉంచుకొని పౌలు రాస్తున్నాడు. క్రీస్తును విశ్వాసి (1) జీవితంగా (1:21); 2) దీనత్వానికి, త్యాగపూర్వక్తమైన ప్రేమకు పరిపూర్ణ మాదిరిగా (2:4-5); 3) పునరుత్థాన సమయంలో మన బలహీన శరీరాలను తన మహిమ గల శరీరంగా మార్చేవానిగా (3:21); 4) అన్ని పరిస్థితులలో ఆయన మన బలంగా (4:12) ప్రకటిస్తున్నాడు.

### స్థూల వివరణ

**1.** ఫిలిప్పీయులకు అభినందనలు, కృతజ్ఞతలు - 1:1-11

**2.** రోమాలో పౌలు వ్యక్తిగత పరిస్థితులు : క్రీస్తును ప్రకటించడం - 1:12-30

**3.** క్రైస్తవ జీవన విధానం: క్రీస్తు మనస్సు కలిగి ఉండడం - 2:1-30

   1. దీనత్వం కొరకైన ప్రోత్సాహం (2:1-4)
   2. దీనత్వం పరాకాష్ట (2:5-11)
   3. దీనత్వం అభ్యాసం (2:12-18)
   4. తిమోతి ఎపఫ్రొదితులలో కనిపిస్తున్న దీనత్వం (2:19-30)

## స్థూల వివరణ

**1.** సిద్ధాంత భాగం : క్రీస్తు వ్యక్తిత్వం, ఆయన కార్యం - 1:1-2:3

1. ఉపోద్ఘాతం (1:1-14)
   1) కొలస్సీయులకు పౌలు వందనాలు (1:1-2)
   2) కొలస్సీయుల విశ్వాసం పట్ల పౌలు కృతజ్ఞత (1:3-8)
   3) కొలస్సీయుల వృద్ధిపట్ల పౌలు ప్రార్థన (1:9-14)
2. క్రీస్తు వ్యక్తిత్వము (1:15-18)
   1) తండ్రితో సంబధం (1:15)
   2) సృష్టితో సంబంధం (1:16-17)
   3) కొత్త సృష్టితో సంబంధం (1:18)
3. క్రీస్తు కార్యం
   1) ఆయన కార్య వర్ణన (1:19-20)
   2) ఆయన కార్య అన్వయం (1:21-23)
   3) ఆయన కార్య ప్రకటన (1:24 - 2:3)

2. తర్కపరమైన భాగం : క్రస్తు ఐక్యత వెలుగులో అబద్ధ బోధల విషయం - 2:4-3:4

1. అబద్ధ బోధకు  విరుద్ధమైన హెచ్చరిక (2:4-8)
   1) అబద్ధ బోధకుల పద్ధతులను గూర్చిన హెచ్చరిక 2:4-5)
   2) విశ్వాస జీవిత ప్రగతి విషయంలో హెచ్చరిక (2:6-7)
   3) అబద్ధ బోధకుల తత్త్వాన్ని గూర్చిన హెచ్చరిక (2:8)
2. సత్యబోధ ఉపదేశం (2:9 - 6:15)
   1) క్రీస్తులో విశ్వాసి యొక్క స్థితి 2:9-10)
   2) విశ్వాసి సున్నతి (2:11-12)
   3) విశ్వాస ప్రయోజనాలు (2:13-15)
3. సత్య బోధ కట్టుబాట్లు (2:16-3:4)
   1) నెగెటివ్ : ఆచారాల నుండి స్వతంత్రత
   2) నెగెటివ్ : మత సాంప్రదాయాల నుండి స్వతంత్రత
   3) పాజిటివ్ : పరలోక జీవితం పట్ల ఆశలు (3:1-4)

3. ఆచరణాత్మక భాగం : క్రీస్తులో విశ్వాస అభ్యాసం - 3:5 -4:6

1. అంతరగ జీవిత అభ్యాసం (3:5-17)
2. గృహ, కుటుంబ జీవిత అభ్యాసం (3:18-4:1)
3. బహిరంగ జీవిత అభ్యాసం (4:2-6)

4. వ్యక్తిగత భాగం : అపొస్తలుని వ్యక్తిగత ప్రణాళికలు, వ్యవహారాలు - 4:7-18

1. ప్రత్యేక ప్రతినిధులు (4:7-9)
2. వ్యక్తిగత వందనాలు (4:10-18)

4. అపొస్తలుని శ్రద్ధ (2:17-20)
   1) థెస్సలోనీయుల పట్ల ఆయన హృదయం (2:17)
   2) సాతాను అతణ్ణి అడ్డగించడం (2:18)
   3) థెస్సలోనీకయుల పట్ల అతనికున్న నిరీక్షణ (2:19-20)
5. థెస్సలోనీకయులను స్థిరపరచడం (3:1-10)
   1) తిమోతిని పంపడం (3:1-5)
   2) తిమోతికి నివేదిక (3:6-10)
6. ముగింపు మాటలు (3:11-13)
   1) థెస్సలోనీకయుల దగ్గరికి మళ్ళీ వచ్చేలా ప్రార్థన (3:11)
   2) వారు ప్రేమలో ఎదగాలని ప్రార్థన (3:12)
   3) పరిశుద్ధతలో వారి మనస్సులు స్థిరపడేలా ప్రార్థన (3:13)

2. వర్తమానం : ప్రేమకార్యం - 4:1-12
   1. దేవునికి వారి పట్ల ఉన్న ప్రేమ పరిశుద్ధ జీవితం రూపంలో వెల్లడి కావడం (4:1-8)
   2. సహోదర ప్రేమ : దేవునిచే బోధ పొందారనేదానికి రుజువు (4:9-10)
   3. నశించిన వారి పట్ల వారికున్న ప్రేమ తమ భక్తి జీవితం ద్వారా వెల్లడించడం (4:11-12)
3. భవిష్యత్తు: నిరీక్షణ - 4:13-18
   1. క్రీస్తు రాకను గూర్చిన ఆదరణ (4:13-18)
      1) నిద్రిస్తున్న పరిశుద్ధుల పునరుత్థానం (4:13-16)
      2) సజీవులైన పరిశుద్ధులు ఎత్తబడడం (4:17-18)
   2. ప్రభువు దినం 5:1-11)
   3. సంఘ ప్రవర్తన (5:12-28)
      1) చివరి ఆజ్ఞ (5:12-22)
      2) చివరి వినతి (5:23-24)
      3) చివరి ముద్ర (5:25-28)

# థెస్సలోనీకయులకు వ్రాసిన రెండవ పత్రిక

## (క్రీస్తు: మనకు దేవుని బహుమానము)

### గ్రంథకర్త, గ్రంథ నామం

మొదటి థెస్సలోనీకయుల పత్రిక వలె ఈ లేఖను కూడా పౌలే రాశాడు (2 థెస్స1:11; 3:17).

### రచనా కాలం

క్రీ.శ. 51-52

మొదటి థెస్సలోనీయుల పత్రిక చారిత్రాత్మక పరిస్థితులకు ఈ పత్రికలోని పరిస్థితులకు పోలిక ఉన్నందున బహుశా దాన్ని రాసిన 6 నెలల తర్వాతనే ఇదీ వ్రాయబడినదని చాలా మంది నమ్ముతారు. సంఘంలో పరిస్థితులు ఒకటిగా ఉన్నప్పటికీ, సంఘంలో హింస

# తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక
## (క్రీస్తు : మనకు దేవుని మధ్యవర్తి)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఎఫెసులో ఉన్న సంఘంలోను, సమాజంలోను అనేక ఇబ్బందులను సవాళ్ళను ఎదుర్కొంటున్న యౌవన పరిచారకుడు తిమోతి. తిమోతికి మార్గదర్శి అయిన పౌలు సలహా, హితవుకు సంబంధించి రెండు వ్యక్తిగత లేఖలను అదే కారణాలతో క్రేతులో ఉన్న తీతుకు కూడా పౌలు వ్రాసాడు. ఈ మూడు లేఖలను కలిపి కాపరి పత్రికలు అంటారు.

### రచనా కాలం

క్రీ.శ. 63

1 తిమోతి, తీతు పత్రికలు రోమా చెర నుండి పౌలు నిర్దోషిగా విడుదల అయిన తర్వాతి కాలానికి చెందినవనీ, వాటిని అపొస్తలు కార్యంతో పోల్చడం ద్వారా స్పష్టమవుతున్నది. దీనినిబట్టి క్రీ.శ. 63 లో పౌలు మొదటి విడుదల తర్వాత వీటిని రాశాడని చెప్పవచ్చు. అయితే ఇది క్రీ.శ 64 లో రోమా చక్రవర్తి నీరో ఆరంభించిన హింసకు ముందే అని చెప్పగలం. తీతు పత్రిక క్రీ.శ 65 లో, 2 తిమోతి క్రీ.శ 66 లో రాసి ఉండవచ్చు. ఆది సంఘ పితరుడైన యూసీబియసు ప్రకారం పౌలు క్రీ.శ. 67లో మరణించాడు. రోమా పౌరునిగా పేతురు వలె సిలువ మరణం గాక ఖడ్గం (శిరచ్ఛేదనం) ద్వారా అతడు చంపబడ్డాడు.

క్రీ.శ. 48-56 సంవత్సరాల మధ్య పౌలు సువార్త యాత్రలు జరిగాయి. క్రీ.శ 56-60 వరకు పౌలు రోమా న్యాయస్థానానికి ప్రయాణిస్తూ చివరకు రోమ్ చేరాడు. క్రీ.శ. 61-62 వరకు రెండు సంవత్సరాలు పాటు పౌలు రోమా గృహ బందీగా ఉండి ఆపై విడుదల అయ్యాడు. క్రీ.శ. 62-67 వరకు తిమోతిని ఎఫెసులో, తీతును క్రేతులో వదలి వారికి లేఖలు వ్రాస్తూ పౌలు స్వతంత్రంగా ప్రయాణాలు చేశాడు. గనుక 1 తిమోతి, తీతు పత్రికలకు క్రీ.శ. 63-65 తేదీలు సరిపోతాయి. మరల బంధింపబడిన తర్వాత, పౌలు తిమోతికి రెండవ పత్రిక వ్రాసినందున పౌలు చివరి పత్రికగా ఉన్న 2 తిమోతి వ్రాయబడిన కాలం క్రీ.శ. 66 అయి ఉండవచ్చు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

కనీసం అయిదు స్పష్టమైన ఉద్దేశాలను 1 తిమోతి పత్రికలో గమనించగలము. 1) తిమోతికి తన విధిని (1:3), తన ఆత్మీయ వరాన్ని (4:14), అతని ఒప్పుకోలును (6:12) గుర్తు చేయడం ద్వారా అతని ఆత్మ స్థైర్యాన్ని పురికొల్పి ప్రోత్సహించడానికి; 2) అబద్ధ ప్రక్తల సమస్య విషయములో తిమోతికి వాక్య సంబంధమైన అంతర్ దృష్టి కల్గించి దృఢమైన సిద్ధాంతంలో కొనసాగమని పురికొల్పడానికి (1:3-11,18-20; 4:1-16; 6:3-10); 3) ఆరాధన క్రమం విషయంలో సంఘం నడవడి గూర్చి ఉపదేశమివ్వడానికి (2:1-15); 4) సంఘంలో ఎదురయ్యే అనేక సమస్యలను గూర్చి అవగాహన కల్పించి వాటినెలా ఎదుర్కొనాలో చూపించడానికి, అధ్యక్ష పదవిని ఆశించేవారి అర్హతలు (1-16), విధవరాండ్ర పట్ల చూపించవల్సిన ప్రవర్తన తీరు (5:1-16), వస్తువాహనాలపై మోజుకు వ్యతిరేకంగా హెచ్చరించడం (6:11-19) కూడా ఇందులో ఉన్నాయి.

తీతు, 2 తిమోతి పత్రికల వలే 1 తిమోతి అంశం కూడా వ్యక్తి, సంఘం. "మంచి పోరాటము పోరాడుము" (1:18) అనేది వ్యక్తికి ఇచ్చిన అంశం. సంఘం దేవుని సంఘంగా ఎలా ప్రవర్తించాలి అనేది సంఘానికి చెందిన అంశం (3:15).

### 1 తిమోతికి వ్రాసిన పత్రికలో క్రీస్తు దర్శనం

రక్షకుని వ్యక్తిత్వాన్ని, పరిచర్యను చూపే లేఖన భాగాలు ఇందులో అనేకం ఉన్నాయి. మన పిలుపుకు బలానికీ, విశ్వాసానికీ, పరిచర్యకూ అవసరమైన ప్రేమకు మూలం ఆయనే (1:12-14), పాపులను రక్షించడానికి వచ్చినవాడు ఆయనే (1:15), "దేవునికి నరులకు మధ్యవర్తి" (2:5), సశరీరుడుగా ప్రత్యక్షమై ఆత్మ విషయములో నీతిమంతుడుగా తీర్పు నొంది, దేవదూతలకు కనబడి, రక్షకుడని జనములలో ప్రకటింపబడి లోకమందు నమ్మబడి, ఆరోహణుడై తేజోమయుడైన వానికి (3:16), మనుషులకందరికీ, విశేషముగా విశ్వాసుల రక్షకుడై యున్నవానికి" (4:10) స్తుతులు.

సాధ్యమైనంత త్వరలో తిమోతిని రోమాకు రమ్మని అర్థించడం (4:9, 21ని 4:6-8లో పోల్చండి). 2) దృఢమైన సిద్ధాంతాన్ని పట్టుకొని తప్పుడు బోధలకు వ్యతిరేకంగా తన్ను తాను సంరక్షించుకొని, మంచి సైనికుని వలె శ్రమ నొంది భ్రష్ఠ దినాలలో జీవిస్తున్న విషయాన్ని గుర్తెరగమని తిమోతికి వ్రాయడం.

1 తిమోతి వలె ఇందులో వ్యక్తిగత, సామూహిక విషయాలు ఉన్నాయి. వ్యక్తిగత అంశాన్ని తెలిపే వచనాలు కొన్ని ఉన్నప్పటికీ, "నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింపజేయవలెను" (2 తిమోతి 1:6) మొదలైనవి ఉన్నాయి (1:14; 2:1; 2:2-15, 4:5). క్రీస్తుకు మంచి సైనికుని వలె శ్రమ ననుభవించి పరిచర్య చేయడం, ఇతరులకు బోధించగల నమ్మకమైన వారికి (2:2-4) లేక మంచి పోరాటం పోరాడి పరుగును కడముట్టించడం (4:6-7) సంఘానికి ఇవ్వబడిన ఆజ్ఞలు.

## 2 తిమోతికి వ్రాసిన పత్రికలో క్రీస్తు దర్శనం

పరిచర్యలో నిలకడగా ఉండే సామర్థ్యానికి క్రీస్తు వ్యక్తిత్వం, ఆయన పనియే ముఖ్యం గనుక పరిచర్యలో హింసలనుభవించడానికి క్రీస్తు సిద్ధాంతమే పునాది అని చెప్పడం ఆశ్చర్యం కాదు. "మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను వెలుగులోనికి తెచ్చినవానిగాను" (1:10), మృతుల నుండి లేచినవానిగాను (2:8), రక్షణను నిత్య మహిమ నందించువానిగాను (2:10), విశ్వాసులందరు ఆయనతో కూడా చనిపోయి ఆయనతో బ్రతికిన వారుగాను, నీతిగాను, నీతిగల న్యాయ కిరీటము తన ప్రత్యక్షను అపేక్షించు వారందరికి అనుగ్రహించు వానిగాను (2:11-13; 4:5) ఆయన ఇక్కడ వర్ణించబడ్డాడు.

## స్థూల వివరణ

1. శుభములు - 1:1-2
2. తిమోతికి కృతజ్ఞత - 1:3-7
3. తిమోతి తన బాధ్యతలు గుర్తించమని పిలుపు - 1:8-18
4. నమ్మకమైన సేవకుని లక్షణాలు - 2:1-26
    1. కృప యందు బలవంతుడు (2:1)
    2. శిష్యులను వృద్ధిచేసేవాడు (2:2)
    3. సైనికునివలె ఏకాగ్రత కలిగినవాడు (2:3-4)
    4. వస్తాదు వలే నియమం పాటిస్తూ వ్యవసాయకుని వలె శ్రమ పడేవాడు (2:5-13)
    5. చురుకైనవడు (2:14-19)
    6. పరిశుద్ధమైన పాత్ర వలె ఉండువాడు (2:20-23)
    7. సాత్వికుడైన సేవకుడు (2:24:26)
5. నమ్మకమైన సేవకుని హెచ్చరిక - 3:1-17
    1. భ్రష్టత్వ ప్రమాదం (3:1-9)
    2. భ్రష్టత్వం నుండి సంరక్షణ (3:10-17)
6. సువార్త ప్రకటించమని బాధ్యత అప్పగించడం - 4:1-5
7. నమ్మకమైన సేవకునికి ఆదరణ - 4:6-7
    1. జీవితానికి మంచి ముగింపు (4:6-7)
    2. మరణం తదుపరి మంచి భవిష్యత్తు (4:8)
    3. జీవితంలో మంచి స్నేహితులు (4:9-18)
8. ముగింపు శుభ వచనాలు - 4:19-22

### తీతుకు వ్రాసిన పత్రికలో క్రీస్తు దర్శనం

పౌలు ఇతర బోధనలకు సమాంతరంగా, క్రైస్తవ ప్రవర్తన అనేది క్రీస్తు వ్యక్తిత్వం, ఆయన కార్యం భూత, భవిష్యత్ వర్తమాన కాలాలకు ఎలా సంబంధించియున్నదో మనం చూడగలం. ఈ గ్రంథంలో ఆయన దైవత్వాన్ని (2:13), రక్షకుని విమోచన కార్యాన్ని (2:12) గమనిస్తాము. ఇక్కడ "ఆయన మహాదేవునిగా సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి సత్క్రియల యందు ఆసక్తి గల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మన కొరకు అప్పగించుకొనినవానిగా" (2:13-14) యేసుక్రీస్తు వర్ణించబడ్డాడు.

### స్థూల వివరణ

1. వందనము, శుభములు - 1:1-4
2. సంఘంలో ఉన్న పెద్దల నియామకం - 1:5-9
3. సంఘంలో ఉన్న అభ్యంతరకారులు - 1:10-16
4. సంఘ కార్యాచరణ - 2:1-10
    1. దేవుని కృపకు సంబంధించిన ఆజ్ఞలు (2:11-15)
    2. సత్క్రియలను ప్రదర్శించడం (3:1-11)
5. అంతిమ ఆజ్ఞలు, శుభములు - 3:12-15

## ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక

## (క్రీస్తు : మనకు దేవుని నిశ్చయత)

### గ్రంథకర్త, గ్రంథ నామం

ఇతర పత్రికల (ఎఫెసీ, ఫిలిప్పీ, కొలస్సీ) వలె, రోమాలో పౌలు మొదటసారిగా చెరలో ఉన్నప్పుడు ఫిలేమోను పత్రిక వ్రాశాడు. రోమా సామ్రాజ్యంలో ఉన్న కొన్ని లక్షలమంది బానిసలలో ఒకడైన ఒనేసీము తన యజమాని నుండి దొంగిలించి పారిపోయిన సందర్భంలో యజమానుడైన ఫిలేమోనుకు ఈ పత్రిక వ్రాయబడింది. తనను ప్రభువులోనికి నడిపించిన (1:10) పౌలును ఒనేసీము రోమా వెళ్లినప్పుడు కలుసుకొన్నాడు. గనుక ఇప్పుడు ఇద్దరు ఒకరి పట్ల మరొకరు విధిని నెరవేర్చవలసిన అవసరమేర్పడింది. ఒనేసీము తన యజమాని వద్దకు వెళ్ళాలి. ఫిలేమోను అతణ్ణి క్షమించి క్రైస్తవ సోదరునిగా స్వీకరించాలి. పారిపోయిన బానిసకు సామాన్య శిక్ష మరణం. కాని పౌలు ఒనేసీము తరపున విజ్ఞాపన చేస్తున్నాడు.

### రచనా కాలం

క్రీ.శ. 60-61

పౌలు మొదటిసారి రోమాలో బంధించబడినప్పుడు ఇది వ్రాసినందువల్ల క్రీ.శ 60-61 దీని రచనా కాలమై ఉండవచ్చు.

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ఒనేసిమును క్షమించి ప్రియ సహోదరునిగా, దాసునిగా స్వీకరించమని ఫిలేమోనును కోరడం ఈ వ్యక్తిగత పత్రిక యొక్క ప్రాథమిక ఉద్దేశం (1:10-17). అతడు ఏదైనా నష్టం కలుగజేసి బాకీ పడి ఉంటే దానిని తన లెక్కలో చేర్చమని పౌలు ఫిలేమోనును కోరుతున్నాడు. మన స్థానాన్ని తీసుకొని మనకు ప్రతిగా మరణించిన యేసుక్రీసుకు ఈ పత్రిక చక్కటి ప్రతీక (1:8). మనలో క్రీస్తు కలిగించిన మార్పు

# విభాగం 3

## సార్వత్రిక పత్రికలు

### పరిచయం

కొత్త నిబంధన ప్రామాణిక గ్రంథాలలో ఇవి చివరి ఎనిమిది పత్రికలు. హెబ్రీ పత్రికను సార్వత్రిక పత్రిక అనకపోయినా మిగతా ఏడు పత్రికలను కేతలిక్ లేక సార్వత్రిక పత్రికలుగా పిలుస్తారు. సంఘాలకు, వ్యక్తులకు రాసిన పౌలు పత్రికల నుండి వీటిని వేరుగా చెప్పడానికే సామాన్య లేక సార్వత్రిక అనే అర్థమిచ్చే పదం వాడబడింది. (2, 3 యోహాను పత్రికలు మినహాయించి) మిగతావన్నీ ఒకే ప్రాంతానికి పరిమితం కాబడలేదు. ఉదాహరణకు, చెదిరిపోయిన విశ్వాసులకు అంటే "అన్య దేశముల యందు చెదరిన పండ్రెండు గోత్రముల వారికి" యాకోబు పత్రిక వ్రాయబడింది. వీరు ఆది యూదా క్రైస్తవులు కావచ్చు. వీరు పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియా, బితునియ దేశాలలో వేర్వేరు ప్రాంతాలలో ఉన్న విశ్వాసులు. వీరికి 1 పేతురు పత్రిక వ్రాయబడింది. కొందరు వ్యక్తులకు 2,3 యోహాను పత్రికలు వ్రాయబడినప్పటికీ ఆ పత్రికలు కూడా ఈ సమూహంలో చేరాయి. ఈ వ్యత్యాసాలను బట్టి ఈ అధ్యయనంలో ఈ ఎనిమిదింటినీ "సార్వత్రిక పత్రికలుగా" పిలుస్తున్నారు. పౌలు పత్రికలను గ్రంథకర్త పేరుతో పిలువమేదు. అయితే హెబ్రీ మినహాయించి సార్వత్రిక పత్రికలన్నిటినీ గ్రంథకర్త పేరుతో పిలుస్తున్న విషయం మనం గమనించాలి.

సాధారణంగా, విశ్వాసులను రక్షకునితో పరిశుద్ధ నడతకు ఆహ్వానించే యాకోబు, 1 పేతురు పత్రికలను నైతిక బోధ చేసేవిగా చెప్పవచ్చు. అబద్ధ బోధకులకు వ్యతిరేకంగా హెచ్చరికలు చేసి విశ్వాస పోరాటం జరిగించమని చెప్పే 2 పేతురు యూదా అంత్యదినాలకు (ప్రవచన) సంబంధించినవి. దేవుని అంత్య ప్రత్యక్షత, పాత నిబంధన నెరవేర్పు అయిన క్రీస్తులో నిలిచి సత్య సువార్తను దాటిపోకుండా ఆయన జీవితాన్ని అనుకరించేందుకు పిలుపునిచ్చే హెబ్రీ, యోహాను పత్రికలు క్రీస్తు తత్త్వానికి సంబంధించినవి. అదే సమయములో నైతికమైనవి. ఇవన్నీ కలిసి కొత్త నిబంధనలో 10% కన్నా తక్కువ శాతం ఆక్రమిస్తున్నాయి. క్రైస్తవ సత్య సమృద్ధి విషయంలో విభిన్న దృక్పథాలను అందించడం ద్వారా పౌలు రాసిన 13 పత్రికలకు ఇవి అనుబంధాలుగా ఉన్నాయి (యాకోబు, పేతురు, యోహాను, యూదా, హెబ్రీ). గ్రంథకర్తలు అయిదుగురు తమ సొంత దృక్పథం చొప్పున ఒక ప్రత్యేక సహాయాన్ని అందిస్తున్నారు. పౌలు పత్రికలవలె గొప్పవైన ఈ అయిదుగురి రచనలను పొందుపరచకపోయినట్లయితే, కొత్త నిబంధన ప్రత్యక్షత అంతా ఒకే అపొస్తలిక దృక్పథానికి (పౌలు దృక్పథం) పరిమితమయ్యేది.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

క్రీస్తు యొక్క గొప్పతనం లేక ఆయన శ్రేష్టత ఈ పత్రికలోని స్పష్టమైన అంశం గనుక ఆయన పాత నిబంధన ఆచారాలన్నింటిపై శ్రేష్టుడు. దీనిని నిరూపించడానికి శ్రేష్టుడు, పరిపూర్ణుడు, ఉన్నత లోకమందు అనే పదాలు ముఖ్యంగా వాడబడ్డాయి. క్రీస్తు శ్రేష్టుడు లేక ఉన్నతుడన్న తన ప్రాథమిక అంశాన్ని నిరూపించడానికి గ్రంథకర్త అయిదు ప్రాముఖ్య మార్గాలను ఎన్నుకొన్నాడు. ఆయన (1) పాత నిబంధన ప్రవక్తల కంటే (1:1-3), (2) దేవదూతలకంటే (1:4-2:18), 3) మోషేకంటే (3:1-6), 4) యెహోషువ కంటే (3:7 -4:16), (5) అహరోను యాజకత్వం కంటే (5:1-10:18) శ్రేష్టుడు. తాత్కాలిక పాత నిబంధనల ఛాయల కోసం క్రీస్తులోని శ్రేష్టతను విడిచిపెట్టకూడదని తన పాఠకులను హెచ్చరిస్తూ రాయడం గ్రంథకర్త లక్ష్యం (10:1). కాబట్టి విశ్వాసులు పరిపక్వం చెంది నమ్మకమైన విశ్వాసులుగా పరలోకపు పిలుపును నెరవేర్చడానికి ఇందులో ప్రోత్సహం ఉంది. ఈ పని చేసి వారిని క్రైస్తవ విశ్వాసంలో ప్రగతి సాధించమని సవాలు చేసేందుకు అయిదు హెచ్చరిక భాగాలు ఇందులో ఉన్నాయి (2:1-4; 3:1-4:13; 5:11-6:20; 10:26-39; 12:14-29).

## హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో క్రీస్తు దర్శనం

క్రీస్తు శ్రేష్టతను చూపించే ఉద్దేశం నెరవేర్పు విషయంలో కొత్త నిబంధనలో హెబ్రీ పత్రిక ఏకైక క్రీస్తు పుస్తకంగా మారింది. సమస్తానికీ వారసునిగా నియమించబడిన దైవ కుమారునిగా (1:3,13), దేవుని కుడి వైపున కూర్చున్న వానిగా (1:3), తండ్రిచే దేవునిగా ప్రకటింప బడినవానిగా (1:8,9), భూమికి పునాది వేసినవానిగా (1:10-12), మెల్కీసెదెకు క్రమంలో ఉన్న శాశ్వత యాజకునిగా (1:7) గా ఆయన చిత్రీకరించబడ్డాడు. అదే సమయములో క్రీస్తు దైవ-మానవ ప్రవక్తగా, యాజకునిగా, రాజుగా కూడా పేర్కొనబడ్డాడు. మనందరి పాపాల నిమిత్తం ఒకేసారి బలియాగం చేసి, తాత్కాలిక బలియాగాలు నిష్ప్రయోజనమని నిరూపించిన విమోచకునిగా ఆయన పరిగణింపబడి మన బలహీనతల యందు మనతో సహానుభవం గలిగిన మన ప్రధాన యాజకుడుగా ఇప్పుడు ఆకాశమండలియందు సింహసనాసీనుడై యున్నాడు.

## స్థూల వివరణ

1. పాత నిబంధన ప్రవక్తలకన్నా క్రీస్తు శ్రేష్ఠత - 1:1-7:28
    1. పాత నిబంధన ప్రవక్తలకన్నా క్రీస్తు శ్రేష్ఠుడు (1:1-3)
    2. దేవదూతల కన్నా శ్రేష్టుడు (1:4 -2:18)
    3. మోషే కన్నా శ్రేష్టుడు (3:1-6)
    4. యెహోషువ కన్నా శ్రేష్టుడు (3:7 - 4:13)
    5. అహరోను యజకత్వం కన్నా శ్రేష్ఠుడు (4:14-7:28)
        1) గట్టిగా చేపట్టమనే హెచ్చరిక (4:14-16)
        2) యాజక అర్హతలు 5:1-10)
        3) ఆత్మీయ సోమరితనం విడిచిపెట్టమని హెచ్చరిక (5:11- 6:12)
        4) దైవ వాగ్దాన నిశ్చయత (6:13-20)
        5) శ్రేష్ఠమైన క్రీస్తు యాజక క్రమం (7:1-28)
2. మన ప్రధాన యాజకుని శ్రేష్ఠ బలియాగ కావ్యం - 8:1 - 10:39
    1. శ్రేష్ఠ నిబంధన (8:1-13)
    2. శ్రేష్ఠ దేవాలయం (9:1-12)
    3. శ్రేష్ఠ బలి అర్పణ (9:13-10:18)
    4. హెచ్చరికలు (10:19-39)

## రచనా కాలం

క్రీ.శ. 45 లేక 46

బహుశా యాకోబు పత్రిక మొదటగా రాసిన పత్రికయై యుండవచ్చు. చాలా మంది పండితులు దీని తేదీని క్రీ.శ. 45గా నిర్ధారిస్తున్నారు. దీనికి కారణాలు: (1) సంఘం ఎక్కువమంది యూదులతో నిండి ఉన్నప్పుడే ఈ లేఖ వ్రాయబడినట్లు అర్థమవుతున్నది. (2) అన్యుల సున్నతి వాదన గూర్చి ఏమీ రాసి లేదు. (3) ఆరాధన స్థలాన్ని సూచించడానికి "సంఘమనే" (2:2) పదంకన్నా సమాజ మందిరమనే పదమే వాడబడింది. (4) యూదా క్రైస్తవులు, అన్య క్రైస్తవుల సంబంధాలను గూర్చి చర్చించిన (అపో.కా. 15:11) (క్రీ.శ. 49) యెరూషలేము మహాసభను గూర్చిన ప్రస్తావన లేదు గనుక రాసిన తేదీ ఇంకా ముందు ఉండాలి. (5) దీనికి ముందున్న గ్రంథాలతో పోల్చితే క్రీస్తు బోధలకు సంబంధించిన లేఖనాలు చాలా అరుదుగా ఉన్నాయి.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ప్రాముఖ్యమైన, శక్తివంతమైన, ఆచరణాత్మకమైన విశ్వాసాన్ని కలిగియుండడాన్ని గూర్చి యాకోబు శ్రద్ధ కలిగి ఉన్నాడన్నది స్పష్టం. క్రియలు లేని మృత విశ్వాసం వలన కలిగే పర్యవసానం గూర్చి వ్యక్తిగతంగా, సామూహికంగా విశ్వాసులను హెచ్చరించి అభివృద్ధికి, ఆత్మీయ పరిపక్వతకు వారిని ప్రేరేపించడానికే యాకోబు పత్రిక వ్రాయబడింది.

## యాకోబు పత్రికలో క్రీస్తు దర్శనం

1:1, 2:1 లలో ప్రభువైన యేసుక్రీస్తు గూర్చి ప్రత్యేకంగా తెలిపి, ఆయన రాక కొరకు (5:7–8) నిరీక్షించమని గ్రంథకర్త చెబుతున్నాడు. ఈ పత్రికలో ఉన్న 108 వచనాలలో పాత నిబంధన గ్రంథాలలో 22 గ్రంథాలనుండి ఎత్తి రాయగా యేసు కొండ మీద ప్రసంగ ఉపదేశం నుండి కనీసం 15 ప్రస్తావనలు ఉన్నాయి.

## స్థూల వివరణ

1. ధైర్యంగా నిలబడడం – 1:1–27
    1. శుభాలు, వందనాలు (1:1)
    2. వివిధ పరీక్షలలో ఆనందించండి (1:2–12)
        1) పరీక్షలలో వైఖరి (1:2)
        2) పరీక్షల ప్రయోజనం (1:3–4)
        3) పరీక్షల కొరకైన సహాయం (1:5–12)
    3. ప్రాణాంతక శోధనలను ఎదిరించడం (1:13–18)
        1) శోధన ఆధారం (1:13–14)
        2) శోధనలలో మెట్లు (1:15–16)
        3) శోధన పరిష్కారం (1:17–18)
    4. దైవ సత్యంలో విశ్రమించడం (1:19–27)
        1) వాక్యం ఆలకించడం (1:19–21)
        2) వాక్యానికి స్పందించడం (1:22–25)
        3) వాక్యానికి అప్పగించుకోవడం (1:26–27)
2. కనికరంతో సేవించడం – 2:1–26
    1. ఇతరులను అంగీకరించడం (2:1–13)

2) సహనం ఉదాహరణలు (5:10-11)

3) సహనం నిదర్శనం (5:12)

3. ప్రార్థనలో వాటా (5:13-20)

1) అవసరతను ఎరిగి ఉండడం (5:13)

2) అవసరతల కొరకు ప్రార్థించడం (5:14-18)

3) అవసరతల ప్రాముఖ్యత (5:19-20)

# పేతురు వ్రాసిన మొదటి పత్రిక
## (క్రీస్తు : శ్రమలలో మన ఆదర్శం)

### గ్రంథకర్త, గ్రంథ నామం

అపొస్తలుడైన పేతురు ఈ పుస్తక గ్రంథకర్త (1:1) అని ప్రారంభ వచనం స్పష్టీకరిస్తున్నది. మొదటి పేతురు పత్రిక అపొస్తలుడైన పేతురు వ్రాసినట్టు ఆది సంఘం గుర్తించింది.

పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియా, బితునియ అను దేశాలలో చెదరిన యాత్రికులను ఉద్దేశించి ఈ పత్రిక వ్రాయబడింది. ఈ పుస్తక గ్రహీతలను వర్ణించడానికి పేతురు (తాత్కాలిక అన్య పౌరులను తెలిపే) "యాత్రికులు", "చెదరినవారు" అనే రెండు కీలక పదాలను వినియోగించాడు. చెదరినవారు అంటే పాలస్తీనాలో నివసించకుండా మధ్యధరా ప్రాంతమంతా చెదరిన యూదులు. ఇక్కడ బహుశా దుష్ట ప్రపంచంలో దేవుని ప్రజలుగా చెదరిన అన్య క్రైస్తవుల గూర్చి ఈ మాట వాడబడి ఉండవచ్చు. ఈ పత్రిక రాసే సమయంలో పేతురు మనస్సులో యూదులు, అన్యులు ఉన్నారు.

చిన్న ఆసియా ద్వీపకల్పంలో రోమా ప్రవాసులలో చెదరిన క్రైస్తవులకు 1 పేతురు పత్రిక వ్రాయబడింది. ఆ ప్రాంతం ప్రస్తుత టర్కీ దేశం. ఆ ప్రాంతంలో ఉన్న సంఘాలలో యూదులు, అన్యులు ఉన్నారు. ఈ పత్రికలో చాలా పాత నిబంధన లేఖన ఉదాహరణలు ఉన్నాయి. 'చెదరినవారు' (1:1) అని అనువదింపబడిన దయాస్పోరా అనే పదంలో యూదా క్రైస్తవులు ప్రత్యేక ప్రాధాన్యత కనుగొంటాం. యెరూషలేమునకు వెలుపల నివసించే యూదులందరూ సజీవ దయాస్పోరుగా పరిగణించబడతారు.

దేవుని వాక్యాన్ని పూర్తిగా విస్మరించి అజ్ఞాన దశలో ఉన్న అన్యులు (1:14) పేతురు ఉపదేశమైన పరిశుద్ధ జీవితాన్ని గ్రహించియుండి ఉంటారు. ఒకప్పుడు అజ్ఞాన దశలో ఉన్న అన్యులు ఇప్పుడు "దేవుని ప్రజలు"గా పరిగణింపబడినందుకు వారు కూడా పురికొల్పబడి యుంటారు (2:10). పేతురు చిన్న ఆసియాలో ఉన్న సంఘాలకు ప్రోత్సాహ పత్రికను వ్రాసినప్పుడు జాగ్రత్తగా యూదులను, అన్యులను పేర్కొనడం స్పష్టం.

### రచనా కాలం

క్రీశ. 63-64

రోమా పట్టణం అవసాన దశలో ఈ పత్రిక రాయబడినదని సంఘ పారంపర్యము తెలుపుతున్నది. 5:13 లో చెప్పిన బబులోను రోమాకు సాదృశ్యమైతే తన జీవిత చివరి దశాబ్దంలో, అంటే క్రీ.శ 63, క్రీ.శ. 64 నీరో హింసకు ముందు రోమా నుండి ఈ పత్రిక వ్రాయబడింది. పేతురు రోమాను క్రైస్తవుల శత్రువుగా (1 పేతురు 2:13-17) పరిగణించలేదు గాని ఆ తర్వాత నీరో క్రైస్తవులను హింసించే సమయంలో ఇది కనిపించింది.

# పేతురు వ్రాసిన రెండవ పత్రిక

## గ్రంథకర్త, గ్రంథ నామం

గ్రంథకర్త తనను తాను సీమోను పేతురుగా పరిచయం చేసుకొంటున్నాడు (1:1). అనేక అంతర్గత సాక్ష్యాలు పేతురునే గ్రంథకర్తగా సూచిస్తున్నాయి. వ్యక్తిగత విభాగంలో చనిపోతున్న ఒక తండ్రి చెప్పే ఆఖరు మాటల వలే, తాను రూపాంతర కొండ అనుభవానికి (1:16–18 ని మత్తయి 17:15 తో పోల్చండి) ప్రత్యక్ష సాక్షినని తెలపడానికి ఏకవచనాన్ని వాడుతున్నాడు (1:14). ఇది తన గ్రహీతలకు రెండవ లేఖ అని రాస్తూ (3:1), పౌలును "ప్రియ సహోదరుడిగా" (3:11) సంబోధిస్తూ అతనితో తనకున్న వ్యక్తిగత పరిచయాన్ని బయలుపరుస్తున్నాడు.

మొదట లేఖను వ్రాసిన విశ్వాసులకే (3:1) ఈ పత్రికను పేతురు వ్రాస్తున్నాడు. ఇది చివరి నిబంధన, హెచ్చరిక, "అంత్యకాల పత్రిక" (1:4; 2:1–22; 3:3). ప్రశస్త విశ్వాసులైన క్రైస్తవులకు, అంటే పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ దేశాలలో ఉన్న అన్య, యూదా సంఘాలకు ఈ పత్రిక అతడు వ్రాశాడన్నది నిస్సందేహం (1 పేతురు 1:1).

## రచనా కాలం

క్రీ.శ. 67–68

తన జీవిత ముగింపులో వీడ్కోలు లేఖగా పేతురు దీన్ని వ్రాసాడు (1:12–14). ఆది సంఘ పితరుడైన యూసీబియసు ప్రకారం నీరో హింస కాలంలో పేతురు మరణించాడు (క్రీ.శ 67–68). ఈ సంవత్సరాలలో ఏదో ఒక సంవత్సరంలో ఈ పత్రిక వ్రాయబడింది.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

పౌలు తన అంత్య దినాలలో (2 తిమోతి) రాబోయే మత భ్రష్ట ప్రమాదాలను గూర్చి హెచ్చరించిన రీతిగా ప్రభువు, అపొస్తలులు, ప్రవక్తలు ప్రవచించిన అబద్ధ బోధకుల వల్ల వచ్చే ప్రమాదాలను గూర్చి పేతురు హెచ్చరిస్తున్నాడు (2:1–3:1–3). సంఘం ఎదుర్కొనే అబద్ధ బోధకులకు వ్యతిరేకంగా హెచ్చరికలిచ్చే నిమిత్తమే ఈ చిన్న లేఖ వ్రాయబడింది.

జీవానికి, శక్తికి కావలసిన వాటన్నిటినీదేవుడు దయచేయడం గమనించిన పేతురు క్రీస్తులో ఎదిగి పరిపక్వత చెంది, సోమరులు, నిష్ఫలులు (1:8) కాక అబద్ధ బోధకులకు వ్యతిరేకంగా తమ్ము తాము సంరక్షించుకొనమని తన పాఠకులకు విజ్ఞప్తి చేస్తున్నాడు. భూమి మీద తన సమయం (1:13–15) బహు కొంచెమని, క్రీస్తు శరీరం ఎదుర్కొనబోయే తక్షణ అపాయాన్ని గ్రహించిన పేతురు పై విషయాలను వ్రాయవలసి వచ్చింది (2:1–3). ఈ బోధను వారు నిత్యమూ జ్ఞాపకం చేసికొనేలా (1:15) పేతురు వారికి జ్ఞాపకం చేసి పురికొల్పాలని ఆశించాడు (1:13; 3:1–2). క్రీస్తు అనుగ్రహించే కృపలోను, జ్ఞానంలోను (1:2–11; 3:18) అభివృద్ధి పొందమని ప్రోత్సహిస్తూ వారిని పరిపక్వ విశ్వాసులుగా వర్ధించే విషయంలో జాగ్రత్త వహించాడు.

అబద్ధ ప్రవక్తల విషయంలో జాగ్రత్త వహించే విధానంలో భాగంగా దైవ వాక్యాన్ని స్థిరమైన పునాదిగా వర్ణించి (1:12–21) అబద్ధ ప్రవక్తల మీదకు రాబోయే తీర్పును జాగ్రత్తగా ఉదహరించి (2:1–22) వారి వలన కలిగే ప్రమాదాలను గూర్చి హెచ్చరించాడు. తుదకు క్రీస్తు రాకడ నిశ్చయతను గూర్చి తెలిపి, వారిని పురికొల్పాడు (3:1–16). ప్రభువు రాకను గూర్చి చివరిగా నొక్కి చెబుతూ, పేతురు చివరి సవాలును విసరాడు.

*"ప్రియులారా, వీటి కొరకు మీరు కనిపెట్టువారు గనుక శాంతము గలవారై ఆయన దృష్టికి నిష్కళంకులుగాను నిందారహితులుగాను కనబడునట్లు జాగ్రత్తపడుడి. ప్రియులారా ఈ సంగతులను ముందుగా తెలిసికొనియున్నారు గనుక మీరు నీతి విరోధుల తప్పు బోధ వలన తొలగింపబడి మీకు కలిగిన స్థిర మనసు విడిచి పడిపోకుండా కాచుకొని యుండుడి. మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి పొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంత దినము వరకును మహిమ కలుగునుగాక ఆమేన్!"*

### ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా తండ్రితో సహవాసం కలిగి ఉండడమే ఈ పుస్తకం అంశం (1:3–7). నాస్టిసిజం (భౌతికమైనదంతా దుష్టమైనదనీ, దాని నుండి విడుదల కేవలం జ్ఞానం వల్లనే సాధ్యమనీ చెప్పే సిద్ధాంతం) తాలూకు ఆరంభ బోధలు ఆ రోజుల్లో విశ్వాసులను కలత పెడుతున్నాయి. ఈ దుర్బోధను ఖండించడానికి యోహాను అసలు దేవునితో సహవాసమంటే ఏమిటి అనేది రాశాడు. దేవుడు వెలుగు, ప్రేమ, జీవం అని వర్ణించాడు. దేవుడు వెలుగు (1:5), దేవుడు ప్రేమ స్వరూపి (4:8,16), దేవుడు జీవం (1:1–2; 5:11–13). అంటే ఆయనతో సహవాసం కలిగియుండడమంటే ఆయన జీవాన్ని, ఇతరుల పట్ల ఆయనకున్న ప్రేమను అనుభవంలోకి తెచ్చే ఆయన వెలుగులో నడుచుకోవడమే. దేవునితో సహవాసానికి నిదర్శనాలుగా కొన్ని పరీక్షలను ఈ పుస్తకం పేర్కొంటున్నది. వీటిని రక్షణకు రుజువులుగా కూడా కొందరు భావిస్తారు. అయితే పుస్తకం అంశాన్నీ, అబద్ధ బోధకుల బోధనూ, శ్రోతలైన విశ్వాసుల స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఈ సహవాస పరీక్షలను లేక రుజువులను, విశ్వాసుల జీవితంలో రక్షకుని రూపాంతర జీవితాన్ని అనుభవించడానికి కలిగి యుండవలసిన సన్నిహిత సంబంధంగా వర్ణించడం సమంజసం.

ఆది క్రైస్తవులు ఎదుర్కొంటున్న అబద్ధ బోధ వాస్తవిక రూపాన్ని నిర్ధారించడం కష్టమే గాని 1 యోహాను ప్రకారం యేసు శరీరధారిగా వచ్చిన వాస్తవికతను నిరాకరించి మన పాప స్వభావం దేవునితో సంబంధానికి ఆటంకం కాదని చెప్పడం ఈ పత్రిక ముఖ్యాంశం. గనుకనే యోహాను “చిన్న పిల్లలకు” (2:1,18,28; 3:7,18; 5:21) అయిదు కారణాలను తెలుపుతున్నాడు. 1) నిజ సహవాసాన్ని వృద్ధిచేయడం (1:31), 2) పరిపూర్ణ సంతోషాన్ని అనుభవించడం (1:4), 3) నిజ సహవాసం ద్వారా పరిశుద్ధతను పెంపొందించుకోవడం (1:6–2:2), 4) అబద్ధ బోధను ఎదిరించి దాని నుండి తమను తాము సంరక్షించుకోవడం (2:18–27), 5) నిశ్చయతను గ్రహించడం (5:11–13).

### 1 యోహాను పత్రికలో క్రీస్తు దర్శనం

విశ్వాసుల జీవితాలలో రక్షకుడు చేస్తున్న ప్రస్తుత పరిచర్యపై దృష్టిని నిలిపి ఆయన రాక కోసం ఈ పత్రిక ఎదురుచూస్తున్నది. ఆయన రక్తం నిత్యం విశ్వాసులను ప్రతి పాపం నుండి పవిత్రపరుస్తుంది (1:7), పాపపు ఒప్పుకోలు మూలంగా సమస్త దుర్నీతి నుండి వారిని పవిత్ర పరుస్తున్నది (1:9). తండ్రి యెదుట యేసుక్రీస్తు నీతిమంతుడైన ఉత్తరవాది (2:1). ఆయన బలియాగం కేవలం విశ్వాసులకే కాక లోకమంతటికీ (2:2). యేసుక్రీస్తుగా శరీరధారియై వచ్చాడు (2:22; 4:2–3). బాప్తిస్మం, సిలువలకు సాదృశ్యమైన నీరు, రక్తం ద్వారా ఆయన వచ్చాడు (5:6). ఆయన తిరిగి వచ్చునప్పుడు ఆయనను మనం చూస్తాం (2:28– 3:3).

### స్థూల వివరణ

1. పత్రిక పరిచయం, ఉద్దేశం – 1:1–4
2. సహవాసానికి అవసరమైన ప్రాముఖ్య షరతులు – 1:5–2:20
    1. వెలుగులో నడవడం (1:5–7)
    2. పాపపు ఒప్పుకోలు (1:8–2:2)
3. నిత్య సహవాసం కలిగి ఉండడం – 2:3–27
    1. సహవాస స్వభావం – క్రీస్తును పోలియుండడం (1:5–7)
    2. సహవాస ఆజ్ఞ – లోకాన్ని ప్రేమించకూడదు (2:12–17)
    3. సహవాసంలో  జాగ్రత్తలు – క్రీస్తు విరోధికి వ్యతిరేకంగా సంరక్షించుకోవడం (2:18–27)
4. సహవాస లక్షణాలు – 2:28– 5:3
    1. భవిష్యత్తు దృష్ట్యా పవిత్రత (2:28–3:3)
    2. క్రీస్తు మరణం దృష్ట్యా నీతిని ఆచరించడం (3:4–24)
    3. ఆత్మలను పరీక్షించడం (4:1–6)
    4. సహవాస పద్ధతి, క్రీస్తు వలె ప్రేమించడం (4:7–5:3)

**2 యోహాను పత్రికలో క్రీస్తు దర్శనం**

మొదటి యోహాను వలె రెండవ యోహాను పత్రిక కూడా యేసు నరావతారియని చెప్పే బైబిలు సిద్ధాంతాన్ని కాపాడే నిమిత్తం, యేసుక్రీస్తు శరీరధారిగా రాలేదని చెప్పేవారి సిద్ధాంతం అబద్ధమని నిరూపించడానికి యోహాను ఈ పత్రిక వ్రాసాడు.

**స్థూల వివరణ**

1. ఉపోద్ఘాతం, శుభములు - 1:1-3
2. సత్యంలో నడచుకొంటున్నందుకు - 1:4
3. ఒకరినొకరు ప్రేమించుకోవడంలో కొనసాగమని ఆజ్ఞలు - 1:5-6
4. అబద్ధ బోధకులకు వ్యతిరేకంగా సూచనలు, మెళకువలు - 1:7-11
5. ముగింపు వ్యాఖ్యలు, చివరి వందనాలు - 1:12-13

# యోహాను వ్రాసిన మూడవ పత్రిక

## (క్రీస్తు : ఘనమైన నామము)

**గ్రంథకర్త, గ్రంథ నామం**

అపొస్తలుడైన యోహానే దీనికి కూడా గ్రంథకర్త. 2,3 పత్రికల రెండింటిలో గ్రంథకర్త తననుతాను "పెద్ద" గా గుర్తించుకొంటున్నాడు. "సత్యమును బట్టి ప్రేమించు" (1:1), "సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారు" (1:4) అనే పదాలు వాడడం మనం ఈ రెండింటిలోనూ చూడగలం.

గాయి ఎదుర్కొంటున్న సంఘ సమస్యలను ఉద్దేశించి అతనికి వ్రాసినందు వల్ల (1:1) ఇది ఒక వ్యక్తికి వ్రాయబడిన పత్రిక అనే విషయం స్పష్టం అవుతున్నది. యోహాను జీవితం చివరి దశలో పరిచర్య చేసిన సంఘ సభ్యులకు గాయి సుపరిచితునిగా కనబడుతున్నాడు. అతడే ఈ పత్రిక గ్రహీత అనే విషయం పైన ఇచ్చిన వివరణ ద్వారా తెలుస్తున్నది. రోమా 16:23 లో కొరింథు వాడైన గాయి, అపొ.కా. 19:29లో మాసిదోనియా గాయి, 20:4 లో దెర్బే పట్టణస్థుడైన గాయిలలో గాయి అనే పేరు కనబడుతున్నందువల్ల కొత్త నిబంధనతో గాయి అనే పేరు బాగా ప్రాచుర్యం పొందినదిగా కనబడుతుంది. అయితే వారిలో ఎవరితోనూ యోహానుకు సంబంధ బాంధవ్యాలు ఉన్నట్లు కన్పించడం లేదు.

**రచనా కాలం**

క్రీ.శ. 85-90

1,2 పత్రికల మధ్య ఉన్న పోలికలను గమనిస్తే క్రీ.శ. 85-90 మధ్యలో ఒక తేదీని 3 వ పత్రికకు కూడా ఇవ్వాలి.

**ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం**

పరదేశులైన క్రైస్తవ పనివారికి (మిషనరీలకు) మరి ముఖ్యంగా అపరిచితులకు భౌతిక సహాయం, ఆతిథ్యమివ్వమని తెలిపేందుకు యోహాను గాయికి ఈ పత్రికను వ్రాసాడు. యోహాను మాటను విస్మరించి సత్యముననుసరించే దానికి బదులు వ్యక్తిగత గొప్పతనాన్ని కోరే దియొత్రిఫే, సత్యమందు నడుస్తూ క్రైస్తవ ప్రేమను వ్యక్తపరచుచున్న గాయి పరిచర్యల మధ్యనున్న వ్యత్యాసం చుట్టూ ఈ పత్రిక అంశం కేంద్రీకరించబడుతుంది (1:9).

కూడా తన గుర్తింపు అనవసరం. మొదటి శతాబ్దంలో ఇది అందరూ ఎరిగిన పేరు కావడం వల్ల (యేసును అప్పగించినవానితో సహా ఇద్దరు శిష్యులకు ఈ పేరు ఉంది) యాకోబు యేసు సహోదరుడనే అదనపు సమాచారం అవసరమైనది.

యూదా పత్రిక ఒక ప్రత్యేక గుంపును కాక క్రైస్తవులనందరినీ ఉద్దేశించి వ్రాయబడింది. “తండ్రియైన దేవునియందు ప్రేమింపబడి, యేసుక్రీస్తు నందు భద్రము చేయబడి పిలువబడిన వారందరిని” (1:1). ఆ తరువాత “ప్రియులను” లేదా ప్రియ స్నేహితులను ఉద్దేశించి ఈ పత్రిక వ్రాయబడింది (1:3).

## రచనా కాలం

క్రీ.శ 70-80

ఈ పత్రిక అంశం 2 పేతురు పత్రికకు చాలా దగ్గరగా ఉన్నప్పటికీ, “అబద్ధ బోధకులు ప్రజలతో ఉండిరి” (2 పేతురు 2:1) అని పేతురు చెబుతుంటే “ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారని” (1:4) యూదా తెలపడమే వీరి మధ్య కీలక వ్యత్యాసాలలో ఒకటి. 2 పేతురు పత్రిక రాబోయే సమస్యను తెలియజేస్తున్నది. అంటే పేతురు పత్రిక క్రీ.శ. 67-68 మధ్య వ్రాయబడితే యూదా పత్రిక క్రీ.శ. 70-80 ల మధ్య వ్రాయబడి యుండవచ్చు.

## ముఖ్యాంశం, గ్రంథ ప్రయోజనం

యూదా సాధారణ రక్షణ గూర్చి వ్రాయాలని ఉద్దేశించాడు గాని వేర్వేరు అబద్ధ బోధలు సంఘానికి బెడదగా అయినందువల్ల జ్ఞాన వాదులు రహస్యంగా తీసుకు వస్తున్న తప్పుడు బోధలకు వ్యతిరేకంగా తమ్మును తాము కాపాడుకొనమని విశ్వాసులను పురికొల్పుతున్నాడు. భౌతికమైనదంతా చెడ్డదిగా, ఆత్మీయమైనది మంచిదిగా జ్ఞానవాదులు యెంచారు. గనుక వారు ఆత్మీయ జీవితాల కొరకు కృషి చేసి శరీరానుసారముగా ప్రవర్తించినందున అన్ని రకాల దుష్టత్వ విషయములో వారు అపరాధులు.

దీనిని బట్టి యూదా పత్రికలో రెండు ఉద్దేశాలు చూడగలం : 1) సంఘంలోనికి అన్నిటినీ తెచ్చి విశ్వాసులను చెరిపే అనైతిక బోధకుల వాదనలు ఖండించడం; 2) సంఘానికి అప్పగింపబడిన అపోస్తలుల సత్యం కొరకు పోరాడుతూ, విశ్వాసంలో ఎదిగి స్థిరంగా నిలబడమని విశ్వాసులకు హితం చెప్పడం.

## యూదా పత్రికలో క్రీస్తు దర్శనం

క్రీస్తులో ఉన్న విశ్వాసి భద్రతపై (1:24), ఆయన ఇచ్చే నిత్యజీవంపై (1:21), యేసుక్రీస్తు నిశ్చయమైన రాకపై (1:21), తండ్రి యొద్దకు ప్రవేశం కల్పించే యేసుక్రీస్తుపై (1:25) యూదా తన దృష్టిని కేంద్రీకరిస్తున్నాడు.

## స్థూల వివరణ

1. శుభములు, ఉద్దేశం -1:1-40
2. అబద్ధ బోధకుల వర్ణన, వారిని బహిర్గతం చేయడం - 1:5-16
    1. వారి గత తీర్పు (1:5-7)
    2. వారి ప్రస్తుత లక్షనాలు (1:8-13)
    3. వారి భవిష్యత్ తీర్పు (1:14-16)
3. విశ్వాసులకు రక్షణ, హెచ్చరిక - 1:17-23
4. ఆశీర్వాదం - 1:24-25

# విభాగం 4

## ప్రవచనాత్మక గ్రంథము

### ప్రకటన
### (క్రీస్తు: రాబోవువాడు)

**పరిచయం**

ప్రకటన గ్రంథంలో దేవుడు మానవులకిచ్చిన బైబిలు ప్రత్యక్షతకు సంపూర్ణమైన ముగింపును పలుకుతుంది. ఆదికాండము ప్రారంభాల గ్రంథమైన రీతిగా ప్రకటన ముగింపుల గ్రంథము. అంత్యదిన సంఘటనలను ప్రభువు రాకను, ఆయన అంత్య పాలన, శాశ్వత స్థితిని గూర్చి ఈ గ్రంథం మాట్లాడుతున్నది. ఒక వ్యక్తి బైబిలు చదువుతుండగా ఆకాశం, భూమి, పాపం, దాని శాపమైన దుఃఖం; మనిషి, అతని రక్షణ; అపవాది, వాడి పతనం, నాశనం; ఇశ్రాయేలు, దాని ఎంపిక, దీవెన, క్రమశిక్షణ; జాతులు; బబులోను వాదం; రాజ్యం, రాజ్యాలు వంటి అనేక గొప్ప అంశాలు పరిచయం చేయబడి వృద్ధి అవుతున్నాయి. తుదకు వీటన్నిటి నెరవేర్పును, పరిష్కారాన్ని మనం ప్రకటన గ్రంథంలో చూస్తాం. సువార్తలు, పత్రికలు వీటన్నిటినీ దగ్గరకు చేరుస్తున్నాయి. కాని ప్రకటన గ్రంథానికి వచ్చేంతవరకు వీటన్నిటి కలయిక మనం చూడం.

వాటిని క్రింది విధంగా పటంలో చూపించవచ్చు.

| పాత, క్రొత్త నిబంధనలు | |
|---|---|
| పరలోకం, నరకం → | ప్రకటన గ్రంథము |
| మనిషి – సృష్టి, పతనం, రక్షణ → | |
| పాపం – కారణం, శాపం, దుఃఖం → | |
| సాతాను – స్వభావం, పతనం, నాశనం → | |
| జాతులు – అవిధేయత, మతాలు → | |
| ఇశ్రాయేలు – ఎంపిక, దీవెనలు, క్రమశిక్షణ → | |
| వాగ్దాన రక్షకుడు – కార్యం, రాజ్యం → | |
| రాజ్యము – వాగ్దానాలు ప్రగతి నిర్ధారణ → | |

**గ్రంథకర్త, గ్రంథ నామం**

గ్రంథం ప్రకారం యోహాను దీని గ్రంథకర్త (1:4,9; 22:8). ప్రకటన గ్రంథ రచయితయైన యోహాను ప్రవక్త (22:9), చిన్న ఆసియా సంఘాలలో నాయకుడు (1:4).

పారంపర్య ఆచారం ప్రకారం ఇతడు యేసు శిష్యులలో ఒకడైన అపొస్తలుడైన యోహానుగా గుర్తింపబడ్డాడు. అయితే ప్రవచన స్వభావం కలిగిన ప్రకటన రచనాశైలి యోహాను సువార్త రచనాశైలికి భిన్నంగా ఉన్నది.

6. ఫిలదెల్ఫియా సంఘానికి సందేశం ( 3:7-13)

7. లవొదికయ సంఘానికి సందేశం( 3:14-22)

4. రాబోవు సంగతులు - 4:1-22:5

1. మహాశ్రమల కాలం (4:1-19:21)

1) పరలోక సింహాసనం (4:1-11)

2) యేడు ముద్రల గ్రంథం, గొఱ్ఱెపిల్లయైన సింహం (5:1-14)

3) ముద్రల తీర్పులు (6:1-17)

4) మధ్యంతరం: మహాశ్రమలలో విమోచింపబడినవారు (7:1-17)

5) మొదటి నాలుగు బూరల తీర్పులు (8:1-13)

6) అయిదు, ఆరు బూరలు, మొదటి రెండు శ్రమలు (9:1-20)

7) దూత దూత చేతిలో విప్పబడిన చిన్న పుస్తకం (10:1-11)

8) దేవుని ఆలయం, ఇద్దరు సాక్షులు, యేడవ బూర (11:1-19)

9) దూతల యుద్ధం (12:1-17)

10) కౄరమృగం, అబద్ధ ప్రవక్త (13:1-18)

11) ప్రత్యేక ప్రకటనలు (14:1-20)

12) చివరి ఏడు తెగుళ్ళ ప్రారంభం (15:1-8)

13) పాత్రల తీర్పు (16:1-21)

14) మహా వేశ్యయైన బబులోనుకు తీర్పు (17:1-18)

15) వాణిజ్య బబులోనుకు తీర్పు (18:1-21)

16) క్రీస్తు రెండవ రాకడ (19:1-21)

2. (వెయ్యేండ్ల) క్రీస్తు రాజ్యం, ధవళ సింహాసన తీర్పు - 20:1-15

1) సాతాను బంధింపబడడం (20:1-3)

2) పరిశుద్ధుల పునరుత్థానం (20:4-6)

3) పాపుల తిరుగబాటు (20:7-9)

4) సాతాను నాశనం (20:10)

5) పాపులకు తీర్పు (20:11-15)

3. శాశ్వత స్థితి - 21:1 - 22:5

1) నూతన యెరూషలేము సంతతి (21:1-5)

2) నూతన యెరూషలేము వర్ణన (21:9-27)

3) నూతన యెరుషలేము ఆనందం (22: 1-5)

4. ముగింపు - 22:6-21

## అధ్యాయం 4

# లేఖనాల వివరణ గురించిన స్థూలమైన అంశాలు

# ఉపోద్ఘాతము

లేఖన వివరణ గురించి నాలుగు మౌలిక నియమాలు, పదిహేను స్థూలమైన సూత్రాలు విద్యార్థులకు పరిచయం చేయడానికి ఈ నాలుగవ అధ్యాయం ఉపకరిస్తుంది. ఈ అధ్యాయంలో నియమం అంటే దేవుని వాక్యం పఠించే సమయంలో అనుసరించవలసిన ఖచ్చితమైన సూచన అని అర్థం. అంటే అలాటి నియమంలోనే ఒక భాగం. ఆ నియమాన్ని ఉపయోగించడంలో అది పనికివస్తుంది గానీ ప్రతిసారీ దాన్ని పాటించనవసరం లేదు అని అర్థం చేసుకోవాలి. ఈ పఠనంలోని ఈ భాగం గుండా మనం వెళుతున్నప్పుడు ఈ అధ్యాయంలో పరిచయం చేసిన వివిధ సూత్రాలను ఎలా, ఎప్పుడు వినియోగించాలో విద్యార్థి అర్థం చేసుకుంటాడు.

దేవుని వాక్కును సరిగా వివరించగలగడం జీవితకాలమంతా కొనసాగే వ్యాపకం. బైబిలు తెరిచి కొద్ది నిమిషాలలో ఏ వాక్య భాగానికి ఏమిటి అర్థం అని గ్రహించగలిగే మూల సూత్రమేదీ లేదు. అలాగని విద్యార్థి నిరుత్సాహపడి సత్యాన్వేషణ విరమించుకోవడం కూడా తగదు. దేవుడు ఒక ప్రయోజనాన్ని ఆశించి తన వాక్యంలో కొన్ని కఠినమైన వాటిని ఉంచాడు. తద్వారా మనం పరిశుద్ధాత్మునిపై ఆధారపడాలని ఆయన ఉద్దేశం (1 కొరింథీ 3:10–16). కొన్ని వాక్య భాగాలను సులభంగా అర్థం చేసుకోవచ్చు. కొన్నిటిని ఈ లోకంలో ఉన్నంతకాలం అర్థం చేసుకోగలగడం దుర్లభం (1 కొరింథీ 13:12).

దేవుని వాక్య వివరణ అనేది ఒక ఫార్ములా మూలంగా సాధ్యపడేదైతే, ఒక అవిశ్వాసి సైతం లేఖనమంతటికీ వివరణ ఇవ్వగలుగుతాడు. తనను అనుసరించేవారు తనను వెదకి, ఆధ్యాత్మిక ఎదుగుదలలో భాగంగా తన వాక్కును పఠించాలని దేవుని కోరిక (2 తిమోతి 2:15). దయచేసి ఈ నియమాలను, సూత్రాలను ప్రాముఖ్యమైన మార్గదర్శకాలుగా ఉపయోగించండి గానీ మిమ్మల్ని సర్వసత్యంలోకి నడిపించేవాడుగా పరిశుద్ధాత్మునిపై ఆధారపడడం మానుకోకండి (యోహాను 16:13).

మనం నేర్చుకోబోతున్న నియమాలు, సూత్రాల స్థూలమైన జాబితా ఇది :

**నియమం 1. లేఖనాలన్నిటినీ పరిశోధించడం ద్వారా దేవుని గురించిన, యేసుక్రీస్తును గురించిన వాస్తవాలను పరిగ్రహించండి.**

A. సూత్రం 1. దేవుని తత్త్వాన్ని పఠించండి.

B. సూత్రం 2. క్రీస్తు వెల్లడి అయిన విధానాన్ని అన్వేషించండి.

**నియమం 2. స్పష్టమైన వాక్యభాగాన్ని మార్గదర్శకంగా ఉంచుకొని వాస్తవాలను అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించండి.**

A. సూత్రం 3. వెల్లడింపు క్రమేణా కలిగిందని గ్రహించండి

B. సూత్రం 4. అక్షరార్థంగా వివరణ ఇచ్చుకోండి

C. సూత్రం 5. ప్రత్యేక విషయాలను పరిగణించండి

D. సూత్రం 6. మూల భాగాలను పఠించండి

E. సూత్రం 7. మానవ స్వతంత్ర సంకల్పాన్ని గుర్తించండి

F. సూత్రం 8. నిబంధనలను గుర్తుంచుకోండి

**నియమం 3. లేఖనాన్ని లేఖనంతో పోల్చి వివేకం పొందడానికి ప్రయత్నించండి.**

A. సూత్రం 9. తేడాల కోసం చూడండి

B. సూత్రం 10. సందర్భాన్ని పరిగణనలోనికి తీసుకోండి

C. సూత్రం 11. తులనాత్మకంగా వివరణ ఇవ్వండి

D. సూత్రం 12. సుమభావం కోసం వెదకండి

E. సూత్రం 13. దైవ వ్యవహార పద్ధతులను పరిగణించండి

F. సూత్రం 14. ప్రవచనాల విషయం జాగ్రత్త

# విభాగం 1

## మొదటి నియమం

**నియమం 1. లేఖనాలన్నిటినీ పరిశోధించడం ద్వారా దేవుని గురించిన, యేసుక్రీస్తును గురించిన వాస్తవాలను పరిగ్రహించండి.**

దేవుని తత్త్వం, లేక ఆయన గుణ లక్షణాలు అనేవి సరియైన లేఖన వివరణకు పట్టుగొమ్మల వంటివని ఈ నియమం మనకు గట్టిగా నేర్పిస్తున్నది. ఆయన తత్త్వం ఎన్నటికీ భంగం కాదు. అది అవకతవకలకు గురి కాదు. మనం దేవుని అద్భుత స్వభావం గురించి ఎంత ఎక్కువగా గ్రహించి, ఆకళింపు చేసుకుంటే (ఫిలిప్పీ 3:10), ఆయన మాటలు అర్థం చేసుకోవడంలో మన నిపుణత అంతగా ఎక్కువ అవుతుంది.

తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ముగ్గురూ ఒకే తత్త్వం కలిగి ఉన్నారన్న వాస్తవం త్రిత్వం గురించి బైబిలులో ఉన్న విషయాన్ని సూచిస్తున్నది. "త్రిత్వం" అనే పదం తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ఒకే దేవుని మూడు ప్రత్యక్షతలు అనే సత్యాన్ని సూచిస్తున్నది. వీరు స్థూలంగా మూడు పాత్రలు పోషిస్తున్నారు. తండ్రి పథక రచన చేసేవాడు (అపొ.కా. 2:23). కుమారుడు నెరవేర్చేవాడు (యోహాను 5:36). పరిశుద్ధాత్ముడు వెల్లడి పరిచేవాడు (యోహాను 16:13). వీరి వివిధ పాత్ర పోషణలను మనం అధ్యయనం చేస్తున్నప్పటికీ త్రిత్వాన్ని విభజించడానికి మనం పూనుకోకూడదు. దేవుడొక్కడే (ద్వితీ 6:4). దేవునికి మాత్రమే ఉండగలిగిన లక్షణాలు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ముగ్గురికీ ఉన్నాయి కాబట్టి వారు ముగ్గురూ దేవుడే, ఒక్కరే.

తరువాతి విభాగాలలో త్రిత్వాన్ని మరింతగా మనం విశ్లేషిస్తాము.

### A. దేవుని తత్త్వాన్ని పఠించండి

దేవునికి పది మూల లక్షణాలు ఉన్నాయి. వీటిని కంఠస్థం చేసి, సమగ్రంగా సమీక్షించుకుంటూ ఉండాలి.

#### 1. సార్వభౌమత్వం (SOVEREIGNTY)

దేవుడు సార్వభౌముడు. అంటే ఆయన రాజు. అందుకు తగినట్టుగానే ప్రవర్తిస్తాడు. సార్వభౌమత్వమంటే ఒక పరిమితి పరిధిలో హద్దు లేని అధికారం ప్రయోగించడం. దేవునిపై బాహ్యమైన అదుపులేవీ లేవు. సృష్టి అంతటిపైనా సర్వాధిపత్యం ఆయనదే. ఆయన సృష్టికర్త. ఆయననెవరూ పుట్టించలేదు (రోమా 1:20.25). కాబట్టి తన స్వంత పథకాలను, చట్టాలను, తీర్పులను స్థాపించడానికి ఆయనకు అధికారముంది. ఒక్క మాటలో చెప్పాలంటే తన ఇష్టం వచ్చినరీతిలో ప్రవర్తించడానికి ఆయనకు అధికారం ఉంది. అయితే అలా ప్రవర్తించడం వెనక ఆయనకున్న ఉద్దేశాలు మనకు అర్థం కాకపోవచ్చు.

#### 2. నీతి (RIGHTEOUSNESS)

దేవుడు ఆమోఘమైన నీతి నియమాలు గలవాడు. అంటే ఎలా చూసినా ఆయన పరిపూర్ణుడు. ప్రతి విషయంలోనూ నీతి న్యాయాలకు కొలబద్ద ఆయనే. ఆయన నైతికంగా పరిపూర్ణుడు. మనం అనుసరించదగిన ప్రమాణం ఆయనే (ఎఫెసీ 5:1).

#### 3. న్యాయం (JUSTICE)

దేవుడు న్యాయవంతుడు. అంటే ఆయన సంపూర్ణంగా, కేవలం న్యాయనిరతి గలవాడు. ఆయన నీతినిబట్టే ఆయన న్యాయం ఉంది. దేవుడు పక్షపాతి కాదు (రోమా 2:11). ఆయనలో ఎలాటి పక్షపాతం లేదు. ఎక్కడైతే పాపం (ఆయన ఆజ్ఞ ఉల్లంఘన) ఉంటుందో (రోమా 5:13) అక్కడ ఆయన న్యాయం నెరవేరవలసిందే.

#### 4. ప్రేమ (LOVE)

దేవుడు ప్రేమమూర్తి. అంటే పరిపూర్ణమైన, షరతులు లేని ప్రేమ ఆయనలో ఉంది. ప్రేమ అంటే ఇతరుల విషయంలో సరైనది, శ్రేష్ఠమైనది ఏదో దాన్ని జరిగించడం – ఒకవేళ అలా చేయడం ద్వారా ఆ వ్యక్తికి విచారం కలిగినా సరే. క్రైస్తవులు దేవుని ప్రేమలో భాగం పంచుకోవాలి. అందరూ దేవుని చెంతకు రాగలిగేలా ఆ ప్రేమను ఇతరులకు ప్రసరింపజేయాలి (యోహాను 13:34–35).

ప్రభువును గురించి నేరుగా మనకు నేర్పించడానికి ఉద్దేశించబడిన వస్తువులు కూడా అనేకం ఉన్నాయి. ప్రత్యక్ష గుడారం, ఆలయం ఈ కోవలోకి వస్తాయి. పరిశుద్ధ స్థలం విషయం తీసుకుంటే అక్కడ సన్నిధి రొట్టెల బల్ల, బంగారు దీపస్థంభం, బంగారు ధూపవేదిక ఉన్నాయి. ఇవి యేసుకు సూచనలుగా ఉన్నాయని తేలికగా నిర్ణయించవచ్చు. ఆయన ఆహారం (యోహాను 6:35), ఆయనే లోకానికి వెలుగు (యోహాను 8:12), మన ప్రార్థనలు వినేవాడు (పరిమళ ధూపం పరిశుద్ధుల ప్రార్థనలకు గుర్తు ప్రకటన 8:3-4). ప్రార్థన అనేది ఒక బలి అర్పణ (హెబ్రీ 13:15-16).

లేవీయ యాజకులు అర్పణలు అర్పించడం వంటి సంఘటనలు కూడా ప్రభువును గూర్చి మనకు నేర్పిస్తున్నాయి. అర్పణలన్నీ (లేవీ 1-7 అధ్యా.) *"ఒక్కసారే అర్పించబడిన"* (హెబ్రీ 10:10-12) యేసును సూచిస్తున్నాయి. నిజంగా ఆయన *"లోక పాపములను మోసుకుపోయే దేవుని గొర్రెపిల్ల"* (యోహాను 1:29).

బైబిల్లోని ప్రతి పుస్తకం యొక్క ముఖ్యాంశాన్ని గమనించి ఆ ముఖ్య విషయం యేసుక్రీస్తేనని విద్యార్థి గ్రహించవచ్చు.

| | |
|---|---|
| ఆదికాండము | సృష్టికర్త, స్త్రీ సంతానం (1:1; 3:15) |
| నిర్గమకాండము | పాపుల కోసం వధ అయిన దేవుని గొర్రెపిల్ల (12:1-13) |
| లేవీయకాండము | ప్రధాన యాజకుడు (గ్రంథమంతా) |
| సంఖ్యాకాండము | యాకోబు నక్షత్రం (24:17) |
| ద్వితీయోపదేశకాండము | మోషేవంటి ప్రవక్త (18:15) |
| యెహోషువ | యెహోవా సైన్యాధ్యక్షుడు (5:13-15) |
| న్యాయాధిపతులు | న్యాయాధిపతి (11:27) |
| రూతు | సమీప బంధువు, విమోచకుడు (అధ్యా. 3) |
| సమూయేలు | రాజుల రాజు (2 సమూ 7:18-20) |
| రాజులు / దిన | భూమ్యాకాశాలకు ప్రభువు (పుస్తకాలు మొత్తం) |
| ఎజ్రా | పూర్వస్థితిని తీసుకొచ్చేవాడు |
| నెహెమ్యా | నమ్మదగినవాడు (9:32) |
| ఎస్తేరు | మొర్దెకై (అధ్యా. 10) |
| యోబు | పునరుత్థానుడై తిరిగి రానున్న విమోచకుడు (19:25) |
| కీర్తన | 1వ అధ్యాయంలోని ధన్యజీవి |
| | 2వ అధ్యాయంలోని దైవకుమారుడు |
| | 22వ అధ్యాయంలోని సిలువ మరణం పొందిన వ్యక్తి |
| | 24వ అధ్యాయంలోని రానున్నవాడు |
| | 72వ అధ్యాయంలోని పరిపాలకుడు |
| | 150వ అధ్యాయంలోని స్తుతికీర్తనల ప్రధాన గాయకుడు |
| సామెతలు | జ్ఞానం (అధ్యా. 4) |
| ప్రసంగి | అందరూ మర్చిపోయిన జ్ఞాని (9:14-15) |
| పరమగీతము | నా ప్రియుడు (2:16) |
| యెషయా | మనకు బదులుగా హింసలపాలైనవాడు (అధ్యా. 53) |
| యిర్మీయా | మన నీతి ప్రభువు (23:6) |
| విలాపవాక్యములు | దుఃఖాక్రాంతుడు (1:12-18) |
| యెహెజ్కేలు | సింహాసనాశీనుడు (1:26) |
| దానియేలు | నలగగొట్టే రాయి (2:34) |
| హోషేయ | దావీదు వంశపు ఘనరాజు |

# విభాగం 2

## రెండవ నియమం

**నియమం 2. స్పష్టమైన వాక్యభాగాన్ని మార్గదర్శకంగా ఉంచుకొని వాస్తవాలను అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించండి**

గ్రహించడానికి సులభమైన లేఖనాల కొరకు వెదకి వాటి ద్వారా అస్పష్టమైన వాటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలని ఈ నియమం బోధిస్తున్నది.

ఈ నియమానికి సంబంధించిన ఆరు సూత్రాలను మనం అధ్యయనం చేద్దాం. లేఖనంలో వేరువేరు అంశాలను నిర్వచించి స్థిరపరచే స్పష్టమైన లేఖనాలను గుర్తించి సమీక్షించడానికి ఈ సూత్రాలు విద్యార్థికి ఉపయోగపడతాయి. ఈ విభాగంలో క్రమానుగత ప్రత్యక్షత లేదా చరిత్ర అంతటిలో దేవుడు తన ప్రణాళికను ఎలా బయలుపరచాడన్న విషయాన్ని పరిగణిస్తాం. ఆయన ప్రణాళిక ఎలా బయలుపరచబడుతుందో తెలుసుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన వివరణలను వినియోగిస్తూ ఇవ్వబడిన అంశంపై ప్రాథమిక లేఖనాలను అధ్యయనం చేద్దాం. ఈ విషయంలో మానవ మనస్సు పాత్రను గుర్తెరిగి దానిని మనమెలా స్వీకరించాలో తెలిసికొందాం.

### A. వెల్లడింపు క్రమేణా కలిగిందని గ్రహించండి

కొంత కాల వ్యవధిలో దేవుడు తన జ్ఞాన ప్రత్యక్షతను తెలియజేస్తాడని ఈ సూత్రం మనకు బోధిస్తున్నది. ఉదాహరణకు, ఆది 3:15 లో ఉన్న మొదటి మెస్సీయా ప్రవచనం వాగ్దాన స్త్రీ సంతానం. ఈ 'సంతానం' గూర్చిన అధిక ప్రత్యక్షత పాత నిబంధన అంతటిలో ఉన్నది. అబ్రాహాము (ఆది 12:3), ఇస్సాకు (ఆది 21:12), యాకోబు (ఆది 35:10-12), యూదా గోత్రపు (ఆది 49:8-11) యెష్షయి వంశం (యెషయా 1:11), దావీదు కుటుంబం (2 సమూ 7:12-16) నుండి మెస్సీయా వస్తాడని మనకు తెలుపబడింది. బెత్లెహేములో (మీకా 5:2) జన్మించిన ఆయన దైవ మానవుడు (కీర్తన 110:1) గా ఉండి ఇమ్మానుయేలు (యెషయా 7:14) పేరుతో పిలవబడి, ప్రవక్తగా (ద్వితీ 18:18), రాజుగా (యిర్మీయా 23:5) ఉంటాడు. ఆయన పరిశుద్ధాత్మాభిషేకం (యెషయా 11:2) పొంది దేవుని ఇంటిని (కీర్తన 69:9) గూర్చిన ఆసక్తి కలిగి ఉంటాడు.

కొంత కాల వ్యవధికి విస్తరించబడిన (పై దానివలె) ప్రత్యక్షతలను "క్రమానుగత ప్రత్యక్షత" అంటారు. సామాన్య ప్రవచనం చెప్పబడిన తర్వాత దాని గూర్చిన ప్రత్యేక వివరాలు కొంత కాలం తరువాత బయలుపడతాయి.

ఇందు నిమిత్తం ఇవ్వబడిన అంశం మొదట పేర్కొనబడటం యుక్తంగా ఉంటుంది. ఆ తరువాత అదే అంశానికి సంబంధించిన సంభవాల అవగాహనకు ముందు మనకు మార్గదర్శిగా పనిచేస్తుంది. ఉదాహరణకు, ఆది 3:1 లో అపవాది కుయుక్తి, దాని పని కనిపిస్తున్నది. ఈ 'సర్పము'ను గూర్చి మనమెక్కువ నేర్చుకొనుచుండగా, దేవుని ప్రత్యక్ష విరోధియైన వీడు మోసగాడన్న సత్యం మనం గ్రహించగలం. మానవ చరిత్ర అంతటిలో అపవాది మంచిగా మారడం అసంభవం (ప్రకటన 12:9, 20:7-8), తన దృక్పథాన్ని వాడెన్నటికీ మార్చుకోలేదు. మహాశ్రమల కాలంలో "ధర్మ విరోధి" దేవాలయమందు సింహాసనాసీనుడై దేవుడుగా ప్రకటించుకొన్నపుడు (2 థెస్స 2:4) అది మళ్ళీ తేటపడుతుంది.

సార్వత్రిక సత్యాన్ని గూర్చి ఇవ్వబడిన అంశం మొదట పేర్కొన్నదానికి అనుబంధంగా బోధించబడిందని మనం చాలాసార్లు తెలుసుకున్నాం. అదే గాక, ఆదికాండంలో మొదటగా పేర్కొనబడిన పలు అంశాలు బైబిలు అంతటిలో తెలుపబడ్డాయి. గనుక దేవుని వాక్య భావం తెలిసికోగోరిన విద్యార్థి ఆదికాండాన్ని సవివరంగా, క్షుణ్ణంగా అధ్యయనం చేయడం మంచిది.

### B. అక్షరార్థంగా వివరణ ఇచ్చుకోండి

దేవుడు చెప్పినదానిని చేస్తాడనీ, చేసేదాన్నే చెబుతాడనీ ఈ సూత్రం మనకు నేర్పుతుంది. వాక్య అవగాహనకు ఇది మనకు మార్గం చూపుతున్నది గనుక ఇది చాలా ప్రాముఖ్యమైన సూత్రం. మనం పిల్లలకు సూచనలిచ్చేటప్పుడు, వారు గుర్తుంచుకొనే విధంగా సాధ్యమైనంత స్పష్టంగా వివరించేందుకు ప్రయత్నిస్తాం. వారి చిన్న మనసులు దానిని గ్రహించి మరచిపోకుండా ఉండే నిమిత్తం (హెబ్రీ 1:1) తరచూ విభిన్న రీతులలో ఒక విషయాన్ని చర్చిస్తాం. అదే విషయాన్ని మనం కొన్నిసార్లు పదేపదే చెబుతాం. మనం దేవుని పిల్లలం కామా? (1 యోహాను 3:1). ఆయన మన తండ్రి కాదా? (రోమా 8:15) అబ్బా ("ABBA" Or "DADDY") అనే పదానికి అక్షరార్థ భావం ఏమిటంటే (దేవుని బిడ్డలంగా) దేవుడు స్పష్టంగా బోధించిన సత్యాన్ని అక్షరార్థంగా స్వీకరించడమే.

- క్రీస్తు పునరుత్థానం — 1 కొరింథీ 15
- నాలుక — యాకోబు 3
- ఇశ్రాయేలు పునరుద్ధరణ — రోమా 11
- విశ్వాస వీరులు — హెబ్రీ 11
- దేవుడు తన బిడ్డలకు క్రమశిక్షణనివ్వడం — హెబ్రీ 12:11-11
- సంఘం — ఎఫెసీ 1-3
- విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడడం — రోమా 3:10-21
- ధర్మశాస్త్రం — నిర్గమ 20
- సర్వాంగ కవచం — ఎఫెసీ 6:10-17
- ప్రేమ — 1 కొరింథీ 13

ప్రాథమిక లేఖనంలో ఉన్న ముఖ్య విషయాలను చదివి ఆ తరువాత అదనపు సమాచారం కోసం దాని సంబంధిత వాక్యభాగాల వద్దకు వెళ్ళాలని ఈ నియమం తెలియజేస్తున్నది.

ఉదాహరణకు, 1 కొరింథీ 13:4-8 లో అర్థవంతమైన 16 ప్రేమ లక్షణాలు ఉన్నాయి. వీటన్నిటి అర్థం సంపూర్ణంగా తెలుసుకోవడానికి సులభంగా ఒక వారం సమయం పడుతుంది. దానిని గూర్చి ఆలోచించండి.

"ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును, ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తించదు, అది ఉప్పొంగదు, అమర్యాదగా నడచుచుకొనదు, స్వప్రయోజనమును విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారము మనస్సులో ఉంచుకొనదు, దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమందు సంతోషించును, అన్నిటికి తాళు కొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వత కాలముండును."

మార్కు 12:29-31 చదువుతున్నప్పుడు అతి ప్రాముఖ్యమైన ఆజ్ఞల ప్రశ్నకు యేసు స్పందించినట్టు మనం చూడగలం, "అందుకు యేసు - ప్రధానమైనది ఏదనగా, ఓ ఇశ్రాయేలూ వినుము, మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ వివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనునునది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెనను."

ప్రేమలో ఉన్న దానిని గుర్తించడానికి ప్రయత్నం చేస్తున్న రెండు అతి ప్రాముఖ్యమైన ఆజ్ఞలు ప్రేమ యోగ్యతను తెలియజేస్తున్నందువల్ల దేవుని గూర్చి, మనలను గూర్చి మనం చక్కగా సమీక్షించుకోగలగడం మంచి వివేకం అవుతుంది. మార్కు 12 వ అధ్యాయంలో ప్రేమ ప్రాముఖ్యతను, 1 కొరింథీ 13 వ అధ్యాయంలో దాని ప్రత్యక్షతను మనం చూడగలం.

1 కొరింథీ 13:1 లో నిర్వచింపబడిన "ప్రేమ" నీకు వర్తిస్తుందో లేదో పరీక్షించుకోవడానికి "నాకు సహనం ఉన్నదా?", "నాకు దయ ఉన్నదా?", "నాలో మత్సరం ఉన్నదా?" అనేప్రశ్నలు నిన్ను నీవు వేసుకోవాలి.

"దేవుని సర్వాంగ కవచ" వర్ణనలో (ఎఫెసీ 6:10-17) ఈ నియమానికి మరో చక్కటి ఉదాహరణ ఉన్నది. విశ్వాసులందరి ఆత్మీయ కవచం పేర్కొనబడిన స్థలం ఇది ఒక్కడే. "సత్యం అనే దట్టి"ని గూర్చి యెషయా 11:5; "శిరస్త్రాణము, డాలును" గూర్చి 1 థెస్స 5:8 లోను "కవచం"లో ఒక భాగమైన "ఖడ్గం" గూర్చి హెబ్రీ 4:12 లో పేర్కొనబడింది.

## E. మానవ స్వతంత్ర సంకల్పాన్ని గుర్తించండి

మానవాళికి దేవుడు స్వతహాగా నిర్ణయం చేసే స్వేచ్ఛను ఇచ్చి ఆ స్వేచ్ఛతో (యోహాను 3:18, గలతీ 6:7) పాటు బాధ్యతను కూడా అప్పగించాడని ఈ నియమం తెలుపుతున్నది. ఆదికాండము 2-3 అధ్యాయాలలో ఆదాము హవ్వలు ఎదుర్కొన్న పరీక్షలో మానవ నిర్ణయ నియమం స్పష్టీకరించబడింది. దేవుడు సర్వజ్ఞాని గనుక "మంచి చెడ్డల తెలివినిచ్చు ఫలము" వీరు తింటారని తెలుసు, కాని ఆ నిషేధ ఆహారం తినడానికి కారకుడు దేవుడు కాదు. వారు తినాలని నిశ్చయించుకొన్నారు. ఆదాము హవ్వలు ఆ ఫలాన్ని తిన్నారు. ఆ తర్వాత తమ కార్యానికి వారే బాధ్యులైనందువల్ల వారు తోట నుండి బయటకు నెట్టివేయబడ్డారు.

గ్రీకు భాషలో ఒకే మూలం కలిగిన "నమ్మిక", "విశ్వాసం" అనే పదాలు మానవ నిర్ణయ సామర్థ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. దేవుడు సర్వజ్ఞాని గనుక ఎవరు దేవునిలో విశ్వాసముంచి, తద్వారా రక్షింపబడతారో (రోమా 8:29, 1 పేతురు 1:1-2) ఆయనకు ఎల్లప్పుడూ విదితమే. అయితే ఆయన దివ్య దృష్టి అనేది విశ్వసించడం అనే అర్హతతో జోక్యం చేసుకోదు.

### 3. నోవహు నిబంధన

ఆది 8:20–9:17 లో గల నోవహు నిబంధన జలప్రళయం తర్వాత దేవునికీ నోవహుకూ మధ్య జరిగింది. జలప్రళయానికి పూర్వ నాగరికత నాశనాన్ని గూర్చి చేయబడిన బేషరతు నిబంధన. నాగరికతను నాశనం చేసే మరొక సార్వత్రిక ప్రళయం ఉండదని తెలిపే వాగ్దానం ఇందులో ఉంది. భూమిని తిరిగి నింపి (9:1) జంతువులను ఆహారంగా చేసుకొనే అనుగ్రహం (9:2–4), హత్యకు శిక్షగా మరణ దండన (9:5,6) ఉంటుందని దేవుడు ఆజ్ఞాపించాడు. ఈ నిబంధనలో ఉన్న ఇంద్రధనస్సు దేవుని విశ్వాస్యతకు గుర్తు.

జలప్రళయం వద్ద ప్రారంభించబడిన నోవహు నిబంధన నిత్యమూ ఉంటుంది. మానవ జీవితాలను, ఆస్తులను ధ్వంసం చేసే అనేక చిన్న ప్రళయాలు ఉండవచ్చు గాని మునుపటి వలె ప్రపంచాన్ని సమూలంగా నాశనం చేసే గొప్ప జలప్రళయం మరొకటి ఉండదు. జంతు మాంసాన్ని తినే స్వేచ్ఛ ఇవ్వబడినందున శాఖాహారాన్ని గూర్చి చెప్పే (దానియేలు 1) లేఖనాలే సర్వమానవాళికి ప్రమాణమని అర్థం ఇవ్వకూడదు. దీనిలో ఉన్న చివరి విషయం హత్యకు శిక్ష పొందడం. ఈ దినమునకు ఇదే ఆయన చిత్తం.

### 4. అబ్రహాము నిబంధన

అబ్రహాము నిబంధనకు సంబంధించిన మౌలిక వాగ్దానాలు ఆది 12:1–3 లో ఆ తదుపరి విషయాలు వివరణలు తర్వాత లేఖనాలలో ఇవ్వబడ్డాయి. అబ్రహాముతో చేయబడిన ఈ నిబంధన అతడు దేవుని కోర్కెలు నెరవేర్చేంతవరకు షరతులతో ఉంటుంది. ఆ తర్వాత బేషరతుగా తన సంతానానికి ఆ నిబంధన విస్తరింపబడుతుంది.

అసంఖ్యాక సంతానం, భూమి, జాతుల హోదా, తనతో సహవాసం ద్వారా వారు రక్షింపబడుట, మెస్సీయా వారి సంతానమందు జన్మించడం (ఆది 17:1–8) లాంటి వాగ్దానాలు అబ్రాహాము నిబంధనలో ఉన్నాయి.

అబ్రాహాముకు ఇవ్వబడిన వాగ్దానమే ఈ నిబంధన ప్రారంభం. మెస్సీయా వంశావళి యేసుక్రీస్తు మొదటి రాక ద్వారా (గలతీ 3:16) నెరవేర్చబడింది. నిబంధనకు సంబంధించిన భౌతిక దీవెనల వాగ్దానం చరిత్రలో అనేక సందర్భాలలో ఇవ్వబడ్డాయి. అయితే వెయ్యేండ్ల పాలనలో అది పూర్తిగా నెరవేర్చబడుతుంది. అబ్రాహాము వాగ్దానం నుండి వెయ్యేండ్ల పాలన వరకు అన్ని యుగాలలో ఈ నిబంధనకు ప్రాముఖ్యత ఉన్నది.

అబ్రాహాము నిబంధన సూత్రాలను వ్యక్తి ఒక ప్రత్యేక లేఖనాన్ని అన్వయించినప్పుడు, ఆ వాక్య భాగం అర్థాన్ని సులభంగా గ్రహించవచ్చు. మత్తయి 11:20–24 లో ఈ లేఖనం ఉన్నది,

> *"పిమ్మట ఏ యే పట్టణములలో ఆయన విస్తారమైన అద్భుతములు చేసెనో ఆ పట్టణములవారు మారు మనస్సు పొందకపోవుట వలన ఆయన వారినిట్లు గద్దింపసాగెను – అయ్యో కొరాజీనా, అయ్యో బేత్సయిదా, మీ మధ్యను చేయబడిన అద్భుతములు తూరు సీదోను పట్టణములలో చేయబడిన యెడల ఆ పట్టణముల వారు పూర్వమే గోనెపట్ట కట్టుకొని బూడిదె వేసుకొని మారు మనస్సు పొంది యుందురు. విమర్శ దినమందు నీ గతి కంటే సొదొమ దేశపు వారి గతి ఓర్వ తగినదైయుండునని మీతో చెప్పుచున్నానని."*

అబ్రహాము నిబంధన వాగ్దానాల వలన ఇశ్రాయేలు పశ్చాత్తాపపడేందుకు అదనపు కృప అనుగ్రహింపబడింది. ఇశ్రాయేలు మారు మనస్సు పొందకపోతే కఠినమైన క్రమశిక్షణ ఉంటుంది గాని దేశం సమూల నాశనం చేయబడి చరిత్రనుండి తొలగింపబడదు.

### 5. మోషే నిబంధన

ధర్మశాస్త్ర సంబంధమైన మోషే నిబంధన సీనాయి కొండపై చేయబడింది. నిర్గమకాండం 20వ అధ్యాయంలో, లేవీ కాండం, సంఖ్యాకాండం, ద్వితీయోపదేశ కాండాలలో కొన్ని లేఖన భాగాలలో ఇది కనబడుతున్నది. విధేయతపై ఆధారపడిన ఈ నిబంధన షరతులలో కూడినది. విధేయత చూపినవారు దీవించబడి అవిధేయులు శపింపబడతారు (లేవీ 26).

రక్షకుని అవసరతను చూపించడమే మోషే నిబంధన ప్రాథమిక ఉద్దేశం (గలతీ 3:24–25). దేవుని నైతిక నియమాన్ని అది స్పష్టంగా తెలిపింది. ఇశ్రాయేలును స్థిరపరచి లేవీ యాజకత్వం, ప్రత్యక్ష గుడారానికి సంబంధించిన సూచనలు ఇచ్చేందుకు వారికి ఈ నిబంధన ఇవ్వబడింది.

ధర్మశాస్త్రాన్ని సంపూర్ణంగా ఆచరించడం ద్వారా (మత్తయి 5:17) యేసుక్రీస్తు నిబంధన నెరవేర్చడానికి ఆయన వచ్చాడు. మోషే ధర్మశాస్త్రం ఇవ్వబడినప్పటినుండి (లేవీ 20) పెంతెకొస్తు దినం, అంటే సంఘ ప్రారంభం వరకు మాత్రమే ఇశ్రాయేలీయులకు ఈ నిబంధన వర్తిస్తుంది. సంఘం ఎత్తబడిన పిదప మానవ చరిత్రలో కలిగే ఏడేండ్ల శ్రమల కాలం కూడా ఇందులో ఉన్నది.

# విభాగం 3
# మూడవ నియమం

**నియమం 3. లేఖనాన్ని లేఖనంతో పోల్చి వివేకం పొందడానికి ప్రయత్నించండి.**

దేవుని వాక్య అవగాహన, అన్వయం ద్వారా కలిగే జ్ఞానం వెదకేందుకు ప్రయత్నించడమే మూడవ నియమం. దేవుని విషయంలో ఎలాంటి గలిబిలి లేనందువల్ల (1 కొరింథీ 14:33) అవగాహన రాహిత్యం మన వలనే కలుగుతుందని గుర్తించి అంగీకరించాలి. మనకు జ్ఞానం బోధించేందుకు బైబిలులో దేవుడు అలంకారాలను, వివేచనను మన కొరకు అనుగ్రహించాడు (సామెతలు 1:2–6).

లేఖనాన్ని లేఖనంతో పోల్చడంలో వైఫల్యం చెందుతున్నందువల్లనే లేఖన అర్థం చెప్పే విషయంలో అనేక విభేదాలు తలెత్తుతున్నాయి. అర్థం చెప్పేవాడు ఒక లేఖన భాగాన్ని విస్మరించడమో, లేదా తనకు తెలిసిన లేఖనానికీ ఇతర లేఖనానికీ ఉన్న సంబంధాన్ని ఆలోచించే విషయంలోనో విఫలం అవుతున్నాడు. దేవుని వాక్యాన్ని తెలుసుకోవాలని కోరినవాడు వ్యక్తిగత శ్రద్ధ కనపరచాలి. వాక్యాన్ని, లేదా పదాన్ని విస్మరించేవారు ఒకే లేఖనంలో అనేక ప్రాముఖ్య భేదాలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తించరు.

ఈ నియమం వాడకానికి సంబంధించి ఆరు సూత్రాలు ఉన్నాయి. దేవుడు తన వాక్యంలో ఉంచిన భేదాలు గమనించాలి. సందర్భాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా అది సాధ్యమవుతుంది.

## A. తేడాల కోసం చూడండి

దేవుడు ఏర్పరిచిన భేదాలు గమనించమని ఈ సూత్రం బోధిస్తున్నది. మరో మాటలో చెప్పాలంటే, విశ్వాసం, క్రియలు, పాపం, రక్షణ, ధర్మశాస్త్రం, కృప వంటి ఇతర భావనల మధ్య ఉన్న బైబిలు వ్యత్యాసాన్ని మనం గుర్తించాలి. బైబిలులో ఎన్నో తారతమ్యాలు ఉన్నాయి. భావంలో ఉన్న ఈ వ్యత్యాసాలను గుర్తించడమే మన ఎదుట ఉన్న సవాలు.

విశ్వాసం, క్రియల అధ్యయనంలో ఈ భేదం స్పష్టంగా ఉదహరింపబడింది. ఎఫెసీ 2:8–10 లో కింద విధంగా వ్రాసి ఉంది,

> *'మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడు వీలులేదు. మరియు వాని యందు మనము నడచు కొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకు క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై యున్నాము.*

క్రియల వలన కాక విశ్వాసం ద్వారా కృపచేతనే మనకు రక్షణ అనుగ్రహింపబడింది. అయినప్పటికీ క్రియల ప్రాధాన్యత కొట్టివేయబడలేదు. రక్షణకు క్రియలు అక్కర్లేదు గాని క్రైస్తవ జీవితానికి మాత్రం అవి ఎంతో ప్రాముఖ్యం.

విశ్వాసం దేని మీదైతే ఉంచుతున్నామో దానిలో యోగ్యత ఉన్నది గానీ, విశ్వాసంలో తనకు తానుగా ఎలాంటి యోగ్యతా లేదు. విశ్వాసముంచడం అంటే ఒకని పట్ల నమ్మకం ఉంచడమే. మనందరమూ పాపం చేసినందువల్ల మనలో మనం నమ్మకం ఉంచడం (రోమా 3:23) అంత యుక్తం కాదని మనకు తెలుసు.

రెండు కొండల మధ్య ఉన్న అగాథాన్ని ఒక వ్యక్తి దాటుతున్నప్పుడు చిన్న కొమ్మకు దారాన్ని కడితే అందులో తగినంత యోగ్యత ఉండదు కనుక దానిపై నమ్మకముంచడం ఆ వ్యక్తికి కష్టం. అయితే పెద్ద కొమ్మకు కట్టబడిన తాడు అందిస్తే ఆ తాడులో సరిపడిన అర్హత ఉన్నందునవల్ల అతడు దానిపై విశ్వాసం ఉంచగలడు.

సిలువపై తన శరీరంలో మన పాపాలను భరించి మరణం నుండి తిరిగి లేచిన యేసుక్రీస్తు మన విశ్వాసానికి యోగ్యుడైనవాడు.

బీదలకు సహాయం చేయడం వంటి మంచి కార్యాలు చేసే స్వభావం మనకు అవసరం అనుకుంటాం (గలతీ 2:10). అయినప్పటికీ సత్క్రియలు మనలను రక్షించవు (తీతు 3:5). యేసుక్రీస్తు నందు విశ్వాసం కనబరిచే నిమిత్తం సత్క్రియలు దేవునిచే ఉద్దేశింపబడ్డాయి. వాస్తవంగా యేసుక్రీస్తు నామంలో చేసిన క్రియలకు మనం లెక్క అప్పగించి వాటి ప్రకారం ప్రతిఫలం పొందుతాం (1 కొరింథీ 5:10). దేవుడు మనపట్ల చేసిన కార్యాలకు కృతజ్ఞతగా మనం సత్క్రియలు చేయాలి. స్వార్థ ప్రయోజన వైఖరితో వాటిని చేయకూడదు.

చిక్కుకొనకుడి." దాస్యం అనే మాట అన్నప్పుడు భౌతికంగా ఒక యజమాని అధికారం కింద ఉండడం అని అర్థం స్ఫురిస్తుంది. గనుక ప్రత్యేక సమయం, ప్రత్యేక స్థలంలో ప్రత్యేక సంస్కృతికి దానిని వర్తింపచేయాలన్న భావన మనకు కలగవచ్చు. అయితే ఈ సందర్భంలో ఈ వచనం ఆత్మీయ దాస్యత్వమును గూర్చి తెలుపుతున్నది. (ధర్మశాస్త్ర ఆచారాల) ప్రత్యేక పరిస్థితులలో బంధింపబడి ప్రేమయందు ఒకనికొకడు దాసులైనవారిని గూర్చి ఈ వచనం పేర్కొంటున్నది (గలతీ 5:13).

### 2. మధ్యస్థ సందర్భం

అదే గ్రంథంలో ఉన్న వచనాలను గూర్చి తెలిపేది మధ్యస్థ సందర్భం. మత్తయి 24:40 లో దీనికి ఉదాహరణ చూడగలం. ఆ కాలంలో పొలంలో ఇద్దరు ఉంటారు, ఒకడు తీసుకుపోబడతాడు, మరి ఒకడు విడిచిపెట్టబడతాడు. ఈ సందర్భం అంత్యదినాన్ని గూర్చి తెలుపుతున్నది. ఎవరు ఎత్తబడతారు? ఎవరు విడిచిపెట్టబడతారు? సంఘం ఎత్తబడే సమయంలో నీతిమంతులు ఎత్తబడి, దుష్టులు విడువబడతారా? లేదా రెండవ రాకడ సమయంలో క్రీస్తు వెయ్యేండ్ల పాలన ఏర్పరచినప్పుడు దుష్టులు ఎత్తబడి, నీతిమంతులు విడిచిపెట్టబడతారా? అన్నదానికి సంబంధించిన ప్రశ్న ఇది. తక్షణ సందర్భం ఈ ప్రశ్నకు జవాబివ్వలేదు.

ఏది ఏమైనప్పటికీ మత్తయి 13:49 లో దీనికి జవాబు ఉన్నది. అంత్య దినములకు సంబంధించిన లేఖనంలో నీతిమంతులలో నుండి దుష్టులు వేరుపరచబడతారని రాసి ఉంది. అలా ఎవరు ఎత్తబడతారు, ఎవరు విడువబడతారు అనే ప్రశ్నకు మధ్యస్థ సందర్భం జవాబు ఇచ్చింది. ఈ లేఖనం రెండవ రాకడకు సంబంధించినది.

సందర్భాన్ని అర్థం చేసికొని దానిని కాపాడడానికి గ్రంథంలో ఉన్న ప్రతి వచన అధ్యయనం ఎంతో ప్రాముఖ్యమని మధ్యస్థ సందర్భం తెలియజేస్తున్నది. విద్యార్థి జవాబు నిమిత్తం మత్తయి 24 చదివినట్లయితే పై ప్రశ్నకు జవాబు కనుక్కోవడం చాలా కష్టం. అయితే మత్తయి 24వ అధ్యాయం వరకు కాక, పుస్తకం మొత్తాన్నీ చదివితే జవాబు అందులోనే ఉంటుంది.

### 3. సుదూర సందర్భం

సుదూర సందర్భం దైవ వాక్య అంతరంగిక దృఢత్వాన్ని గుర్తిస్తుంది. మన పరిశోధనలో ఉన్న వాక్య భాగానికి బైబిలు అంతటా దానికి సంబంధించిన లేఖనాలు ఉండడాన్ని గూర్చి ఇది స్పష్టీకరిస్తున్నది.

బైబిలులో ఉన్న ఇతర మారుమూల భాగాల ద్వారా కూడా వాక్యభాగాన్ని స్పష్టీకరించవచ్చునని సుదూర సందర్భం తెలుపుతున్నది. కృప, విశ్వాసం, లేక ప్రేమ వంటి ప్రత్యేక పదాల అధ్యయనం కొరకు అకారాధి పట్టిక సహాయంతో బైబిలులో చెదరి ఉన్న అన్ని లేఖనాలను వినియోగించవచ్చు. ఒక వచనం, లేక పదం ఇక్కడ దొరుకుతుందని తెలిపేదే అకారాది పట్టిక. అయితే ఆ పదం ఉన్న ప్రతి వచనాన్నీ అది పేర్కొంటుంది. అకారాది పట్టికలను గూర్చిన అధిక సమాచారం ఈ పుస్తకం ముగింపులో తెలియజేయబడింది.

ప్రవచన అర్థం, లేక "ముంగుర్తులు", "పోలికల" అవగాహనకు కొన్నిసార్లు ఆధునిక సూత్రాలకు సుదూర సందర్భాన్ని ఆశ్రయించాలి. పరిశుద్ధ స్థలం, అతి పరిశుద్ధ స్థలం, వేరుచేయు తెర హెబ్రీ 10:20 లో యేసుక్రీస్తు శరీరంతో పోల్చబడడమే దీనికి చక్కటి ఉదాహరణ.

సత్యవాక్యాన్ని సరిగ్గా విభజించే (2 తిమోతి 2:15) అన్వేషణలో సందర్భానుసారంగా అర్థం చెప్పడం ఎంతో ప్రాముఖ్యం. సిద్ధాంతపరమైన ప్రకటనలు చేసే సమయంలో తక్షణ మధ్యస్థ, సుదూర సందర్భాలను దృష్టిలో ఉంచుకోవాలి. మన సిద్ధాంతాలు వాక్యానుసారం కాకపోయినట్టయితే, మన అధ్యయనం నుండి వెలువడే సిద్ధాంతం ప్రశ్నార్థక మవుతుంది.

## C. తులనాత్మకంగా వివరణ ఇవ్వండి

అంశ విషయంలో ఉన్న భేదాలను విశ్లేషించడానికి లేఖనాన్ని లేఖనంతో పోల్చి, తద్వారా సరియైన వివరణ ఇవ్వగలమని సూచించే ఈ తులనాత్మక భావ సూత్రం దేవుని వాక్య అంతరంగ దృఢత్వంపై ఎక్కువ దృష్టి సారిస్తుంది.

కృప, దయ వంటి భావ సారూప్య అంశాలను, దేవుడు, సాతాను వంటి విభిన్న అంశాలను ఒకదానితో మరొకదానిని పోల్చడం ఎంతో ప్రాముఖ్యం. విభిన్న భావ సారూప్య అంశాలను సుదూర సందర్భంతో పోల్చినప్పుడు అనేక భాగాలుగా , కొన్నిసార్లు అసంఖ్యా భాగాలుగా చీల్చబడిన చిత్రాన్ని మనం కలుపుతున్నామన్నమాట. ఈ భాగాలను ఒకేచోట చేర్చడం ద్వారానే వేదాంత శాస్త్రం తయారు చేయబడింది.

## E. దైవ వ్యవహార పద్ధతులను పరిగణించండి

చరిత్రలో దేవుడు తన ప్రజలకు వేర్వేరు బాధ్యతలను అప్పగించిన కాలాలే 'యుగములు' అని పిలువబడుతున్నాయి. అంతేగాక యాజకులు మార్చబడినప్పుడు అవశ్యంగా యాజక ధర్మం కూడా మార్చబడుతుందని హెబ్రీ 7:12లో మనకు తెలియజేయబడింది. అంటే ఇవన్నీ బాధ్యతల వర్గీకరణకు సంబంధించిన చరిత్ర విభజనలు. విభిన్న చరిత్ర కాలాలలో విభిన్న బాధ్యతలను దేవుడు స్థిరపరిచాడని ఈ లేఖనం మనకు బోధిస్తున్నది.

**ఆదాము పతనం నుండి నాలుగు స్పష్టమైన యుగాలు ఉన్నాయి.**

### 1. ఆదాము పతనం నుండి ఐగుప్తు నిర్గమనం వరకు ఉన్న అన్యయుగం

ఆదికాండం నుండి యోబు గ్రంథం వరకు ఈ కాలం పూరించబడింది. క్రీ.పూ. 3900 నుండి క్రీ.శ. 1445 వరకు ఈ యుగం విస్తరించబడింది.

### 2. నిర్గమకాండం నుండి పెంతెకొస్తు వరకు ఉన్న యూదుల యుగం

ఆదికాండం నుండి యోబు మినహాయించి అన్ని పాత నిబంధన గ్రంథములలో ఇశ్రాయేలు యుగం కనబడుతున్నది. నాలుగు సువార్తలు, అపొస్తలుల కార్యాల వరకు ఈ యుగం విస్తరించబడింది. వెయ్యేండ్ల యుగానికి సంబంధించిన కొన్ని లేఖన భాగాలు పాత నిబంధనలో యెషయా 61-66; యెహెజ్కేలు 40-48 అధ్యాయాలలో కనబడుతున్నాయి.

క్రీ.పూ. 1445- క్రీ.శ 33 వరకు ఉన్న కాలం ఈ యుగంలో ఖచ్చితమైన సంవత్సరాలు. సంఘం ఎత్తబడే కాలం నుండి యేసుక్రీస్తు రెండవ రాకడ వరకు, అంటే మహాశ్రమల కాలం, దానియేలు 70వ వారంగా (దానియేలు 9:24-27) పిలువబడే సంఘటనలు కూడా ఈ యుగంలో ఉన్నాయి.

### 3. పెంతెకొస్తు నుండి సంఘం ఎత్తబడే వరకు ఉండే సంఘ యుగం

(మహాశ్రమల కాలం ఇశ్రాయేలు కాలమందు చివరి ఏడు సంవత్సరాలు. ఈ యుగం సంఘం ఎత్తబడినప్పటినుండి యేసుక్రీస్తు రెండవ రాక వరకు ఉంటుంది).

అపొ. కా. 2:28; పౌలు పత్రికలు; ప్రకటన 2-3 అధ్యాయాలలో సంఘ యుగం కనబడుతున్నది. ఇశ్రాయేలు యుగానికి అంతం పలికే మహాశ్రమల కాలం ప్రకటన 4-19 అధ్యాయాలలో వివరించబడింది.

క్రీ.శ. 33 లో ప్రారంభమైన ఈ యుగానికి సంఘం ఎత్తబడేంత వరకు ముగింపు ఉండదు.

### 4. రెండవ రాకడ నుండి ధవళ సింహాసన తీర్పు వరకు ఉండే వెయ్యేండ్ల యుగం

ప్రకటన 20వ అధ్యాయం, కొన్ని పాత, కొత్త నిబంధన లేఖనాలలో ఈ యుగ వివరాలను చూడవచ్చు.

మనిషికి దేవుడు నిర్ణయించిన వేరు వేరు యాజకత్వాలను ఆలోచించినప్పుడు యుగాలను స్పష్టంగా అర్థం చేసుకుంటాం. ఉదాహరణకు నిర్గమం తర్వాత ఇశ్రాయేలు జాతిగా ఏర్పడక పూర్వం మానవాళి అన్య యుగం (కాలం) లో ఉన్నది. ఈ కాలంలో ఒక కుటుంబంలో ఉన్న పెద్దలచే యాజకత్వం జరిపింపబడుట వలన కుటుంబ యాజకత్వంగా పిలువబడుచున్నది. నోవహు (ఆది 8:20), అబ్రహాము (ఆది 22:2), యోబు (యోబు 1:5) ఈ వాడుకను పాటించారు. తమ హృదయాలలో దేవునిచే వ్రాయబడిన "ధర్మశాస్త్రమును" (రోమా 2:15) వారు ఆచరించారు.

యూదులు ఐగుప్తును వదిలిన వెంటనే, ఇశ్రాయేలు యుగం (కాలం) ప్రారంభించబడి "లేవీయుల యాజకత్వముగా" పిలువబడే నూతన యాజకత్వానికి నాంది పలికింది. ఈ ప్రత్యేక పనికి లేవీ గోత్రం ఎన్నిక చేయబడింది. వంశావళిపై ఆధారపడిన ఈ యాజకత్వం లేవీ గోత్రికుడైన అహరోను కుటుంబానికి అప్పగించబడింది. ముందు ప్రత్యక్ష గుడారంలోనూ, ఆ తరువాత మందిరంలోనూ ఈ యాజకులు తమ విధులను కొనసాగించారు. దేవుణ్ణి ఆరాధించి, ఆయన వాక్య సందేశం అందించడం ఆ యుగ యాజకుల విధి. వారు జంతు బలులను అర్పించే సమయంలో మోషేకు దేవుడు సెలవిచ్చిన పద్ధతులు వినియోగించేవారు. వారు పాటించవలసిన నియమాలు నిర్గమ, లేవీ, సంఖ్యా, ద్వితీయోపదేశకాండములలో ఉన్నాయి. యేసుక్రీస్తు జన్మించే సమయానికి ఈ పద్ధతులు వక్రీకరింపబడి వాస్తవికత కన్నా అధిక ప్రాధాన్యత గల ఆచారాలుగా మారడం (హెబ్రీ 10:8) ఆసక్తికరం, విచారకరం.

25వ వంతు పైగా లేఖనం ప్రవక్తల గ్రంథంలో ఉండడం వల్ల ప్రవచన భావమనే దాన్ని మనం ఒక కోర్సుగా తీసుకోవచ్చు. అయితే పాఠంలో మన ఉద్దేశ నిమిత్తం మూడు సాధారణ సూచనలు పాటించాలి.

**1. ప్రవక్తే ఆ ప్రవచన భావం తెలుపుతున్నాడేమో చూడండి**

మొదటిగా యోహాను 2:19-21లో దేవాలయం గూర్చి యేసు చెప్పినట్టుగా ప్రవక్త తానే ప్రవచన భావాన్ని తెలుపుతున్నాడేమో గ్రహించండి.

> *"యేసు - ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదని వారితో చెప్పెను. యూదులు ఈ దేవాలయమును నలువది యారు సంవత్సరముల కట్టిరే: నీవు మూడు దినములలో దానిని లేపుదువా అనిరి. అయితే ఆయన తన శరీరమను దేవాలయమును గూర్చి ఈ మాటను చెప్పెను."*

ఇటువంటి ప్రవచనాల అర్థం చెప్పడం సులభం. కొన్ని శతాబ్దాల పాటు దేవుడు ఈ విషయంలో ఎటువంటి వ్యాఖ్య చేయకుండా ఉండడాన్ని గుర్తించాలి. యేసు, లూకా 4:18-21లో యెషయా 61:1-2 లను ఉదహరించి భావం తెలిపిన రీతిగా ఒకే వచన విషయాలను కొన్ని శతాబ్దాలపాటు ఆయన జాప్యం చేయవచ్చు.

**2. చారిత్రాత్మకంగా ఆ ప్రవచనం నెరవేర్చబడినది అనే విషయాన్ని తెలుసుకొనేందుకు ప్రయత్నించాలి**

దీనినిబట్టి భవిష్యత్తులో నెరవేరబోయే ప్రవచనాన్ని తెలుసుకొనే అవకాశం కలుగుతుంది.

ప్రవచన నెరవేర్పుకు పూర్వం (ఆది 6:2,12) కొన్ని సంవత్సరాల ముందు చెప్పబడిన నోవహు జలప్రళయ నియమం దీనికి ఒక ఉదాహరణ. ఇది నెరవేర్చబడినట్లు మనకు లేఖనం తెలుపుతున్నది (ఆది 7-8).

ప్రభువు అద్భుతంగా ఇశ్రాయేలును సమకూరుస్తాడని (జెకర్యా 9:14; మత్తయి 24:31) లేఖనం ప్రవచిస్తున్నది. ఇది ఇంకా నెరవేరలేదన్నది స్పష్టం. దీనిని లేఖనం నుండే కాక చరిత్ర నుండి కూడా తెలుసుకోగలం.

పవచనాలు నెరవేర్చబడితే అవి ఎప్పుడు నెరవేర్చబడ్డాయన్న దానిని తెలుసుకోవడానికి లౌకిక చరిత్ర పుస్తకాల వంటి బాహ్యా ఆధారాలను కూడా చూడాలి. లౌకిక చరిత్ర దైవావేశం వలన కలిగినది కానందువల్ల కొన్ని సందర్భాలలో దేవుని వాక్యంతో ఏకీభవించదన్న విషయం మరచిపోవద్దు. అయితే బైబిలు విద్యార్థి వాక్యాన్ని ఎల్లప్పుడు ఖచ్చితమైనదిగా అంగీకరించాలి.

**3. ప్రవచన భాషను గుర్తించండి**

యూదా గోత్రపు సింహముకు, దేవుని గొఱ్ఱెపిల్లకు (ప్రకటన 5), ప్రభువు సాదృశ్యంగా ఉండే అలంకారములను (ప్రకటన 13) మృగములాంటి ముంగుర్తులను ప్రవచనంలో మనం పరిగణించాలి. ప్రవచన భాష వివరణల నిమిత్తం మొట్టమొదటగా మనం బైబిలు వద్దకు వెళ్ళాలని ఇప్పటికి మీకు స్పష్టమై ఉండాలి.

ఊహ, భావం ఒకటి కాదన్న విషయాన్ని గుర్తుంచుకోండి. ప్రవచన భాష అర్థాన్ని ఊహించేందుకు ప్రయత్నించినప్పుడు అనర్థాలు కలుగుతాయి. వ్యక్తిగత ఊహలను సిద్ధాంతాలుగా మార్చడం మనిషికి చాలా తేలికైన పని. ఏది ఏమైనప్పటికీ నిర్ణీత సమయం వరకు (దాని 12:4,8-10) కొంత ప్రవచన భాష అర్థం కాదన్న విషయాన్ని మనం గుర్తించాలి.

# విభాగం 4
# నాలుగవ నియమం

నియమం 4. **దేవుని వాక్కును సవ్యంగా అన్వయించడం ద్వారా క్రైస్తవ జీవితం గడిపే ప్రయత్నం చేయండి**

యోహాను 7:12 లోని యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్ష ప్రకటన నుండి ఈ నియమం వెలువడుతున్నది. మనం వాస్తవంగా దేవుని వాక్యాన్ని తెలుసుకోవాలంటే ఆయన వాక్యాన్ని ఆచరించేందుకు సంసిద్ధులంగా ఉండాలి. దేవుని వాక్య అధ్యయనంలో అవసరమైన మేధా సంబంధమైన ఆవశ్యకత చుట్టూ ఈ నియమం పరిభ్రమిస్తున్నది. మన స్వార్థాన్ని, అభిప్రాయలను పక్కన పెట్టి యథార్థంగా మనం ఆత్మ దేవుని వెలిగింపు కోరాలి (1 కొరింథీ 2:14). ఈ నియమ అన్వయనానికి ఆత్మ పరిశోధన, అంటే ఉద్దేశాల పవిత్రతను సమీక్షించుకోవడం అవసరం (2 కొరింథీ 13:5).

వ్యక్తిగత అహం, దురభిప్రాయాలు పెట్టుకొని వాటికి సంబంధించిన బైబిలు రుజువు కొరకు వెదకడం మనకు సులభం. అధికారంలో ఉన్న వ్యక్తి హత్య, వ్యభిచారం ఆమోద యోగ్యమని నిరూపించడానికి కొంతమంది ఈ లేఖనాన్ని ఉపయోగించేందుకు ప్రయత్నించవచ్చు. వ్యభిచారం, హత్య దేవునికి అంగీకారం కాదని నిరూపించడానికి మనం తరువాతి అధ్యాయం చదివి, దానిని పది ఆజ్ఞలతో పోల్చాలి (నిర్గమ 20:1–17). దావీదు పశ్చాత్తాపపడినప్పుడు దేవుడు తన కృపను చూపించినందువల్లనే అతడు రాజుగా కొనసాగాడు (కీర్తన 51).

## A. సరియైన అన్వయానికి ఆధారం సరియైన వివరణే

దేవుని వాక్య సరైన అన్వయం సరైన భావం నుండే రావలసి ఉంది. ఒక వచనానికి అనేక అన్వయాలు ఉండవచ్చును గాని సరైన భావం మాత్రం ఒకటే ఒకటి ఉంటుంది. ఉదాహరణకు 1 తిమోతి 3:1–7 లో సంఘ అధ్యక్షునికి ఉండాల్సిన అర్హతలు తెలుపబడ్డాయి. ఆ పదవి నాశించే వారికి అవసరమైన యోగ్యతలని దాని భావం. అధ్యక్షుడు కొత్తగా చేరినవాడు కాకూడదనీ, అలాగే సంఘంలో ఉన్న నాయకులు పరిపక్వ లక్షణాలు కలిగి ఉండాలన్నదే దీని అన్వయం.

యథార్థంగా, జాగ్రత్తగా చెప్పబడిన నియమ నిబంధనలను ఒక వ్యక్తి వాడడమే వాక్యాన్ని సరిగ్గా అన్వయించడం. విశ్వాసం, కృపల యందు ఆధారపడిన దైవ సంబంధ ఉద్దేశం నిమిత్తమే వ్యక్తి జ్ఞానాన్ని కోరుకోవాలి. మనలో ఉన్న పరిశుద్ధాత్మ ద్వారా మనం యేసుక్రీస్తును వెదికాం.

నియమ నిబంధనల జీవితం కాక నీతివంతమైన జీవితం, ప్రతి విషయంలో క్రీస్తు వైఖరులను కలిగి ఉండే నిమిత్తం విద్యార్థి దేవుని వాక్యంతో ఏకీభవించినప్పుడు ఆ లేఖన భాగం అతనికి స్పష్టమవుతుంది.

## B. సరియైన వివరణకు ఐదు మెట్లు

1వ మెట్టు : ఆధ్యాత్మిక సూత్రాల సరియైన భావం, స్మరణ, అవగాహన నిమిత్తం ప్రార్థించు.

2వ మెట్టు : తీసుకొన్న లేఖనాన్ని సరిగ్గా, సంపూర్ణంగా అర్థం చేసికొనేందుకు ప్రయత్నించు. దీని నిమిత్తం ఆ పదానికి సంబంధించిన వచనాలను, వచనాలకు సంబంధించిన, పేరాగ్రాఫ్‌కు సంబంధించిన అధ్యాయాలను, అధ్యాయాలకు సంబంధించిన పుస్తకాలను చదవాలి (2 తిమోతి 2:15).

3వ మెట్టు : ఆ లేఖన భాగంలోని భావం నుండే వచ్చే ఆత్మీయ సూత్రాన్ని నిర్ధారించే ఆధ్యాత్మిక సూత్రం, సంస్కృతులను, కాల పరిమితులను మించి ఉంటుంది. ఉదాహరణకు, లైంగిక అనైతికత (వివాహం వెలుపల శారీరక సంబంధం) అన్ని కాలాల సంస్కృతులలో పాపమే. లైంగిక అనైతికతకు దూరంగా ఉండడమే ఆధ్యాత్మిక నియమం (రోమా 13:8–10).

4వ మెట్టు : వాక్య నియమాన్ని ఉల్లంఘిస్తున్నామో, లేదో పరిశీలించుకొని ఆ తప్పిదం నుండి సరిచేయబడడానికి దేవునికి నిన్ను నీవు అర్పించుకో. ఇందుకోసం మన తప్పును యథార్థంగా గుర్తించి (1 యోహాను 1:9) విశ్వాస నడకను నూతన

### 3. పక్షపాతం

పక్షపాతం వాక్య అవగాహనకు మూడవ అవాంతరం. వ్యక్తిగత కోరికల దురభిప్రాయాలపై ఆధారపడే పక్షపాతం ఇది. ఇలా నాకిష్టం లేదనే ప్రతికూల వైఖరిని కలిగిస్తుంది. అలాంటి వైఖరి బలంగా ఉంటే దేవుని వాక్య భాగాలను అది వక్రీకరించవచ్చు.

జాతీయత వంటి వైఖరులకు బైబిలు విరుద్ధమన్నది స్పష్టమైనప్పటికీ, వ్యక్తి దురభిప్రాయాల నిమిత్తం కొందరు వాక్యాన్ని వాడుకోవడం విచారకరం.

> *"క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు. ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు. దాసుడని స్వతంత్రుడని లేదు పురుషుడని స్త్రీ అని లేదు. యేసుక్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు.* (గలతీ 3:27-29).

దేవుడు పక్షపాతి అయినట్లయితే ఏ అన్యుడు (యూదేతరుడు) రక్షింపబడడు.

### 4. దృఢత్వ లేమి

మనం వాక్యానికి అర్థం చెప్పినపుడు కొన్ని ఆధ్యాత్మిక ఆచరణలలో మనకు దృఢత్వం లోపిస్తే మనం తప్పుడు అర్థాలు ఇచ్చే అవకాశముంది.

#### a. స్థిరమైన స్వసమీక్ష, ఒప్పుకోలు కలిగి ఉండే అభ్యాసం

*"మీరు విశ్వాసము గలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడని"* 2 కొరింథీ 13:5లో చెప్పబడింది. మన క్రియలనే కాక మన ఉద్దేశాలను కూడా దేవుని యెదట ఉంచి ఆయన ప్రమాణాలకు తగిన విధంగా ఉన్నాయో లేమో చూసుకోవాలి. మనం తప్పిపోయామని గుర్తించినప్పుడు మన తప్పిదాన్ని దేవుని యెదుట ఉంచి పవిత్రులం కావాలి. 1 యోహాను 1:9 ప్రకారం *"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతి మంతుడు గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును."*

ఈ అభ్యాసమును కొనసాగించకపోతే దేవుని వాక్యాన్ని వక్రీకరించి తప్పుగా అర్థం చెప్పే శారీరకతకు మనలను నడిపిస్తుంది.

#### b. స్థిరమైన ప్రార్థన అభ్యాసం

మత్తయి 7:7-8 ప్రకారం *"అడుగుడి మీకియ్యబడును వెదకుడి మీకు దొరకును తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతి వాడును పొందును, 'వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును.'* వాక్య అవగాహన, దానిని ఆచరణలో ఉంచే నిమిత్తం మనం నిత్యమూ ప్రార్థించాలి.

ఈ అభ్యాసంలో మనం తప్పిపోతే ఎవరి వాక్యానికైతే భావం చెప్పడానికి ప్రయత్నిస్తున్నామో ఆ వ్యక్తితో సహవాసాన్ని కోల్పోతాం.

#### c. స్థిరమైన అధ్యయన అభ్యాసం

దేవుని వాక్యాన్ని శ్రద్ధగా చదివే విషయంలో మనం జాగ్రత్త కలిగి యుండాలి. 2 తిమోతి 2:15 లో మనకు ఇలా చెప్పబడింది, *"దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనబరచు కొనుటకు జాగ్రత్తపడుము."*

స్థిరమైన బైబిలు అధ్యయన అభ్యాసం లేకపోతే వాక్య సందర్భాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేని పొరపాటు చేస్తాం.

### 5. తప్పుడు క్రమం

మనం అర్థం చెప్పే క్రమం కూడా ఖచ్చితత్వానికి అవాంతరం కాగలదు. వాక్య భాగానికి సంబంధించిన మన మౌలిక నిర్ణయాలు మన అవగాహన క్రమాన్ని ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు, బైబిలు అంతా దైవావేశం వలన కలిగినదని మనం నమ్మకపోతే (2 తిమోతి 3:16-17) అద్భుతాలను శాస్త్రీయ హేతువాదంతో ముడిపెట్టే ప్రమాదం కలుగకమానదు. బైబిలులో వ్రాయబడినదంతా వాస్తవమని మనం విశ్వసించినప్పుడు అద్భుతాలను చరిత్రలో దైవ జోక్యాలుగా మనం ఇతరులకు తెలుపగలం.

*చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మిక యుంచుము, నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము; అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును"* (సామెతలు 3:5,6) అనే వాక్యాన్ని గూర్చి ఆలోచిద్దాం.

1. అన్వయం నిమిత్తం దైవ బలంపై ఆధారపడడంలో తప్పిపోవడం.
2. దేవుని సత్య విరుద్ధమైన వైఖరులను, క్రియలను మార్చుకోవడం విషయంలో కఠినత్వం ప్రదర్శించడం.
3. సత్య నియమాలకు అవిధేయులు కావడం.
4. లోక ప్రమాణాలను అనుసరించే ఒత్తిడికి లోను కావడం.
5. దేవుని వాక్యాన్ని నీ జీవితానికి అన్వయించుకోవడంలో శ్రద్ధ చూపకపోవడం.
6. పాపాన్ని చట్టబద్ధంగా, లేక ఉనికిలో లేనిదిగా పరిగణించడం.
7. యుక్తమైన నిర్ణయాలకు భావోద్రేకాలను ప్రత్యామ్నాయంగా చేయడం.
8. అహంకారం, పక్షపాతం, సోమరితనంతో ఆలోచనను వక్రీకరించుకోవడం.

అధ్యాయం 5

# దైవ వ్యక్తిత్వ సిద్ధాంతాలు

# విభాగం 1

## త్రిత్వం

### A. త్రిత్వ వర్ణన

తండ్రిగా (యోహాను 6:27), కుమారునిగా (యోహాను 1:1), పరిశుద్ధాత్మునిగా (అపో.కా. 5:3–4) అద్వితీయ సత్య దేవుడు (ద్వితీ 4:35, 6:4; కొరింథీ 8:4–6; ఎఫెసీ 4:3–6); యాకోబు 2:19) తనను తాను బయలుపరచుకొన్న విషయాన్ని మనం స్థిరపరచగలమన్నది స్పష్టం. ఆయన అంతరంగ స్వభావ క్రియలపై మనకు ఖచ్చితమైన అవగాహన లేదు.

దేవుడు దేవుడైయుండి (రోమా 11:33) మన సంపూర్ణ జ్ఞానానికి మించినవాడు కావడం వల్ల త్రిత్వం విషయంలో ఒక పరిపూర్ణ సమగ్ర నిర్వచనం ఇవ్వడం కష్టమైన పని. ఆయనకు ఇష్టులుగా ఉండేందుకు మన క్రైస్తవ నడక విశ్వాస నడకగా మారాలి (హెబ్రీ 11:6). ఏదో ఒక మార్గం ద్వారా పరలోకాన్ని, దేవుణ్ణి తెలుసుకొని అర్థం చేసుకోగలిగితే వెలిచూపు వలన మనము నడవవచ్చు. "ఒక దినము ఆయనను మనము సంపూర్ణంగా ఎరుగుదుము" (1 కొరింథీ 13:12). అయితే ఇప్పటికి మాత్రం మనకు అర్థం కాని దానిని విశ్వాసంతో అంగీకరించాలి. త్రిత్వానికి కోడిగుడ్డు ఒక ఉదాహరణ. దానికి పై పెంకు, పచ్చసొన, తెల్లటి సొన అనే మూడు వేరు వేరు భాగాలున్నాయి. అయినప్పటికీ అవి మొత్తమూ కలిసి ఒకే గుడ్డు.

త్రిత్వ సభ్యులకు మూడు పాత్రలు కలవన్న విషయాన్ని స్పష్టంగా స్థిరపరచగలం. దేవుడు ప్రణాళిక రూపొందించేవాడు (అపో.కా. 2:33). ప్రణాళికను నెరవేర్చేవాడు కుమారుడు (యోహాను 5:36), దానిని బయలుపరచేవాడు పరిశుద్ధాత్ముడు (యోహాను 16:13). వారి విభిన్న పాత్రలను అధ్యయనం చేసేటప్పుడు త్రిత్వాన్ని విభజించడానికి ప్రయత్నించకూడదు. దేవుడు మాత్రమే కలిగి ఉండగలిగిన లక్షణాలను తండ్రి కుమార పరిశుద్ధాత్ములు కలిగి ఉన్నారు.

ఈ సత్యం మనకెన్నటికీ సమస్య కాకూడదు. మోటారు వాహన అంతరంగ నిర్మాణం మనం గ్రహించలేకపోవచ్చు. అయితే ఇంజన్ స్టార్టు చేసి మన గమ్యానికి చేరడం ద్వారా వాటి ఫలితాలను మనం చూస్తాం. ఆయన సృష్టించిన వాటిని బట్టి (రోమా 1:20) దేవుని స్వభావ ఫలితాలను మనం చూడగలం.

### B. ఋజువు

ముందు చెప్పినట్టు తండ్రి కుమార పరిశుద్ధాత్ములు "దేవుడు"గా పిలువబడడంలోనే త్రిత్వ రుజువు మనకు కన్పిస్తున్నది. దేవుడు మాత్రమే కలిగి ఉండగలిగిన లక్షణాలు, దేవుడు మాత్రమే చేయగలిగిన పనులను తండ్రి కుమార పరిశుద్ధాత్ములు చేయగలిగినప్పుడు "ముగ్గురు" అద్వితీయ దేవుడన్న విషయం మనకు స్పష్టమవ్వాలి.

4 వ అధ్యాయంలో "దైవిక లక్షణ ఆధారంగా అర్థము చెప్పడం" అనే మొదటి భాగంలో దైవ లక్షణమును పరిచయం చేశాను. ఇప్పుడు దైవ లక్షణాల వివరణను విస్తరించి త్రిత్వంలో ఉన్న ఒక్కొక్క సభ్యునికీ ఒక్కొక్క లక్షణానికీ ఉన్న సంబంధాన్ని చూద్దాము.

### C. దైవసారాంశం యొక్క పది లక్షణాలు

తండ్రిని గూర్చి చెప్పే వచనాలకు [ ], కుమారుని గూర్చిన వచనాలకు { }, పరిశుద్ధాత్ముని వచనాలకు ( ) గుర్తులు ఇవ్వబడినాయి.

#### 1. సార్వభౌమత్వం

దేవుడు సార్వభౌముడు అంటే రాజు. తన ఇష్టం చొప్పున చేసేవాడు [దాని 4:17; 1 తిమోతి 1:17; కీర్తన 47:27], {ప్రకటన 19:16; యోహాను 5:21; జెకర్యా 4:6; 1 పేతురు 4:14; 1 కొరింథీ 12:11}.

"పరిమిత పరిధిలో అత్యున్నత అధికారాన్ని వినియోగించడమే" సార్వభౌమాధికారం. బాహ్యాధికారానికి లోను కాని దేవునికి సర్వసృష్టిపై అత్యున్నత అధికారం ఉంది. ఆయన సృష్టికర్తే, సృష్టం కాదు [రోమా 1:20,25].

తన స్వంత ప్రణాళిక, స్వంత నియమాలు, స్వంత నిర్ణయాలను స్థిరపరచే అధికారం దేవునికి ఉన్నది. క్లుప్తంగా చెప్పాలంటే ఆయన ఉద్దేశాలను గ్రహించడం కష్టం. ఆయనకు తన ఇష్టమొచ్చిన రీతిలో పనిచేసే అధికారం ఉంది.

దేవుడు వివిధ స్థలాలలో విభిన్న తీవ్రతలలో లేడన్న విషయాన్ని ఈ లక్షణం నుండి చూడగలం [కీర్తన 139:7-17]. కొందరి పట్ల ఎక్కువ శ్రద్ధను మరి కొందరి పట్ల తక్కువ చూపేవాడు కాదు. ఆయన సర్వవ్యాప్తి. అనగా ఒకే సమయం ఒకటికన్నా ఎక్కువ స్థలాల్లో తన్నుతాను ప్రత్యక్షపరచుకొనగలడని దీని అర్థం.

## 8. సర్వజ్ఞాని - సర్వమూ తెలిసినవాడు

దేవుడు సర్వజ్ఞాని. అనగా భూత, వర్తమాన, భవిష్యత్ కాలమును ఎరిగినవాడు [కీర్తన 139:1-6, హెబ్రీ 4:13; యోహాను 2:24, 25; 18:41; మత్తయి 9:40; 1 కొరింథీ 2:11; యెషయా 11:2].

వాస్తవాలనే కాక శక్యమైనవాటి పర్యవసానాలను కూడా ఆయన ఎరిగినవాడు. మన నిర్ణయం జీవితాంతం మనపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో ఆయనకు తెలుసు. ఆయన నిత్య ప్రణాళికలో ఇవన్నీ ఉన్నాయి (రోమా 8:28-30).

## 9. నిత్యుడు - మారనివాడు

దేవుడు నిత్యుడు. అనగా ఆయన గుణ లక్షణాలలో ఎటువంటి మార్పు ఉండదు [యాకోబు 1:17; హెబ్రీ 6:17; మలాకీ 3:6; హెబ్రీ 13:8; 1 కొరింథీ 12:4; ఎఫెసీ 1:13].

దేవుడు ఎల్లప్పుడూ చెప్పినది చేస్తాడు గనుక ఈ లక్షణం మానవాళికి ప్రయోజనకరమైనది. “కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు” (రోమా 8:10) అని ఆయన చెప్పినందున ఆయన మనస్సు మారదు. ఆయన తన మనస్సు మార్చుకొనడన్న సంపూర్ణ నిశ్చయత మనం కలిగి యుండవచ్చు. యేసుక్రీస్తును విశ్వసించిన వారికి నిత్యజీవం వాగ్దానం చేయబడినందువల్ల ఆయన తన సువార్తను మార్చడని మనకు తెలుసు (యోహాను 3:16). ఒకవేళ దేవుడు తన వాగ్దానాన్ని మీరితే అప్పుడు ఆయన అబద్ధకుడై తద్వారా అనీతిమంతుడవుతాడు (హెబ్రీ 6:17-18).

విశ్వంలో ఉన్న సమస్తమూ మార్పు చెందుతుంది. దేవుడు మాత్రమే నిత్యుడు. అందునిమిత్తమే ఆయన మన ఆత్మలకు “లంగరు” (హెబ్రీ 6:19) కాగలడని నిరీక్షిస్తున్నాం.

## 10. సత్యవంతుడు

దేవుడు సంపూర్ణంగా సత్యవంతుడు [ద్వితీ 32:4; యోహాను 7:28; 17:3]. {యెహె 14:5; 1 యోహాను 5:20}, (1 యోహాను 5:7,8, 4:6, యోహాను 14:17, 15:26, 16:13).

దేవుడు చెప్పే ప్రతి మాటా సంపూర్ణంగా విశ్వసనీయమైనదని ఈ లక్షణము మనకు తెలుపుచున్నది (సంఖ్యా 23:19). దేవుడు అబద్ధమాడడం అసంభవం (తీతు 1:2).

దేవుడు యేసుక్రీస్తు అనే వ్యక్తిలో ప్రత్యక్షం కావడం సత్యం (యోహాను 14:6). చరిత్ర అంతటిలో సత్యం భావనగా, మనుషులు సత్యాన్ని ఒక ప్రకటనగా లేక నియమంగా మాత్రమే వెదికారు. అందునిమిత్తమే మనుష్యులు సత్యమని యెంచిన దానిని యేసుక్రీస్తు మాటలతో సరిపోల్చాలి (1 తిమోతి 6:3).

# విభాగం 2

## దైవ నామములు

**ఉపోద్ఘాతము:**
లేఖనాలలో దేవునికి ఉన్న నామాలపై ఈ భాగం దృష్టి నిలుపుతున్నది. హెబ్రీ, గ్రీకు భాషలలో దేవునికి ఇవ్వబడిన వేరు వేరు పదాలు ఆయన స్వభావం, లేదా వ్యక్తిత్వాలను గూర్చిన ప్రత్యేక అంశాలు తెలియజేయడానికి వాడబడ్డాయి.
అవగాహన విషయంలో ఎలాంటి సహాయం లేకుండా, ఉచ్ఛారణ ఆధారంగా కొన్ని హెబ్రూ, గ్రీకు పదాలు వేరే భాషలోకి అనువదింపబడ్డాయి. హెబ్రూ, గ్రీకు, ఇతర అనువాదాలలో ఉన్న వాస్తవికమైన పేర్లు తెలుసుకొనేందుకు ఈ అధ్యయనం విద్యార్థికి దోహదపడుతుంది.

## A. హీబ్రూ నామములు

### 1. దేవుడు
హెబ్రూ పదం ఎలోహీము (అది 1:1). పాత నిబంధనలో ఈ పదం 2,500 సార్లు పైగా కన్పిస్తుంది. దైవ స్వభావమంతా ఈ పదమందు ఇమిడియున్నందున ఆయన గుణ లక్షణాలన్నిటినీ ఇది తెలుపుతుంది. చాలాసార్లు తండ్రిని ఉద్దేశించి ఈ పదం ఉపయోగించ బడినప్పటికీ త్రిత్వం దేవుడైనందున కుమారుడు, పరిశుద్ధాత్ముని వర్ణించడానికి కూడా ఈ పేరు వాడబడినట్లు విద్యార్థి గమనించాలి.
'రాచరిక బహువచనంగా పండితులచే నిర్వచింపబడిన ఎలోహీము బహువచన పదం (ఒకటికన్నా ఎక్కువ) దేవునిఅనంతమైన ఘనతను తెలుపుతున్నది. ఈ పదం బహువచనమైనప్పటికి దేవుని అద్వితీయునిగా చూపే (ద్వితీ 6:5) ఏకవచన క్రియలు కూడా వాడబడ్డాయి.
దేవుని గూర్చి అదనపు సమాచారాన్నందించి ఆయనకు మరొక పేరు అయిన ఎలోహిమ్‌కు తరచు మరొక పేరు కూడా జత చేయబడింది.

#### ఎ. సర్వశక్తుడైన దేవుడు
"ఏల్ షద్దాయి" యొక్క సాధారణ అనువాదమే "సర్వశక్తుడైన దేవుడు." ఎలోహిమ్ యొక్క సంక్షిప్త రూపమే 'ఏల్' తన ప్రజలపై దేవుడు కుమ్మరించిన దీవెనలను తెలిపేందుకు ఈ పదం తరచుగా వాడబడింది.

లేఖనములు – ఆది 17:11, 28:3, 35:11, 43:14, 48:3, 49:25; నిర్గమ 6:3; సంఖ్యా 24:4,16; రూతు 1:20,21; యోబు 5:17, 6:4, 8:3,5, 11:7, 11:7, 13:3, 15:25, 21:15, 20, 22:3,17,23,25,26, 24:1, 27:2,10,11,13, 29:5,31,35, 32:8, 33:4, 34,10,12, 35:13, 37:23, 40:2; కీర్తన 68:14, 91:1; యెషయా 13:6; యెహె 1:24, 10:5; యోవేలు 1:15.

#### బి. మహోన్నతుడైన దేవుడు
అన్ని విషయములలో దేవుని అత్యున్నతంగా చాటే ఏల్ ఎలోన్ యొక్క సాధారణ నామమే "మహోన్నతుడైన దేవుడు."

లేఖనములు – అది 14:19, 19,20,22, 40:17; సంఖ్యా 24:16; ద్వితీ 26:19, 28:1, 32:8; యెహోషువ 16:5; 2 సమూ 22:14; 1 రాజులు 9:8; 2 రాజులు 15:35, 18:17; 1 దిన 7:24; 2 దిన 7:21, 8:5, 23:20, 27:3, 32:30; నెహెమ్యా 3:25; కీర్తన 7:17, 9:2, 18:13, 21:7, 46:4, 47:2, 50:14, 57:27, 63:11, 77:10, 78:17,35,56, 82:6, 83:18, 87:5, 89:27, 91:1,9, 92:1, 97:9, 107:11; యెషయా 7:3, 14:14, 36:2; యిర్మీయా 20:2, 36:10; విలాప 3:35,38; యెహెజ్కేలు 9:2, 41:7, 42:5.

## B. గ్రీకు నామములు

### 1. దేవుడు (GOD)

“దేవుని”కి వాడబడిన గ్రీకు పదం “థియోస్.” హెబ్రూ పదమైన “ఎలోహిమ్” వలె దేవుని లక్షణాలన్నిటినీ ఒకేసారి ఇది తెలుపుతున్నది. సెప్టువజెంట్ (హెబ్రూ పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదం) నందు ఎలోహీమ్‌ను అనువదించడానికి ఈ పదం ఎక్కువగా ఎన్నుకొనబడింది.

ఆది 1:1 కి సాదృశ్యమైన యోహాను 1:1 నందు ఎలోహీమ్‌కు బదులు థియోస్ వాడబడడమే కాక వాటి స్పష్టమైన సంబంధాన్ని ఇది తెలుపుతున్నది.

### 2. ప్రభువు (LORD)

ప్రభువుకు వాడబడిన గ్రీకు పదము “కురియోస్”. క్రొత్త నిబంధనలో 700 సార్లుకు పైగా వాడబడిన ఈ పదం ఆయన అధికారాన్ని సార్వభౌమత్వాన్ని చూపిస్తుంది. ఈ పదాన్ని గౌరవ పదంగా కూడా వాడవచ్చు.

థియోస్, ఎలోహిమ్ రెండూ ఒకే అర్థాన్నిస్తున్న విషయాన్ని మనం ముందే గ్రహించాం. కురియోస్ యావే కూడా ఒక విషయంలో సమానమైన విషయాన్ని మనం చూద్దాం. “ప్రభువు పేరిట వచ్చువాడు స్తుతింపబడును గాక” అని మార్కు 11:9 లో ఉన్న వచనం కీర్తన 118:26 నుండి ఉదహరించపబడింది. కీర్తన 118 లో వాడబడిన హెబ్రూ పదం యావే. ఇక్కడ అదే కురియోస్‌గా అనువదించబడింది.

### 3. యజమానుడు (MASTER)

కొన్నిసార్లు ఈ పదము “ప్రభువు”గా అనువదించబడినప్పటికీ (లూకా 2:29; అపొ.కా. 4:24) డెస్పోడిస్ అనే పదం సామాన్య అనువాదమే “యజమానుడు.” కురియోస్‌లో నొక్కి చెప్పబడిన అధికారం సార్వభౌమత్వ భావంకన్నా “యాజమాన్యమనే” పదం నొక్కి చెప్పబడింది. లేఖనాలు – 1 తిమోతి 6:1,2; 2 తిమోతి 2:21, తీతు 2:9, 1 పేతురు 2:18, 2 పేతురు 2:1, యూదా 1:4, ప్రకటన 6:10.

# విభాగం 3
## తండ్రియైన దేవుడు (పితృ శాస్త్రము)

### A. ఆయన వ్యక్తిత్వం

తనను తాను వెల్లడిచేసుకొనేందుకు వాక్యములో ఆయన వాడిన పదాలను పరీక్షించడమే తండ్రిని వర్ణించడానికి ఉత్తమమైన మార్గం. మనం ముగించిన త్రిత్వ అధ్యయనంలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు ముగ్గురికీ ఒకే లక్షణాలు ఉన్నాయని గమనించాం. ఇప్పుడు మన పరలోకపు తండ్రిని వర్ణించడానికి బైబిలు ఉపయోగించే వివరణాత్మక పదాలను పరిశీలిద్దాం.

తండ్రి కుమార పరిశుద్ధాత్మల మధ్య బేధాలున్నప్పటికి దేవుడు అద్వితీయుడనే (ద్వితీ 6:4) విషయాన్ని గమనించండి. లేఖనాలలో త్రిత్వంలో ఏ వ్యక్తిని గూర్చి చెబుతున్నారో తెలుసుకోవడం చాలాసార్లు కష్టం. దేవుని వేరుపరచలేం, లేదా విభజించలేం (యోహాను 10:30, 14:9). గనుక ఈ సమస్యను ఊహించి అవగాహన చేసుకోవాలి. తండ్రి వ్యక్తిత్వ పరీక్షలో ఆయన పట్ల మన అవగాహనను పెంచి ఆయన వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకునే లేఖనాలు, పదాలు ఎంపిక చేయబడ్డాయి.

"నా" లాంటి వివరణాత్మక పదం "తండ్రి" అనే పదంతో వాడబడింది. తండ్రి వ్యక్తిగత స్వభావాన్ని తెలియజేయడానికి ఇలా జరిగింది. "మీ", "ఆయన యొక్క", "ఆమె యొక్క" పదాలు "తండ్రికి" జత చేసినపుడు అవి కూడా వ్యక్తిగత సంబంధాన్నే తెలుపుతున్నాయి. "మా", "మీ", "వారి" వంటి బహువచన పదాలు వాడబడినప్పుడు, అవి సామూహిక సంబంధాన్ని తెలుపుతున్నాయి.

### B. తండ్రి వ్యక్తిత్వం ఈ క్రింది విధంగా వర్ణించబడింది

1. **"సర్వశక్తుడు"** అంటే దీవించే శక్తిని, సామర్థ్యాన్ని తెలుపుతున్నది. ఆది 49:25; సంఖ్యా 24:4,16; రూతు 1:20,21; యోబు 5:17, 6:4,14, 8:3,5, 11:7, 13:3, 15:25, 21:15,20, 22:3,17,23,25,26, 23:16, 24:1, 27:2, 10,11,13, 29:5, 31:2,35, 32:8, 33:4, 34:10,12, 35:18, 37:23, 40:2; కీర్తన 68:14, 91:1; యెషయా 13:6; యెహెజ్కేలు 1:24; యోవేలు 1:15; ప్రకటన 1:8
2. **"పురాతన కాలములు"** ఆయన నిత్య స్వభావానికి గుర్తు. దానియేలు 7:9, 13, 22
3. తన నిత్యత్వ స్వభావమునకు సూచన **"నిత్యుడగు తండ్రి."** ఆది 21:33; యెషయా 40:28
4. **"నమ్మదగిన దేవుడు"** – తన మారని ప్రేమ స్వభావానికి గుర్తు. ద్వితీ 7:9
5. **"మహిమగల తండ్రి"** – మహిమ తన యొద్ద నుండి వస్తుందనడానికి గుర్తు. ఎఫెసీ 1:17
6. **"కనికరము గల తండ్రి"** – తన సాటిలేని కృపకు గుర్తు. 2 కొరింథీ 1:3
7. **"మహోన్నతుడైన దేవుడు"** – విశ్వమందు అత్యున్నత స్థానం కలిగినవాడు అనడానికి గుర్తు. ఆది 14:18,19,20,22; కీర్తన 57:2, 78:35; హెబ్రీ 7:1
8. **"అన్యాయము చేయని విశ్వసనీయ దేవుడు"** – ఆయన ఎన్నడూ తప్పు చేయడనడానికి గుర్తు. ద్వితీ 32:4
9. **"మహిమాన్వితుడైన దేవుడు"** – తన దివ్య స్వభావానికి గుర్తు. కీర్తన 29:3; అపో.కా. 7:2.
10. **"దేవుళ్ళకు దేవుడు"** – విశ్వమందు మతాలుగా పిలువబడే వాటిలోని దేవుళ్ళకే దేవుడనడానికి గుర్తు. ద్వితీ 10:17, కీర్తన 136:2, దాని 2:47, 11:36.
11. **"సమాధాన దేవుడు"** – దేవుడు జగడం కోరడనడానికి గుర్తు. రోమా 15:33, 16:20; ఫిలిప్పీ 4:9, 1 థెస్స 5:23,; హెబ్రీ 13:20.
12. **"సజీవులకు దేవుడు"** – తన నిత్యత్వ స్వభావానికి గుర్తు. మత్తయి 22:32, మార్కు 12:27, లూకా 20:38.
13. **"ఉన్నత దేవుడు"** – సత్యం నిర్వచించగల దేవుడు ఆయన ఒక్కడే అన్నదానికి గుర్తు. కీర్తన 31:5, యెషయా 65:16.
14. **"మహా భయంకరమైన దేవుడు"** తన దైవత్వానికి, రాజరికానికి గుర్తు. ద్వితీ 7:21; నెహెమ్యా 1:5, దానియేలు 9:4.

## C. తండ్రి పాత్ర

భూమ్యాకాశముల పునాదులు వేయబడక పూర్వమే ప్రణాళిక రూపించబడి స్థిరపరచడనే త్రిత్వంలో తండ్రి యొక్క పాత్ర (ఎఫెసీ 1:11, 3:11).

## D. తండ్రి పాత్ర ఈ క్రింది విధంగా వర్ణించబడింది

1. **"శిల్పి"** – అంతరంగ బాహ్య ఒత్తిడులను పరిశీలించి నిర్మాణంలో ఒకదానితో మరొకదానికున్న సంబంధాన్ని రూపించగల సామర్థ్యం. హెబ్రీ 11:10.
2. **"నిర్మాణకుడు"** – ప్రణాళికను వాస్తవికతలోకి తెచ్చే సామర్థ్యం. హెబ్రీ 3:4, 11:10.
3. **"కనికరము దయగలవాడు"** – మానవాళి పట్ల తనకున్న సహనం. నిర్గమ 34:6.
4. **"నిస్సహాయులకు రక్షణ"** – దరిద్రులను దూషించే శక్తిమంతుల పట్ల తనకున్న అయిష్టత. యెషయా 25:4.
5. **"సదాకాలము రాజు"** – తన శాశ్వత సార్వభౌమత్వం. యిర్మీయా 10:10.
6. **"జ్యోతిర్మయుడు"** – లోకము వెలిగించుటకు వరములనిచ్చేవాడు. యాకోబు 1:17.
7. **"కనికరము చూపు తండ్రి"** – యేసుక్రీస్తునువిశ్వసించేవారికి ఆయన ఇచ్చే ఆత్మీయ వరం. హెబ్రీ 12:9.
8. **"ఆత్మలకు తండ్రి"** – యేసుక్రీస్తులో నమ్మకముంచినవారికి ఆయనిచ్చే ఆత్మ సంబంధమైన జీవానికి సూచన. హెబ్రీ 12:9.
9. **"తండ్రిలేని వారికి తండ్రి"** – అనాథల పట్ల ఆయన చూపే కనికరం. కీర్తన 68:5.
10. **"క్షమించే దేవుడు"** – మానవాళిని పాపంనుండి రక్షించాలన్న ఆయన కోరిక. నెహె 9:17; కీర్తన 99:8.
11. **"జీవజలముల ఊట"** – ఆయన నిత్య జీవమునిచ్చి కాపాడేవాడు. యిర్మీయా 2:13, 17:13.
12. **"ద్రాక్షవల్లి"** – ఆత్మీయ ఫల ఉత్పత్తికి ప్రాధాన్యమిచ్చేవాడు. యోహాను 15:1.
13. **"ఇశ్రాయేలు మహిమ"** – ఇశ్రాయేలు పట్ల ఆయనకున్న స్థిరత్వం, సత్యాలకు సూచన. 1 సమూ 15:29; మీకా 1:15.
14. **"మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు"** – యేసుక్రీస్తు శరీరం యొక్క దైవ సృష్టి. రోమా 15:6; 2 కొరింథీ 1:3; ఎఫెసీ 1:3, 1 పేతురు 1:3.
15. **"నా సృష్టికర్తయైన దేవుడు"** – మానవ శరీర నిర్మాణంలో దేవుని ప్రత్యక్ష జోక్యం. యోబు 35:10,11.
16. **"నా బండ"** – విశ్వాసులకు ఆయన ఇచ్చే స్థిరత్వం. కీర్తన 42:9.
17. **"అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల దేవుడు"** – అబ్రాహాము నిబంధనలో ఆయన పాత్ర. నిర్గమ 3:16; అపొ.కా. 3:13, 7:32.
18. **"సమస్త ఆదరణకు దేవుడు"** – శ్రమలలో ఆయన అందించే సహాయానికి సూచన. 2 కొరింథీ 1:3.
19. **"సర్వ శరీరులకు దేవుడు"** – ఆయన మానవ సృష్టి అంతటికీ ఆధారభూతుడు. యిర్మీయా 32:27.
20. **"నిరీక్షణకర్త"** ఆయన భవిష్యత్ ప్రణాళికలో మనకున్న నిశ్చయత. రోమా 15:13.
21. **"ప్రేమ సమాధానములకు కర్త"** – సమాధానపరచడంలో ఆసక్తి గలవాడు. 2 కొరింథీ 13:11.
22. **"రక్షణకర్తయైన దేవుడు"** – శాశ్వత రక్షణ యొక్క వ్యక్తిగత స్వభావానికి సూచన. కీర్తన 18:46; 25:5, 27:9, 51:14, 88:1,; మీకా 7:7; హబక్కూకు 3:18,; లూకా 1:47.
23. **"దుర్గమైన దేవుడు"** – మానవులకు సహాయం చేసే ఆయన వ్యక్తిగత స్వభావానికి గుర్తు. కీర్తన 43:2.
24. **"ప్రతీకారము చేయు దేవుడు"** – అన్యాయస్థులకు ఆయన తీర్పు తీరుస్తాడు. యిర్మీయా 51:56.
25. **"సమస్త మానవ ఆత్మలకు దేవుడు"** – మానవులను పోషించే ఆయన స్వభావం. సంఖ్యా 27:16.

52. **“రాజులకు ప్రభువు”** – భూలోక రాజులపై ఆయనకున్న అధికారానికి గుర్తు. దానియేలు 2:47.
53. **“మన సృష్టికర్త”** – మానవుని చేయుటకు తాను ఉపయోగించిన అధికారం. కీర్తన 95:6.
54. **“మా కేడెమైన ప్రభువు”** – తన ప్రజలను రక్షించే సామర్థ్యానికి సూచన. కీర్తన 59:11.
55. **“స్వస్థపరిచే యెహోవా”** – రోగముపై ఆయనకున్న అధికారానికి సూచన. నిర్గమ 15:26.
56. **“మిమ్ము పరిశుద్ధపరచు యెహోవా”** – లోకంనుండి నిన్ను ప్రత్యేకించడానికి ఆయనకు ఉన్న అధికారానికి సూచన. నిర్గమ 31:13; లేవీ 20:8, 22:32.
57. **“దెబ్బకొట్టేవాడైన యెహోవా”** – ఆయా సమయాలలో ప్రజలపై ఆయన తీసుకొచ్చే క్రమశిక్షణ. యెహెజ్కేలు 31:3.
58. **“చూచుకొను యెహోవా”** – తన ప్రజలను పోషించేవాడు. ఆది 22:14.
59. **“నీ సృష్టికర్త”** – వ్యక్తిగతంగా నిన్ను సృష్టించిన దేవుని హస్తానికి సూచన. యెషయా 54:5.
60. **“నీ సమస్తము సృజించువాడు”** – తన సృజనాత్మకతకు సూచన. ప్రసంగి 11:5; యిర్మీయా 10:16, 51:19.
61. **“పరలోక యజమాని”** – అధికారంలో ఉన్నవారికి ఆయన చూపే మాదిరి. కొలస్సీ 4:1.
62. **“నా ఉత్తరవాది”** – మన పక్షంగా నిలిచేవాడు. యోబు 16:19.
63. **“నా నిరీక్షణాస్పదము”** – ఆయనలో మనకున్న నమ్మిక – కీర్తన 71:5.
64. **“నా సహాయము”** – మనలను విడిపించే దైవ స్వభావం. నిర్గమ 18:4; కీర్తన 27:9, 40:17, 54:4, 63:7, 70:5, 118:7, 121:1; హెబ్రీ 13:6.
65. **“నా దాగు చోటు”** – తన ప్రజలను రక్షించే దేవుని స్వభావం. కీర్తన 32:7.
66. **“నా నిరీక్షణ”** – భవిష్యత్ పట్ల దేవుని స్వభావంలో నమ్మిక కలిగియుండడం. కీర్తన 25:5,21, 39:7, 62:5, 71:5, 119:74, 81, 114, 147; అపో.కా. 23:6, 26:6.
67. **“నా వెలుగు”** – మనకు మార్గంచూపే ఆయన స్వభావం. కీర్తన 27:1; మీకా 7:8.
68. **“ఆపత్కాలమందు నా ఆశ్రయము”** – ఆపద కాలంలో ఆయన రక్షణకు సూచన. యిర్మీయా 17:17; కీర్తన 59:16.
69. **“నన్ను ఆదుకొనువాడు”** – ఆయన అనుగ్రహ స్వభావానికి సాదృశ్యం. 2 సమూ 22:19; కీర్తన 18:18.
70. **“నా అతిక్రమములు తుడిచివేయువాడు”** – ఆయన క్షమాపణ గుణం. యెషయా 43:25.
71. **“మన నివాస స్థలము”** – ఆయన మన వాస్తవ గృహం. కీర్తన 90:1.
72. **“మన న్యాయాధిపతి”** – సర్వమానవాళిపై ఆయన న్యాయాధిపతి. 1 సమూ 24:15; యెషయా 33:22.
73. **“మనకు ధర్మ నిర్దేశకుడు”** – మానవాళికి నైతిక ప్రమాణాలను నిర్దేశించేవాడు. యెషయా 47:4,63:16.
74. **“మన విమోచకుడు”** – మానవాళికి రక్షణ సంపాదించాడు. యెషయా 47:4,63:16.
75. **“మన బలము, ఆశ్రయ దుర్గము”** – ఆయన తన స్వకీయులకు ఇచ్చే రక్షణ గూర్చి తెలుపుతున్నది. కీర్తన 46:1.
76. **“ఆకాశము భూమికి సృష్టికర్త”** – ఆయనే యజమానుడు ఆది 14:19,22.
77. **“కుమ్మరి”** – తన చేతిలో ఉన్నదానికి ఆకారం ఇచ్చేవాడు. యెషయా 29:16, 45:9, 64:8; యిర్మీయా 18:4, 16; జెకర్యా 11:13; రోమా 9:21.
78. **“నీ విమోచకుడు”** – ఆయన సర్వలోకానికి తన విమోచనను అందించాడు. యెషయా 54:5.
79. **“తన జనులకు ఆశ్రయము”** – ఆయన తన స్వకీయులకిచ్చే భద్రత. యోవేలు 3:16.
80. **“గాలి వాన నుండి శరణ్యము”** – మనుష్యుల హింస నుండి తన ప్రజలకు ఆయన ఇచ్చే భద్రత. యెషయా 25:4.
81. **“నీతి స్వరూపుడు”** – ఆయన సుగుణాన్ని తెలుపుతున్నది. యోహాను 17:25.
82. **“నీతిగల న్యాయాధిపతి”** – తన నిర్ణయాల నిష్పక్షపాతాన్ని తెలుపుతుంది. కీర్తన 7:11; యిర్మీయా 11:20; 2 తిమోతి 4:8.

# విభాగం 4

## కుమారుడైన దేవుడు (క్రీస్తు శాస్త్రము)

## A. యేసుక్రీస్తు వ్యక్తిత్వము

కుమారుడైన యేసుక్రీస్తు శరీరంలో ఉన్న దేవుడు. ఉత్తముడైన మానవుడు దేవుడుగా మారడం కాదు గాని దేవుడే మానవ రూపాన్ని ధరించాడు (యోహాను 1:1,14). తండ్రి స్వభావానికి ఈయన ఖచ్చితమైన ప్రాతినిధ్యమై ఉన్నాడు. (యోహాను 14:8,9; హెబ్రీ 1:3).

### 1. ఆయన పూర్వపు ఉనికి

యేసుక్రీస్తు భౌతికంగా జన్మించక మునుపే ఆయన జీవించియున్నాడు. *"ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయన యందు సృజింపబడెనని"* (కొలస్సీ 1:16) మనకు తెలుపబడెను. *"అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని"* (యోహాను 8:58) యేసు ఆనాడు యూదులతో చెప్పాడు.

యోహాను సువార్త క్రీస్తు యొక్క పూర్వపు ఉనికిని స్థిరపరుస్తుంది. *"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను . ఆయన ఆది యందు దేవుని యొద్ద ఉండెను. సమస్తము ఆయన మూలముగా కలిగెను కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు"* (యోహాను 1:1-3) అను మాటలతో యోహాను ఈ పుస్తకాన్ని ప్రారంభిస్తున్నాడు. తరువాత అదే అధ్యాయంలో యోహాను ఇలా అంటున్నాడు. *"ఆ వాక్యము శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి"* (యోహాను 1:14).

### 2. దైవ - మానవ కలయిక

యేసు మనవుడు, దేవుడు. ఆయన పరిపూర్ణ దేవుడు, పరిపూర్ణ మానవుడు. కొన్నిసార్లు ఈ సత్యం గ్రహించడం కష్టమైనప్పటికీ ఇది మాత్రం సత్యం.

మెస్సీయా దావీదుకు ప్రభువు, అలాగైతే కుమారుడు ఎలా కాగలడని యేసును సిలువ మరణానికి ముందు పరిసయ్యులు ప్రశ్నించారు (మత్తయి 22:41-46). యేసుక్రీస్తు దైవ మానవుడైనప్పుడు మాత్రమే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

### 3. ఆయన పరిపూర్ణత

దేవుడుగా ప్రతి విషయమందు ఆయన పరిపూర్ణుడు అయితే ఆయన మానవత్వ పరిపూర్ణతను కొందరు ప్రశ్నించారు.

*"ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికి సంప్రాప్తమాయెనని"* (రోమా 5:12) ఈ పుస్తకం ద్వారా తెలుసుకొనుచున్నాము. మనుష్యులందరికీ పాపమును, మరణమును సంప్రాప్తింపచేసిన వ్యక్తి ఆదాము (రోమా 5:13-19). యేసుక్రీస్తుకు జీవ, భూ సంబంధమైన తండ్రి లేదు గాని పరిశుద్ధాత్ముడే ఆయనకు "తండ్రి" (లూకా 1:35). కేవలం ఇది ఆయన "దేవుని కుమారుడని" పిలువబడుటకే కాదు గాని ఆదాము ద్వారా సంక్రమించిన పాపం ఆయనకు సంక్రమించకుండా ఉండే నిమిత్తం ఇలా జరిగింది. మిగతా మానవాళి వలె ఆయన పాప స్వభావం కలిగినవాడు కాదు. ఆదాము పరిపూర్ణతలో సృష్టింపబడి పతనమయ్యాడు గాని యేసుక్రీస్తు పరిపూర్ణుడుగా సృష్టించబడి పతనానికి గురి కాలేదు.

యేసు పరిపూర్ణ జీవితం గడిపాడనీ, ఎల్లప్పుడూ పరిపూర్ణుడుగా ఉన్నాడనీ దేవుని వాక్యం చెబుతున్నది. *"ఆయన పాపము చేయలేదు, ఆయన నోటను ఏ కపటము కనబడలేదు"* (1 పేతురు 2:22). శరీరమందు ఆయన పాపరహితుడుగా జీవించడం వల్ల ఇక ఎన్నటికీ పాపం చేయని "సంపూర్ణ సిద్ధునిగా" ప్రకటించబడ్డాడు (హెబ్రీ 5:9, 7:28).

క్రీస్తులో మనకు ఇవ్వబడిన స్వాతంత్ర్యాన్ని (గలతీ 5:1) నిలబెట్టుకోవడం ఒక గొప్ప  పోరాటం. మనం అవిశ్వాసుల వలె (ఎఫెసీ 5:1-14) ఉండే నిమిత్తం మన ఆత్మలను బంధించే పాపాలకు, శోధనలకు అప్పగించుకోవడం మానవ ప్రవృత్తి. క్రీస్తుచే కృప ద్వారా మనకు అనుగ్రహింపబడిన స్వాతంత్ర్యాన్ని "శరీర కార్యాలకు" హేతువుగా చేసికొనక "ప్రేమయందు" ఒకని కొకరం దాసులమై ఉండాలి (గలతీ 5:13).

### c. సమాధానపరచబడడం

రెండు వర్గాల మధ్య ఉన్న విరోధాన్ని తొలగించుటయే "సమాధాన పరచడం" గనుక సమాధానపరిచే పరిచర్య ఫలితమే సమాధానం.

అవిశ్వాసులు  "దేవుని శత్రువులైనందున" (రోమా 5:10) ఆయన ఉగ్రతకు (రోమా 5:9) పాత్రులు. అంటే రక్షణ నిమిత్తం యేసుక్రీస్తును విశ్వసించక పూర్వం (యోహాను 3:16,18, 36) ప్రతి ఒక్కరు దేవునికి విరోధులే (ఎఫెసీ 2:3). యేసు తన మాంసయుక్తమైన దేహాన్ని అర్పించుకోవడం ద్వారా (కొలస్సీ 1:22) యూదులకు, అన్యులకు సమాధానం ఏర్పరచవలసి వచ్చెను (ఎఫెసీ 2:16).

దేవుని సమాధానం మనకు కలిగేందుకు పాపాలకు వెల చెల్లింపబడాలి (2 కొరింథీ 5:19). విరోధానికి ఆధారమైనదానిని యేసు తొలగించి దేవునికీ, మనుష్యులకూ మధ్య సంధి కుదిర్చే సమాధాన పరిచర్యను ఆయన మనకు అప్పగించాడు (2 కొరింథీ 5:18-21). విరోధులుగా ఉన్న ఇద్దరి మధ్య సమాధాన కర్తగా (మత్తయి 5:9) ఉండడమే వ్యక్తిగత సమాధానపరిచే పరిచర్య అన్వయం.

మనం దేవునితో సమాధానపడడమంటే అది ఆయన ప్రేమ, గొప్పతనానికి నిదర్శనం (రోమా 5:8; లూకా 6:31-35). సమాధానపరచే పరిచర్య అందరికీ అందుబాటులో ఉంది.

### d. ప్రాయశ్చిత్తము

పరిశుద్ధ దేవుని నీతి న్యాయాలను నెరవేర్చడమే "ప్రాయశ్చిత్తం." ఇది అర్పణ ద్వారా చేయబడుతుంది.

పాపం విషయమై దేవుడు కోపం, ఉగ్రత కలిగి ఉన్నాడు. ఆయన ఉగ్రత వాస్తవమనే విషయం పాత, కొత్త నిబంధన రెండింటిలో స్పష్టంగా బోధించబడింది  (ద్వితీ 6:14; యెహో 24:16; కీర్తన 78:21; యెహోషువ 3:36; రోమా 1:18; ఎఫెసీ 2:3; 1 థెస్స 2:16). అదే సమయంలో దేవుడు ప్రేమ, వాత్సల్యం గలవాడు. చార్లెస్ రైరీ ప్రకారం,

> *"అన్య దేవుళ్ళ వలె ప్రాయశ్చిత్తం కోరడం పాత నిబంధన భావన కాదు కాని నీతిమంతుడైన దేవుడు పాపాన్ని ఉపేక్షించలేడు. అయితే యేసు ద్వారా తనతో సహవాస మార్గాలు కల్పిస్తాడు"*

అందునిమిత్తమే, దైవ ఉగ్రత చల్లార్చబడాలి గనుక యేసుక్రీస్తు మరణం పాపం విషయంలో దైవ కోపాన్ని చల్లార్చింది (రోమా 3:23-25). తన ప్రేమద్వారా సర్వ మానవాళిపట్ల ఉన్న దైవ ఉగ్రతను యేసుక్రీస్తు తీర్చాడు (1 యోహాను 4:10). ఇది ఎల్లప్పుడు దేవుని ప్రణాళికలో భాగం గనుకనే యేసుక్రీస్తు నరావతారిగా రావలసి వచ్చింది (హెబ్రీ 2:17-18).

## 4. యేసుక్రీస్తు పునరుత్థానం

మరెన్నటికీ మరణించని అక్షయ శరీరంతో మరణం నుండి తిరిగి లేచిన వానిని వర్ణించడానికి వాడబడిన నిర్దిష్ట పదమే పునరుత్థానం (1 కొరింథీ 15:42, 54). తుదకు మరణించే శరీరంతో మరణం నుండి లేచి "మళ్లీ బ్రతకడానికీ" దీనికీ వ్యత్యాసం ఉంది (1 రాజులు 17:21-22; 2 రాజులు 4:34-35; యోహాను 11:43).

యేసుక్రీస్తు నిద్రించడమో లేక కోమాలోకి వెళ్ళడమో కాదు, ఆయన చనిపోయాడనీ, చనిపోయి పునరుత్థానుడయ్యాడనీ  (మత్తయి 27:62-66; మార్కు 15:39, 44 లూకా 23:48,49; యోహాను 19:33) లేఖనాలు చెబుతున్నాయి. యేసు దేహం నారబట్టతో చుట్టబడి (మత్తయి 27:59-60; మార్కు 15:46; లూకా 23:53-54; యోహాను 19:40-42) సమాధిలో ఉంచబడినట్లు (మత్తయి 27:62-66) ఆ సమాధియే ప్రవచన నెరవేర్పు అనీ (యెషయా 53-9; మత్తయి 27:57,58; మార్కు 15:42-45; లూకా 23:50-52; యోహాను 19:38) లేఖనాలు విశదపరుస్తున్నాయి. యేసు సమాధి వద్ద కావలి వారిని ఉంచి సమాధికి సీలు వేసిన (మత్తయి 27:62-66)

## C. యేసుక్రీస్తు సభ

రెండవ రాకడలో యేసుక్రీస్తు మళ్ళీ భూలోకానికి తిరిగి వచ్చేంతవరకు తండ్రి కుడి పార్శ్వమున కూర్చొనే సమయం "సభ"గా పిలువ బడుతుంది. అంత్య విజయంలో "తన శత్రువులను పాదములకు పీఠముగా చేసికొనేంత వరకు" (కీర్తన 110:1) ఆయన తండ్రి కుడి పార్శ్వమున ఆసీనుడై ఉండుట దేవుని ప్రణాళిక.

మహిమాన్వితుడైన దైవ మానవునిగా హెచ్చింపబడిన క్రీస్తు స్థానం గూర్చి ఈ సభ తెలుపుతున్నది. "సర్వాధికారము ఆయనకివ్వబడింది" (మత్తయి28:18). "ఆయన నామమందు ప్రతి మోకాలు వంగును" (ఫిలిప్పీ 2:10) అనేది దాని వర్ణన. అదే సమయంలో దానియేలు 7:13-14 ల ప్రవచన నెరవేర్పు జరుగుతుంది.

ఈ సమయంలో యేసుక్రీస్తు మనుష్యులకు క్రింది విధంగా పరిచర్య చేస్తాడు.

### 1. విజ్ఞాపకర్త

పరిశుద్ధాత్మ సహాయంతో (రోమా 8:26,27,34) యేసు 'విజ్ఞాపన కర్తగా" పరిశుద్ధుల పక్షాన విజ్ఞాపన చేసి దేవుని చిత్తం చొప్పున ఉన్నవారికి "మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరిపించమని" (రోమా 8:28) తండ్రికి మనవి చేస్తాడు.

### 2. ఉత్తరవాది

ఉత్తరవాదిగా, దేవుని బిడ్డలకు వ్యతిరేకంగా సాతాను చేసే ఆరోపణలను ఖండించి మన రక్షణగా నిలుస్తాడు (1 యోహాను 2:1; ప్రకటన 12:10).

### 3. మధ్యవర్తి

"మధ్యవర్తి"గా తండ్రికీ, మానవునికీ మధ్య ఒక సంబంధంగా యేసు ఉన్నాడు. ఇరు పక్షాల మధ్య సంధి కుదిర్చేవాడు మధ్యవర్తి. దేవునికీ, నరులకూ మధ్యవర్తి యేసుక్రీస్తు (1తిమోతి 2:5). ధర్మశాస్త్రమందు కాక కృపయందు నరునికీ దేవునికీ మధ్య యేసు నూతన నిబంధనను ఏర్పాటు చేశాడు (హెబ్రీ 8:6-13). పాత నిబంధనయైన మోషే ధర్మశాస్త్రం కింద మనం చేసిన పాపాలకు వెల చెల్లించి, పాపాలకు ఆయన అర్పించిన బలిని బట్టి (హెబ్రీ 9:13-15) ఈ నూతన నిబంధన వచ్చింది. ఈ నిబంధన నిత్యత్వం వరకు నిలిచేది (హెబ్రీ 12:22-24).

"నా ద్వారా తప్ప తండ్రి యొద్దకు ఎవడు రాలేడని" (యోహాను 14:6) యేసు ప్రకటించినప్పుడే ఆయన దేవునికీ, మానవునికీ మధ్యవర్తి అన్న విషయాన్ని సూచించాడు.

### 4. ప్రధాన యాజకుడు

తండ్రి ప్రత్యక్ష నియామకాన్ని బట్టి క్రీస్తు మన ప్రధాన యాజకుడు. యాజకత్వపు వంశమైన లేవి సంతతి యందు జన్మించకపోవడం వల్ల జన్మతః యాజక స్థితిని పొందలేకపోయాడు (హెబ్రీ 5:4-10; 7:5-28). యేసుక్రీస్తు ప్రధాన యాజకత్వమే హెబ్రీ గ్రంథపు ప్రధానాంశం.

అబ్రహాము సమయంలో లేవీ యాజకత్వం స్థాపించబడటానికి 400 సం॥ల పూర్వం ఉన్న మెల్కీసెదెకు లాంటి ప్రధాన యాజకుడు మన యేసుక్రీస్తు (హెబ్రీ 7:1-3). దేవుడు మానవాళి పట్ల నమ్మకత్వం, దయ కనపరచి తండ్రి కోరికను తీర్చే నిమిత్తం (హెబ్రీ 2:17, 4:14-15) శోధింపబడే మానవజాతి ఆయనకు అవసరమైనది. ఆయన యాజకత్వం నిత్యమైనది (హెబ్రీ 6:20, 7:3,24).

బలులు అర్పించడం యాజకుని విధి (హెబ్రీ 8:1-30). యేసుక్రీస్తు "ఒక్కసారే తన్ను తాను బలిగా" (హెబ్రీ10:10,12) అర్పించుకొని (హెబ్రీ 9:6-14) "విజ్ఞాపకర్తగా", మధ్యవర్తిగా ఆయన ప్రస్తుతం పనిచేస్తున్నాడు.

సంఘంలో ఉన్నవారంతా యాజకులు కావడం కోసం (1 పేతురు 2:5,9; ప్రకటన 1:6) దేవుని చిత్తానికి మనలను మనం అప్పగించు కోవడం ద్వారా (రోమా 12:1) క్రీస్తును పోలి నడుచుకోవలసినవారమై ఉన్నాం.

16. **"మూలరాయి, అమూల్యమైన రాయి"** – అనగా ప్రమాణపు కొలతగా ఉండేందుకు ఆయన ప్రత్యేకంగా ఎన్నిక చేయబడ్డాడు. మూలరాయి కట్టడములకు ప్రమాణములు ఏర్పరచును. ఎఫెసీ 2:20; 1 పేతురు 2:4,6.
17. **"నా ప్రభువైన యేసుక్రీస్తు"** – మానవుడైన యేసు మెస్సీయా, ఆయన నా జీవిత అధికారి. ఫిలిప్పీ 3:8.
18. **"మన నిరీక్షణయైన క్రీస్తు యేసు"** – మన మెస్సీయా అయిన యేసు మన భవిష్యత్తు, నిశ్చయత. 1 యోహాను 1:1.
19. **"దేవుని క్రీస్తు"** – మెస్సీయా ఎంపికను తెలుపుతుంది. లూకా 9:20, 23:35.
20. **"సైన్యము యొక్క అధిపతి"** – సైన్య సమూహంపై ఆయనకున్న అధికారం. దానియేలు 8:11.
21. **"ఇశ్రాయేలు ఆదరణ"** – క్రీస్తు అనుగ్రహించు ప్రోత్సాహం. లూకా 2:25.
22. **"ప్రజల కొరకు నిబంధన"** – విశ్వాసుల నూతన నిబంధనకు క్రీస్తు పునాది. యెషయా 42:6.
23. **"ద్వారము"** – దేవుని రాజ్యమునకు ఆయనే ద్వారం. యోహాను 10:7,9.
24. **"నిత్యుడగు తండ్రి"** – నిత్యమూ నిలిచి ఉండే దేవుడు. యెషయా 9:6.
25. **"నిత్యాశ్రయ దుర్గము"** – ఆయనలో ఉన్న స్థిరత్వాన్ని మనకు బోధించేవాడు. యెషయా 26:4.
26. **"ఆయన చిత్తము యొక్క మూర్తిమంతము"** – క్రీస్తు శరీరమందు దేవుడుగా ఉండడం. హెబ్రీ 1:3.
27. **"నమ్మకమైనవాడు సత్యవంతుడు"** – దృఢత్వం, యథార్థతలకు గుర్తు. ప్రకటన 19:11.
28. **"నమ్మకమైన సాక్షి"** – ప్రవచన సంఘటనలకు సంబంధించి స్థిరత్వం, యథార్థత. ప్రకటన 3:14.
29. **"నమ్మకమైన సాక్షి"** – పునరుత్థాన సాక్ష్యం. ప్రకటన1:5.
30. **"మొదటివాడు కడపటివాడు"** – ఆయన ఒక్కడే సృష్టికి ఆధారభూతుడు. ప్రకటన 1:17, 2:8, 22:13.
31. **"మృతులలో ఆది సంభూతుడు"** – మరణాన్ని జయించి పునరుత్థాన శరీరాన్ని ధరించినవారిలో ప్రథముడు. కొలస్సీ 1:18, ప్రకటన 1:5.
32. **"సర్వసృష్టికి ఆది సంభూతుడు"** – సర్వసృష్టికి ఆయనే ప్రథముడు. కొలస్సీ 1:15.
33. **"నిద్రించినవారిలో ప్రథమ ఫలము"** – అనగా పునరుత్థాన ఫలంలో ప్రథముడు. 1 కొరింథీ 15:20.
34. **"పరిమళ సువాసన"** – తన బలియాగ దీవెన. ఎఫెసీ 5:2.
35. **"సుంకరులకు పాపులకు స్నేహితుడు"** – సమాజంచే వెలివేయబడి, చట్టాన్ని ఉల్లంఘించేవారికి ఆయన స్నేహితుడు. మత్తయి11:19; లూకా 7:34.
36. **"నీ ప్రజలైన ఇశ్రాయేలుకు మహిమ"** – స్తుతి నొందదగినవాడు. లూకా 2:32
37. **"సర్వలోకమునకు దేవుడు"** – మానవులతో తనకున్న సంబంధ స్వభావ పరిధి. యెషయా 54:5
38. **"సర్వాధికారియైన దేవుడు"** – ఇశ్రాయేలు దేవుడన్న నిర్దిష్ట సూచన. రోమా 9:5
39. **"మంచికాపరి"** – మనలను నడిపించి రక్షించే ఆయన స్వభావం. యోహాను 10:11
40. **"గొప్ప ప్రధాన యాజకుడు"** – చక్కటి నైపుణ్యంతో పరిచర్య జరిగించేవాడు. హెబ్రీ 4:14
41. **"గొప్పవెలుగు"** – ఎంతటి అంధకారాన్నైనా తొలగించే స్వభావం. యెషయా 9:2
42. **"గొప్ప కాపరి"** – తన అనుగ్రహం, సంరక్షణల శ్రేష్టత. హెబ్రీ 13:20
43. **"శ్రేష్టమైన నిబంధనకు పూటకాపు"** – దేవునితో ఉత్తమ నిబంధనకు యేసుక్రీస్తే వాగ్దానం. హెబ్రీ 7:22
44. **"ఆత్మల కాపరి"** – విశ్వాసుల ఆత్మల రక్షణకు సూచన. 1 పేతురు 2:25
45. **"శిరస్సు"** – నాయకత్వం వెనుక ఉన్న జ్ఞానానికి సాదృశ్యం. 1 కొరింథీ 11:3; ఎఫెసీ 4:15; కొలస్సీ 2:19

73. **"ప్రధాన కాపరి"** – మంద విషయంలో బాధ్యత వహించేవాడు. 1 పేతురు 5:4

74. **"జీవపు వెలుగు"** – జీవిత యాత్రలో అర్థం కాని విషయాలలో నడిపింపు. యోబు 33:30; కీర్తన 49:19, 56:13; యోహాను 8:12.

75. **"మనుష్యులకు వెలుగు"** – సర్వమానవాళికి ఆయన నడిపింపు లభ్యమౌతుంది. యోహాను 1:4

76. **"లోకమునకు వెలుగు"** – ఆత్మీయ అంధకార ప్రపంచానికి ఆయన అనుగ్రహించే వెలుగు. యోహాను 8:12, 9:5

77. **"సజీవుడు"** – శాశ్వత పునరుత్థాన స్వభావం. ప్రకటన 1:17-18

78. **"సజీవరాయి"** – ఆయనలో ఉన్న స్థిరత్వం. 1 పేతురు 2:4

79. **"ప్రభువు"** – అధికారానికి గుర్తు. అపొ.కా. 4:24; ప్రకటన 6:10

80. **"మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు"** – మానవాళి పాపవిమోచనార్థం ఆయన తన అధికారాన్ని వాడాడు. 2 పేతురు 1:11,20, 3:18.

81. **"మహిమ స్వరూపియగు ప్రభువు"** – ఆయన అధికారం అద్భుత రూపం. 1 కొరింథీ 2:8

82. **"ప్రభువులకు ప్రభువు"** – ఉన్న అధికారాలన్నిటిపై ఆయన అధికారం అత్యున్నతం. ప్రకటన 19:16

83. **"సమాధానకర్తయగు ప్రభువు"**– మనిషికీ దేవునికీ మధ్య సమాధానం ఏర్పరచడానికి ఆయనకున్న అధికారం. 2 థెస్స 3:16

84. **"కోత యజమాని"** – సువార్త వ్యాప్తి పట్ల ఆయనకున్న అధికారం. మత్తయి 9:38, లూకా 10:2

85. **"విశ్రాంతి దిన యజమానుడు"** – పది ఆజ్ఞలలో నాలుగవ ఆజ్ఞపై ఆయనకున్న అధికారం. మత్తయి 12:8; లూకా 6:5

86. **"యెహోవా మన నీతి"** – నీతినిచ్చువాడు, నీతికి ఆయన ప్రమాణం. యిర్మీయా 23:6, 33:16

87. **"దేవునిచే మెప్పు పొందినవాడు"** – దేవుడు ప్రభువును ఆమోదించిన తీరుకు సూచన. అపొ.2:22

88. **"పరలోకమునుండి వచ్చిన మనుష్యుడు"** – తన దైవిక స్వభావానికి సాదృశ్యం. 1 కొరింథీ 15:47

89. **"వ్యసనాక్రాంతుడు"** – తనను తృణీకరించిన మానవుని పట్ల ఆయన చూపే కనికరం. యెషయా 53:3

90. **"యజమానుడు"** – ఉన్నత అధికారం, సామర్థ్యం గలవాడు. లూకా 5:5, 8:24,45, 9:33, 17:13; ఎఫెసీ 6:9; కొలస్సీ 4:1; 2 తిమోతి 2:21

91. **"క్రొత్త నిబంధనకు మధ్యవర్తి"** – అంటే దేవునితో శ్రేష్ఠమైన నిబంధన కుదిర్చినవాడు. హెబ్రీ 9:15, 12:24

92. **"కనికరము నమ్మకముగల ప్రధాన యాజకుడు"** – తన కనికర పరిచర్య స్థిరత్వమునకు సూచన. హెబ్రీ 2:17

93. **"నిబంధన దూత"** – "క్రొత్త నిబంధన వార్త అందించేవాడు. మలాకీ 3:1

94. **"మెస్సీయా"** – ప్రజలను వారి పాపాల నుండి విమోచించడానికి దేవునిచే ఎన్నిక చేయబడినవాడు. యోహాను 1:41, 4:25

95. **"బలవంతుడైన దేవుడు"** – ఆయన దైవత్వపు శక్తి. యెషయా 9:6

96. **"వేకువ చుక్క"** – అంధకారమున్నప్పటికీ ప్రకాశమానంగా వెలిగే తార. 2 పేతురు 1:19, ప్రకటన 22:16

97. **"నజరేయుడు"** – ఆయన పరిహాస పూర్వకమైన బిరుదు. మత్తయి 2:23

98. **"దావీదు వేరు చిగురు"** – దావీదు వంశావళి ద్వారా ఆయనకు అందించబడిన మానవత్వం. ప్రకటన 22:16

99. **"తండ్రితో ఏకమైనవాడు"** – ఆయన స్వభావంలో ఐక్యత. యోహాను 10:30

100. **"అద్వితీయ కుమారుడు"** – ఆయన స్వభావ ప్రత్యేకత. యోహాను 1:14,18

101. **"రక్షకుడైన అద్వితీయ దేవుడు"** – ఆయన వ్యక్తిత్వం, క్రియల నిర్ధిష్టత. యూదా 1:25

102. **"మహిమ స్వరూపియగు మన ప్రభువు"** – విశ్వాసుల మధ్య ఆయనకున్న ఉన్నతాధికారం. యాకోబు 2:1

133. **“నీ కాలముల స్థిరత్వము”** – జీవితంలో వచ్చే దాడులను ఎదిరించే సామర్థ్యం. యెషయా 33:6

134. **“రాయి”** – మానవ జీవితానికి ఆయన అందించే స్థిరత్వం. యెషయా 28:16

135. **“కట్టువారు నిషేధించిరాయి”** – ఇశ్రాయేలు నాయకులు దాడి చేయుటకు ప్రయత్నించిన స్థిరమైన రాయి. కీర్తన 118:29; మత్తయి 21:42; మార్కు 12:10; లూకా 20:17; 1 పేతురు 2:7.

136. **“బోధకుడు”** – (రబ్బూని) ఉపదేశించే సామర్థ్యం. యోహాను 20:16

137. **“పరిశోధింపబడిన రాయి”** – జీవితమందు క్రీస్తు అనుభవం. యెషయా 28:16.

138. **“యుక్త కాలమందు ఇవ్వబడిన సాక్ష్యము”** – దేవుని పరిపూర్ణ సమయానుగుణంగా బయలుపరచబడిన యేసు సాక్ష్యం. 1 తిమోతి 2:6

139. **“నిజమైన ఆహారం”** – యేసుక్రీస్తు దేవుని యొద్దనుండి వచ్చిన నిజమైన ఆత్మీయ ఆహారం. యోహాను 6:32

140. **“నిజమైన వెలుగు”** – సత్య ప్రత్యక్షత, ఖచ్చితత్వం. యోహాను 1:9; 1 యోహాను 2:8.

141. **“నిజమైన ద్రాక్షావల్లి”** – నిజమైన ఆత్మఫలాన్ని అనుగ్రహించే యేసు (సత్క్రియలు). యోహాను 15:1

142. **“సత్యం”** – జీవితంలోని ప్రతి భాగంలో పరిపూర్ణత. యోహాను 5:33, 8:31,32, 14:6

143. **“మార్గం”** – రక్షణ దైవ నడిపింపుకు యేసే ఆధారభూతుడు. మత్తయి 7:14; యోహాను 14:5,6

144. **“రక్షణ బాహుళ్యము”** – మానవ విమోచన పట్ల ఆయనకున్న విలువ. యెషయా 33:6

145. **“జ్ఞానం”** – వాక్యంలో ఉన్నదానిని అర్థం చేసికొని దానిని సరిగ్గా ఉపయోగించే సామర్థ్యం. యెషయా 33:6

146. **“మన నీతి, పరిశుద్ధత, విమోచన”** – భావనలయందు కాక ఆయన వ్యక్తిత్వంలో మనకు రక్షణ, నిజమైన ఆత్మీయ పరిపక్వత దొరుకుతుంది. 1 కొరింథీ 1:30

147. **“దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానము”** – ఆయనలో జ్ఞానం లభ్యమగునని అర్థం. 1 కొరింథీ 1:30

148. **“జనములకు సాక్షి”** – మనుష్యులందరికి ఆయన ఇచ్చిన సాక్ష్యం. యెషయా 55:4

149. దేవుని మూలంగా ఆయన **“మనకు జ్ఞానము.”** కీర్తన 99:4.

150. **“ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త”** – కష్ట సమయాలల్లో అవసరమయ్యే పరిపూర్ణ సహాయాన్నందించే ఆయన సామర్థ్యం. యెషయా 9:6.

151. **“వాక్యము”** – సమస్త సందేశానికి ఆయనే మూలం. కీర్తన 119:81; యోహాను 1:1,14; 1 యోహాను1:1; ప్రకటన 19:13

152. **“దేవుని వాక్యము”** – దేవుని యొద్ద నుండి ప్రతి సందేశానికి ఆయనే పునాది. 2 పేతురు 3:5; యోహాను 1:1–5; ప్రకటన 19:13.

153. **“జీవ వాక్యము”** – జీవించే ప్రతి దానికి ఆయన మౌలిక నిర్మాణ ధాతువు. ఫిలిప్పీ 2:16; 1 యోహాను 1:1

154. **“నీ భర్త”** – ప్రజలకు ఆయనతో ఉన్న సన్నిహిత సంబంధం. . యెషయా 54:5

155. **“నీ సృష్టికర్త”** – మానవ జాతి సృష్టికర్త. యెషయా 54:5

156. **“నీ విమోచకుడు”**– మానవ పాపాల నిమిత్తం వెల చెల్లించినవాడు. యెషయా 54:5

157. **“నీ రక్షణ**”– మానవులను వారి పాపాల నుండి విడిపించేవాడు. లూకా 2:29,30

# విభాగం 5

## పరిశుద్ధాత్మ దేవుడు (పరిశుద్ధాత్మ శాస్త్రము)

### A. ఆయన వ్యక్తిత్వం

పరిశుద్ధాత్ముడు దేవుడనే విషయం ఇప్పటికే నిరూపించబడింది. పరిశుద్ధాత్ముడు దైవ శక్తి, లేక దైవ అభిప్రాయమో కాదు గాని ఆయన ఒక వ్యక్తి. వ్యక్తిత్వ లక్షణాలైన మేధస్సు, భావోద్రేకం, చిత్తం ఆయన కలిగి ఉండడమే దానికి నిదర్శనం.

పరిశుద్ధాత్మ వ్యక్తిత్వం, ఆయన పరిచర్య అంశాలపై చరిత్రలో చాలామంది తరచుగా విభేదించారు. "*సమాధానమును బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యము కాపాడు కొనుటయందు శ్రద్ధ చూపుటయందు*" (ఎఫెసీ 4:1) మన జాగ్రత్త వహించాలి.

క్రీస్తు శరీరం పరిశుద్ధాత్ముని ఆలయం. "మీ (అనగా బహువచనం "మీరందరి") దేహము (ఏకవచనము) దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై (ఒకే శరీరము, ఒకే ఆలయం, ఏక వచనం) యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కాదు" (1 కొరింథీ 6:19). అంతకుముందు 1 కొరింథీలో ఇలాంటి ప్రశ్నే పౌలు అడుగుచున్నాడు. "మీరు అనగా మీరందరు, బహువచనం) దేవుని ఆలయమై (ఏకవచనం) యున్నారనియు, దేవుని ఆత్మ మీలో (మీ అందరిలో) నివసించుచున్నదనియు మీరెరుగరా? (1 కొరింథీ 3:16). క్రీస్తు శరీరంలో ఒకరితో మరొకరిని కలిపేది పరిశుద్ధాత్ముడు. అపరిశుద్ధమై క్రియలతో ఆ "దేవాలయమును" పాడుచేయకూడదని మనం హెచ్చరింపబడ్డాం (1 కొరింథీ 3:17). యేసుక్రీస్తుకు ఒకే ఒక "వధువు" ఉన్నదన్న విషయం మన అధ్యయనం మార్గదర్శిగా ఉండును గాక!

#### 1. ఆయన మేధస్సు

దేవుని మర్మాలను పరిశోధించి తెలిసికొనే సామర్థ్యం పరిశుద్ధాత్మునికి ఉన్నది (1 కొరింథీ 2:10-11). అంటే ఆయనకు మనస్సు (రోమా 8:27), ప్రజలకు బోధించే సామర్థ్యమున్నదని (1 కొరింథీ 2:13) ఇది మనకు బోధిస్తున్నది.

#### 2. ఆయన భావోద్రేకాలు

పరిశుద్ధాత్ముడు దుఃఖపడగలడని (యెషయా 63:10; ఎఫెసీ 4:30) దేవుని వాక్యం స్పష్టంగా తెలుపుతున్నదంటే ఆయనకు భావోద్రేకాలు ఉన్నాయని అర్థం. ఆయన కేవలం ఒక ప్రభావం లేక అభిప్రాయమో అయినట్లయితే అటువంటి మనోభావాలకు ఆయన పాత్రుడు కాడు. పరిశుద్ధాత్ముడు దూషింపబడవచ్చునన్న సత్యమే దీనికి స్పష్టమైన నిదర్శనం (మార్కు 3:29).

#### 3. ఆయన చిత్తము

నిర్ణయ శక్తి ఆయనకు ఉన్నదన్న విషయం స్పష్టం. క్రీస్తు శరీరానికి పరిశుద్ధాత్ముడు ఆత్మీయ వరాలను ఇచ్చే సార్వభౌముడు (1 కొరింథీ 12:11) క్రైస్తవ కార్యక్రమాలలో ఆయన పాత్ర ఉండడం కూడా స్పష్టమైన విషయమే (అపొ.కా. 16:6-11).

#### 4. ఆయన రూపము

యేసుక్రీస్తు బాప్తిస్మ సందర్భంలోనే పరిశుద్ధాత్ముడు సమాధాన సాదృశ్యమైన పావురం రూపంలో దిగిరావడం లేఖనంలో మనకు కనిపిస్తున్నది (మత్తయి 3:16, మార్కు 1:10, లూకా 3:22, యోహాను 1:32).

## అధ్యాయం 6

# దైవ సృష్టి సిద్ధాంతాలు

# విభాగం 1

## సృష్టి (విశ్వ సృష్టి శాస్త్రము)

*"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను"* (ఆది 1:1) అన్నది బైబిలు మొదటి వచనం. "శూన్యము నుండి ఏదో ఒక సృష్టి చేయుటతో సహా క్రొత్త దానిని ప్రారంభించుట" అని అర్థమిచ్చే హెబ్రూ పదమైన బారా "సృష్టింపబడుటకు" వాడబడింది. దేవుడు మాత్రమే వస్తువులను ఉనికిలోకి తీసుకురాగలడు.

దేవుడు భూమ్యాకాశాలను సృష్టించాడన్న సత్యం అనేక బైబిలు లేఖనాలలో ఉదహరింపబడింది (యెషయా 40:26-28,42:5, 45:12,18). "మానవజాతి ఎలా ప్రారంభించబడింది?" అనే ప్రశ్నకు ఇది జవాబు తెలుపుతున్నందువల్ల ఈ సత్యాన్ని మనం అంగీకరించడం ఎంతో ప్రాముఖ్యం. మానవ జాతిని దేవుడు సృష్టించాడన్నదే దీనికి జవాబు.

*"ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నామని"* (హెబ్రీ 11:3) హెబ్రీయుల గ్రంథకర్త మనకు వివరిస్తున్నాడు. అంటే దేవుని వాక్కు వలన ఇవన్నీ ఉనికిలోకి వచ్చాయని దీని అర్థం. సృష్టి జీవరిణామ ప్రక్రియ ద్వారా కాక దేవుని శక్తి, అధికారం ద్వారా ఉనికిలోనికి వచ్చాయి (కీర్తన 33:6, 148:4-5).

మానవ ఆత్మతో సహా (ఆది 1:27, 5:2, 6:7; యెషయా 45:12) జీవం కలిగి చలించువాటినన్నిటినీ (ఆది1:21) దేవుడు సృష్టించి ఆ తరువాత సృష్టి కార్యం నుండి ఆయన "విశ్రమించాడని" (2:3-4) బైబిలు చెబుతున్నది. అయితే భవిష్యత్తులో ఒక దినాన ఆయన నూతన భూమి, నూతన ఆకాశాన్ని కూడా సృజిస్తాడు (యెషయా 65:17; 2 పేతురు 3:10-13; ప్రకటన 21:1).

# విభాగం 2

## దూతలు (దూతల శాస్త్రము)

### A. వారి వ్యక్తిత్వం

మానవాళినే కాక, తెలివిగల జీవులుగా పిలువబడే దూతలు కూడా సృష్టించబడ్డారని దేవుని వాక్యం తెలియజేస్తున్నది. అనేకసార్లు పేర్కొనబడినట్టుగా వీరు ఆదికాండంనుండి ప్రకటన వరకు బైబిలు అంతటిలో కనబడుతున్నారు. హెబ్రూ (మాలకియక్), గ్రీకు (ఆగెలాస్) భాషలలో "దూత" అంటే వార్తాహరుడు అని అర్థం. వారు ఆలోచించగలరు, సందేశాలను అందించగలరు. వారి ఆలోచన, జ్ఞానం (మత్తయి 8:29; 2 కొరింథీ 11:3; 1 పేతురు 1:12), భావోద్రేకాలు (లూకా 2:13; యాకోబు 2:19; ప్రకటన 12:17), నిర్ణయ సామర్థ్యం (లూకా 8:28-31; 2 తిమోతి 2:26; యూదా 6) కలిగియున్న మూర్తిమంతమైన జీవులు.

దేవుడు మానవ రూపానికి అనుమతినిచ్చినప్పుడు (లూకా 2:9, 24:4) ఆత్మ జీవులైన దూతలు ఆ రూపాన్ని ధరించుకొనగలరు (హెబ్రీ 1:14). మానవుని కన్నా కొంచెం శ్రేష్ఠమైన దూతలు పరసంబంధమైవారు (హెబ్రీ 2:7). అంటే మానవులకన్నా అధికమైన తెలివి, బలం గలవారు (ప్రకటన 10:1-3). దేవుని వలె అన్ని విషయాలూ వారికి తెలియదు (1 పేతురు 1:12). సర్వశక్తిని పొందుకోవడం (మత్తయి 25:41), లేక సర్వ వ్యాప్తులుగా ఉండడం వారికి అసాధ్యం.

మిఖాయేలు (దాని 10:13,21; యూదా 1:9; ప్రకటన 12:7); గాబ్రియేలు (దాని 8:16, 9:21; లూకా 1:19,26), సాతాను (ప్రకటన 12:9) అనే మూడు దూతల వ్యక్తిగత నామాలు మాత్రమే బైబిలులో ఉన్నాయి.

### B. వారి సృష్టికర్త

భూమి నివాసయోగ్యం కాకముందు (యోబు 38:7) ఏదో ఒక సమయంలో దేవుడు దూతలను సృష్టించాడు (కీర్తన 148:2-5). మనుష్యులవలె వారు సంతానోత్పత్తి చేయలేరు (లూకా 20:35). వారికి మరణం లేనందువల్ల (లూకా 20:36) వారి సంఖ్యలో ఎలాంటి మార్పూ ఉండదు. ఎంతమంది దూతలు ఉన్నారు అన్న విషయం తెలుపబడనప్పటికీ, వారి సంఖ్య ఎంత గొప్పదో మనకు తెలియదు (హెబ్రీ 12:22; ప్రకటన 5:11).

పాప రహితుడైన (2 కొరింథీ 5:48) దేవుడు పరిపూర్ణుడు (మత్తయి 5:21) అనే సత్యాన్ని మనం అంగీకరిస్తాం. "చెడుతనమునకు ఆయన యొద్ద చోటు లేని" (కీర్తన 5:4) పరిపూర్ణుడు దేవుడు గనుక జీవులను పరిపూర్ణ స్థితియందే సృష్టించునని చెప్పడం సమంజసం. పాప రహితునిగా సృష్టింపబడి దేవునిపై తిరుగుబాటు చేయాలని నిర్ణయించుకొన్న అపవాది విషయంలో ఇది వాస్తవం (యెహెజ్కేలు 28:12-15; యెషయా 4:12-14).

మరణించిన మానవులే దూతలని కొందరు విశ్వసిస్తారు. మానవ ఉనికికి ముందే దూతలు ఉన్నందున వారు వాస్తవంగా ప్రత్యేకమైన సృష్టి. ఇందువల్ల మృతులైన మానవులు దూతలు కారని మనం గ్రహించవచ్చు.

### C. వారి క్రమము

వారు సమూహంగా (కీర్తన 89:5,7) కూడుకొని యుద్ధంలో పాలుపొందుతున్నందువల్ల (ప్రకటన 12:7) వారికి ఒక క్రమం, తరగతి ఉన్నాయని మనకు అర్థం అవుతున్నది.

పాలించే దూత అను అర్థమిచ్చు ప్రధాన దూత పేరు ఆధారంగా వారు అత్యున్నత తరగతికి చెందినవారని పేర్కొనడం జరిగింది. "ప్రధానాధిపతులలో (దానియేలు 10:13) ఒకరిగా చెప్పబడ్డ మిఖాయేలు (యూదా 9) ఒక్కడే ప్రధాన దూతగా చెప్పబడ్డాడు. అపవాదికి

10:3) సంఘ ప్రారంభ దినాల నుండి చురుకుగా పనిచేస్తున్నారు. యేసుక్రీస్తు రెండవ రాకడ (మత్తయి 25:31; 2 థెస్స 1:7), తీర్పు సమయాల్లో కూడా (ప్రకటన 7:1, 8:2) దూతల పాత్ర మనం చూడగలం.

దూతలు దేవుణ్ణి స్తుతిస్తూ (కీర్తన 148:1-2; యెషయా 6:3), ఆయనను ఆరాధిస్తూ (హెబ్రీ 1:6, ప్రకటన 5:8-13), ఆయన ఆజ్ఞకు (కీర్తన 103:20, ప్రకటన 22:9) లోబడి వాటిని మోసికొని వెళ్తారు.

రాబోయే తీర్పులను ప్రకటించి (ఆది 19:13; ప్రకటన 14:6-7; 19:17-18), దేవుని ఆజ్ఞ ప్రకారం వ్యక్తులను శిక్షించి (అపొ.కా. 12:23, ప్రకటన 16:1) తుదకు నీతిమంతులను, అనీతిమంతులను (మత్తయి 13:39-400 వేరుచేసి తీర్పు ప్రక్రియ సమయంలో కూడా దూతలు ప్రముఖ పాత్ర వహిస్తారు.

దూతలు విశ్వాసులకు సహాయపడతారు (హెబ్రీ 1:4). *"సహోదర ప్రేమయందు నిలువరముగా ఉండనీయుడి, అతిధ్యము చేయ మరువకుడి దాని వలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిధ్యము చేసిరని"* (హెబ్రీ 13:2) మనకు లేఖనము సెలవిచ్చుచున్నది. క్రైస్తవులు చేసే పనులను గమనించి (1 కొరింథీ 4:9) వారు వాస్తవంగా మన యొద్ద నుండి నేర్చుకుంటారు (ఎఫెసీ 3:8-10, 1 పేతురు 1:10-12). ప్రత్యేక అవసరత సమయాలలో మనయొద్దకు వచ్చి మనలను ప్రోత్సహిస్తారు (అపొ.కా. 27:23-24). అన్నింటికన్నా ముఖ్యంగా మనం మరణించినప్పుడు మనలను పరలోక గృహానికి చేరుస్తారు (లూకా 16:22).

## E. సాతాను

### 1. సాతారు ఎవరు?

జ్ఞానం (2 కొరింథీ 11:3), భావోద్రేకాలు (ప్రకటన 12:17; లూకా 22:31), నిర్ణయ శక్తి (యెషయా 14:12-14; 2 తిమోతి 2:26) కలిగి ఉండి ప్రత్యేక వ్యక్తిత్వం కలిగి ఉన్న ప్రాణి అపవాది. అపవాది ఒక జీవి కాదనీ, కేవలం దుష్ట ప్రాబల్యమే అని చెప్పేవారు కొందరు ఉన్నారు. తన క్రియలకు బాధ్యత వహించవలసిన అపవాది ఒక దినాన నిత్యాగ్నిలోనికి నెట్టి వేయబడతాడని యేసు స్పష్టంగా చెప్పాడు (మత్తయి 25:41). శక్తిని శిక్షించడం సాధ్యం కాదు గనుక సాతాను ప్రాణి కాదు అని నమ్మడం యేసుక్రీస్తు యథార్థతను సందేహించినట్టే అవుతుంది. ఏదేనులో (ఆది 3:1-5) అపవాది దేవుని వాక్యాన్ని సందేహించే పద్ధతిని వాడుకున్నాడు.

### 2. ఏమి జరిగింది.

పరిపూర్ణ స్థితిలో సృష్టించబడిన తరువాత పాపం చేసిన అత్యున్నత ప్రధాన దూత క్రమానికి చెందినవాడే సాతాను. అపవాదికి సంభవించిన దానిని బోధించడానికి "తూరు రాజు" (యెహెజ్కేలు 28:12-15) ఉదాహరణగా వినియోగించబడ్డాడు. తూరు రాజుకు అందమైన వనం ఉన్నది గానీ అది ఏదేనులో లేదు. దానిలో ప్రశస్థమైన రాళ్ళు (యెహెజ్కేలు 28:13) "పరిశుద్ధ స్థలమును ఆయన చెరపుట" (యెహోషువ 28:18) అనేవి అతడు దూతల ప్రధాని అనడానికి సూచన. ప్రధానిగా, యాజకుడుగా అతడు మూడు వంతుల మంది దూతలను శాశ్వతంగా తప్పు త్రోవ పట్టించగలిగాడు (ప్రకటన 12:4).

అపవాది దేవుణ్ణి సవాలు చేసేందుకు నిశ్చయించుకొన్న విషయం యెషయా 14:12-14 లో ఉన్న భాగంలో మనకు కనబడుతున్నది. (దేవునికి ఏమి అవసరమో నాకు అక్కర్లేదు, నాది నాకు కావాలి). అయిదు స్వచిత్త ప్రకటనలు యెషయాలో కనబడుతున్నాయి. అపవాది ప్రధాన పాపం గర్వం (1 తిమోతి 3:6). అపవాది పాపాన్ని సృష్టించాడు (యెహెజ్కేలు 28:15) గనుక వాడే దానికి ఉత్తరవాది (మత్తయి 26:41). పాప స్వభావం వాడి హృదయం నుండి వచ్చింది (యెషయా 14:13).

"నేను ఆకాశమున కెక్కిపోయెదను" అనుట దేవునితో సమానత్వాన్ని కోరుకొనే వాడి మొదటి స్వంత నిర్ణయ ప్రకటన. "దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతుననేది" వాడి రెండవ ప్రకటన. పరలోక దూతల సృష్టిపై అధికారం కలిగి ఉండాలన్న కోరికను తెలుపుతుంది. "ఉత్తర దిక్కుననున్న సభా పర్వతము మీద కూర్చుందును" అనే మూడవ ప్రకటన విశ్వాన్ని పరిపాలిస్తామన్న నమ్మకం

కావడానికి దయ్యాలు అని పిలువబడే తన దూతలతో (1 తిమోతి 4:1) కలసి మానవాళిని మోసపుచ్చేందుకు "నీతిపరిచారకుని వేషమును ధరించుకొనుచున్నాడు" (2 కొరింథీ 11:13-15). దేవునికి విరుద్ధంగా దేవుని ప్రణాళిక సర్వస్వాన్ని నాశనం చేసేందుకు తాను నాయకునిగా ఉన్న క్రమమైన వ్యవస్థను వినియోగించడం సాతాను ప్రయత్నాలలో ఒకటి. క్రమమైన వ్యవస్థకు వాడబడిన గ్రీకు పదము 'కాస్మోస్.' అనగా "లోకం." "కాస్మోస్" భావన యొక్క ముఖ్య పదం "వ్యవస్థ."

అవిశ్వాసులను యేసుక్రీస్తు సువార్తను అంగీకరించకుండా చేసే తన ప్రణాళికలో అపవాది మొట్టమొదట వారికి "గ్రుడ్డితనము కలుగచేసి" (2 కొరింథీ 4:4) ప్రభువును గూర్చి వారు విన్న సత్యవాక్కులను ఎత్తికొనిపోతాడు (లూకా 8:12). "అవిశ్వాసులకు గ్రుడ్డితనము కలుగజేయుటకు పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తికి ఆశ్రయించని" (2 తిమోతి 3:5) క్రైస్తవులను వాడు ఉపయోగిస్తాడు. బయటకు క్రైస్తవునిగా కనిపించవచ్చు గానీ అంతరంగంలో వారు అపవాదికి చెందినవారు (మత్తయి 23 :25-26). శరీరసంబంధమైన వాటిలో ఉప్పొంగడం (కొలస్సీ 2:16,23), బుద్ధిపూర్వకంగా పాపం చేసి దానినిఆమోదించడం (రోమా 1:32) ఈ తప్పుడు వ్యవస్థలో కనబడే రూపాలు (ప్రకటన 2:24). వ్యక్తిలో దేవుడు ప్రవేశించకుండా చేయడానికి అపవాది తాను చేయగలిగిన సమస్తమూ చేస్తాడు (కొలస్సీ 1:13;1 యోహాను 2:15-17).

ఒక వ్యక్తి యేసుక్రీస్తును తన స్వరక్షకునిగా అంగీకరించినపుడు అపవాది ఏర్పరచిన లోక వ్యవస్థను ఆ వ్యక్తి జయిస్తాడు (1 యోహాను 5:4,5). అప్పటికి అపవాది రక్షించబడిన వారిని విడిచిపెట్టడు. మానవజాతి పట్ల తనకున్న ద్వేషాన్ని బట్టి (కీర్తన 69:1-4; మత్తయి 10:22) దొంగ వలే వచ్చి హత్య, నాశనం చేయడానికి ప్రయత్నిస్తాడు (యోహాను 10:10).

ఇతర ప్రజలు దేవుని రాజ్యంలో ప్రవేశించకుండేలా నిజమైన క్రైస్తవ సాక్షిని నాశనం చేయడమే వాడి ప్రధాన కర్తవ్యం. లోక ప్రమాణాలతో ఉన్న ఈ లోక వ్యవస్థను విశ్వాసులకు ఎరగా చూపించి (1 థెస్స 3:5;1 యోహాను 2:15-17) విశ్వాసిచే తన స్వార్థాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేసేలా శోధించి (అపొ.కా. 5:3) అనైతిక క్రియల నిమిత్తం వారిని పురిగొల్పుతాడు (1 కొరింథీ 7:5).

అపవాది "గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" (1 పేతురు 5:8). అంటే "సహోదరులపై నేరము మోపు" (ప్రకటన 12:10) నిమిత్తం ఎవరిని శోధించాలా అని తిరుగుతున్నాడని అర్థం. ప్రభువు శిష్యుడు కాకుండా విశ్వాసిని దూరం చేసేందుకు (లూకా 22:31) తన పరిధిలోనే ఆ విశ్వాసిపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రయత్నం కూడా చేస్తున్నాడు.

అపవాది స్వభావ రీత్యా అన్యాయస్థుడు అనే (యోహాను 8:44) విషయాన్ని విశ్వాసి మనస్సులో ఉంచుకోవాలి. తన లక్ష్యాన్ని నెరవేర్చు కోవడానికి ఏదైనా చేయడానికి వాడు సిద్ధం.

## F. అపవాది దూతలు

అపవాదితో కలిసి వెళ్ళడానికి నిర్ణయించుకున్న మూడు వంతుల దూత సమూహమే (ప్రకటన 12:4) వాడి అనుచరులు. వీరు "అపవిత్రాత్మలు, లేదా దయ్యాలు" అని పిలువబడుతున్నారు. తమ అధిపతియైన (మత్తయి 12:24) సాతానుతో కలసి దేవునిపై తిరుగుబాటు చేసిన వారందరూ వీడి అనుచరులే. 'దయ్యము"గా అనువదింపబడిన గ్రీకు పదం యొక్క అర్థం క్షుద్రుడైన అన్య దేవుడు. పాపం, దుష్టత్వంలో ఉన్న ఆత్మయే అపవిత్రాత్మ. మనం ముందుగానే పేర్కొన్న రీతిగా అపవాది ప్రభుత్వ వ్యవస్థలో వీరికి విభిన్న అధికార పదవులు ఉన్నాయి. దయ్యములు భౌతికంగా బలమైనవి (మార్కు 5:3, అపొ.కా. 19:16) గనుక వాటి శక్తి ద్వారా అవి అనేక పనులను నెరవేర్చగలవు.

యేసును గుర్తించడం (మార్కు 1:24), వాటి స్వనాశనాన్ని గ్రహించడం (మత్తయి 8:29), వాటి స్వంత "సిద్ధాంతాన్ని" వృద్ధిచేసి దాన్ని విస్తరించడమే (1 తిమోతి 4:1-3) అపవాది దూతలకు జ్ఞానం ఉన్నదని చెప్పడానికి గుర్తు. రక్షణ ప్రణాళిక కూడా వాటికి తెలుసుగాని దానిని స్వీకరించలేవు (యాకోబు 2:19).

దేవునికి విరోధమైనదేదైనా అపవాది కార్యక్రమంలో భాగమే. దేవుడు బయలుపరచిన చిత్తాన్ని వక్రీకరించడానికి ప్రయత్నం చేయడం, దేవుని మహిమను దొంగిలించడానికి ప్రయత్నించడం కూడా అవి చేయగలవు.

అన్ని రకాల మంత్ర విద్యలు, విగ్రహారాధనలలో దయ్యాల హస్తం ఉన్నదనడం వాస్తవం (అపొ.కా. 16:16). సజీవ దేవునితో సంబంధానికి అడ్డు వచ్చే ఏదైనా విగ్రహారాధనతో సమానమే. అది చెక్క లేక రాతితో చేయబడినది కావచ్చు, లేక అంత్య క్రీస్తు లాంటి వ్యక్తి ఆరాధన

# విభాగం 3
## మానవుడు (మానవ శాస్త్రం)

### A. మానవుని సృష్టి

(దేవుళ్ళుగా చూపించబడిన) తండ్రి కుమార పరిశుద్ధాత్మల ప్రణాళికయే మానవ సృష్టి. "మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులకు చేయుదమన్న" (ఆది 1:26) ప్రణాళిక ఈ వచనంలో వ్రాయబడింది. మానవ సృష్టి కార్యంలో దైవత్వంలో ఉన్న ముగ్గురు సభ్యుల పాత్ర ఉన్నది.

దేవుని "సారూప్యం", "పోలిక"లో మనిషిని సృష్టించడమే ఈ ప్రణాళిక. సారూప్యం అనే అర్థమిచ్చే హెబ్రూ పదమైన "సెలెమ్" గ్రీకు పదం "ఐకాన్" అనేవి అభౌతిక రూపానికి సూచనలు. పోలిక అని అర్థమిచ్చే పదాలు హీబ్రూలో 'దెమూత్', గ్రీకులో 'హోమోయిసిస్' అనేవి స్థూలంగా మనిషి అభౌతిక రూపానికి చెందినవి. సాధారణ పదాలైన భౌతిక, అభౌతిక వర్ణనలను ఇదమిద్ధమైన రీతిలో వాడకూడదు. భౌతిక,అభౌతికతలను కలిపి మానవుణ్ణి చేయడమే దేవుని ప్రణాళిక. తెలివి, నైతికత, దేవుని వలె నిర్ణయం తీసుకోగలిగే సామర్థ్యం ఉన్న మానవుడు సజీవుడే కాని దేవుడు కాదు. కనుక దేవునితో సహవాసం చేసే సామర్థం అతనికి ఉన్నది.

"దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది 2:7). అతనికి ఆదాము అని దేవుడు పేరు పెట్టాడని మనకు తెలుసు. "జీవము"నకు వాడబడిన "నెఫెష్" అనే హెబ్రూ పదానికి అర్థం "ఆత్మ." అప్పటికే ఉనికిలో ఉన్న నేలమంటితో దేవుడు మానవుని శరీర భాగాన్ని తయారుచేశాడు. (అభౌతిక మానవ భాగమైన) మానవ "ఆత్మను" దేవుడు శూన్యం నుండి సృష్టించి (ఆది 1:27) ఆ రెండింటినీ కలిపి "మానవుడు" అని పిలిచాడు.

సహజరీతిలో జన్మించని ఆదాము ఒక ప్రత్యకమైన సృష్టి అని విద్యార్థి గుర్తించాలి. మేధస్సులో ఉనికిలో వచ్చిన యుక్త పురుషునిగా దేవుడు అతణ్ణి చేసి ఏదేను వనంలో ఉంచాడు. జంతువులన్నిటికీ అతడు పేర్లు పెట్టాడు (ఆది 2:8,19).

"నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు" (ఆది 2:18) గనుక తనకు సాటియైన సహాయాన్ని చేయాలని ఆయన నిశ్చయించాడు. దైవిక శస్త్ర చికిత్స ద్వారా మనిషి నుండి ఆమె వచ్చినందువల్ల (ఆది 2:18–23) ఆమె స్త్రీగా పిలువబడి "జీవము గల ప్రతివానికి" తల్లియగుట వలన (ఆది 3:20) ఆమెకు హవ్వ అని పేరు పెట్టబడింది. అప్పటికే ఉనికిలో ఉన్న పదార్థాలను (ఆదాము ఎముక) ఉపయోగించి స్త్రీని నిర్మించి, స్త్రీ శరీరంగా రూపించి దేవుడు ఆమెకు జీవం ఇచ్చాడు (ఆది 2:21–23). దేవుని ప్రత్యేక, ప్రత్యక్ష, తక్షణ సృష్టి ఫలితమైన స్త్రీ పురుషులిద్దరూ సాధారణ జీవి నుండి పరిణామము చెందినవారు కాదు.

దేవుడు జంతువులను "నేలనుండి నిర్మించి" (ఆది 2:19) వాటికి జీవమిచ్చెను. జంతువులు "దేవుని స్వరూపమందు" చేయబడినట్టు చెప్పబడలేదు. వాటికి జీవం ఉన్నదనే విషయంలో వాదన లేకపోయినా వాటికి కొంత మేరకు జ్ఞానం ఉన్నదని వాదించవచ్చు అయితే వాటికి నైతిక నిర్ణయాలు (మంచి, చెడు) చేసే సామర్థ్యం లేదన్నది వాస్తవం. అవి జీవం గలవైనప్పటికీ తర్కించే సామర్థ్యం వాటికి లేదు (2 పేతురు 2:12; యూదా 1:10).

### B. మానవ పతనం

దేవుడు సృష్టించిన స్త్రీ పురుషులు (ఆదాము, హవ్వలు) ఏదేను వనంలో ఉన్నారు (ఆది 2:10, 15). ఏదేనును సేద్యపరచి, దానిని కావలి కాయడం పురుషుని పని (ఆది 2:15). తోట మధ్య "జీవ వృక్ష ఫలానికి" పక్కనున్న "మంచి చెడ్డల తెలివినిచ్చు ఫలము" తప్ప మరిదేనినైనా తినమని దేవుడు వారికి సెలవిచ్చెను (ఆది 2:9). మంచి చెడుల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినకూడదనీ, దాని తిను దినమున అతడు నిశ్చయముగా చచ్చునని దేవుడు ఆదాముకు (హవ్వను నిర్మించక) ముందే హెచ్చరించాడు (ఆది 2:17). "నిశ్చయముగా చచ్చెదవు" అంటే దేవుని మాట ఉల్లంఘించడం వల్ల అతని శరీరం, ఆత్మ రెండూ ప్రభావితం చేయబడతాయని అర్థం (హెబ్రూలో "చచ్చెదవు" అను మాట 'నీవు చచ్చెదవు' అని పునరావృతం చేయబడింది).

## C. మానవ పతన శిక్షలు:

బ్రతుకు దినములన్నీ మన్ను తిని బ్రతకాలని మొదటగా సర్పానికి శిక్ష విధింపబడింది (ఆది 2:14) సర్పం సాతాను కాదు. సాతాను (సహోదరులపై నేరము మోపే అపవాది భూమి, పరలోకములో అటు ఇటు తిరుగుచున్నాడు – యోబు 1:6, 2:1; ప్రకటన 12:10) సర్పం రూపంలో ఉన్నాడు. అపవాది చేతిలో సాధనమైన సర్పం భూమిపై భయంకరమైన, తృణీకరింపబడిన జంతువుగా శిక్ష పొందింది (ఆది 2:14).

సర్పాన్ని మాట్లాడేలా చేసింది అపవాది గనుక వాడు కూడా శిక్షనొందాడు. స్త్రీ సంతానానికి, సర్ప సంతానానికి మధ్య వైరం ఉంటుంది (ఆది 3:15). అయితే ఆదికాండంలో మొదటిసారి ఇక్కడ మెస్సీయా ఛాయను చూడగలం. "సంతానం" సాధారణంగా పురుషుని నుండి కలుగుతుంది (ఆది 12:7, 22:17,18) గనుక కన్య గర్భాన జన్మించడం ఆయన జనన ప్రత్యేకతను తెలుపుతున్నది (యోహాను 7:14). అయితే మిగిలిన మెస్సీయా ప్రవచనాలన్నీ దీనిచుట్టూ కేంద్రీకృతమై ఉన్నాయి (ప్రకటన 12:415). సర్పం మెస్సీయా మడిమెను కొడుతుంది (సిలువ చిత్రం). మెస్సీయా సర్పం తల చితుక గొడతాడు (విజయ సూచన).

అపరాధ భావం (దిగంబరత్వాన్ని బట్టి సిగ్గుపడడం) (ఆది 3:7), దేవునితో సహవాసం కోల్పోవడం ("దాగుకొనుట" ఆది 3:8) అనేవి పాపానికి ఇవ్వబడిన మొదటి శిక్షలు.

"స్త్రీ వేదనతో పిల్లలను కంటుంది" (ఆది 3:16). ఆమె భర్త యెడల వాంఛ కలిగి అతనిచే ఏలబడడం స్త్రీకి ఇవ్వబడిన వాగ్దానం. (ఫలాన్ని) తన భర్తకు ఇవ్వాలనుకున్నపుడు కూడా హవ్వను ఇదే పరీక్షను ఎదుర్కొంది. అయితే తన భర్త తనను ఏదో ఒక విధంగా ఆపాలని ఆశించింది.

ఆదాము తన భార్యకు వ్యతిరేకంగా చేసిన నిందలకు ప్రభువు స్పందించాడు (ఆది 3:17). ఆదాము తన భార్య మాట వినకుండా ఉంటే బాగుండేదని దేవుడు తలంచడం స్పష్టం. ఈ వచనాన్ని సరిగ్గా గ్రహించని కొందరు పురుషులు భార్య మాటలు వినకూడదని అనుకోవడం సరైన అన్వయం కాదు. ఎందుకంటే దేవుడు ఒకసారి అబ్రాహాముతో తన భార్యయైన శారా మాట వినమని చెప్పాడు (ఆది 21:120. ఎవరి మాట వినడమైనా అది దేవుని వాక్యంపై ఆధారపడి ఉండాలి. ఆదాము పాపం తన భార్య మాట వినడంలో లేదు గానీ, నిషిద్ధ ఫలాన్ని తినడంపై ఆధారపడి ఉంది. ఇందువల్ల ఆదాము కొనితెచ్చుకొన్న శాపం ఏమిటంటే ఆహారం కోసం అతడు ప్రయాసపడాలి.

తినవద్దన్న పండు తిన్నప్పుడు రావలసిన వాస్తవిక శిక్ష ఆయన మర్చిపోలేదు. ఆదాము పాపం చేసినప్పుడు ఆత్మీయంగా చనిపోయి దేవునితో సహవాసాన్ని కోల్పోయిన 930 సంవత్సరాల తర్వాత అతడు శారీరక మరణాన్ని రుచి చూచాడు (ఆది 5:5). దేవుడు ఆదాము, హవ్వలకు చర్మపు చొక్కాయిలు తొడిగించడం ద్వారా ఆయన వారి పట్ల తన కృప కనబరచాడు (ఆది 3:21). జంతు చర్మం ధరించుకోవడం అంటే నిర్దోష జంతువును బలిగా అర్పించవలసిన అవసరం ఉంది. మెస్సీయాలో నెరవేర్చబడే పాప పరిహారార్థ బలి అవసరతకు ఇది స్పష్టమైన సూచన (హెబ్రీ 10:10,12).

దేవుడు ఆదాము, హవ్వలకు చర్మపు చొక్కాయిలు తొడిగించిన తర్వాత, వారు ఏదేను వనం నుండి బయటకు పంపివేయబడ్డారు. *"అతడు ఒకవేళ తన చెయ్యి చాచి జీవ వృక్ష ఫలమును కూడా తీసికొని నిరంతరము జీవించునేమోయని"* (ఆది 3:22) దేవుడు ఈ కార్యం చేయాల్సి వచ్చింది. పతనమై శాపం కింద ఉన్న మానవుడు పతన స్థితిలో నిత్యమూ జీవించడం మంచిది కాదని గుర్తించినప్పుడు దేవుడు దీనిని ఎందుకు చేసాడో అర్థం చేసుకోవడం అంత కష్టం కాదు. పరిపూర్ణుడు, సంపూర్ణుడైన మెస్సీయా, యేసుక్రీస్తు వలె విశ్వాసులు పునరుత్థానం చెంది నూతన శరీరం పొంది (1 యోహాను 3:2) జీవ వృక్షము అనే శాపం లేని స్థలానికి కొనిపోబడతారు గనుక విశ్వాసులకు శారీరక మరణం మంచిది (ప్రకటన 22:2–3).

## D. మానవ స్వభావం

### 1. దేహం

దేవుడు ఆదామును నేల మంటితో తన పోలికలో చేసి (ఆది 1:26) అతని నుండి హవ్వను రూపించినప్పుడే మానవ "దేహానికి" ప్రారంభం కలిగింది (ఆది 2:7,21). ఆదాము తన భార్యను కూడినప్పుడు కయీను, హేబెలు జన్మించారు (ఆది 4:1,2). ఆదాము, హవ్వలు సమస్త మానవాళికి మూలం. వాస్తవంగా హవ్వ, అంటే 'జీవముగల ప్రతివానికి తల్లి' (ఆది 3:20).

మనం దేవుణ్ణి ప్రేమించడం (ద్వితీ 6:5, 10:12-13, 30:6), మంచి పనులు చేస్తూ మన సృష్టికర్తకు మనలను మనం అప్పగించుకోవడం (1 పేతురు 4:19), సహోదరుల కొరకు మన జీవితాలను (ప్రాణాలు) అర్పించడం వంటి కొన్ని నిర్ణయాలను మానవుడు చేయవలసిన అవసరం ఉంది. అనైతికులతో (1 పేతురు 2:11), తమను వలలో వేసుకొనే అబద్ధ బోధకులతో (3 పేతురు 2:12-14) మన ప్రాణం యుద్ధం చేయాలి.

ప్రాణం నిర్ణయాలు చేయడనే కాక అక్కడ నుండే భావోద్రేకాలు కూడా వెలువడతాయి. ప్రాణం దుఃఖించవచ్చు (యోబు 30:25), వ్యాకుల పడవచ్చు (2 రాజులు 4:27), క్రుంగిపోవచ్చు (కీర్తన 43:5; యిర్మీయా 13:17; మత్తయి 26:38), దూసికొనిపోవచ్చు (లూకా 2:35), వేదన పడవచ్చు (రోమా 2:9), ద్వేషించవచ్చు (2 సమూ 5:8). ప్రేమ చూపుతూ (పరమ 1:7, 3:1-4) ప్రభువును ఘనపరచి (లూకా 1:46) సంతోషంగా కూడా ఉండవచ్చు (లూకా 12:19).

### 3. మానవ ఆత్మ

ఆత్మకు వాడబడిన హీబ్రూ పదం "రూవాహ్", గ్రీకు పదం "న్యూమా." ఈ రెండు పదాలు అనేకసార్లు వాడబడి గాలి, ఊపిరి పరిశుద్ధాత్మ అపవిత్రాత్మ, మానవ ఆత్మ లాంటి అర్థాలనిస్తున్నాయి గనుక లేఖనాల నుండి దీనిని అధ్యయనం చేయడం కొద్దిగా కష్టం.

ఆత్మ అనేది దేవునిచే (ప్రసంగి 12:6,7; జెకర్యా 12:1; హెబ్రీ 12:9) మరి ముఖ్యంగా పరిశుద్ధాత్మునిచే రూపింపబడిన ఆధ్యాత్మిక జీవిత శక్తియైన మానవుని అభౌతిక భాగం (యోహాను 3:11, 6:63). జీవితానికి మానవ ఆత్మ అవశ్యం (లూకా 8:55; యాకోబు 2:26).

మనం ముందు నేర్చుకొన్న వివరణ సూత్రాలకు అనుగుణంగా స్పష్టమైన లేఖనాలను తీసికొని మానవ ఆత్మను గూర్చి కొన్ని మౌలిక సత్యాలను నేర్చుకోవడానికి వాటిని వినియోగిద్దాం. మానవ ఆత్మ లక్షణాలను మనం పరిశీలిస్తున్నప్పుడు అవే లక్షణాలు మన ప్రాణం (ఇంతకు ముందు అంశం), హృదయం (తర్వాతి అంశం) కూడా కలిగి ఉంటాయని మనం గుర్తిస్తాం. అయితే మానవ ఆత్మకు, మానవ హృదయ ప్రాణాలకు వ్యత్యాసం ఉన్నదని మాత్రం గుర్తించాలి (హెబ్రీ 4:12).

మానవ ఆత్మకు సంబంధించిన వచనాలను అధ్యయనం చేస్తున్నప్పుడు అది నిర్వర్తించే నాలుగు విధులను గూర్చి మనం తెలుసుకుంటాం.

#### a. సమాచార స్వీకరణ

కృప (గలతీ 6:18, ఫిలిప్పీ 1:25), నైతిక సత్యం (మలాకీ 2:15-16), ప్రత్యక్షత (ఎఫెసీ 1:11-17) ల నుండి వచ్చే సమాచారాన్ని మానవ ఆత్మ స్వీకరించగలదు. ఆత్మను పరితపించి (అపొ.కా. 17:16) రేపవచ్చు (1 దిన 5:26; ఎజ్రా 1:1,5).

#### b. సమాచార సమీక్ష

మానవ ఆత్మ తాను స్వీకరించే సమాచారాన్ని సమీక్షించగలదు. అది పరిస్థితిని (యోబు 6:4), మన తలంపులను గ్రహించి (1 కొరింథీ 2:11) జ్ఞాపకం ఉంచుకొని (కీర్తన 77:6), అర్థం చేసికొని (యోబు 20:3, 32:8) సమీక్షలో యుక్తంగా ఉండగలదు (నిర్గమ 28:3, ద్వితీ 34:9, ఎఫెసీ 1:16-17).

#### c. నిర్ణయాలు చేయడం

మానవ ఆత్మ ఒకసారి సమాచారాన్ని స్వీకరించి సమీక్షించిన పిదప, కార్యచరణ ప్రణాళికను కూడా నిర్ణయించగలదు. దేవునికి అప్పగించుకొనేందుకు (కీర్తన 31:5), విశ్వాసం కలిగి ఉండేందుకు (2 కొరింథీ 4:13-14), పశ్చాత్తాపం కలిగించేందుకు (యెషయా 57:15, 66:12), లేదా దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసేందుకు (యోబు 15:13) ఆయన పట్ల అవిశ్వాస్యత ప్రకటించేందుకు (కీర్తన 77:8), పరిశుద్ధాత్మచే నడిపంపబడేందుకు (అపొ.కా. 20:22-23) అది నిర్ణయం చేయగలదు.

- రోషం కలిగి ఉండగలదు.  సంఖ్యా 5:14
- దేవుని చిత్తంలో జీవించగలదు. 1 పేతురు 4:16
- విశ్వసనీయంగా ఉండగలదు.  సంఖ్యా 14:24.
- సంపూర్ణ సిద్ధి పొందగలదు . హెబ్రీ 12:23
- మనుషులను పురికొల్పగలదు. నిర్గమ 35:21; సామెతలు 16:2, ప్రకటన 19:10.
- కదిలింపబడగలదు. యోహాను 11:33
- నూతన పరచబడగలదు. యెహెజ్కేలు 11:9, 18:31, 36:26
- మనోదుఃఖం పొందగలదు. 1 సమూ 1:15
- ఉప్పొంగగలదు. కీర్తన 142:3, 143:4
- ప్రణాళిక వేయగలదు. అపొ.కా. 19:21
- కాపాడబడగలదు. యోబు 10:12; 1 థెస్స 5:23
- దీనత్వంకలిగి ఉండగలదు.  మత్తయి 5:3
- ప్రార్థించగలదు. 1 కొరింథీ 14:14-16
- మృదువుగా ఉండగలదు. 1 పేతురు 3:4
- జాతి లక్షణాలు కలిగి ఉండగలదు. యెషయా 19:3; యిర్మీయా 51:11.
- విశ్రాంతి పొందగలదు. 2 కొరింథీ 7:13
- సంతోషించగలదు. లూకా 1:47
- నూతన పరచబడగలదు. ఎఫెసీ 4:21-24
- స్వార్థ బుద్ధి కలిగి ఉండగలదు. సామెత 16:32
- విచారించగలదు. 1 రాజులు 21:5
- దేవుణ్ణి వెదకగలదు. యెషయా 26:19
- సేవించగలదు. రోమా 1:9
- రోగమును భరించగలదు. సామెత 18:14
- నిట్టూర్పు విడవగలదు. మార్కు 8:12
- స్థిరంగా ఉండగలదు. కీర్తన 51:10
- బలంగా ఉండగలదు.  లూకా 1:80
- విశ్రాంతి తీసుకొనగలదు. 2 కొరింథీ 2:13
- ఇతరుల స్వాధీనములోకి వెళ్లగలదు. 1 కొరింథీ 14:31-32
- లోబడి ఉండగలదు. హెబ్రీ 12:9.
- పిరికిదై ఉండగలదు. హెబ్రీ 12:9

## 5. మనస్సాక్షి

మనస్సాక్షి అనే పదం కొత్త నిబంధనలోనే కనిపిస్తుంది. పాత నిబంధనలో మనస్సాక్షికి బదులు "హృదయం" అనే పదం వాడబడింది (1 సమూ 24:5, యోబు 27:6). గ్రీకు పదమైన "సునెయిడెసిస్" అనగా "తెలుసుకోవడం" లేక, తనను గూర్చిన జ్ఞానం కలిగి ఉండడం అని అర్థం. వ్యక్తిగత భావనలైన మంచి చెడులను గూర్చి ఇది తెలుపుతున్నది. తనకు బోధింపబడిన మంచిని చేసేందుకు ప్రోత్సాహించేదే మనస్సాక్షి. ఏది తప్పో, ఏది ఒప్పో అనే విషయాన్ని మనస్సాక్షి మనకు బోధించదు. తనకు అందించబడిన తప్పుడు సమాచారాన్ని బట్టి ఒక వ్యక్తి తప్పును "మంచి" మనస్సాక్షితో చేసే అవకాశం ఉంది.

వ్యక్తికి దైవ ప్రమాణాలైన తప్పు, ఒప్పులను గూర్చి బోధిస్తే రక్షింపబడని వ్యక్తి మనస్సాక్షి కూడా మంచి మార్గదర్శి కావచ్చు (యోహాను 8:9, రోమా 2:15). వ్యక్తి దైవ ప్రమాణాలను నిత్యమూ తోసిపుచ్చినప్పుడు అతని మనస్సాక్షి "వాతవేయబడవచ్చు" (1 తిమోతి 4:2). ఒక వ్యక్తి దైవ ప్రమాణాలను ఉల్లంఘించినప్పుడు అతని మనస్సాక్షి "అపవిత్ర పరచబడుతుంది" (తీతు 1:15). అయితే కల్మషం నుండి దానిని పవిత్రపరచవచ్చు (హెబ్రీ 10:22).

జీవిత సంబంధాల విషయంలో మంచి పనులు చేయడానికి పరిశుద్ధాత్మ ఒప్పింపు ద్వారా క్రైస్తవ మనస్సాక్షి అతనిపై ఒత్తిడి తేగలదు. తాను నివసించే ప్రభుత్వ ఆధిపత్యానికి విధేయత కనపరిచే విషయాల పట్ల (రోమా 13:5), అన్యాయంగా శ్రమ పొందు (1 పేతురు 2:19) విషయాలలో, బలహీన సహోదరుని మనస్సాక్షి గాయపరచకుండా ఉండే విషయంలో (1 కొరింథీ 8:7,10,12) వ్యక్తి మనస్సాక్షి అతణ్ణి బలవంతం చేస్తుంది.

## 6. మనస్సు

"మనస్సుకు" వాడబడిన గ్రీకు పదం "నూస్." సమీక్ష, తీర్మానాల నిమిత్తం పంచేంద్రియాలు, భావోద్రేకాలు, జ్ఞానం కలసి పనిచేసే స్థలమే మనస్సు. మానవ మెదడు, ప్రాణ కార్యాలన్నిటినీ తెలిపే పదం గనుక భౌతిక, అభౌతిక భాగాలకు ఇది సభా స్థలం.

డబ్ల్యు ఇ.వైన్ ప్రకారం,

> "మనస్సు అనేది 'స్పృహ' అనేదాని కేంద్రం. ఇందులో దృష్టి, అవగాహన, అనుభూతి, నిర్ణయం మొదలైనవి ఉంటాయి. దీనికి సమానార్థకమైన గ్రీకు పదాలు "డయానోయియా." దీని అర్థం వివేచించడం. "ఎన్నోయియా" అనే పదానికి అర్థం ఉపాయం, తలంపు, ఉద్దేశం. మనస్సుకీ, హృదయానికీ దగ్గర సంబంధం ఉన్నది గానీ అవి రెండూ వేరు (హీబ్రూ 8:10,16).
> పాత నిబంధనలో "మనస్సు" భావన ప్రస్తావించబడినప్పటికి దానికి తగిన హిబ్రూ పదం లేనందువల్ల హృదయం, ప్రాణం, ఆత్మ అనే పదాలుగానే కనిపిస్తున్నది. గనుక గ్రీకు పద వాడుకల నుండి మనస్సు అవగాహనను తీసుకొందాం.

రక్షింపబడినవారు, రక్షింపబడనివారు ఇద్దరికీ మనస్సు ఉంటుంది (రోమా 14:5). గనుక దేవుడిచ్చిన ఈ మనస్సులోని అలోచనలు ఎలా ఉన్నాయనేది ప్రాముఖ్యం (ఎఫెసీ 4:17-18, హెబ్రీ 4:12). 'ఉద్దేశాలు'గా అనువదింపబడిన 'ఎన్నోయి' అనే మూలపదం ఉంది. దేవుడికి 'మనస్సు' ఉన్నందువల్ల ఆయనను ప్రేమించి (మత్తయి 22:37; మార్కు 12:30, లూకా10:27), అర్థం చేసుకోవాలి (లూకా 24:45). తండ్రి, కుమారునిలో ఉన్న సత్యాన్ని కనుగొనడమే క్రైస్తవుని మనస్సు యొక్క ఉద్దేశం (1 యోహాను 5:20). 'వివేకం' అని అనువదింపబడిన మూలపదం 'డయనోయియా.'

దేవుడు మనకిచ్చిన మనస్సుతో తార్కికంగా ఆలోచించగలమన్న విషయాన్ని గణిత శాస్త్ర సూత్రాలను లెక్కించడం ద్వారా (ప్రకటన 13:18), తార్కిక తత్త్వ ఫలితాలు గ్రహించడం ద్వారా (ప్రకటన17:9) రుజువు చేయబడుతుంది. ఈ అవగాహన సామర్థ్యమే మన ప్రమాణాలను నిర్ధారించి, వ్యక్తి మనస్సాక్షిని స్థిరపరుస్తుంది (రోమా 7:23,25). ఇతరులకు ఆజ్ఞలు (1 కొరింథీ 14:19), క్రీస్తు శరీరంలో ఐక్యతకు (1 కొరింథీ 1:10) పాటుపడే పరిపక్వతలకు కారణం మనస్సు ద్వారా కలిగే వ్యక్తిగత ఎదుగుదలే. దేవుని, ఇతరుల, తన విషయంలో మనస్సు యథార్థత కలిగి ఉండాలి (2 పేతురు 3:1). అన్ని విషయాలలో మనస్సు మానవాత్మతో కలసి పనిచేయాలి (1 కొరింథీ 14:15).

శరీరానుసారంగా మనం ఇతరులకు తీర్పు తీర్చకపోయినప్పటికీ (యోహాను 8:15) శరీరంలో ఉన్న మన జీవితాన్ని ఇతరులు తీర్పు తీర్చారు. శరీర క్రియలను (2 కొరింథీ 5:16) బట్టి, లేక ఆచారాలలో నమ్మకం ఉంచే శరీరాన్ని బట్టి, లేక వంశ క్రియలు లేక బాహ్యనీతిని బట్టి (ఫిలిప్పీ 3:2-7) ఇతరులకు మనం తీర్పు తీర్చక శరీరులుగా ఉన్నంతకాలం దేవుని వాక్యానుసారంగా జీవించాలి (1 పేతురు 4:6).

పాపాన్ని ఎదిరించి (రోమా 6:19) లోకం చూపించే దురాశలను కోరే (1 యోహాను 2:16) ఈ శరీరం ఎన్నో బలహీనతలతో నిండుకొని ఉన్నది. శరీరాన్ని అలాగే విడిచిపెడితే పాపి అనేక నిత్యత్వ దీవెనలను కోల్పోతాడు (గలతీ 5:19-21). స్వార్థపూర్తిమైన శరీర వాంఛలు  శరీరానికి క్షయతను (గలతీ 16:8) కలిగించి తుదకు అది వాడిపోయేలా చేస్తుంది (1 పేతురు 1:24-25). ఈ శరీర వాంఛల ద్వారా అబద్ధ బోధకులు విశ్వాసులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తారు (2 పేతురు 2:28-19).

లైంగిక విషయాలలో కూడా శరీరం బలహీనమే. వివాహమనేది స్త్రీ పురుషుల శరీరాల కలయిక గనుక శరీరాశ “విపరీత” శరీర కార్యాలైన పురుష సంయోగం, స్త్రీ స్వలింగ సంయోగం, పశుత్వాన్ని అనుసరిస్తుంది  (మార్కు10:8; యూదా 1:7). బుద్ధిపూర్వక పాపం శరీర నాశనానికి నడిపించగలదు (1 కొరింథీ 5:5).

విశ్వాసి జీవితంలో అస్థిరతకు కారణమయ్యే అనేక పెద్ద మార్పులకు శరీరం త్వరితంగా ఆకర్షింపబడడం మరొక బలహీనత (1 కొరింథీ 1:17). క్షణభంగురమైన కోరికలపై ఆధారపడి తరచుగా మన మనస్సు మార్చుకుంటే మనం త్వరితంగా కలతలకు,  గలిబిలికి గురి అవుతాం.

శరీరానికి కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి. శరీరానికి చేయబడిన సున్నతి లాంటి కార్యాలు మన ఆత్మీయతకు సూచన కాదు (రోమా 2:28). శరీర బలహీనతలను, పరిమితులను ఆచారాలు పరిష్కరించలేవు (కొలస్సీ 2:23; 1 పేతురు 3:21).

శరీరం తనకు తానుగా మంచిని కనపరచదు (రోమా 7:18). గనుక ధర్మశాస్త్ర ఆచరణ ద్వారా వ్యక్తిని నీతిమంతునిగా ప్రకటించలేం (రోమా 3:19-20). అదే సమయంలో రక్త మాంసాలకై దీవెనలు ఇవ్వబడలేదు (1 కొరింథీ 15:5). శరీరానికి దైవ వెలుగు అవసరం (మత్తయి 16:17).

విశ్వాసి తన జీవితంలో శరీరంతో పోరాటాలెదుర్కొంటాడు. వ్యక్తి యేసుక్రీస్తు నందు విశ్వసించినపుడు, యేసు తన శరీర పాపాలకు వెల చెల్లించాడని అతడు గుర్తించినట్టే (గలతీ 5:24) దీనిని కనపరచడానికి విశ్వాసిలో ఆత్మీయ ఎదుగుదల అవసరం. యేసు విముక్తుడు చేయబడ్డాడని (గలతీ 5:1) తలంచే పరిపక్వ విశ్వాసి దేవుని హస్తాలలో తన శాశ్వత భద్రత ఉన్నదని అనుకొనవచ్చు. గనుకనే తప్పుగా తన శరీర కోరికల ప్రకారం జీవించేందుకు ఇష్టపడతాడు. భద్రత, స్వాతంత్ర్యం, శరీర కోరికలను అనుసరించే ఉద్దేశం నిమిత్తం కాకపోయినప్పటికీ ఇది పోరాటంలో భాగం (గలతీ 5:13).

నిర్ణయ శక్తి గలిగి ఉన్న శరీరానికి (యోహాను 1:12-13) పాపం చేయాలన్న కోరికలతో మనస్సుతో (రోమా 7:25), పరిశుద్ధాత్మతో (గలతీ 5:16) పోరాడడం ఈ పోరాటంలో మరొక భాగం. శరీర పాపాలను అనుసరించాలా, లేక పరిశుద్ధాత్మను అనుసరించి నడుచుకోవాలా (రోమా 8:3,13) అనే విషయంలో విశ్వాసి నిర్ణయం చేసుకోవాలి. పరిశుద్ధాత్మ శక్తి ద్వారానే శరీర కోరికలను జయించగలం (గలతీ 3:3, 5:16). అయితే మనం ఎదుర్కొనే ఆత్మీయ పోరాటాలు ఇతర ప్రజల నుండి (1 కొరింథీ 10:2-3) కాక అపవాది, దాని శక్తులనుండి వస్తాయని గుర్తించాలి (ఎఫెసీ 6:12).

పరిశుద్ధత ద్వారా అన్ని అపవిత్రతల నుండి పవిత్రపరచబడే ప్రయత్నం మన ఆత్మీయ యాత్రలో భాగం (2 కొరింథీ 7:1).

శరీరం ద్వారా మనం యేసును కనపరచేలా (2 కొరింథీ 4:11) ఆయన మన జీవితంలో కార్యాలు చేస్తూ శరీర కోర్కెలన్నింటినీ బయటకు పారద్రోలాలి (రోమా 13:14). క్రీస్తు యేసులో ఉన్న విశ్వాస జీవితం ద్వారానే ఇది సంభవం  (గలతీ 2:20). గనుక మన శరీరాన్ని క్రీస్తుకు అప్పగించాలి (కొలస్సీ1:24).

మనం అత్యధికతలను బట్టి మనం హెచ్చిపోకుండే నిమిత్తం (2 కొరింథీ 12:7) మనలను ప్రేమించే దేవుడు మన “శరీరమందు ముల్లు” ఉంచ వచ్చునన్న విషయాన్ని గుర్తిద్దాం.

# విభాగం 4

## దూతల సంగ్రామం

దేవునికీ, అపవాదికీ మధ్య నిరంతరం యుద్ధం జరుగుతున్నదన్న విషయాన్ని ఈ కోర్సు అధ్యయనంలో చాలాసార్లు చూశాం. దీనినే "దూతల యుద్ధం" అంటారు. ఈ అధ్యయన పరిధికి మించిన యుద్ధ వివరాలు విస్తృతమైనవి. అయితే మానవ జాతి ఎందుకు? అన్న ప్రశ్నకు జవాబిచ్చేందుకు ఇది దోహదపడుతుంది గనుక దీనిని సంక్షిప్తంగా తెలుసుకోవడం ఆవశ్యకం.

నరుని సృష్టికి ముందు దేవుడు ఏదో ఒక సమయంలో మరొక రకమైన ప్రాణిని సృష్టించాలని నిశ్చయించాడు. వారినే మనం "దూతలు" అని పిలుస్తున్నాం. దేవుని స్థానాన్ని తీసుకోవడానికి ప్రయత్నించిన (యెషయా 14:12-14) ప్రధాన దూత లూసీఫర్ పాపం చేసి (యెహె 28:11-19) దయ్యము, సాతానుగా మారాడు (ప్రకటన 12:9). అపవాదికీ, వాడి దూతలకూ సిద్ధపరచిన నిత్యాగ్నిలోకి సాతాను నెట్టివేయబడతాడు (మత్తయి 25:41).

శిక్ష ఇంకా విధింపబడనందువల్ల అపవాది దేవుని నిర్ణయాలపై ఫిర్యాదు చేస్తూ ఉన్నాడు. వెయ్యేండ్ల యేసుక్రీస్తు పాలన తర్వాత వాడికి శిక్ష విధింపబడుతుంది (ప్రకటన 20:14). మధ్యలో మనిషి ఉన్నందున దేవునికీ, అపవాదికీ మధ్య జరిగే యుద్ధంలో అతని పాత్ర కూడా ఉంది.

విశ్వాసుల జీవితాలపై ఈ యుద్ధ ప్రభావం ఉంటుందని అపొస్తలుడైన పౌలు స్పష్టీకరించాడు. "ఏలయనగా మనము పోరాడునది *శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులతోను , ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతో పోరాడుచున్నామని"* ఎఫెసీ 6:2 లో అతడు చెబుతున్నాడు. విశ్వాసుల పోరాటం ఇతర మానవులతో కాదు గానీ అపవాదితో, తన దూతలతోనే. ఈ యుద్ధంలో మనం పాల్గొనడానికి *"సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచము ధరించుకోవాలి"* (ఎఫెసీ 6:13).

ఇందులో మన ఖచ్చితమైన పాత్ర, యుద్ధం సంపూర్ణ వివరాలు పూర్తిగా తెలియదు. అయితే ఒకానొక దినాన అవి బహిర్గతం అవుతాయి (1 కొరింథీ 13:12). ప్రస్తుతం మనకు తెలిసింది చాలు. మనం విశ్వాసంలో కొనసాగుతూ (హెబ్రీ 11:6) ఒకరి పట్ల ఒకరు ప్రేమ కలిగి ఉండవలసిన వారమై ఉన్నాం.

## అధ్యాయం 7

# దైవ ప్రణాళిక సిద్ధాంతాలు

# విభాగం 1

## ప్రత్యక్షత, బైబిలు (బైబిలు శాస్త్రము)

లిఖిత పూర్వకమైన బైబిలు మానవాళికి దేవుడిచ్చిన ప్రత్యక్షతలో భాగం. ఆయన సృజించిన వాటి ద్వారా ఆయన తనను తాను బయలుపరుచుకున్నాడు (రోమా 1:20). "ప్రత్యక్షత" అనగా "కప్పబడిన దానిని తెలిసికొని చూసేలా పైకప్పును తొలగించడం." దేవుడు తన లిఖిత వాక్యం ద్వారా తననుతాను బయలుపరచుకొని "కనపరచుకొన్నాడు." చరిత్ర అంతటిలో దేవుడు తనను తాను బయలు పరచుకోవడానికీ, దాని గురించి వ్రాసేందుకు వేరు వేరు వ్యక్తులను ప్రేరేపించి, వారిని ఉపయోగించుకోవడాన్ని "దైవావేశం" అంటారు.

ప్రత్యక్షత, ప్రేరణను దేవుడే నిర్దేశించి పర్యవేక్షించినందువల్ల, ఆది ప్రతులలో అది ఎలాంటి తప్పులూ లేకుండా వ్రాయబడింది. గనుక దేవుని వాక్యమైన బైబిలు మన ఆత్మీయ విషయాలకు మార్గదర్శిగా ఉండి మనలను నడిపించే అధికారం కలిగి ఉన్నది.

క్రీ.పూ 1450–400 వరకు 39 పుస్తకాల మేళవింపు అయిన పాత నిబంధన గ్రంథం వ్రాయడానికి దేవుడు విభిన్న గ్రంథకర్తలను, క్రీ.శ. 46–96 కాల వ్యవధిలో కొత్త నిబంధనగా పిలువబడే మరి 27 గ్రంథాలను రచించడానికి దేవుడు ఇంకా కొంతమంది గ్రంథకర్తలను ప్రేరేపించాడు. ఈ గ్రంథాల సముదాయమే లేఖన ప్రామాణికతగా పిలువబడుతున్నది. మానవాళి లిఖిత పూర్వక ఆధారం కలిగి ఉండేందుకు దేవుడు తనను తాను బయలుపరుచుకోవడం ద్వారా విభిన్న గ్రంథకర్తలను వాడుకొని తాము ఆశించిన ప్రామాణిక పుస్తక సమ్మేళనం ద్వారా కలిగించాడని విద్యార్థికి స్పష్టం కావాలి.

# విభాగం 2

## సమస్య, పాపం (పాప శాస్త్రం)

### A. ఉపోద్ఘాతము

సాధారణంగా పాపం అంటే దైవ స్థాపిత నియమాన్ని ఉల్లంఘించడం. పాపానికి ప్రమాణం ఏర్పరచకపోతే పాపం అనేది ఉండదు గనుక పాపాన్ని నిర్ధారించడానికి ఒక నియమం ఉండాలని బైబిలు చెబుతున్నది (రోమా 4:15, 5:13). పాపం అనే పదానికి వాడబడిన హీబ్రూ, గ్రీకు (చాటా, హమార్టిమా) పదాల అర్థం "గురి తప్పడం." అంటే బాణాన్ని ఎక్కుపెట్టి కేంద్ర బిందువును కొట్టలేకపోవడంతో పోల్చబడింది. కొద్దిలో కేంద్ర బిందువు కొట్టలేకపోయినా ఆ వ్యక్తి "గురి తప్పినట్లే."

### B. దేవుని వాక్యంలో ఉన్న వివిధ రకాల పాపాలు

#### 1. సంప్రాప్త పాపం

జన్మతః మనమంతా మన పితరులైన ఆదాము చేసిన పాపంలో పాలిభాగస్థులమవుతాం. "సంక్రమించెను" అంటే ఆదాము ఆది పాపం అతని సంతానమంతటికీ (మనందరికీ) సంప్రాప్తించడం. రోమా 5:12 ప్రకారం "*ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపము పాపము ద్వారా మరణము లోకములో ఎలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణమందరికి సంప్రాప్తమాయెను.*" రోమా 5:18,19 లో అది పునరుద్ఘాటింపబడింది. "*కాబట్టి తీర్పు ఒక్క అపరాధము (ఆదాము అపరాధము) మూలమున వచ్చినదై మనుష్యులందరికి శిక్షా విధి కలుగుటకై ఏలాగు కారణమాయెనో అలాగే ఒక పుణ్య కార్యము వలన కృపాదానము మనుష్యులందరికి జీవ ప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు ఏలాగు చేయబడిరో, అలాగే ఒకని అవిధేయత వలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు.*" ఆదాము పాపం, ఆ పాపం వల్ల కలిగిన శిక్ష ఆదాము నుండి మానవాళిలోని ప్రతి సభ్యునికీ సంక్రమించింది.

ఇహలోక తండ్రి ద్వారా పాపం సంక్రమించిందన్న విషయం గ్రహించడం ప్రాముఖ్యం. యేసు భూలోకపు తండ్రిని కాక పరలోకపు తండ్రిని కలిగి ఉండడం వల్ల ఆదాము పాపం ఆయనకు సంక్రమించలేదు.

#### 2. స్వాభావిక పాపం

"సంప్రాప్త పాప" ఫలితంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పాపాలు చేసే పాప స్వభావం కలిగియున్నారు. ఇది "ప్రాచీన పురుషుడు" లేదా "పాప స్వభావంగా" పిలువబడుతున్నది. ఆదాము పాప ఫలితమైన శిక్ష తొలగింపబడినప్పటికీ (రోమా 6:6; 8:1) మనకు భౌతికంగా మరణించేంతవరకూ ఈ పాప స్వభావం మనతోనే ఉంటుంది.

పాప స్వభావంతో అపొస్తలుడై పౌలు తాను ఎదుర్కొన్న పోరాటాన్ని గూర్చి రోమా 7:16-18 లో తెలుపుతున్నాడు, "*ఇచ్ఛయింపనిది నేను చేసిన యెడల ధర్మశాస్త్రము శ్రేష్ఠమైనదైనట్లు ఒప్పుకొనుచున్నాము. కావున ఇకను దాని చేయునది నా యందు నివసించు పాపమే గాని నేను కాదు. నాయందు, అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని దానిని చేయుట నాకు కలుగుట లేదు.*" పాప స్వభావంతో పోరాటాలలో పౌలు కూడా ఓడిపోయాడని ఈ లేఖనం నుండి మనం గ్రహించవచ్చు. ఇది ఆత్మకు, శరీరానికీ మధ్య పోరాటం. అందువల్ల "ప్రాచీన స్వభావం వదలుకోవడానికి" విశ్వాసి ప్రయత్నించాలని అతడు చెబుతున్నాడు (ఎఫెసీ 4:20-12).

యేసుక్రీస్తుకు "పాపం సంప్రాప్తించ లేదు" గనుక ఆయనలో "స్వాభావిక పాపం" లేదు.

#### 3. వ్యక్తిగత పాపం

దేవుని ప్రమాణాన్ని ఉల్లంఘించేవారు వ్యక్తిగత పాపులు. మనం ఇప్పుడు మోషే ధర్మశాస్త్రం కింద లేనప్పటికీ దానిలో బోధింపబడిన నైతిక నియమాలు ఇంకా మనకు వర్తిస్తాయి. 1 తిమోతి 1:8-10 లో పౌలు ఇలా చెబుతున్నాడు, "*ధర్మశాస్త్రము ధర్మ విరోధులకును*

# విభాగం 3
## పరిష్కారం, రక్షణ (రక్షణ శాస్త్రము)

### A. ఉపోద్ఘాతము

యేసుక్రీస్తును మినహాయించి పాపం సర్వమానవాళికి సమస్య అయినందువల్ల మనుష్యులంతా దాని ప్రభావం నుండి రక్షించబడాలి. సార్వభౌముడు, సర్వశక్తుడైన దేవుడు మానవులను రక్షించేందుకు ఒక ప్రణాళికను రూపొందించాడు. ఆ ప్రణాళికే యేసుక్రీస్తు తన ప్రాణాన్ని మన కొరకు చెల్లించడం. ఏ మనుష్యుడు కూడా చెల్లించలేని వెలను యేసుక్రీస్తు మన కోసం చెల్లించడం ద్వారా ఆయన తండ్రి నీతి యావత్తునూ నెరవేర్చాడు. అదే మానవ పాపానికి తగిన వెల. విశ్వాసం ద్వారా యేసు చెల్లించిన బలియాగం లోనికి పాలిభాగస్తులయ్యేందుకు సర్వమానవాళి ఆహ్వానించబడుతుంది (2 కొరింథీ 8:9).

### B. సువార్త

సువార్త అంటే "శుభవర్తమానం." "కేవలం యేసును విశ్వసించడం ద్వారా" రక్షణ కలుగుతుందని బోధించడమే సువార్త సూక్ష్మ రూపం. రోమా 16:30 లో *"అయ్యలారా, రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను?"* అని రోమా చెరసాల నాయకుడు పౌలును ప్రశ్నించాడు. *"ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురు"* (16:31) అని పౌలు జవాబిచ్చాడు. రక్షణ పొందేందుకు అవశ్యకం యేసులో విశ్వాసం ఉంచడమే. *"ఎవని వలననూ రక్షణ కలుగదు. ఈ నామం వల్లనే మనకు రక్షణ కలుగుతుందని"* లేఖనాలు చెబుతున్నాయి (అపొ.కా. 4:12; యోహాను 3:16,18,36).

సర్వమానవాళి రక్షింపబడి (1 తిమోతి 2:4; 2 పేతురు 3:9) దేవుని యొద్దకు ఆకర్షింపబడేలా యేసుక్రీస్తు సర్వలోక పాపాల నిమిత్తం వెల చెల్లిచాడు (1 యోహాను 2:2). పరిశుద్ధాత్ముడు పాపాన్ని గుర్చి ఒప్పింపజేసి దానికి పరిష్కారం క్రీస్తులో ఉన్నదని తెలుపుతాడు (యోహాను 16:7-15).

దేవుడు నరావతారిగా జన్మించి (యోహాను 1:1,14) మానవ పాపాల నిమిత్తం మరణించి, సమాధి చేయబడి, మూడవ దినాన దేహంతో తిరిగి లేచాడన్న (1 కొరింథీ 15:3-5) మౌలిక సత్యాలు మనం క్రీస్తును అంగీకరించేందుకు రుజువులు అవుతాయి.

### C. కృప

మనకు మనంగా పొందుకోలేనిదాన్ని సంపాదించుకొనే అర్హత కలిగి ఉండేలా చేసేదే కృప. మనకు "వేతనంగా" పరిగణించబడేదాన్ని సంపాదించుకొన్నామంటే అది మన పనిపై ఆధారపడి ఉంటుంది. అయితే మనం పొందుకొనే రక్షణ దేవుని వద్ద నుండి వచ్చే వరం. *"మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియ వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయింప వీలులేదని"* లేఖనం చెబుతున్నది (ఎఫెసీ 2:8,9). దేవుని కృప అందించే రక్షణ వరాన్ని మనం విశ్వాసం ద్వారా స్వీకరిస్తున్నాం. సువార్త దేవుని కృప అని వర్ణించబడింది (అపొ.కా. 20:24).

యేసుక్రీస్తే సర్వమానవాళికి కృపామాదిరి (యోహాను 1::14-17).

### D. విశ్వాసం

విశ్వాసం అంటే నమ్మకముంచడం. విశ్వాస విషయంలో గొప్పతనం ఉంది. విశ్వాసం కలగి ఉండడంలో గొప్పతనం ఏమీ లేదు. గనుకనే రక్షణ కార్యంలో యేసుక్రీస్తును స్వీకరించాలి. విశ్వాసమనేది కార్యం కాదు.

మానవులుగా మనం రక్షణ సంపాదించుకోవాలని ఇష్టపడి దేవుని కృపావరం నుండి కలిగే రక్షణను స్వీకరించడానికి బదులు దీని కొరకు కష్టపడాలన్న తప్పుడు అభిప్రాయంలో చాలామంది తప్పిదం చేస్తున్నారు. "దేవుడు సత్క్రియలు కొరకు మనలను సృష్టించాడన్నది" వాస్తవమే (ఎఫెసీ 2:10). మన రక్షణ ఫలంగా మంచి పనులు చేయాలి గానీ దానిని సంపాదించుకోవడానికి ప్రయత్నించకూడదు.

విశ్వాస జీవితం పాపరహితంగా ఉంటుందన్న హామీని పరిశుద్ధత మనకు ఇవ్వదు. కొరింథులో ఉన్న సంఘంలో సభ్యులు తమ తప్పిదాల విషయంలో దరిదాపుగా చాలావరకు తప్పిపోయినప్పటికీ క్రీస్తులో పరిశుద్ధపరచబడిన "పరిశుద్ధులుగా" (1 కొరింథీ 1:2,30; 6:9–21) పిలువబడ్డారు.

విశ్వాసులు క్రీస్తును తమ జీవిత పరిశుద్ధతకు ప్రమాణంగా ప్రత్యేకించుకోవాలి (1 థెస్స 4:3, 4:7; ఎఫెసీ 5:25–26; 1 పేతురు 3:15). అంటే మనం రక్షింపబడిన వెంటనే సంభవించే శుద్ధీకరణ ప్రక్రియలో ఇది ఒక భాగం (రోమా 6:19; 1 థెస్స 5:23). దేవుని సత్యవాక్యంచే నెరవేర్చబడే ఈ ప్రక్రియలో (యోహాను 17:17–19) "ప్రతి సత్కార్యమునకు మనం సిద్ధపరచబడు నిమిత్తం మన యజమానునికి మన జీవితాలను సంపూర్ణంగా సమర్పించుకొన్నప్పుడు" (2 తిమోతి 2:21) పరిశుద్ధాత్మ వలన క్రీస్తుకు మన అర్పణలు ప్రీతికరం అవుతాయి (రోమా 15:1516). ఇలా చేయనివారు దేవుని కృపను అవమానించి దేవుని నుండి కఠిన శిక్షను ఎదుర్కొంటారు (హెబ్రీ 10:29).

## H. క్షమాపణ

క్షమాపణ అంటే "పంపివేయడం" అని అర్థం. తరచుగా "విడిచి పెట్టడం" అని అనువదింపబడిన గ్రీకు మూల పదమైన "ఎఫీఎమీ" నుండి ఇది గ్రహింపబడింది (మత్తయి 4:20, 22; 5:24). వ్యక్తి ఒక స్థలాన్ని విడిచి మరొక స్థలానికి వెళ్ళినట్టుగా పాపాలు కూడా విడిచిపెట్టబడతాయి. అవి ఇక మనం మోయవలసిన భారం కాదు (హెబ్రీ 12:2). యేసుక్రీస్తు సిలువలో మన అతిక్రమాలకు, పాపాలకు "పరిహారము కావించి" మన శిక్షను భరించడంవల్ల మనకు రావలసిన శిక్ష నిలిపివేయబడినట్టుగా మనం గ్రహించగలం (కీర్తన 32:1, రోమా 4:7). ప్రాయశ్చిత్తంగా "కప్పుట", సిలువపై క్రీస్తు బలియాగంలో పాపాలు "విడిచిపెట్టబడడం" లేదా క్షమాపణ మనకు కలిగింది (మత్తయి 26:27,28). బాప్తిస్మమిచ్చే యోహాను (లూకా 3:3–4), యేసుక్రీస్తుల సందేశాలలో పాప క్షమాపణే కీలక అంశం (లూకా 4:18–19; అపొ.కా. 5:31). మన పాపాల నుండి, హృదయాలోచనల నుండి మనకు పాప క్షమాపణ అవసరం (మత్తయి 9:2–6).

రక్షణ పొందేందుకు పాప క్షమాపణ ఎంతో ప్రాముఖ్యం (లూకా 1:77). దేవుని ఉగ్రతకు కారణమైన పాప ఋణం తొలగింపబడడానికీ, పాప క్షమాపణకూ క్రీస్తు బలియాగమే ఆధారం (ఎఫెసీ 1:7; కొలస్సీ 1:13,14; హెబ్రీ 9:22). ఒక వ్యక్తి క్రీస్తులో విశ్వసించినప్పుడు అతని పాపాలకు క్షమాపణ దొరుకుతుంది (అపొ.కా. 10:43; 26:18). అతని పాప ఋణాలను యేసు చెల్లించినందువల్ల పాప ప్రాయశ్చిత్తానికి ఇక బలి అవసరం లేదు (హెబ్రీ 10:17–18).

మన పాపాలను వెనుక విడిచిపెట్టే కృపా కార్యమే క్షమాపణ. అయితే అంతకన్నా శ్రేష్ఠమైనదానిని దేవుడు జరిగిస్తాడు. ఏదైనా వస్త్రం లాంటి వాటిని ఏమన్నా విడిచిపెట్టితే దానిని తిరిగి తీసుకోవడానికి ఏదో ఒక సమయంలో తిరిగి వెళ్లవచ్చు. దేవుడు మన పాపాలను వెనుక విడిచిపెట్టడమే కాక ఆయన మన పాపాలను కొట్టివేశాడు! *"అపరాధముల వలనను శరీరమందు సున్నతి పొందక యుండుటవలనను, మీరు మృతులైయుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మన మీద ఋణముగాను, మనకు విరోధముగాను నుండి పత్రమును మేకులతో సిలువకు కొట్టి దాని మీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డము లేకుండా దానిని ఎత్తివేసి మన అపరాధములన్నిటిని క్షమించి ఆయనతో కూడా మిమ్మును జీవింపచేసెను"* అని బైబిలు చెబుతున్నది (కొలస్సీ 2:13,14).

మన పాపాలు మనతో ఉండక వెనుక విడిచిపెట్టబడ్డాయన్న సత్యం దేవుని సన్నిధిలో నూతనత్వానికి మనలన్ని నడిపించాలి (అపొ.కా. 3:19).

దేవుని (ఎఫెసీ 5:1), క్రీస్తును (1 కొరింథీ 11:1) పోలి నడుచుకోవలసిన విశ్వాసులు క్షమాపణ ఆత్మను గుర్తించడం ఆవశ్యకం (మత్తయి 18:21,22). పాప క్షమాపణ దేవుడిచ్చిన గొప్ప ఆజ్ఞలో భాగమైనందువల్ల క్రైస్తవులు క్షమించే ప్రజలుగా ఉండడం చాలా ప్రాముఖ్యం. లూకా 24:46,47; అపొ.కా. 10:43, 13:38). మన జీవన విధానం మన బోధకు అనుగుణ్యంగా ఉండాలి.

క్రైస్తవ జీవితంలో ఉచ్ఛస్థితిలో కొనసాగేలా విశ్వాసులు పాపం చేసినప్పుడు వారి పాపాలు క్షమింపబడి సమస్త దుర్నీతి నుండి పవిత్రులయ్యే నిమిత్తం తమ పాపాలు దేవుని ఎదుట ఒప్పుకోవడం ఎంతో ప్రాముఖ్యం (1 యోహాను 1:6–10). యేసుక్రీస్తు సిలువపై పాపాలన్నిటికీ వెల చెల్లించినందువల్ల మనం క్షమించబడుతున్నాం. విశ్వాసి తన పాపాలను ఒప్పుకోని పక్షంలో కొట్టివేయబడిన తన ఋణాలను గుర్తుంచుకున్నట్టే.

# విభాగం 4
# భద్రత, దైవ వాగ్దానం

## A. ఉపోద్ఘాతము

యేసుక్రీస్తులో విశ్వాసం ద్వారా ఒక వ్యక్తి రక్షింబడిన తరువాత, అతడు తన రక్షణను కోల్పోతాడా? రక్షింపబడిన తర్వాత పాపం చేస్తే మళ్ళీ తిరిగి రక్షింపబడాలా? దేవుని భద్రమైన ప్రేమలో మన రక్షణ, లేదా శుద్ధీకరణను కోల్పోతామన్న సందేహం ఉన్న క్రైస్తవులు తమ జీవితాలను ఎలా గడపాలి? మనకు నిత్యజీవం ఉన్నట్టు నిశ్చయంగా ఎలా తెలుసుకోగలం? (1 యోహాను 5:13) వంటి ఇతర ప్రశ్నలు తలెత్తడం సహజం. విశ్వాసికి ఈ ప్రశ్నలకు జవాబులు లభించేలా ఈ అధ్యయనంలో మన రక్షణకు సంబంధించిన కొన్ని సత్యాలను పరిశీలిద్దాం.

## B భవిష్యత్ జ్ఞానం

భవిష్యత్ జ్ఞానం అంటే "జరగబోయే విషయాలు ముందుగానే తెలుసుకోవడం." జగత్తు పునాది వేయబడక మునుపే యేసును గూర్చిన జ్ఞానం ఉన్నది (1 పేతురు 1:20). సరిహద్దులు నిర్ణయించే విషయం "ముందే వాటిని ఏర్పరచడం" అనే అర్థమిచ్చే గ్రీకు పదమైన 'పూరిడిజో' నుండి భవిషత్తు అనే పదం గ్రహించబడింది.

సంఘటనల పూర్వ సంకల్పానికి (రోమా 8:29-30; 1 పేతురు 1:1-2) దేవుని భవిష్యత్ జ్ఞానానికి సంబంధం ఉన్న విషయం వాక్యంలో తేటపరచబడింది. చేయబోయే ప్రతి నిర్ణయం, జరిగే ప్రతి సంఘటనను సర్వజ్ఞానియైన దేవుడు ముందుగా తెలిసికొని ఉండడమే కాక ప్రతి శక్యతను కూడా ఆయన ఎరిగినవాడు. తన సృష్టియైన మానవులకు, దూతలకు నిర్ణయం చేసే సామర్థ్య ప్రణాళికలో, అదే సమయంలో ఆ ప్రణాళిక నెరవేర్చే కార్యంలో దేవుని గొప్పతనం స్పష్టం అవుతున్నది.

దైవ వాక్యంలో ఉన్న కొన్ని ప్రవచనాలు ఆయన భవిష్యత్ జ్ఞానాన్ని వెల్లడిపరచడానికి ఉద్దేశింపబడ్డాయి (2 పేతురు 3:17). చరిత్రలో జరుగబోయే సంగతులను ముందే తెలుసుకొని మనం దేవుని పక్షాన ఉండేలా ఇవి మనకు తోడ్పడతాయి.

## C. నిబంధనలు

వివరణ మౌలిక సూత్రాలలో 8 వ నియమంలో దేవుడు మానవునితో చేసుకొన్న 9 నిబంధనలు, లేదా ఒడంబడికలను పరిశీలించాం. వాటిలో కొన్ని మానవ విధేయతపై ఆధారపడిన షరతులతో కూడిన నిబంధనలు. మిగతావి కేవలం దైవ యథార్థతపై ఆధారపడిన బేషరతు నిబంధనలు. వీటియందు ఇప్పుడూ, నిత్యమూ విశ్వాసి భద్రతను కాపాడే నిబంధనలు ఉన్నాయి. విద్యార్థి నిబంధనల వివరాలను పునఃపరిశీలించి దేవుని వాగ్దానాలలో ఉన్న భద్రత గూర్చి ఆలోచించాలి.

## D. శాశ్వత భద్రత

రక్షణ కోల్పోకపోవడమే శాశ్వత భద్రత. మనం అధ్యయనం చేసిన నియమాలను వినియోగించడం ద్వారా ఈ ప్రకటనను నిరూపించేందుకు ముందుకు కొనసాగుదాం. ఈ అంశాన్ని పరిశీలిస్తుండగా ఊహాజనిత తర్కం యొక్క ప్రాధాన్యతను ఒక్కసారి గుర్తుచేసుకొందాం. 'మనం నిత్య రక్షణను కోల్పోం' అని చెప్పే సార్వత్రిక ప్రకటనలు దేవుని వాక్యంలో ఉన్నట్టయితే వాటిని గూర్చి లేఖనంలో మినహాయింపులు ఉంటే తప్ప వాటిని వాస్తవమని మనం అంగీకరించాలి. బైబిలు ప్రకటించినట్టయితే అలా చేయడానికి బైబిలుకే అధికారం ఉన్నదని విశ్వసించాలి. ఉదాహరణకు *"అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందులేకపోవుచున్నారు"* (రోమా 3:23) అని లేఖనం సెలవిస్తున్నది. *"ఆయన ఏ పాపము చేయలేదు"* (1 పేతురు 2:22) అంటే యేసుక్రీస్తు తప్ప అందరూ పాపం చేశారంటే నేను కూడా పాపం చేశానన్న స్థిరమైన నిర్ణయాలకు ఈ పద్ధతి మనలను నడిపిస్తుంది. చిన్నదాని నుండి సమస్తాన్నీ తర్కించడమే అనుమేయ తర్క పద్ధతి (నేను పాపం చేశాను కాబట్టి అందరూ పాపులే). యేసుక్రీస్తు తప్ప అందరూ పాపులే అని ఖచ్చితమైన అనుమేయ తర్కం దాని స్పష్టమైన పరిమితులను బయలుపరుస్తుంది. మొత్తంలో ఏ భాగాన్నీ విస్మరించినా పెద్ద తప్పిదం జరుగవచ్చు.

# విభాగం 5

## భవిషత్ ప్రవచనములు (అంత్య దినముల శాస్త్రం)

### A. ఉపోద్ఘాతము

దేవుడు తన కృపతో యుగముల ప్రణాళిక వేసి జరుగబోయే చారిత్రాత్మక సంఘటనలను గూర్చి మనకు తెలియజేశాడు. కొన్ని సంఘటనల విషయంలో అనేక వివరాలు తెలిపి, మరికొన్ని సంఘటనలను కొద్దిగా మాత్రమే తెలియజేయడం జరిగింది. వీటన్నిటిని బట్టి రేపటి భవిష్యత్తు మన దేవుని హస్తాలలో ఉన్నదన్న విశ్వాసం కలిగి ఉండవచ్చు.

దైవ వాక్యాంశంలో ప్రచనం అతి ప్రాముఖ్యమైనది. 1189 అధ్యాయాలు గల బైబిలులో 271 అధ్యాయాలు ప్రవచనాలను గూర్చే తెలుపుతున్నాయి. అంటే నాలుగింట ఒక వంతు ప్రవచన భాగమే. ఇవే గాక ఇంకా ఇతర పుస్తకాలలో అదనంగా ప్రవచన వాక్కులు ఉన్నందునవల్ల ప్రవచన అధ్యయనం కీలకం.

ప్రవచనాన్ని అధ్యయనం చేస్తుండగా ఇంతవరకు నెరవేర్చబడని ప్రాముఖ్య సంఘటనలను మొదటగా తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. మన అధ్యయన నిర్మాణ ఏర్పాటుకు ఇది దోహదపడుతుంది. "వివరణ మౌలిక సూత్రాల అధ్యయనం' లో కొన్ని ప్రవచనాలు నెరవేర్చబడ్డాయనీ, మరికొన్ని ఇంకా నెరవేరవలసి ఉన్నదనీ నేర్చుకున్నాం.

ఈ అధ్యయన సమయంలో భవిష్యత్తును గూర్చి వర్ణించడానికి వాడబడిన కొన్ని పదాలు మనం అర్థం చేసుకోవాలి.

### B. యుగములు

ప్రవచనం యుగముల అధ్యయనానికి సంబంధించినది. "అనువాద మౌలిక అంశాలు"లో యుగములకు సంబంధించిన 13వ నియమాన్ని పునర్విమర్శించడం విద్యార్థికి యుక్తం.

వేరువేరు కాలాలలో, వేరువేరు వ్యక్తులకు దేవుడు వేర్వేరు బాధ్యతలు అప్పగించడమే యుగములు, యాజకత్వ, ధర్మశాస్త్ర మార్పులు, యుగ మార్పులకు సూచనలుగా ఉన్నాయి (హెబ్రీ 7:12).

ఆదాము పతనం నుండి ఐగుప్తును ఇశ్రాయేలీయులు విడిచిపెట్టడం వరకు అన్యుల యుగం. నిర్గమకాండము (ధర్మశాస్త్రము ఇవ్వబడినప్పటి) నుండి పెంతెకోస్తు వరకు ఇశ్రాయేలు యుగం. "మహాశ్రమలు", లేదా "దానియేలు 70వ వారం" తప్ప అది సంపూర్ణంగా నెరవేర్చబడింది (దానియేలు 9:24-27).

పెంతెకోస్తు దినం నాడు ప్రారంభించబడి సంఘం ఎత్తబడేంత వరకు ఉండే సంఘ యుగంలో మనం ఉన్నాం.

యేసుక్రీస్తు రెండవ రాకడలో వెయ్యేండ్ల పాలనతో ప్రారంభించే కాలం అపవాది చివరి తిరుగుబాటుతో ముగించబడుతుంది.

### C. సంఘము ఎత్తబడుట

"ఎత్తబడుట" అను పదం లాటిన్ పదమైన "రాపీరే" నుండి వచ్చింది. 1 థెస్స 4:17 లో కనిపించే ఈ పదం యొక్క అర్థం "పట్టుబడడం." ఎత్తబడే సమయంలో "*క్రీస్తునందు మృతులైనవారు మొదట లేతురు, ఆ పిమ్మట సజీవులమైన మనము ప్రభువును ఎదుర్కొనుటకు పైకెత్తబడుదము*" (1 థెస్స 15:51-52).

ఎత్తబడడంతో సంఘ యుగం ముగించబడి మహా శ్రమల కాలం ప్రారంభమౌతుంది.

### D. మహా శ్రమలు

ద్రాక్షలను కాలితో తొక్కినప్పుడు కలిగే "ఒత్తిడి" అనే అర్థమిచ్చే గ్రీకు పదమైన 'త్లిప్సిస్' నుండి 'మహాశ్రమలు' అనే పదం వచ్చింది. లోకం ఎన్నడూ చూడని శారీరక వేదన పొందే సమయమది. మహా శ్రమల కాలంలో జరిగే సంఘటనల సంగ్రహం ప్రకటన 6-19 అధ్యాయాలలో కనబడుతుంది.

"దానియేలు డెబ్బదవ వారంగా" పిలువబడే ఈ శ్రమల కాల వ్యవధి 7 సంవత్సరాలు (దాని 9:24-27). దేవుడు తన ప్రజలైన యూదులను గూర్చి దానియేలుకు "డెబ్బది వారములు" ప్రత్యక్షతను అనుగ్రహించాడు. యేసుక్రీస్తు సిలువ మరణానికి ముందు గాడిద పిల్లపై యెరూషలేములో ప్రవేశించడంతో 69 వారాలు నెరవేర్చబడ్డాయి. ఎత్తబడే సమయం నుండి రెండవ రాకడ వరకు ఉన్న ఏడు సంవత్సరాల కాలమే డెబ్బదవ వారం.

## H. నిత్యత్వపు స్థితి

“దేవుని దినమే” నిత్యత్వపు స్థితి (2 పేతురు 3:12). ధవళ సింహాసన తీర్పు తర్వాత ప్రస్తుతం ఉన్న భూమ్యాకాశాలు నాశనం చేయబడి, నూతన ఆకాశం, నూతన భూమి సృష్టింపబడడమే ఈ నిత్యత్వ స్థితికి ప్రారంభం (యెషయా 65:17; 66:22; 2 పేతురు 3:12-13; ప్రకటన 21:1). ఇశ్రాయేలీయుల పంద్రెండు గోత్రాలకు, పంద్రెండు మంది అపొస్తలులకు నివాసంగా ఉండే నూతన యెరూషలేమును ఈ నూతన భూమి కలిగి ఉంటుంది (ప్రకటన 21:2-5). గొఱ్ఱెపిల్లయైన యేసుక్రీస్తే దానికి వెలుగుగా ఉంటాడు (ప్రకటన 21:22-23). నూతన యెరూషలేమునకు దేవాలయం అక్కరలేదు. “జీవజలము”, “జీవవృక్షము”తో నిండిన ఆ నది సింహాసనం నుండి ప్రవహిస్తూ నెల నెలకు ఫలిస్తూ, పంద్రెండు కాపులు కాస్తుంది (ప్రకటన 22:1-2).

నిత్యత్వపు స్థితిలో పాపం ఉండదు (21:24-27). యేసును విశ్వసించి, పాప క్షమాపణ పొందని వారందరికీ ఈ నూతన యెరూషలేము, నూతన భూమి, నూతన ఆకాశంలో నివసించే అవకాశం ఉండదు. వారు తమ నిత్యత్వాన్ని అగ్ని గుండంలో గడుపుతారు (ప్రకటన 21:8). “జయించినవారు” మాత్రమే సజీవ దేవునితో నిత్యత్వ ధనాగారంలో పాలుపంపులు పొందుతారు. “లోకమును జయించిన విశ్వాసమే మన విశ్వాసము” (1 యోహాను 5:4-5) గనుక దేవునికి వందనాలు.

ప్రకటన 21:8 లో పేర్కొనబడిన పాపాలు మాత్రమే కాక, క్రీస్తుయేసును విశ్వసించి క్షమాపణ పొందకపోవడమే మనలను పరలోకానికి వెలుపల ఉంచుతుందని గుర్తుంచుకోండి.

## అధ్యాయం 8

# దైవ  సంకల్ప సిద్ధాంతాలు

# విభాగం 1
# వ్యక్తిగత క్రైస్తవ జీవితం

## A. ఉపోద్ఘాతము

ప్రతి వ్యక్తినీ తన కుమారుడైన యేసుక్రీస్తు స్వారూప్యంలోనికి మార్చుకోవడమే దేవుని ప్రధాన ఉద్దేశం (రోమా 8:29). వ్యక్తి జీవితంలో ఆయన ఈ ఉద్దేశాలు నెరవేరేందుకు మూడు అంశాలను నియమించాడు. వీటిని మనం "మూడు క్రియలు" అని పిలుద్దాం.

అవిశ్వాసి క్రీస్తులో విశ్వాసిగా మారినప్పుడు (అపో.కా. 16:31) మొట్టమొదటి క్రియ ప్రారంభమౌతుంది. ఇది వ్యక్తిగత శాశ్వత రక్షణ సమయం.

రక్షణ క్రియ నుండి ఆ వ్యక్తి మరణం, లేక సంఘం ఎత్తబడేంతవరకూ జరిగే ప్రక్రియ 2వ అంశం.

3వ అంశం భౌతిక మరణం, లేక విశ్వాసి ఎత్తబడడంతో ప్రారంభించబడి నిత్యత్వమంతా కొనసాగుతుంది.

విశ్వాసి 3వ అంశానికి వచ్చేంతవరకు, సంపూర్ణంగా క్రీస్తు సారూప్యంలోనికి వచ్చేలా క్రియ జరుగుతుంది. రక్షణ గడియ నుండే విశ్వాసిలో మార్పు ప్రారంభమౌతుంది (2 కొరింథీ 3:18). క్రీస్తు సారూప్యం అంటే ఆయన వంటి నిస్వార్థ వైఖరి, దీనత్వం, త్యాగం కలిగి ఉండడమే (ఫిలిప్పీ 2:5–8). *"పిలువబడిన పిలుపుకు తగినట్లుగా నడుచుకొనుట"* (ఎఫెసీ 4:1–3) ఈ మార్పులో భాగం.

విశ్వాసి జీవితంలో మూడు అంశాలున్నాయని గ్రహించడం ఒక వ్యక్తి దైవ వాక్య అవగాహనకు తోడ్పడుతుంది. మనం "ఎవరు?" అనే ప్రశ్న వేసినప్పుడు దేవుడు విశ్వాసులు, లేదా అవిశ్వాసులతో మాట్లాడుతున్నాడన్న విషయాన్ని ఆ వాక్యభాగాన్ని పరిశోధించి తెలుసు కోవాలి. ఆత్మీయత అనే అంశం పరిశీలిస్తున్నప్పుడు ఈ అంశాన్ని మన మనస్సులో ఉంచుకోవాలి.

## B. క్రైస్తవ జీవితంలో 13 అంశాలు

### 1. విశ్వాసం

సాధారణంగా చెప్పాలంటే, విశ్వాసమంటే ఏదో ఒక వ్యక్తిలోనో, ఏదో ఒక దానిమీదో నమ్మకం ఉంచడం. మన అవసరతలు లేక కోరికలు ఆ వ్యక్తి, లేదా ఆ వస్తువు తీరుస్తుందని వారిపై ఉంచే నమ్మకమే విశ్వాసం. విశ్వాసంలో కాక విశ్వాస దేనిపై, ఎవరిపై ఉంచుతున్నామో దానిని బట్టి విశ్వాస విలువను నిర్ధారిస్తాం. మనం జీవించే భూమ్యాకాశాల వంటి వాటిని మనిషి సృష్టించగలడని వ్యక్తికి నమ్మకం కలగవచ్చు గాని అలాంటి సృష్టిని చేయగల శక్తి మనిషిలో లేదన్నది వాస్తవం. అలాంటి విశ్వాసం నిరుపయోగం.

ఒక దానిని చేయగల జ్ఞానం, సామర్థ్యం ఉన్న వ్యక్తిని మనం విశ్వసించినట్టయితే దానికి విలువ ఉంటుంది. ఆకాశాన్నీ, భూమినీ సృష్టించిన వానిలో నమ్మకం ఉంచడానికి గల కారణం దానిని చేయగల శక్తి, జ్ఞానం, కోరిక ఆయనకు ఉండడమే. లేఖనం ప్రకారం *"విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది. దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి. ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసము చేత గ్రహించుకొనుచున్నాము'* (హెబ్రీ 11:1–3).

క్రైస్తవుడు నీతిమంతునిగా తీర్చబడి (నీతిమంతునిగా ప్రకటింపబడి) కృపకు అప్పగింపబడేందుకు క్రీస్తులో ఉన్న విశ్వాసమే ఆధారం (రోమా 5:1–2). గనుక మొదటి అంశంలో అవిశ్వాసి విశ్వాసిగా మారేందుకు విశ్వాసం ఎంతో ప్రాముఖ్యం. ఈ విశ్వాసమే పరిశుద్ధాత్మ సహవాసంలోనికి నడిపిస్తుంది (గలతీ 3:2–3, 14).

విశ్వాసం లేకుండా దేవునికి ఇష్టుడుగా ఉండడం అసాధ్యం (హెబ్రీ 11:6) గనుక క్రైస్తవ జీవితానికి అది చాలా ప్రాముఖ్యం (2 కొరింథీ 5:7). ఆయన మనలో ఉన్న విశ్వాసాన్ని చూసినప్పుడు సంతోషిస్తాడు (మత్తయి 8:5–10). విశ్వాసం ద్వారానే లోకం, అంటే అపవాది పద్ధతులపై జయం సాధించగలం (1 యోహాను 5:4–5). విశ్వాసంలో పెరుగుతున్నప్పుడు క్రైస్తవుడు అనేక పరీక్షలు ఎదుర్కొంటాడు

### C. దుఃఖపరచడం, ఆర్పడం

విశ్వాసి పాపం చేసినప్పుడు అది పరిశుద్ధాత్మను "దుఃఖపరుస్తుంది." ఆయనకు విచారం కలిగిస్తుంది (ఎఫెసీ 4:30). ఎంత ఎక్కువగా ఆ పాపాన్ని ఒప్పుకోకపోతే అంత ఎక్కువగా పరిశుద్ధాత్మను మనం దుఃఖపరుస్తాం. విశ్వాసి వ్యక్తిగత జీవితంలో జరిగే క్రియలను ఈ పదం తెలుపుతున్నది.

అగ్నిని ఆర్పివేసినట్లు పరిశుద్ధాత్మను కూడా విశ్వాసి 'ఆర్పివేసినప్పుడు" అతడు తన ఆత్మీయ ఫలాన్ని లేదా ఆత్మీయ జీవితాన్ని గాయపరచుకొనుచున్నట్లే (1 థెస్స 5:19). ఇతర విశ్వాసుల జీవితాలలో పరిశుద్ధాత్మ కార్యాన్ని మనం ఆపేందుకు ప్రయత్నించకూడదు.

### 3. పాపాల ఒప్పుకోలు

మనం రక్షింపబడినప్పుడు మన పాపాలు క్షమించబడతాయని వాక్యం స్పష్టం చేస్తున్నప్పటికీ, విశ్వాసులంగా మనం పాపం చేస్తామన్నది కూడా స్పష్టమే (రోమా 7:14-25). ఇక పాపమనేది మన రక్షణకు సంబంధించిన అంశం కాదు కాని క్రైస్తవునిగా మన జీవితానికి అది ఇంకా ఒక సమస్యగానే పరిగణింపబడుతుంది. విశ్వాసి పాపం దేవునితో, ఇతరులతో ఉన్న సంబంధానికి ఆటంకంగా ఉంటుంది గానీ వారితో ఉన్న సంబంధాన్ని తెంచదు. గనుక పాపం అనేది సహవాస సంబంధ అంశం.

సూక్ష్మంగా చెప్పాలంటే సహవాసం అంటే ఇతరులతో పంచుకోవడం. అది దేనికి సంబంధించినదైనా కావచ్చు. పాపం విషయంలో చేతులు కలిపితే అవిశ్వాసులు కూడా ఒకరితో మరొకరు సహవాసం చేయవచ్చు. విశ్వాసి, లేదా అవిశ్వాసి సహవాస నియమాలు ఉల్లంఘించినప్పుడు ఒకరితో ఒకరు ఐక్యతను కోల్పోతారు. దేవుని బిడ్డలైన నూతన స్థితియందు క్రైస్తవులు దేవునితో, ఇతరులతో సంబంధం కలిగి ఉండాలి. గనుక ఆ సంబంధం దేవుడు ఏర్పాటు చేసిన న్యాయ ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది.

దేవునితో, ఇతర విశ్వాసులతో కోల్పోయిన సంబంధాన్ని ఎలా పునరుద్ధరించుకోవాలన్న సందేశం 1 యోహాను 1:5-10 లో స్పష్టంగా ఉదహరింపబడింది.

5 వ వచనం సహవాస ప్రమాణాన్ని తెలుపుతున్నది. *"మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా- దేవుడు వెలుగైయున్నాడు. ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు."* పాపం గూర్చి తెలిపే ఆయన సత్యమైన వెలుగే దీని ప్రమాణం.

6 వ వచనం సహవాస పరీక్షను తెలుపుతున్నది. *"ఆయనతో కూడా సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడిచిన యెడల మనమబద్ధమాడుచు సత్యము జరిపింపకుందుము."* అంటే దేవుని వెలుగులో మన తలంపులను, మాటలను, క్రియలను పరీక్షించుకోవాలి.

7 వ వచనం సహవాస షరతును తెలుపుతున్నది. *"అయితే వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రలనుగా చేయును."* యోహాను కూడా తనను ఈ గుంపులో చేర్చుకొన్నందున ఈ వచనంలో ఉన్న "మనము"లో విశ్వాసులు కూడా ఉన్నారు. ఒక వ్యక్తి తాను పాపరహిత పరిపూర్ణ స్థితికి చేరుకొన్నానని నమ్మినట్లయితే ఆ వ్యక్తి తనను తాను మోసగించుకున్నట్టే.

9 వ వచనం పాప పరిష్కారాన్ని తెలుపుతున్నది. *"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును."* "ఒప్పుకొనుట"గా అనువదింపబడిన గ్రీకు పదం 'హోమాలోజియో.' అంటే మనం తలంచే మాట, లేక కార్యం తప్పు అని గుర్తించి దానిని దేవునితో ఒప్పుకోవడం అని అర్థం. మన హృదయం కఠినంగా ఉన్నప్పుడు కూడా దేవుని యొద్దకు వచ్చి పాప క్షమాపణ కోరే "సూత్రం" కాదని దయచేసి గుర్తుంచుకోండి. దేవుడు వెక్కిరింపబడడు (గలతీ 6:6). ఆయన క్షమించగలడని విశ్వసించడం వల్లనే సజీవ దేవుని వద్ద మన పాపాలు ఒప్పుకొంటాం. క్రైస్తవులు ఈ విషయాన్ని గుర్తించి, దానిని నమ్మి, వినియోగించాలని తెలిపే వాగ్దానమే ఈ వచనం.

పాపాన్ని గుర్తించని వారిని గూర్చి 10 వ వచనం తెలుపుతున్నది. *"మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల ఆయనను అబద్ధికునిగా చేసినవారమగుదుము. మరియు ఆయన వాక్యము మనలో ఉండదు."* క్రైస్తవునిగా మన జీవితంలో పాపం ఉండదని గుర్తించినట్టయితే దేవుణ్ణి అబద్ధికునిగా చేసి ఆయన వాక్యాన్ని అర్థం చేసుకోలేమని ఈ వచనం అర్థం.

ఈ వచనాలన్నిటినీ కలిపి ఆలోచిస్తే దేవునితో (వ. 6), ఇతరులతో (వ. 7) ఉన్న ఆత్మీయ సంబంధాన్ని పాపం చెరపగలదని మనం గ్రహిస్తున్నాం. క్షమాపణ పొంది దేవునితో సంబంధాన్ని తిరిగి పునరుద్ధరించుకొనే నిమిత్తం మనం దేవుని ఎదుట మన పాపాలను ఒప్పుకోవాలి (వ. 9 - దేవుడు నమ్మదగినవాడు, నీతిమంతుడు).

| | |
|---|---|
| ప్రవచనం<br>(1 కొరింథీ 12:10-28;<br>రోమా 12:6; ఎఫెసీ 4:11) | సమీప దూర భవిష్యత్తు గూర్చి సంఘంలో సమాచారం తెలిపే అద్భుత దైవిక సామర్థ్యం (అపో.కా. 11:27-28). |
| ఆత్మల వివేచన వరం<br>(1 కొరింథీ 12:10) | అబద్ధ బోధకులను, ప్రవక్తలను సమీక్షించేందుకు వాడే ప్రత్యేక దైవిక వరం (1 కొరింథీ 14:32). |
| నానాభాషలు/భాషలు<br>(1 కొరింథీ 12:10) | ఇంతకు ముందు తెలియని మానవ భాషను మాట్లాడేందుకు అనుగ్రహింపబడే దైవిక సామర్థ్యం. |
| భాషలకు అర్థం చెప్పే వరం<br>(1 కొరింథీ 12:10) | ఇంతకు ముందు తెలియని మానవ భాషలను అనువదించేందుకు అనుగ్రహింపబడే దైవిక సామర్థ్యం. |
| అపొస్తలుడు<br>(1 కొరింథీ 12:28;<br>ఎఫెసీ 4:11) | క్రీస్తుచే ఏర్పాటు చేయబడిన (లూకా 6:13-16; అపో.కా. 9:15; గలతీ 1:1) పండ్రెండు మంది కలిగియున్న వరం (ప్రకటన 21:14). |

"పూర్ణమైనది" వచ్చినప్పుడు "ప్రవచనం", "భాషలు, బుద్ధివాక్యం" వంటి వరాలు నిరర్థకమవుతాయని తెలుపబడుతున్నది (1 కొరింథీ 13:8-10). ఈ వరాలు నిరర్థకం అవుతున్నాయన్న దానికి అనుగుణంగా ఉన్న వరాలైన "ఆత్మల వివేచన వరం", "భాషలకు అర్థం చెప్పే వరం" మాయమౌతాయి. ఇవన్నీ సమాచారానికి సంబంధించిన వరాలని గుర్తించాలి. ప్రకటన గ్రంథం వ్రాయబడినప్పుడు సంఘ యుగ ప్రవచనం ముగించబడింది (ప్రకటన 22:18-19). "పరిపూర్ణమైనది" సంపూర్ణంగా దేవుని నుండి దైవావేశం వలన కలిగిదై ఉండాలి. సంఘానికి ఒక కొత్త సందేశం అవసరం లేదు. కొత్త నిబంధనగా మారిన లిఖిత వాక్యంపై ఉపదేశ వరాలు ఎక్కువ శ్రద్ధ చూపాయి.

ప్రకటన 21:14 ప్రకారం అపొస్తలులు 12 మంది మాత్రమే. ఇతరులు కూడా "అపొస్తలుల" పరిచర్య జరిగించారని స్పష్టమైనప్పటికీ వారు ఆ వరం పొందుకున్నారని దాని అర్థం కాదు (యేసు సహోదరుడు యాకోబు అది శిష్యులలో ఒకడు కాదు - గలతీ 1:19) ఈ ఆత్మీయ వరం కూడా తాత్కాలికమైనదని స్పష్టమవుతుంది.

కొత్త నిబంధన చరిత్ర ప్రకారమైతే "స్వస్థత", 'అద్భుతాలు చేసే" వరాలు కూడా తాత్కాలికమే. దేవుని శక్తి ద్వారా అనేకులను స్వస్థపరచి అద్భుతాలు చేస్తున్నాడు. అయితే అది వ్యక్తి ఆత్మీయ వరం ద్వారా కాదు. ప్రభువు ఇప్పటికీ ప్రార్థనలకు జవాబిస్తున్నాడు (యాకోబు 5:16). అయితే అది ఆ సామర్థ్యం కలిగిన వాని నిర్ణయంపై ఆధారపడి ఉంది. స్వస్థత వరం గలవారు ప్రభువుకు ప్రార్థించినప్పుడు స్వస్థత జరుగుతుంది (అపో.కా. 3:6-8, 5:12-16, 9:34). ఇతరులను క్రీస్తు వైపుకు ఆకర్షించేందుకు, పునరుత్థాన క్రీస్తు సందేశాన్ని స్థిరపరిచేందుకు వరాలు ఆది సంఘాలలో వినియోగించబడ్డాయి (అపో.కా. 8:1-8,39, 13:4-12,14:1-4, 19:11-12). విశ్వాసులు ఒకరిపట్ల మరొకరు కలిగి ఉండే ప్రేమ పరిపక్వత మార్గమే యేసుక్రీస్తు వైపు మనుష్యులను ఆకర్షిస్తుంది (యోహాను 13:34-35).

అపొస్తలుడు పౌలుకు స్వస్థత వరం ఉన్నప్పటికీ (అపో.కా 20:8-12; 28:8) తన జీవిత చరమాంకంలో తనను తాను స్వస్థపరచు కోలేకపోయాడు. అతని మంచి స్నేహితుడైన ఎపఫ్రొదితును కూడా స్వస్తపరచలేకపోయాడు (ఫిలిప్పీ 2:25-27; 2 కొరింథీ 12:7-9). ఆది సంఘంలో కీలక వ్యక్తులలో ఒకడైన అపొస్తలుని ఈ వరం విడిచివెళ్లినందువల్ల ఇది అందరినీ విడిచి వెళ్లి ఉండాలి.

"బాల్య దశ" దాటిన తర్వాత (1 కొరింథీ 13:10-12) ఇతర వరాల ఉద్దేశం సంఘంలో పనిచేయడం ప్రారంభమవుతుంది గనుక అవి శాశ్వత వరాలు. దేవుని వాక్యాన్ని ఇతరులకు అందించి వారికి పరిచర్య చేసేవే ఈ వరాలు (1 పేతురు 4:10-11).

## 5. నీతి

మనం యేసుక్రీస్తును విశ్వసించినప్పుడు దేవుడు తన నీతిని మనకు అనుగ్రహిస్తాడని ముందు భాగంలో చూశాం. దీన్నే నీతిమంతునిగా తీర్చబడడం అని పేర్కొన్నాం. ఆ తర్వాత కొత్త విశ్వాసి తన జీవితాన్ని దైవ ప్రమాణాలైన మంచి చెడులపై నిర్మించుకొనే సవాలు ఎదుర్కొంటాడు. విశ్వాసి నీతిపైన పేర్కొనబడిన దేవుని ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది.

పూర్ణ హృదయంతో మన దేవుడైన ప్రభువును, పొరుగువారిని ప్రేమించడమే రెండు అతి ప్రాముఖ్యమైన నీతి ప్రమాణాలు (మార్కు 12:29–31). కేవలం మనలో పాపం లేకపోవడమే నీతి కాదు. మారుమనస్సు, దానికి అనుగుణమైన మార్పు, దేవునికి అనుకూలమైన వైఖరి కలిగి ఉండడమే నీతి (ఫిలిప్పీ 2:5–8). *"మీ తండ్రి కనికరము గలవాడైయున్నట్లు మీరును కనికరము గలవారై యుండుడి"* (లూకా 6:36–40). మన శత్రువులను ప్రేమించాలని మనకు లేఖనం బోధిస్తున్నది. ఇతరులకు దాతృత్వంగా సహాయం చేయడం ద్వారా నీతి ఫలాలు ఫలించాలి (2 కొరింథీ 9:8–10). దేవుని చిత్తానికి అనుగుణమైన క్రియలన్నీ నీతిలో భాగమే (హెబ్రీ 11:32–33).

విశ్వాసి నీతిని వెంబడించాలి (1 తిమోతి 6:11; 2 తిమోతి 2:22–23). ఈ నీతి అవగాహనకు దేవుని వాక్యం ఎంతో ప్రాముఖ్యం (2 తిమోతి 3:16–17) గనుక నూతన విశ్వాసి దీనిని గ్రహించి అంగీకరించడం కష్టం (హెబ్రీ 5:12–14).

మనుష్యుల మెప్పు పొందే నిమిత్తం (మత్తయి 6:1) దేవుని ప్రమాణాలతో (నీతి) సమ్మతించి ఆయన ఆజ్ఞలకు లోబడడం బాహ్య విధేయతను కనబరుస్తుంది. ఇతరులు తమ నీతి కార్యాలు గ్రహించాలని పరిసయ్యులు ఎదురుచూశారు. వారి ప్రవర్తన దేవుని వాక్యానికి సమానమని భావించి ఆచారాలను పాటించారు (మార్కు 7:1–8). ఎవరైనా ఒక వ్యక్తి వాక్యానికి వెలుపల ఉన్న దానిని నీతి ప్రమాణంగా చేసినట్టయితే అది కేవలం (మనం ముందు చర్చించిన) శాస్త్రీయత అవుతుంది గాని దేవుడు మన కొరకు ఆపాదించే నీతి అవ్వదు.

నీతి లేమిని గూర్చి పరిశుద్ధాత్ముడు ప్రతి ఒక్కరినీ (యోహాను 16:8–10) పరిశుద్ధ దేవునితో సంబంధం కలిగి యుండలేమని బయలు పరుస్తాడు. యేసుక్రీస్తులో విశ్వాసం ద్వారా అవిశ్వాసి రక్షింపబడి (ఎఫెసీ 2:8–9) దేవునితో సహవాసం కలిగి ఉండే నిమిత్తం అతడు నీతిమంతుడుగా తీర్చబడతాడు. విశ్వాసిలో ఉన్న పాపాన్ని గూర్చి పరిశుద్ధాత్ముడు ఒప్పించి దేవునితో సహవాస పునరుద్ధరణకు ఆ పాపాలను ఒప్పుకోవాలని అతనికి తెలియజేస్తాడు (1 యోహాను 1:6–10).

విశ్వాసి వెతికేదీ పరిశుద్ధాత్ముడు అనుగ్రహించేదీ అయిన నీతి దేవుని రాజ్యంలో ప్రవేశానికి ఎంతో కీలక పాత్ర వహిస్తుంది (రోమా 14:16–17). దైవిక ప్రమాణాలను సంపూర్ణంగా ఆచరించిన యేసుక్రీస్తు వెలుగు నుండే మనకు నీతి కలుగుతుంది (ఎఫెసీ 5:6–10).

*"నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడతారని"* యేసు చెబుతున్నాడు (మత్తయి 5:6). మనలను ఆత్మీయ మరణం నుండి లేపినవాని నీతి ఘనపరచబడుతుంది గనుక దాని కొరకు మనం ఆశ కలిగి ఉండాలి (రోమా 6:12–13). అవిశ్వాసులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించేంతవరకు వారు ఆత్మీయంగా మృతులే (రోమా 6:23). అవిశ్వాసులుగా మనందరం పాపానికి దాసులమే. గాని ఇప్పుడు విశ్వాసులమైన మనం నీతికి దాసులమై ఉండాలి (రోమా 6:16–19).

విశ్వాసిని మోసగించి, కలవరపరచేందుకు సాతాను, వాడి దూతలు నీతి పరిచారకుల వేషం ధరిస్తున్నారు (2 కొరింథీ 11:13–15). నిజంగా నీతివంతమైన జీవితాన్ని గడిపేవారిని హింసించడమే వారి పద్ధతులలో ఒకటి (మత్తయి 5:10; 1 పేతురు 3:14). జీవితంలో నిజమైన నీతిమంతుడుగా మార్పు చెందడం అనేది ఒక పోరాటం అయినప్పటికీ అలాంటి వారికి దేవుడు నీతి కిరీటాన్ని అందించబోతున్నాడు (2 తిమోతి 4:6–8). ఈ పోరాటం సమయంలో నీవు దేవునిచే శిక్షణ పొందిన నీ ఆత్మలో ఉన్న సత్య సమాధానాన్ని గుర్తించగలవు.

## 6. ప్రార్థన

ప్రార్థన అంటే దేవునితో సంభాషించడం. దానిని ఆచరించకుండా, దాని గూర్చి ఆలోచించడం, తెలుసుకోవడం, అధ్యయనం చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండదు. ప్రార్థించి ఆయన నుండి జవాబు కొరకు వేచి ఉన్నప్పుడే దాని విలువను మనం గ్రహించగలం. దేవుని సింహాసన ప్రాంగణంలోకి మనం ప్రవేశిస్తున్నాం గనుక ప్రార్థన అనేది ఒక గొప్ప ధన్యత (హెబ్రీ 4:16).

ఒక వ్యక్తి తన జీవితంలో దేవుని చిత్తాన్ని వెదకుతున్నాడని తెలిపేందుకు ప్రార్థనలో స్థిరత్వమే ఉదాహరణ. ఆది సంఘంలో ఇది ఉదహరింపబడింది (అపొ.కా 2:42). ప్రార్థన, ఉపదేశ అవసరతను యేసు శిష్యులు గుర్తించినప్పుడు (లూకా 11:1) వారికి యేసు "ప్రభువు ప్రార్థన"ను బోధించాడు (లూకా 11:2–4). ప్రార్థన అనేది నీ చిత్తం నెరవేర్చుకొనేందుకు దేవుని యొద్దకు చేరే సాధనం

మన సహోదరుణ్ణి కూడా మనం ప్రేమిస్తాం (1యోహాను 4-20-21). మనం దేనికోసమై పిలువబడ్డామో ఆ ప్రేమ మానవులు ఒకరిపట్ల మరొకరు చూపించే ప్రేమలాంటిది కాదు గాని అది పరిశుద్ధాత్మ నుండి కలుగే ప్రేమ (గలతీ5:22). దీనిలో భావోద్రేకాలున్నప్పటికీ ఇది కేవలం భావోద్రేకాల ప్రేరణ వలన కలిగేది కాదు.

ప్రేమ నిర్వచింపబడేదానికన్నా దేవుని వాక్యంలో దానిని వర్ణించడం సులభం. 1 కొరింథీ 13వ అధ్యాయంలో ఉన్న అద్భుత లేఖనం ప్రేమను బోధించడం ద్వారా ప్రారంభించబడుతుంది. ఏ ఆత్మీయ వరం మనకు ఉన్నా లేక ఏ సత్కార్యం మనం చేసినా, లేక మనం ఏ బలి అర్పించినా, దానిని ప్రేమతో చేయకపోతే మనం క్రైస్తవ జీవిత వాస్తవిక విషయాన్ని కోల్పోయినట్లే (1కొరింథీ 13:1-3). ఆ తర్వాత అపొస్తలుడు 16 ప్రేమ వర్ణలను తెలుపుతున్నాడు (13:4-8). నాకు సహనం ఉన్నదా? నాకు ఓర్పు ఉన్నదా! అనే ప్రశ్నలు వేసుకోవడమే వ్యక్తికి నిజమైన ప్రేమ పరీక్ష. వాటికి జవాబు “లేదు” అయితే వ్యక్తి జీవితంలో ప్రేమ కొరవడినట్లే. ప్రేమ ఇరత లక్షణాలు క్రియలు రోమా 12:9-21లో కనబడుతున్నాయి.

మన నుండి దేవుడు కోరే ప్రేమకు ఈ “లోకం” శత్రువు. దేవుని చిత్తం నుండి మనలను తప్పించడానికి అపవాది చేసే ప్రయత్నాలను ఈ లోకం తరచూ ప్రేమ అని పిలుస్తుంది. ఈ లోకం అందించే విషయాలను మనం ప్రేమించినప్పుడు మనం దేవుణ్ణి సంపూర్ణంగా ప్రేమించలేం (1యోహాను 2:15).

### 9. శ్రమలు

శ్రమలు అంటే బాధను భరించడం. అది భౌతికమైనది, లేదా మానసికమైనది కావచ్చు. సిలువలో మన పాపాలకు వెల చెల్లించిన యేసుక్రీస్తులో కఠిన శ్రమను అనుభవించిన వ్యక్తిని చూడగలం (1 పేతురు 2:21-24, 4:1, 5:1). ఆయన ఈ ఉద్దేశం నిమిత్తమే ఈ లోకానికి వచ్చి (లూకా 9:22, 22:15) దుష్టుల చేతిలో శ్రమల పాలయ్యాడు (1 పేతురు 2:21-24) కనుక దుష్టుల నుండి శ్రమలు ఎదుర్కొనే విషయంలో ఆయనే మనకు ఆదర్శం (1 పేతురు 2:21).

ఇంతకు ముందు క్రైస్తవ జీవితంలో ఉన్న పరిపూర్ణత భావనను నేర్చుకొన్నాం. మన పరిపూర్ణత పరీక్షలో అన్యాయపు శ్రమ ఒక భాగం (1 పేతురు 5:10). అన్యాయపు శ్రమ దేవునిలో నమ్మకం ఉంచినదానిని బట్టి (1 పేతురు 4:19), శ్రమలలో మన సహనానికి దేవుడు శాశ్వతంగా ప్రతిఫలం ఇవ్వబోతున్నాడు. (1 పేతురు 2:19-20; 2 కొరింథీ 4:17).

క్రీస్తు మన ప్రభువని గుర్తించి (1 పేతురు 3:14-17, 4:17) మంచి కొరకు అనగా నీతి కొరకు శ్రమలను అనుభవించడం దీవెన. విశ్వాసి యేసుక్రీస్తు అనుచరుడు కావడం వల్ల అధికారంలో ఉన్నవారు అతణ్ణి హింసించాలని నిర్ణయించుకున్నప్పుడు తరచుగా అన్యాయపు శ్రమ కలుగుతుంది. ఏదో ఒక స్థాయిలో ప్రతి క్రైస్తవుడూ ఈ శ్రమలు అనుభవించవలసి ఉంటుంది (ఫిలిప్పీ 1:27-30).

యేసుక్రీస్తు శ్రమలను చూసిన అపొస్తలుడైన పేతురు (1 పేతురు 5:10) ఆయన శ్రమలయందు పాలివారమగుచున్నందుకు సంతోషించమని వ్రాశాడు. లోకం యేసును ద్వేషించింది గనుక ఆయన తన శిష్యులను కూడా ద్వేషిస్తుందని అతని భావం (యోహాను 15:18-20; 1 పేతురు 4:12). మన శ్రమలు కాక క్రీస్తు శ్రమలే మన పాపాలకు వెల చెల్లించినప్పటికీ ఆయన శ్రమలో పాలివారమవడం వల్ల ఆయన మన పక్షంగా అనుభవించిన శ్రమలను తెలుసుకొనే అనుభవం కలుగుతుంది. ఈ శ్రమలను గూర్చి మనం సిగ్గుపడకుండా (1 పేతురు 4:16) ఇతర క్రైస్తవులు కూడా ఇదే శ్రమలను అనుభవిస్తారని గుర్తించి (1 పేతురు 5:9) మనలను ఇవి దేవుని రాజ్యానికి వారసులుగా చేసేందుకు నిదర్శనాలని తెలుసుకోవాలి (2 థెస్స 1:5). ఈ శ్రమలకు మనం భయపడకూడదు (ప్రకటన 2:10).

మనం పాపాలు చేసినప్పుడు అది న్యాయం కాదనీ, క్రైస్తవ జీవితానికి అది తగదనీ (1 పేతురు 4:15) పేతురు మనలను హెచ్చరిస్తున్నాడు. ఏ పాపమైనా శ్రమకు తగినదే (లూకా 13:1-5).

### 10. క్రమశిక్షణ

ఆశించిన శిక్షణను పొందేందుకు తగినంత బాధను అనుభవించే భావనను తెలిపే పదమే “క్రమశిక్షణ” (గ్రీకుపదం ‘పాడియా’). ఖైదీలో మార్పు కలిగించే నిమిత్తం అతణ్ణి కొట్టడం, హింసించడం గూర్చి లూకా 23:16-22 లో ఇవ్వబడిన వర్ణనే దీనికి చక్కటి ఉదాహరణ. పిలాతు “క్రమశిక్షణ”లో పెట్టి వదిలివేయాలనుకొన్న ఆ ఖైదీ ఎవరో కాదు, ప్రభువైన యేసుక్రీస్తే. నేర్పించే భావన కూడా క్రమశిక్షణలో

# విభాగం 2
## సామూహిక క్రైస్తవ జీవితం (సంఘ శాస్త్రం)

### A. బోధ

*"నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించమని"* (మత్తయి 28:20) యేసు తన శిష్యులకు ఆజ్ఞ ఇచ్చాడు. ఆ గొప్ప ఆజ్ఞలో బోధించడం ముఖ్య భాగం. యేసుక్రీస్తు బోధకుడు (మత్తయి 4:23, 5:2, 7:29, 9:35, 11:1,13:54, 21:23, 22:16, 26:55, 28:15; అపొ.కా. 1:1). ఆయన శిష్యులు ఆయన ఆజ్ఞాపించినట్టుగా బోధించడం మొదలుపెట్టారు (అపొ.కా 4:2,18, 5:21, 25,28,42, 11:26, 15:1:35, 18:11:25, 20:20, 21:21,28).

బోధ ఆజ్ఞానుసారమైనది, ప్రసంగం బుద్ధి చెప్పేది (కొలస్సీ 1:28, 3:16). సంఘంలో ఈ రెండూ ప్రాముఖ్యమైనవే. అపొస్తలుడైన పౌలు తిమోతికి సూచనలిచ్చేటప్పుడు, ఇతరులు కూడా బోధించగలిగేలా వారికి బోధించమని చెప్పాడు (1 తిమోతి 4:11, 6:2, 2 తిమోతి 2:2). ఈ విధంగా వాక్యం ఒక తరం నుండి మరొక తరానికి అందించబడాలి.

కొంతమందికి బోధించడం ప్రత్యేక వరమైనప్పటికి (రోమా 12:7) విశ్వాసులందరూ బోధించడానికి పిలువబడ్డారు (హెబ్రీ 5:12-14).

### B. సహవాసం

ఆది సంఘం సహవాసం పాత్ర చాలా ప్రాముఖ్యమైనది (అపొ.కా. 2:42). సహవాసం అంటే భౌతిక విషయాలనే కాక (రోమా 15:26; 2 కొరింథీ 8:4, 9:13; హెబ్రీ 13:16), ఆత్మీయ విషయాలను (1 యోహాను 1:3,7) కూడా ఇతరులతో పంచుకోవడం. ఈ అధ్యాయం విభాగం 1 లో చర్చించబడిన సామూహిక ఆరాధన కూడా సహవాసంలో భాగమే.

యేసుక్రీస్తు సహవాసంపై (1 యోహాను 1:7) ఆధారపడి ఉండే ఆత్మీయ సహవాసం (2 కొరింథీ 6:14) మనకు పరిశుద్ధాత్మతో సహవాసం ఏర్పరుస్తుంది. విశ్వాసంపై నిర్మింపబడిన ఈ సహవాసం (ఫిలేమోను 1:2) క్రీస్తు శరీరంలో ఐక్యత కలిగిస్తుంది (ఫిలిప్పీ 2:1-2). చీకటిలో నడవని (1 యోహాను 1:6) సహవాసంలోనికి మనం పిలువబడ్డాం.

క్రీస్తు వ్యక్తిత్వానికి, ఆయన పనికి (1 కొరింథీ 10:16) సాదృశ్యంగా ఉండి తరచు సహవాసంగా పిలువబడే ప్రభువు బల్ల మన సహవాసానికి పునాదిగా వర్ణింపబడింది. ఇది ఆయన శ్రమల ద్వారా నిర్మింపబడే సహవాసం (ఫిలిప్పీ 3:10). విశ్వాసులంగా మనం కలసి సువార్త వ్యాప్తిలో పనిచేస్తున్నపుడు (ఫిలిప్పీ 1:6) మన విబేధాలు పరిష్కరింపబడతాయి. సహవాసం ద్వారానే ప్రేమ సంబంధాలను మనం ఏర్పరచుకొనగలం.

క్రైస్తవ జీవితం, ప్రేమ యొక్క ప్రాధాన్యతను ముందే పరిశీలించాం. మనం దేవుణ్ణీ, ఇతరులనూ ప్రేమించవలసినవారమై ఉన్నాం. పొరుగువారిని ప్రేమించడంలో ఉన్న ఔన్నత్యం గురించి కొత్త నిబంధన శిష్యునికి ఎంతో సమాచారాన్నిస్తుంది (1 యోహాను 4:20). తన వలె తన పొరుగువారిని ప్రేమించడం అనేది దివ్యమైన ఆజ్ఞ (యాకోబు 2:8). విశ్వాసులు తమ శత్రువులను కూడా ప్రేమించాలి గనుక ఇవ్వబడిన ఆజ్ఞ చిన్నదే (లూకా 6:35). మనుష్యులు మనకేమి చేయవలెనని కోరుచున్నామో దానినే ఇతరులకు చేయాలి (మత్తయి 7:12)

క్రింద ఉన్న నియమాలు ఒకరితో మరొరకరికి ఉన్న సంబంధాలకు సంబంధించినవి. అవి వివాహ బంధంతో ప్రారంభింపబడి కుటుంబానికీ, సంఘ కుటుంబానికీ, దేవుని కుటుంబానికే కాక రక్షింపబడని వారికి కూడా విస్తరించాలి. సంబంధాలను నిర్మించే అనేక నియమాలు కొత్త నిబంధనలో ఉన్నాయి. పరిపక్వత లేని విశ్వాసి వీటిని చూసి నాకు ఇవి వర్తించవు, ఇతరులకే ఇవి ఇవ్వబడ్డాయి అనుకొంటాడు. ఇతరులు నెరవేర్చకపోయినా తాను నెరవేర్చాలన్న వ్యక్తిగత బాధ్యతను అతడు గుర్తించడు. అయితే పరిపూర్ణుడైన విశ్వాసి అవి సరియైనవి గనుక వాటిని నెరవేరుస్తాడు. వాటిని తన స్వార్థ రీతిలో వాడుకోవడానికి ఇష్టపడడు.

**"ఒకరినొకరు" నియమాలను పరిశీలిద్దాం :**

- ఒకరినొకరు ప్రేమింపవలెను. ఈ ఆజ్ఞ కొత్త నిబంధన లేఖనాలలో అనేక చోట్ల కనబడుతున్నది (యోహాను 13:34,35, 15:12,27; రోమా 13:8; 1 థెస్స 3:12, 4:9; 2 థెస్స 1:3; 1 పేతురు 1:22; 1 యోహాను 3:11, 23, 4:7,11,12; 2 యోహాను 1:5). అంటే 1 కొరింథీ 13:4-8; రోమా 12:9-21లో ఉన్న నియమాల ప్రకారం జీవించాలని అర్థం.

- మనము ఒకరి సేవను ఒకరము గుర్తించవలెను (లూకా 7:32). మనుష్యుల గుర్తింపు కొరకు కాక దేవుని కుటుంబంలో ఒకరి సేవను మరొకరు గుర్తించేలా సేవ చేయాలి.
- మనము ఒకరిపట్ల ఒకరము ఆతిథ్యము చేయవలెను (1 పేతురు 4:9). కొత్తవారిని మన సమాజంలోనికి ఆహ్వానించాలి. .
- మనము ఒకరిపట్ల ఒకరము దీనులమై యుండవలెను. ఇది ఒకరిపట్ల మరొకరు కలిగి ఉండవలసిన వైఖరి (1 పేతురు 5:5).
- మనము ఒకరితో ఒకరము సహవాసము కలిగియుండాలి (1 యోహాను 1:7).
- మనము మరియొకనికి క్షేమాభివృద్ధి కలుగజేయవలెను (రోమా 14:19;1 థెస్స 5:11). ఇతరులను ప్రోత్సహించి వారికి ఆజ్ఞలివ్వాలని అర్థం.

## C. సువార్తీకరణ

యేసుక్రీస్తు సువార్త వ్యాప్తియే సువార్తీకరణ. ఆయనలో విశ్వాసముంచినవారు నిత్యజీవం పొందేలా (యోహాను 3:16) దేవుడైన యేసుక్రీస్తు (యోహాను 1:1) నరావతారిగా (యోహాను 1:14) మారి సర్వలోక పాపాలకు వెల చెల్లించి (1యోహాను 2:1-2), పునరుత్థానుడుగా తిరిగి లేచాడని (1 కొరింథీ 15:1-3) బోధించడమే సువార్తీకరణ. మనందరమూ పాపులం గనుక ఇది సువార్తమానం కాదు (రోమా 3:23) గాని మనం అచ్చియున్న పాపాలకు (రోమా 6:23) వెల చెల్లింపబడడమే సువర్తమానం (గలతీ 3:13).

స్థానిక సార్వత్రిక సంఘాలు ఈ శుభ వర్తమానాన్ని ఇతరులకు అందించాలన్న కోరిక కలిగి ఉండాలి. మనకు అందించబడిన వెలుగును, సత్యాన్నీ దాచకుండా ఇతరులకు అందించాలి (మత్తయి 5:14, రోమా 1:16).

సువార్తను అందించే పద్ధతి విషయంలో దేవుడు మనకు స్వాతంత్ర్యం ఇచ్చాడు. మనం వ్యక్తులకు, సమూహాలకు సువార్త అందించాలి (అపొ.కా. 8). అనేకులు దేవుని రాజ్యంలో చేరేందుకు దేవుని వాక్యం ద్వారా మనుషులను ఆహ్వానించడం ప్రాముఖ్యం. సువార్త నిమిత్తం ఒక వ్యక్తికి ఇవ్వబడిన అత్యంత ప్రభావాత్మక సాధనం ఒకరిపట్ల మరియొకరు ప్రేమ కలిగి ఉండడమే (యోహాను 13:34-35).

## D. పరిచర్య

ఇతరుల ఆత్మీయ, భౌతిక, భావోద్రేక అవసరతల గుర్తించి వారికి సహాయం చేసేందుకు ప్రయత్నించే కార్యమే పరిచర్య (అపొ.కా. 11:29; 2 కొరింథీ 8:3-5). యేసుక్రీస్తు కొరకు రాయబారిగా ఉండి దేవుని సమాధాన పరిచర్యను నశించినవారికి, నశించే ప్రపంచానికి అందించే బాధ్యత పరిచర్య (2 కొరింథీ 5:18-21). ఒక వ్యక్తిని దేవునితో సమాధానపరచగలిగితే ఆ వ్యక్తి తన ఆచారాలు, అలవాట్ల నుండి విమక్తి పొందగలడు. గనుక పరిచర్య స్వతంత్ర సందేశాన్ని కూడా అందిస్తుంది (1తిమోతి 4:4-6). స్వతంత్రులుగా చేయబడిన విశ్వాసులైన (గలతీ 5:1) మనం ఇప్పుడు ఆ స్వాతంత్ర్యాన్ని ఇతరుల సేవ నిమిత్తం వినియోగించాలి (గలతీ 5:13).

పరిచారకుడు తమ నాయకుణ్ణి అనుసరించేలా (యోహాను 12:24-26) యేసుక్రీస్తు మన ముందు ఒక మాదిరిని ఉంచాడు. ఒకరి సొత్తు కాని క్రైస్తవ పరిచారం ఆత్మీయ గొప్పదనానికి నిజమైన సూచన (మత్తయి 20:26-28; 23:10-12). మనం అతిశయించి నిరుత్సాహ పరచబడకుండే నిమిత్తం విశ్వాసులంగా రక్షణ సమయంలో దేవుడు మనపట్ల చూపిన కనికరాన్ని నిత్యమూ జ్ఞాపకం చేసుకోవాలి (2 కొరింథీ 4:1-2). ఇతరుల పట్ల చేసిన చిన్న సేవా కార్యాన్ని కూడా మరచిపోనని దేవుడు మనకు వాగ్దానం చేశాడు (హెబ్రీ 6:10-12).

పరిచర్య చేసే అవకాశాలను కూడా ప్రభువు కల్పిస్తాడు (అపొ.కా 20:24; 1 కొరింథీ 12:4-6). విశ్వాసులు ఒకరికొకరు సేవ చేసుకొనే నిమిత్తం దేవుడు ఇచ్చిన వనరులను, వరాలను విశ్వాసులు సద్వినియోగం చేసుకోవాలి. గనుక పరిచర్య అనేది క్రైస్తవ జీవితంలో ఒక భాగమై ఉండాలి (1 పేతురు 4:10-11). ప్రతి విశ్వాసీ దేవుడిచ్చిన ఈ పరిచర్యను, తద్వారా యేసుక్రీస్తును అగౌరవపరచక (2 కొరింథీ 6:3) పరిచర్యలో నిత్యమూ పాల్గొనాలి (రోమా 12:7).

పరిచర్యలో కలిసి పనిచేయడం మొదటగా నేర్చుకోవాలి. సమర్థవంతమైన పరిచర్య అవసరత సంఘంలో తలెత్తినందువల్లనే అధ్యక్షులను మొట్టమొదటగా ఎన్నుకోవల్సి వచ్చింది. సంఘ భౌతిక అవసరతలన్నీ వారు మాత్రమే తీర్చలేమని గుర్తించినందుచేతనే విధవరాండ్రకు

## అధ్యాయం 9

# ఆచరణ

# ఉపోద్ఘాతము

బైబిలు పాఠాన్ని ఆచరణాత్మక రీతిలో సిద్ధపడడాన్ని ఈ విభాగాలు మనకు పరిచయం చేస్తున్నాయి. అనేకమంది బోధకులు దేవుని వాక్యాన్ని బోధించేందుకు ఉపయోగించిన ప్రభావాత్మక నియమాలపై ఈ పద్ధతి ఆధారపడి ఉంది. సిద్ధబాటు పద్ధతులలో భిన్నత్వం ఉన్నప్పటికీ  4 వ అధ్యాయంలో అధ్యయనం చేసిన మౌలిక వివరణ నియమాలను మనం అనుసరించడం తప్పనిసరి.

మనం పాఠాన్ని సిద్ధపరచి గ్రహిస్తున్నప్పుడు పరిశుద్ధాత్ముని బోధన పరిచర్య స్థానాన్ని పాఠ్య క్రమశిక్షణ తీసుకోవడానికి ప్రయత్నించలేదన్న విషయం మనం గ్రహించాలి. పరిశుద్ధాత్మ దేవుడే "మనలను సర్వసత్యములోకి నడిపిస్తాడు" (యోహాను 16:13). మానవ పద్ధతి ఏదీ కూడా అటువంటి నిశ్చయతను ఇవ్వలేదు.

దేవుని వాక్య జ్ఞానం మనకు ఎంత ఉన్నప్పటికీ (కొలస్సీ 2:6) మనం ఎల్లప్పుడూ విశ్వాసంతో నడవాలి. క్రైస్తవ పరిపూర్ణత విశ్వాసం ద్వారా తప్ప భౌతికమైన ఆనుసరణల ద్వారా కలగదు (గలతీ 3:2-5). మన పద్ధతిలో నమ్మికం కలిగించి పరిశుద్ధాత్మకన్నా మన జ్ఞానం మీద ఎక్కువ ఆధారపడేలా చేయడం ద్వారా (యోహాను 5:39-49) అపవాది మనపై యుక్తిగా దాడి చేస్తాడు. ఏది ఏమైనా క్రైస్తవ ప్రేమ లేని జ్ఞానం అపరిపక్వతకు నిదర్శనమైన అతిశయానికి నడిపిస్తుంది (1 కొరింథీ 8:1).

మనం క్రైస్తవ జీవితంలో దేని కొరకు ప్రయత్నించినా, ఒప్పుకోలుతో కూడిన ప్రార్థనతో మనం ప్రారంభించి (1 కొరింథీ 11:31; సామెత 28:31, 1 యోహాను 1:9) కొనసాగించాలి. ఏ పాఠం ప్రారంభానికైనా మొదటగా ఏకాగ్రత, అవగాహన కలిగి ఉండి, నేర్చుకొన్న దానిని నిలుపుకొనేలా సహాయం చేయమని దేవుణ్ణి ప్రార్థించాలి.

# విభాగం 1

## పుస్తక విభాగం

### A. ఉపోద్ఘాతము

ఒక పుస్తకాన్ని అధ్యయన నిమిత్తం ఎంపిక చేసుకున్న తరువాత వార్తాపత్రిక వ్యాసం లాగానో, లేదా మరో పుస్తకం లాగానో తాత్కాలికంగా కొన్నిసార్లు పఠించాలి. మన వేదాంత ప్రశ్నలకు జవాబివ్వడం దీని ఉద్దేశం కాదు, పుస్తక మౌలిక సంగ్రహాన్ని తెలుసుకోవడమే దీని ముఖ్య ఉద్దేశం.

పుస్తకాన్ని త్వరితంగా పఠించడం ద్వారా ఆ పుస్తకంలోని ముఖ్యాంశాల, సందర్భాల అవగాహన మనకు కలిగే అవకాశం కలుగుతుంది. తక్షణ, మధ్యంతర, సుదూర సందర్భాలను మనస్సులో ఉంచుకొని సందర్భానుసారంగా దానిని అనువదించాలి. తక్షణ, మధ్యంతర సందర్భాల అవగాహనకు వచనం వెంబడి వచనాన్ని చదవడమే మనకున్న మార్గం.

వివిధ బైబిలు పుస్తకాల భౌగోళిక పరిస్థితులు, చరిత్రను కూడా తెలుసుకోవలసి ఉంది. ఈ అధ్యాయానికి 1 థెస్సలోనీకయ పత్రికను పరిశీలిద్దాం. విద్యార్థి సహాయం నిమిత్తం థెస్సలోనీకయ నగర వృత్తాంతాన్ని అందిస్తున్నాం. ఇలాంటి సమాచారం బైబిలు నిఘంటువులు, బైబిలు పుస్తకాలకు ఉపోద్ఘాతాలను అందించే బైబిలేతర పుస్తకాలనుండే సేకరించాలి.

### B. థెస్సలోనీకయ భౌగోళిక చరిత్ర

ప్రస్తుతం గ్రీసు దేశంలో ఉన్న ఏజియస్ సముద్రానికి నైరుతి దిశగా ఉన్న తెర్మాయిక్ అగాథం ఒడ్డున ఉన్న రేవు పట్టణమై థెస్సలోనికయ రోమా కాలనీ మాసిదోనియలో ఉన్నది. ఇది వేడి గాలులకు ప్రసిద్ధి చెందింది. ఆ దినాలలో మాసిదోనియ ప్రాంతంలో ఇది సంపన్నమైన పెద్ద నగరం.

క్రీ.పూ. 323 లో అలెగ్జాండర్ చక్రవర్తి మరణించిన పిదప ఆంటీపేటరు కుమారుడైన సెసాండర్ క్రీ.శ. 315 లో ఈ నగరానికి పునాది వేశాడు. అలెగ్జాండర్ మరణం తర్వాత గొప్ప అధికార పోరాటం జరిగింది. రాజకుటుంబానికి విశ్వసనీయుడైన ఆంటీపేటరు. అలెగ్జాండర్ సవతి సోదరి, తన కుమారుడైన సెసాండరు భార్యయైన థెస్సలోనీకి పేరున ఈ నగరానికి ఈ పేరు పెట్టింది.

### C. సంఘ చారిత్రాత్మక వృత్తాంతం: అపో.కా. 17:1-9

మాసిదోనియ దర్శన ఫలితంగా (అపో.కా. 16:9) పౌలు తన రెండవ సువార్త దండయాత్రలో ఈ సంఘాన్ని స్థాపించాడు. ఈ సువార్త దండయాత్రలలో పౌలుతో పాటు సీల (సీల హీబ్రూ నామం, సిల్వాను అతని రోమా నామం) తిమోతి, లూకా కూడా ఉన్నారు. తూర్పు పశ్చిమాలను కలిపే మార్గం గుండా వీరు ప్రయాణిస్తూ ఫిలిప్పీ, అంఫిపోలి, అపొలొనియ పట్టణాల మీదుగా థెస్సలోనీకయకు వచ్చారు (అపో.కా. 17:1).

యేసుక్రీస్తు పాత నిబంధన ప్రవచనం నెరవేర్చినందున (అపో.కా. 17:3) ఆయన మెస్సీయా అనే సందేశంతో మూడు విశ్రాంతి దినాలు (అపో.కా. 17:2) సమాజ మందిరంలో పౌలు బోధించిన ఫలితంగా అనేకమంది మార్చబడ్డారు (అపో.కా. 17:4).

కొత్త విశ్వాసులకు బోధిస్తూ పౌలు కొంత సమయాన్ని అక్కడ గడిపాడు. ఫలితంగా విశ్వసించని యూదులు మత్సరపడి అల్లరి మూకను వెంటబెట్టుకొని సువార్త బృందం వెంటపడ్డారు (అపో.కా. 17:5). ఆ అల్లరి గుంపు పౌలు కోసం యాసోను ఇంటిమీద పడి అక్కడ అతడు లేనందువల్ల పట్టణం అధికారుల వద్దకు యాసోను ఈడ్చుకొని పోయి పౌలు బోధను వక్రీకరించారు (అపో.కా. 17:7). వ్యతిరేకత మితిమీరడం వల్ల సువార్త బృందం బెరయకు వెళ్లిపోయారు (అపో.కా. 17:8-10).

# విభాగం 2
## పుస్తక సంక్షేపాన్ని తయారుచేయడం

పుస్తకాన్ని సునిశితంగా పరిశీలించడానికి మనం సిద్ధపడినప్పుడు, పుస్తక సంక్షేపాన్ని కనుక్కోవడంతో దానిని ప్రారంభించాలి. పెద్ద చిత్రంతో ప్రారంభించి, రాను రాను ఆ చిత్రాన్ని చిన్న చిన్న భాగాలుగా విశ్లేషించాలి. పెద్ద చిత్రాన్ని ఎంత ఎక్కువ దగ్గరగా చూస్తే అంత వివరంగా దాన్ని అర్థం చేసుకోగలమన్నది స్పష్టమైన విషయం. దేవుని వాక్యం మాత్రం ఒక్కటే. ఆ పెద్ద చిత్రం యేసుక్రీస్తు. లిఖిత వాక్యం ప్రత్యక్షపరచబడిన సజీవ వాక్యం (యోహాను 5:39-48). మనమింకా దగ్గరగా పరిశీలించినట్లయితే క్రీస్తు వ్యక్తిత్వాన్ని గూర్చి అనేక వివరాలు గమనించవచ్చు.

మనం ఇతర వివరాలలో పడి పెద్ద చిత్రాన్ని మరువకూడదు. అలా చేసినట్లయితే "దోమ లేకుండునట్లు వడియగట్టి ఒంటెను మ్రింగు వారమౌతాము" (మత్తయి 23:24). అంటే వాస్తవంగా ప్రాధాన్య విషయాలను కోల్పోతాం.

పుస్తక సంక్షేపాన్ని తయారు చేసే సమయంలో పేరాగ్రాఫ్ విభజనలో సందర్భం ఎలా ఏర్పాటు చేయబడిందో కనుక్కోవడం మన మొదట విధి. అనేక బైబిలు తర్జుమాలు పేరాగ్రాఫ్‌లో ఉన్న మొదటి వచనాన్ని పెద్ద అక్షరాలలో చూపించడం సహజం. అనువాద పేరాగ్రాఫ్‌లను ఎలా గుర్తించారో తెలుసుకోవడానికి మీరు వాడే ఆ తర్జుమా ఉపోద్ఘాతాన్ని చదువు. అలాంటి విభాగాల గుర్తించబడకపోతే, అంశ మార్పులను గమనిస్తూ ముందుకు కొనసాగు.

ఉదాహరణకు, 1 థెస్సలోనీకయ పత్రిక విభజనలు క్రింది విధంగా ఉన్నాయి.

1. 1:1
2. 1:2-10
3. 2:1-12
4. 2:13-16
5. 2:17-20
6. 3:1-10
7. 3:10-13
8. 4:1-8
9. 4:9-12
10. 4:13-18
11. 5:1-11
12. 5: 12-22
13. 5:23-28

తర్వాత ప్రతి పేరాగ్రాఫ్‌కు ఒక పేరు ఇవ్వు. పుస్తకాన్ని ఇంకా లోతుగా అధ్యయనం చేస్తూ మన సంగ్రహాన్ని ఎక్కువగా గమనించేకొద్దీ బహుశా మన సంక్షేపం మారుతూ ఉంటుంది. ఆ సమయంలో ఈ పేర్లపై మనం ఆధారపడం. సమాచారాన్ని అందించడం మన పని అయినప్పటికీ సాధ్యమైనంత వరకు సూక్ష్మంగా ఉండాలి.

# విభాగం 3
## అధ్యయన పరిధిని సంకుచితం చేయడం

పేరాగ్రాఫ్‌లను విశ్లేషించడంతో ఈ పద్ధతి ప్రారంభమౌతుంది. దీనికి ఉదాహరణగా 1 థెస్సలోనీకయ పత్రిక మొదటి అధ్యాయాన్ని పరిశీలిద్దాం.

### A. శుభము, వందనాలు 1 థెస్స 1:1

వచనం 1 – *"తండ్రియైన దేవుని యందును ప్రభువైన యేసుక్రీస్తు నందును ఉన్న థెస్సలోనీకయుల సంఘమునకు పౌలును, సిల్వానును, తిమోతియు శుభమని చెప్పి వ్రాయునది. కృపయు సమాధానమును మీకు కలుగును గాక"*

మనం జవాబులు కోరే కొన్ని ప్రశ్నలకు ప్రారంభ వచనం మనకు సమాధానాలిస్తుంది. పౌలు, సిల్వాను, తిమోతి ఈ పత్రిక రచనలో పాల్గొన్నారు. కాబట్టి "ఎవరు" వ్రాశారన్న ప్రశ్నకు మనకు జవాబు వచ్చింది. థెస్సలోనీకయలో ఉన్న సంఘ సభ్యులే ఈ పత్రిక గ్రహీతలు గనుక "ఎవరికి" వ్రాయబడిందన్న ప్రశ్నకు కూడా జవాబు దొరికింది.

తండ్రియైన దేవుని "యందు" ప్రభువైన యేసుక్రీస్తు నందు థెస్సలోనీకయ సంఘము స్థాపించబడినదని పౌలు చెబుతున్నాడు. అంటే విశ్వాసులకూ, దేవునికీ మధ్య సన్నిహిత సంబంధం ఉన్నదని దీని అర్థం. పౌలు వారి కొరకు క్లుప్త ప్రార్థన చేసి కృప సమాధానము వారికి అనుగ్రహింపబడాలని ఆశించాడు.

ఇంకా ముందుకు కొనసాగేందుకు ఈ వచనంలో బోధింపబడిన మూడు నియమాలను గమనించండి.

నియమం 1: ఇతర ప్రజలు తమతో ఉన్న సంబంధంలో ఎదగాలని గొప్ప దైవ జనులు ఆశిస్తారు.

నియమం 2: ఇతరుల ఎదుగుదలను ప్రోత్సహించేందుకు గొప్ప దైవ జనులు కలసి పనిచేస్తారు.

నియమం 3: గొప్ప దైవ జనులు వారికున్న దానిని ఇతరులతో పంచుకుంటారు.

అధ్యయన పరిధిని ఇంకా సంకుచితం చేయడానికి రెండవ పేరాగ్రాఫ్‌గా ఏర్పడిన వచనాలను ఇప్పుడు పరిశీలిద్దాం.

### B. దేవునికి కృతజ్ఞతా స్తుతులు, సంఘానికి హిత వచనాలు 1:2-10

#### 1. పౌలు విశ్వాసులకు వ్రాసిన ఆదరణ వాక్కులు

**వచనం 2 :** "విశ్వాసముతో కూడిన మీ పని, ప్రేమతో కూడిన మీ ప్రయాసమును;

**వచనం 3 :** మన ప్రభువైన యేసుక్రీస్తునందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును, మేము మన తండ్రియైన దేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొనుచు మా ప్రార్థనలయందు మీ విషయమై విజ్ఞాపనము చేయుచు,

**వచనం 4 :** ఏలయనగా దేవుని వలన ప్రేమించబడిన సహోదరులారా, మీరు ఏర్పరచబడిన సంగతి,

**వచనం 5 :** అనగా మా సువార్త మాటతో మాత్రము గాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను, సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మీకు తెలియును. మీ నిమిత్తము మేము మీ యెడల ఎట్టి వారమై యుంటిమో మీరెరుగుదురు.

**వచనం 6 :** పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి మమ్మును, ప్రభువును పోలి నడుచుకొనిన వారైతిరి.

**వచనం 7 :** కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి.

# విభాగం 4
## సంబంధాల కొరకు అన్వేషణ

## A. అంశ పద్ధతులను గమనించండి

1 థెస్సలోనీకయ 1 అధ్యాయంలో 1 లోని 2 వ పేరాలో ప్రతి వచనాల పేర్లను గమనిస్తున్నప్పుడు వాటినుండి కలిగే ఫలితాల పద్ధతితో ప్రారంభిద్దాం.

**వచనం 2 :** ప్రార్థనలో కృతజ్ఞతా స్తుతి

**వచనం 3 :** కృతజ్ఞతా స్తుతి ఎందుకు?- విశ్వాసం, నిరీక్షణ, ప్రేమ

**వచనం 4 :** దేవుని వద్ద నుండి వచ్చిన పిలుపు ప్రకారం జీవించడం

**వచనం 5 :** సువార్త పరిచర్యలో ఉన్నవారి పేర్లు

**వచనం 6 :** సువార్త తెచ్చిన మార్పులు

**వచనం 7 :** సువార్త తెచ్చిన మొదటి మార్పు - మాదిరి

**వచనం 8 :** రెండవ మార్పు - ప్రభావితం చేయడం

**వచనం 9 :** మార్పుల పునాది - విగ్రహారాధన నుండి తొలగిపోవడం

**వచనం 10 :** మార్పులకు పునాది - పరలోక జీవనం.

కృతజ్ఞతా స్తుతి పద్ధతులను, సువార్త వారి జీవితాలలో తెచ్చిన మార్పులను పరిశీలించడం చాలా సులభం.

## B. పరిశీలనలను గమనిస్తూ ఇంకా నిశితంగా పరీక్షించండి

**వచనం 2 :** ప్రార్థనలో కృతజ్ఞతాస్తుతి

*"విశ్వాసముతో కూడిన మీ పనిని., ప్రేమతో కూడిన మీ ప్రయాసమును."*

ఈ వచనంలో పౌలు ఎలా (ప్రార్థన), ఏమి చేస్తున్నాడో (కృత్ఞతా స్తుతి) తెలుపుతున్నాడు.

**వచనం 3 :** కృతజ్ఞతా స్తుతి ఎందుకు? విశ్వాసం, నిరీక్షణ, ప్రేమ.

*"మన ప్రభువైన యేసుక్రీస్తు నందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును, మేము మన తండ్రియైన దేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొనుచు, మా ప్రార్థనలయందు మీ విషయమై విజ్ఞాపనము చేయుచు మీ అందరి నిమిత్తము ఎల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము."*

పౌలు వారిని బట్టి కృతజ్ఞతా స్తుతుల చెల్లించుచున్న మూడు కారణాలు ఈ వచనంలో ఉన్నాయి.

1. వారి విశ్వాస కార్యం
2. వారి ప్రేమతో కూడిన ప్రయాస
3. నిరీక్షణతో కూడిన ఓర్పు.

వారి విశ్వాసం, నిరీక్షణ, ప్రేమ కూడా మూడు విషయాలపై ఆధారపడి ఉన్నాయి.

1. ప్రభువైన యేసుక్రీస్తుతో వారికున్న సంబంధం
2. తండ్రితో వారికున్న సన్నిహిత సంబంధం
3. వారు దేవుని యొద్దనుండి పొందిన పిలుపు.

## C. విస్తృత సంక్షేపం క్రింది విధంగా ఉంటుంది :

**1. కృతజ్ఞతా స్తుతి - వచనం 2**

**2. కృతజ్ఞతా స్తుతి ఎందుకు - వచనం 3,4**

a. విశ్వాస కార్యం

b. ప్రేమతో కూడిన ప్రయాస

c. నిరీక్షణతో కూడిన ఓర్పు

1) ప్రభువైన యేసుక్రీస్తులో

2) తండ్రియైన దేవుని సన్నిధిలో

3) వారి దైవిక పిలుపులో

**3. వారు సువార్తను అంగీకరించడం - వచనం 5**

a. మాటతో

b. శక్తితో

c. పరిశుద్ధాత్మతో

d. సంపూర్ణ నిశ్చయతతో

e. మంచి స్వభావం గలవారి వద్దనుండి

**4. సువార్త వారిలో తెచ్చిన రెండు మార్పులు - వచనం 6**

a. పౌలును, ప్రభువును అనుకరించడం

b. శ్రమలలో కూడా వారికి ఆత్మీయ ఆనందాన్ని కలిగించడం

**5. మార్పు ఫలితాలు - వచనాలు 7,8**

a. పొరుగు సంఘాలకు మాదిరిగా ఉండడం

b. వారి విశ్వాసి మాదిరి విస్తరించడం

**6. మార్పుల పునాది - వచనాలు 9,10**

a. విగ్రహాలనుండి మళ్ళుకోవడం

b. ప్రభువు రాక కొరకు ఎదురుచూడడం

1) మరణము నుండి లేపబడడం

2) రాబోయే ఉగ్రత నుండి తప్పించుకోవడం

థెస్సలోనీకయ సంఘాన్ని పౌలు అభినందిస్తున్న విషయాన్ని మనమిక్కడ గమనించగలం. "మాదిరి" లేక "ఆదర్శ" సంఘంగా వారు పిలువబడుతున్నారు. గనుక ఆదర్శంగా ఉండగోరే సంఘానికి ఏ లక్షణాలు ఉండాలో మనం నేర్చుకోవచ్చు.

# విభాగం 5
## సుదూర సందర్భాన్ని విశ్లేషించడం

లేఖనాన్ని మరో లేఖనంతో పోల్చే సుదూర సందర్భాన్ని ఇప్పుడు విశ్లేషిద్దాం. ఆ పదానికి సంబంధించి స్థలాల జాబితాను తెలిపే అకారాది పట్టిక ద్వారా దీనిని సులభంగా చేయవచ్చు. ఈ పదాలున్న స్థలాలను కనుగొనుట ద్వారా అదే అంశం వాడబడిన లేఖనాలను తెలుసుకోవచ్చు.

భిన్న ఆకారాది పట్టికలు భిన్న రీతుల్లో ఉపయోగపడతాయి. సుదూర సందర్భాన్ని అధ్యయనం చేయడంలో ఆ పదం ఎలా వాడబడిందో తెలుసుకొనేందుకు మొదటి మెట్టు ఇంగ్లీషు మేన్స్ గ్రీక్ కంకార్డెన్స్, ఇంగ్లీషుమేన్స్ హిబ్రూ, కాల్డీ కంకార్డెన్స్‌లు మనకు చాలా ఉపయోగపడతాయి. గ్రీకు, హెబ్రీ పదాల ప్రకారం లేఖనాలు ఇవ్వబడ్డాయి. గనుక కాలోస్, గుడ్ లాంటి ప్రత్యేక పదాలు దాని హెడ్డింగ్ కింద కనిపిస్తాయి.

అత్యంత సామాన్యమైన స్ట్రాంగ్స్ ఎగ్జాస్టివ్ కంకార్డెన్స్ ప్రతి పదం యొక్క సంఘటనను క్రమంలో ఉంచుతుంది. ప్రతి లేఖన భాగంలో "గుడ్" అనే పద జాబితాను తెల్పుటయే దీనికి ఉదాహరణ. అయితే "గుడ్" ఆంగ్లంలోకి అనువదింపబడిన అనేక గ్రీకు, హెబ్రీ పదాలు ఉండడం, "గుడ్"కి ఒక్కొక్కటి తమ సొంత అర్థాలను ఇవ్వడం సహజం.

మన సవివర అధ్యనమందు, "గుడ్" (మంచి) కి వాడబడిన పదమేదో తెలుసుకోవడం ప్రాముఖ్యం. ఇందు నిమిత్తమే స్ట్రాంగ్ బైబిలులో ఉన్న ప్రతి గ్రీకు, హిబ్రూ పదానికి ఒక సంఖ్య ఇవ్వబడింది. ఉదాహరణకు ఆంగ్ల పదమైన "గుడ్" వాడబడిన లేఖనాలే గాక ఆ సందర్భంలో వాడబడిన హిబ్రూ, గ్రీకు పదాల సంఖ్య కూడా ఇవ్వబడింది. ఆ ప్రత్యేక హిబ్రూ గ్రీకు పదాల రిఫరెన్సును కంకార్డెన్స్ వెనుక ఉంటాయి.

మంచి: GOOD

మత్తయి 3:10 మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టు (2570)

మత్తయి 5:45 ఆయన చెడ్డవారి మీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి (18).

"స్వభావరీత్యా మంచివాడు" లేక "మంచి స్వభావం" గలవాడనే అర్థమిచ్చే గ్రీకు పదమైన "కాలోస్" మత్తయి 3:10లో ఉన్న "మంచి"కి వాడబడింది (రిఫరెన్సు 1– 2570). మరోపక్క మత్తయి 5:45 (రిఫరెన్సు 18) లో "మంచి"కి వాడబడిన (అగాతోస్) మూలపదం యొక్క అర్థం "మంచిగా మారడం."

హిబ్రూ గ్రీకు పదాల పూర్తి అర్థాల వివరణ, పదాల అర్థాలు తెలిపే నిఘంటువులైన "లెక్సిలోన్" లో లభిస్తాయి. సంపూర్ణ బైబిలు అధ్యయనానికి ఈ పుస్తకాలు ఎంతో దోహదపడతాయి.

1 థెస్స 1:6 లో ఉన్న "పోలి నడుచుకొనుట" (IMITATOR) అనే పదాన్ని ఇప్పుడు చూద్దాం. గ్రీకు పదమైన "మిమిటెస్"ను కొన్ని ఆంగ్ల తర్జుమాలు "పోలి నడచుకొనుటకు" బదులు "అనుచరుడు (FOLLOWER) అని తర్జుమా చేశాయి (KVJ). అనుకరించడం, లేక అనుసరించడం" అనే అర్థమిచ్చే గ్రీకు పదం క్రొత్త నిబంధనలో ఆరుసార్లు వాడబడింది. క్రింది ఉన్న లేఖన భాగాలలో దానిని మనం చూడగలం.

1 కొరింథీ 4:16 – *"మీరు నన్ను పోలి నడచుకొనువారై యుండవలెనని మిమ్మును బతిమాలు కొనుచున్నాను."*

1 కొరింథీ 11:1 – *"నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరు నన్ను పోలి నడుచుకొనుడి"*

ఎఫెసీ 5:1 – *"కావున మీరు ప్రియులైన పిల్లల వలె దేవుని పోలి నడుచుకొనుడి"*

1 థెస్స 1:6 – *"పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి మమ్మును ప్రభువును పోలి నడుచుకొనిన వారైతిరి."*

1 థెస్స 2:14 – *"అవును సహోదరులారా, మీరు యూదయలో క్రీస్తు యేసునందున్న దేవుని సంఘములను పోలి నడుచుకొనిన వారైతిరి. వారు యూదుల వలన అనుభవించినట్టి శ్రమలే మీరును మీ సొంత దేశస్థులు వలన అనుభవించితిరి"*

1. వారి విశ్వాస కార్యమునుబట్టి
2. ప్రేమతో కూడిన వారి ప్రయాసనుబట్టి
3. నిరీక్షణతో కూడిన ఓర్పును బట్టి

కార్యం (173), విశ్వాసం (243). ప్రయాస (19), ప్రేమ (115), ఓర్పు (32), నిరీక్షణ (56) లకు సంబంధించిన చాలా లేఖనాలు కొత్త నిబంధనలో ఉన్నాయి. వీటిని అధ్యయనం చేస్తూ వారాలు, నెలలు గడపవచ్చు. బ్రాకెట్‌లో ఉన్న సంఖ్య ఆ పదం ఎన్నిసార్లు వాడబడిందో తెలుపుతున్నది. వాటికి సంబంధించిన క్రియలు కూడా అనేక సార్లు వాడబడ్డాయి. ఆదర్శ సంఘంగా ఉండడాన్ని అర్థం చేసుకోవడానికి ఈ అంశాలు చాలా ప్రాముఖ్యం.

# విభాగం 6

## నీ అధ్యయనాన్ని విస్తరించడం

దేవుని వాక్యాన్ని అందించక ముందు బోధకుడు ఎంత మేరకు వాక్యం పఠించాలన్నది పరిశుద్ధాత్మ నడిపింపు, విద్యార్థుల పరిపక్వతలపై ఆధారపడి ఉంటుంది. అయితే వ్యక్తిగత అధ్యయనంలో దైవ సత్యాల లోతులను తెలుసుకొనేందుకు ప్రయత్నించాలి. పరిశుద్ధాత్మతో సంబంధం ఉన్న క్రైస్తవులమైన మనకు ఆయన మర్మాలను తెలుసుకొనే అవకాశం ఉంటుంది. 1 కొరింథీ 2:9–10 ప్రకారం,

> *"ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించువారికి ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడి యున్నది. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు. ఆ ఆత్మ అన్నిటిని దేవుని మర్మములను కూడా పరిశోధించుచున్నాడు"*

దృష్టాంతం ద్వారా తెలపడం దీనికి ఉత్తమమైన పద్ధతి కనుక 1 థెస్స 1:3 లో ఉన్న గ్రీకు పదాలను, నిర్వచనాలను విస్తృతంగా పరిశీలిద్దాం.

మానక (ADIALPEIPO) (ఎడియాలీపియో – ఎలాంటి వ్యవధి లేకుండా), జ్ఞాపకము చేసికొనుచు, (MNEMONEUW) (నిమో నియో – గుర్తు చేసికొనుచూ), పని (ERGOS) (ఎర్గోస్ – మీరు చేయుచున్న కార్యము) మీ పనిని విశ్వాసముతో కూడిన (PISTIS) (పిస్టిస్ – నమ్మకము, విశ్వాసము) ప్రేమతో (AGAPE) (అగాపే – మంచి చేయడం) కూడిన మీ ప్రయాసమును (KOPOS) (కోపోసు – శ్రమయందు ప్రయాసము) మరియు నిరీక్షణతో (ELPIS) (ఎల్‌పిస్ – నిశ్చలమైన ఆశ) కూడిన మీ ఓర్పును (HUPOMONE) (హుపమోన్ – పరిస్థితులయందు ఓర్పుకు కట్టుబడియుండడం) మన ప్రభువైన యేసుక్రీస్తు నందలి (EMPRO STHEN) (ఎంప్రోస్తిన్ – ఎదుట) మన తండ్రియైన దేవుని యెదుట మానక (ఎడిఎల్‌పియో – ఎలాంటి వ్యవధి లేకుండా) జ్ఞాపకము చేసికొనుచు (నిమోనియా – గుర్తుచేసికొనుచు) దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాము."

సందర్భ నియమము: వారిని బట్టి దేవునికి ఎందుకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నామో తెలపండి (2వ వచనంతో పోల్చండి).

ముఖ్యాంశం : ఇది ఆదర్శ సంఘం (వ. 7). గనుక ఆదర్శ సంఘాన్ని విశ్వాసం, నిరీక్షణ, ప్రేమలను బట్టి సమీక్షించవచ్చునని మనం చూడగలం.

## A. కొన్ని పరిశీలనలు:

1. గ్రంథకర్త ఎవరైనప్పటికీ ఈ లక్షణాలలో ఏదో ఒకటి కొత్త నిబంధన ప్రతి పత్రికలలో కనబడుతున్నది.
2. "విశ్వాసముతో కూడిన పని", "ప్రేమతో కూడిన ప్రయాసము" "నిరీక్షణతో కూడిన ఓర్పు' మూడింటినీమనం దృష్టిలో ఉంచుకోవాలి.
3. కనుక అంతర సంబంధం కలిగిన ఈ మూడు క్రియాత్మకమైనవి.
4. ఈ మూడు లక్షణాల యందు మనం ఎదగగలము.
   a. విశ్వాసం (2 థెస్స 1:3)
   a. నిరీక్షణ (రోమా 5:13)
   a. ప్రేమ (2 థెస్స 1:3)
5. వీటిని మన జీవన విధానం ద్వారా కనబరచాలన్నది దేవుని ఉద్దేశం
   a. విశ్వాసం (హెబ్రీ 11:31
   a. నిరీక్షణ (రోమా 8:24)
   a. ప్రేమ (ఎఫెసీ 3:16–19)

g. ఇతరుల కోసం పడే ఈ ప్రయాస ఫలాలలో అతిశయించకూడదు (2 కొరింథీ 10:14-18)

h. కపటంగా పనిచేసేవారు తమ ప్రయాసను గూర్చి అతిగా చెప్పుకొంటారు (2 కొరింథీ 11:23-27)

i. కొత్త విశ్వాసులను బాధపరచకుండే నిమిత్తం అవసరమైతే దేవుని పనివారు అలసిపోయేంతవరకు కష్టించాలి (1 థెస్స 2:9; 2 థెస్స 3:8).

j. ప్రయాస వ్యర్థం కావడటం చూసేందుకు ఇష్టపడరు (1 థెస్స 3:5)

k. ప్రేమలేని ప్రయాస స్థానిక సంఘ ఉనికికి నష్టం కలిగిస్తుంది (ప్రకటన2:2-7)

l. మంచి చేయాలన్న మనస్సు లేనప్పుడు కూడా మంచి చేయించే అగాపే ప్రేమ ఇది.

m. గనుక ఇతరులకు మంచి చేయాలన్న మనస్సు లేన్పటికి వారు అలసిపోయేంతవరకు మంచి చేయించే "ప్రేమ ప్రయాస."

n. ఈ ప్రయాస వెనుక మాన్యమైన సంకల్పం ఉంది.

o. రెండు ప్రధానమైన ఆజ్ఞలు నెరవేర్చే ఉద్దేశంతో (మార్కు 12:29-31) ఒకని కంటే మరొకణ్ణి యోగ్యునిగా ఎంచుతూ (ఫిలిప్పీ 2:3) పరిశుద్ధంగా సజీవ యాగముగా మన శరీరాలను సమర్పించుకోవడమే (రోమా 12:1) ప్రయాసతో కూడిన ప్రేమ.

**నియమం: దేవుని పట్ల, ఇతరుల పట్ల ఉన్న ప్రేమను బట్టి అలసిపోయేంతవరకు పనిచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసేదే ఆదర్శ సంఘం.**

**నియమం: ఇది కేవలం సంఘ కాపరి లక్షణమే కాక, సంఘమంతటిపైనా ఉండాలన్న విషయం గమనించాలి.**

### 3. నిరీక్షణతో కూడిన సహనం (ఓర్పు)

a. పరిస్థితుల పట్ల నిరీక్షణ కలిగించే ఓర్పును ప్రదర్శించడమే "నిరీక్షణతో కూడిన ఓర్పు."

b. 'నిరీక్షణ' అని అనువదించబడిన గ్రీకు పదం 'ఎల్పిస్.' భవిషత్తు పట్ల నిశ్చలమైన కోరికను ఇది తెలుపుతుంది.

c. ప్రభువైన యేసుక్రీస్తే మన నిరీక్షణ, ఆధారం (1 తిమోతి 1:1)

d. నీలో క్రీస్తు రూపించబడేకొద్దీ ఆయన మహిమైశ్వరాన్ని నువ్వు కనుగొనగలవు (1 కొరింథీ 1:27).

e. క్రీస్తు పునరుత్థానంలో విశ్వాసం, నిరీక్షణ, ప్రేమ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి (1 పేతురు 1:20-22).

f. క్రీస్తునందలి నిరీక్షణ మనలను ఆత్మశుద్ధికి నడిపిస్తుంది (1 యోహాను 3:1-3).

g. ఓర్పు ఫలాన్ని అనుభవించేవారు సువార్త గొప్పదనాన్ని ప్రత్యక్షపరుస్తారు (లూకా 8:15).

h. మంచి పనులు చేసేందుకు ఓర్పు చూపేవారు నిత్యజీవ జ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటారు (రోమా 2:5-11).

i. నిరీక్షణలో ఎదిగేందుకు ఓర్పు అత్యవసరం (రోమా 5:1-5).

j. నిరీక్షణ ఎల్లప్పుడూ బయలుపడుతుంది. గనుక ఓర్పుతో దానికొరకు కనిపెట్టాలి (రోమా 8:23-26).

k. ఓర్పు, దేవుని వాక్యం నుండి కలిగే ప్రోత్సాహం అనే అంశాలు మనలో నిరీక్షణను పెంచుతాయి (రోమా 15:4).

l. ఒక వ్యక్తికి ఇతరులతో ఉన్న సంబంధాలను ప్రభావితం చేసే ఓర్పు, ప్రోత్సాహం దేవుని వద్ద నుండి కలుగుతాయి (రోమా 15:5-7).

m. ఓర్పు, ప్రయాస దైవదాసుల లక్షణాలు (2 కొరింథీ 6:1-12).

n. దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి ఆయన చిత్తం ఓర్పుతో తెలుసుకోవాలి (కొలస్సీ 1:9-14).

o. సంఘం ఓర్పును ప్రదర్శించినప్పుడు ఇతరులు ప్రభావితమవుతారు (2 థెస్స 1:4; 2 థెస్స 3:5).

# విభాగం 7

## అంశాలను తయారుచేయడం

దైవ వాక్య బోధకునిగా మీ విద్యార్థులు విని గుర్తుంచుకోగలిగే దానికన్నా ఎక్కువ సమాచారం మీ వద్ద ఉంటుంది. ఇతరులు మీ సందేశాన్ని గ్రహించి దానిని గుర్తుంచుకోవాలని కోరుకోవడం వాస్తవమే. కచ్చితత్వం లేని అనేక సత్యాలు మనలో గలిబిలి కలిగిస్తాయి. కాబట్టి సందేశాన్ని సూక్ష్మంగా, ఆచరణాత్మకంగా తయారుచేసుకోవడం యుక్తం.

ఒక ప్రాముఖ్యమైన అంశాన్ని తయారుజేయడంపై మీ దృష్టి నిలపండి. దృష్టాంతాలను వాడడం ద్వారా ఈ నియమాన్ని మనం సాధించవచ్చు. ఉదాహరణకు, ఒక ప్రాముఖ్యమైన మేకును చెక్కకు కొడుతున్నప్పుడు మన లక్ష్యాన్ని సాధించేంతవరకు సుత్తి కొట్టే ప్రతి దెబ్బ మేకును లోపలికి దిగగొడుతుంది. ఆశించిన లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి దృష్టాంతంలోనూ ఆ అంశాన్ని పేర్కొనాలి.

దైవ అధ్యయన పద్ధతిని మనం ఎలా అనుసరించామో గమనించండి. మొదటగా పెద్ద చిత్రం కొరకు ప్రయత్నించి, ఆ తర్వాత వివరాలను సేకరించి, ఆ తర్వాత వివరాలను ఆ పెద్ద చిత్రంలో ఎలా ఇమడ్చగలమో గమనించాం.

విశ్వాసంలో ఎదుగుతున్న వారిపట్ల పౌలు దేవునికి కృతజ్ఞతలు చెల్లించడం 1 థెస్స 1:2 లో గమనించాం. గనుక "ప్రతి విషయమందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించడం" అనే అంశం ఒక సందేశం కావచ్చు. పరిపక్వత లేని విశ్వాసులు, వారికున్నదానిని బట్టి కృతజ్ఞతలు చెల్లించడానికి బదులు వారి అక్కరలపైనే దృష్టి సారిస్తారు గనుక అలాంటి సందేశం వారికి ఎంతో ప్రాముఖ్యం.

ఒకసారి యేసు అయిదు రొట్టెలు, రెండు చేపలు తీసికొని వాటిని బట్టి తండ్రికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించాడు. తగినంత అహార లేమి అక్కడ స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, సమృద్ధి కోసం అడగడానికి బదులు ఉన్నదానిని బట్టి దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించడం వలన అక్కడ అద్భుతం జరిగింది.

ఈ సంఘటనను మనము నాలుగు సువార్తలలోనూ చూడవచ్చు (మత్తయి 14:15-21; మార్కు 6:37-44; లూకా 9:13-17; యోహాను 6:5-13). ఏ ఒక్క వివరణలో కూడా ప్రభువు అయిదు రొట్టెలు రెండు చేపలను "హెచ్చించుమని" తండ్రిని వేడుకోలేదు. అందుకు బదులుగా నాలుగు సువార్తలలోనూ ఆయన కృతజ్ఞతా స్తుతులు చెల్లించాడు. నీవు ఎక్కువ సమయాన్ని ఫిర్యాదులు చేసేందుకు వినియోగిస్తావా? లేదా కృతజ్ఞతా స్తుతులు చెల్లించేందుకా? అనే ప్రశ్నతో మనం శ్రోతలకు సవాలు విసరవచ్చు. ఉన్న కొద్దిలోనే దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించిన వ్యక్తులు మనకు తెలిసి ఉన్నట్టయితే వారిని దీనికి దృష్టాంతాలుగా వాడుకోవచ్చు. ఈ సందేశాన్ని స్వీకరించేవారు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించడంలో ఉన్న ప్రాముఖ్యతను గుర్తించాలి. కృతజ్ఞతా స్తుతులకు వాడబడిన గ్రీకు పదం 'యుకొరిస్టియా.' "యూ" "కారిన్" అను రెండు గ్రీకు పదాల కలయిక. "యూ" అనగా "మంచి", కారిస్" అంటే "కృప", కృతజ్ఞత అంటే దేవుని కృప గుర్తించడం. జీవితంలో కృతజ్ఞత స్తుతి చెల్లించలేనివారు బహుశా కృపను అర్థం చేసుకోలేరు.

లేఖన వివరణలో దృష్టాంతాలు మనకు చాలా ఉపయుక్తం. అత్యుత్తమ దృష్టాంతాలు పుస్తకాలలో ఉండవు, మన జీవిత పరిశీలనలోనే ఉంటాయి. సందేశకులు దేవుడు చేసిన, లేదా తన చుట్టూ ఆయన చేస్తున్న వాటిపట్ల అవగాహన కలిగి ఉండాలి.

## సంపాదకుల సూచన

ప్రభువుతో మీ నడకలో, మీ కార్యాలలో మిమ్మల్ని ప్రోత్సహించాలని కోరుతున్నాము. "పునాదులు" మీ బైబిలు అధ్యయనంలో ముందుగా వేసిన మొదటి సానుకూల అడుగు గనుక మన ప్రభువును, రక్షకుడైన యేసుక్రీస్తు అనుగ్రహించే కృపలో, జ్ఞానంలో అభివృద్ధి పొందుతారని మాకు తెలుసు (2 పేతురు 3:18). "పునాదులు" గ్రంథంలో మీరు నేర్చుకొన్న వాటిని పట్టుకొని మీ పరిచర్య వ్యక్తిగత జీవితం అన్వయించుకోవడం ప్రారంభించమని మిమ్ము‌ను పురికొల్పుతున్నాం. యేసుతో సన్నిహిత సంబంధాన్ని వృద్ధి చేసికొని దానిని ఇతరులకు పంచడం కన్నా ప్రాముఖ్యమైన విషయం మరేదీ లేదు. బైబిలు పట్ల ఖచ్చిత అవగాహన కలిగి తద్వారా లిఖిత వాక్యాన్ని మన జీవితంలో ప్రతిబింబింపజేయడం ద్వారానే యేసుకు మనం సన్నిహితులం కాగలం.

మంచి విద్యార్థిగా, దైవ వాక్య బోధకునిగా ఉండేందుకు కావలసిన మౌలిక సాధనాలన్నిటినీ'పునాదులు' మీకు కల్పించింది. మీరు నేర్చుకొన్న దానిని ఇతర క్రైస్తవుల బోధన, వివరణలతో సత్యాన్ని, లేఖన సూక్ష్మతను వక్రీకరించే అబద్ధ బోధకులను ఎదుర్కోవాలన్న విషయాన్ని గ్రహించడం కూడా ప్రాముఖ్యం (3:2). నిన్ను నీవు సంరక్షించుకోవడానికి బెరయవారు చేసిన రీతిగా (అపొ.కా 17:11) నీవు విని, చదివే ప్రతి దానినీ పరిశీలించి బైబిలు దానిని సత్యమని చెప్పేంతవరకు దానిని స్వీకరించే విషయంలో కొంచెం నిదానం వహించు.

మీ విశ్వాస యాత్రను, పరిచర్యను కొనసాగించాలని మా ప్రార్థన. మనం జీవించే ఈ పెద్ద ప్రపంచంలో మన ప్రయత్నాలు అల్పంగా, నిరర్థకంగా అనిపించినా దేవుని సమగ్ర ప్రణాళికలో మనం చేసే ప్రతి పనీ ఆయన సంఘాన్ని నిర్మిస్తుంది. యేసుక్రీస్తు మనకు అందించిన విశ్వాస సందేశాన్ని ఇతరులకు పంచి, వారిని శిష్యులుగా చేయడం ఒకే పరిచర్యలో ఉన్న క్రీస్తు శరీర సభ్యులందరి బాధ్యత. మనం పరలోకం చేరినప్పుడు మనందరం కూర్చొని దేవుడు తన మహిమార్థం మనలను వాడుకొన్న విధానాలను బట్టి సంతోషించవచ్చు. దేవుడు మీరు చేయుచున్న ప్రతి పనినీ దీవించి సిగ్గుపడనక్కర లేని పనివానిగా నిన్ను నీవే దేవునికి కనుబరచుకొనేందుకు ఆయన నిన్ను సిద్ధపరచును గాక! (2 తిమోతి 2:15).

*డానియేల్ ఆర్. హాకిన్స్ (Daniel R. Hawkins)*
ముఖ్య కార్యనిర్వహాక అధికారి (Chief Executive Officer)

*జోసఫ్ ఎమ్. బ్రౌన్ (Joseph M. Brown)*
కార్యనిర్వహాక డైరెక్టర్ (Executive Director)

**అంతర్జాతీయ గ్రామ పరిచర్యలు**
**(VILLAGE MINISTRIES INTERNATIONAL)**

# *Bibliography*

The following bibliography does not attempt to include all the titles that are pertinent to our course of study, as this would take a book in itself. It does represent the main authorities and the works consulted in the writing of this book.


Archer, Gleason L., Jr., *A Survey of Old Testament Introduction*, Moody Press, 1964.

Archer, Gleason L., Jr., *Survey of the Old Testament*, Moody Press, Chicago, 1978.

Chafer, Lewis Sperry, Systematic Theology, Vol. I-VIII, Dallas Seminary Press, 1947.

Dunnett, Walter M., *New Testament Survey*, Evangelical Teacher Training Association, Wheaton, 1967.

Gaebelien, Frank E., General Editor, *The Expostior's Bible Commentary, New Testament*, Zondervan, Grand Rapids, 1976-1992.

Geister, Norman L., *A Popular Survey of the Old Testament*, Baker Book House, Grand Rapids, 1977.

Harris, R. Laird, Gleason L.Archer, Jr. and Burce K. Waltke, Theological Word Book of the Old Testament, Moody Press, Chicago, 1980.

Harrison, roland Kenneth, *Introduction to the Old Testament*, William B. Eerdmans Publishing Co., 1969.

Hertill, J Edwin, *Principles of Biblical Hermeneutics,* Zondervan Publishing House, 1947.

Hiebert, D. Edmond, *An Introduction to the New Testament*, Vol.I-III, Moody Press, 1975.

Hoehner, Horold W., *Chronological Aspects of the Life of Christ*, Zondervan Publishing House, 1977.

Jensen, Irving L., *2 Kings wiht Chronicles,* A Self-Study Guide, Moody Press.

Machen, J.Greshem, *The New Testament, An Introduction to Its Literature and History,* edited by W. John Cook, The Banner to Trust, Edinburgh, 1976.

Ramm, Bernard, *Protestant Biblical Interpretation*, Baker Book House, 1970.

Ryrie, Charles C., Basic Theology, Victor Books, 1986.

Tenney, Merrill C., *New Testament Survey*, William B Eardmans Publishing Co., 1961.

Tenney, Merrill C., *New Testament Times*, William B Eardmans Publishing Co., 1965.

Tenney, Merrill C., General Editor, *The Zondervan Pictorial Encyclopedia of the Bible,* Vol.I-V, Zondervan Publishing House, 1978.

Thayer, Joseph Henry, Thayer's *Greek-English Lexicon of the New Testament*, Associated Publishers and Authors.

Thiele, Edwin R., *A Chronolocy of the Hebrew Kings*, Zondervan Publishing House, 1977.

Thiessen, Henry Clarence, Introduction to the New Testament, Eerdmans, Grand Rapids, 1943.

Unger, Merrill F., Introductory Guide to the Old Testament, Zondervan Publishing House, 1951.

Vine, W.E. Merrill F., Unger & William White, Editors, *An Expository Dicrionary of Biblical Words,* Thomas Nelson, Inc., 1985.

# *Endnotes*


1. Adapted from J. Edwin hartill, *Principles of Biblical Harmeneutics,* p.9
2. Bruce Wilkinson and Kenneth Boa, *Talk Turu the Old Testament*, Vol.I, Thomas Nelson Publishers, 1983, p. 39
3. Some of the ideas for this chart were drawn from a *Popular Survey of the Old Testament*, by Norman L.Geister, Baker Book House, Grand Rapids, 1977, p.83 and *Talk Thru The Bible by Bruce Wilkinson and Kenneth Boa*, Thomas Nelson Publishers, Nashville, 1983, p. 47-49
4. Wilkinson and Boa, p. 59
5. Notes from the NIV *Study Bible*, Zondervan, 1985, electronic version
6. Winkinson and Boa, p. 72
7. Charles Caldwell Ryrie, *Ryrie Study Bible*, Expanded Edition, Moody, Electronic media.
8. John F.WAlvoord, Roy B. Zuck, Editors, *The Bible Knowledge Commentary*, Victor Books, Wheaton, 1983, 1985, electronic media.
9. Wilkinson and Boa, p.84.
10. Irving L. Jensen, 2 Kings with Cronicles, *A Self-Study Guide*, Moody, p.20
11. Charles C.Ryris, *Ryrie Study Bible, Expanded Edition*, Moody, Chicago, Electronic media.
12. Ibid
13. Wilkinson and Boa, p.100
14. Ibid 101
15. Ibid 110
16. Ibid 117
17. Walvoord / Zuck, electronic media.
18. Wilkinson and Boa, p.125.
19. Walvoord / Zuck, electronic media.
20. Norman L. Geisler, *A Popular Survey of the Old Testament*, Baker Grand Rapids, 1977, p.180.
21. Ibid p.181
22. Ryrie, p.777
23. Archer, Electronic Edition.
24. Ryrie, p. 831
25. Archer, Electronic media.
26. Adapted from *Archer's Survey of the Old Testament*, Electronic Media.
27. Charles L. Feinberg, *Class Notes*, Dallas Theological Seminary, p.3, 1960's
28. Geisler, p. 195-196.
29. Wilkinson and Boa, p. 164.
30. Geisler, p. 214
31. Ryrie, p. 1032
32. R. Laird Harris, L. Archer, Jr., Bruce K. Waltke, *Theological Word Book of the Old Testament*, Vol. 2, p.544.

33. Carl Laney, *Bibliotheca Sacra*, Oct-Dec. 1981, p.315-316
34. Charles C. Ryrie, *The Ryrie Study Bible*, Expanded Edition, Moody Press, 1995. p. 1151
35. Norman L. Geisier, *A Popular Survey of the Old Testament*, Baker, Grand Rapids, 1977, p. 227-228
36. Ibid, p. 228
37. Archer, Eletronic Media.
38. Wilkinson and Boa, p. 200
39. Adapted from Wilkinson and Boa, p. 209
40. Hebrew class at Dallas Theological Seminary taught by Dr. Robert Chirhoim. Spring 1993.
41. John F. Walvoord, Roy B. Zuck, Editors, *The Bible Knowledge Commentary,* Victor Books, Wheaton, 1983, 1985, Electronic Media.
42. Wilkinson and Boa, p. 252
43. Ibid, p. 263
44. Gleason Archer, Electronic Media.
45. Ibid.
46. Ibid.
47. Wilkinson and Boa, p. 296.
48. Charles C. Ryire, *Ryrie Study Bible, Expanded Edition,* Moody, p. 1498.
49. J. Greshem Machen, *The New Testament, An Introduction to Its Literature and History,* edited by W. John Cook, The Banner of Truth Trust, Edinburgh, 1976, p. 16.
50. Merrill C. Tenney, *New Testament Bible Times,* Eerdmans, Grand Rapids, 1965, p. 107-108.
51. Charles C. Ryrie, *Ryrie Study Bible,* Expanded Edition, Moody, p. 1500.
52. Ibid, p. 1498.
53. Ibid, p. 1499.
54. Bruce Wilkinson and Kenneth Boa, *Talk Thru The Bible*, Thomas Nelson, Nashville, 1983, p. 305.
55. Charles C. Ryrie, *Ryrie Study Bible*, Expanded Edition, Moody, p. 1509.
56. John F. Walvoord, Roy B. Zuck, editors, *The Bible Knowledge Commentary*, Victor Bookd, Wheaton, 1983, 1985, Electronic Media.
57. Walter M Dunnett, *New Testament Survey*, Evangelical Teacher Training Association, Wheaton, 1967, p. 17
58. Ryrie, p. 1574.
59. Wilkinson/Boa, p. 321
60. Ibid, p. 327.
61. Ryrie, p. 1614.
62. Ibid, p. 328.
63. Wilkinson / Boa, p. 328
64. Ibid, p. 328.
65. Walvoord / Zuck, Electronic Media.
66. Ibid.
67. Wilkinson / Boa, p. 338
68. Walvoord / Zuck, Electronic Media.
69. Ibid.
70. Wilkinson / Boa, p. 353.

71. Walter M. Dunnett, New Testament Survey, Evangical Teacher Training Association, Wheaton, 1967, p. 40.
72. J. Sidlow Baxler, *Explore the Book*, p. 63-64.
73. Ryrie, p. 1786.
74. Wilkinson / Boa, p. 374.
75. Henry Clarence Thiessen, *Introduction to the New Testament,* Eerdmans, Grand Rapids, 1943, pp. 202-03.
76. Gaebelein, electronic media.
77. Walvood / Zuck, *Electronic Media.*
78. Frank E Geabielein, General Editor, *The Expositor's Bible Commentary, New Testament,* Zondervan, Grand Rapids, 1976-1992, Electronic Media.
79. Ryrie, p. 1886-1887
80. A. T. Robertson, *Paul and the intellectuals*, Revelation and ed. W.C. Strickland (Nashville: Broadman, 1959), p. 12
81. Wilkinson / Boa, p. 413.
82. Dr. S. Lewis Johnson in *Bibliotheaca Sacra, Studies in the Epistle to the Colossians*, beginning Vol. 118,#471.
83. Walvoord / Zuck, Electonic Media.
84. Ryrie, p. 1939.
85. Wilkinson / Boa, p. 444.
86. Thiessen, p. 271.
87. Wilkinson / Boa, p. 450.
88. Walvoord / Zuck, Electronic Media.
89. Ryrie, p. 1966.
90. Wilkinson / Boa, p. 465.
91. Ryrie, p. 1966.
92. Ron Blue, *The Bible Knowledge Commentary.*
93. The *NET Bible*, The Biblical Studies Press.
94. Walvoord / Zuck, Electronic Media.
95. *NIV Study Bible,* Electronic Media.
96. *NET Bible,* Electronic Media.
97. Ryrie, p. 2005.
98. Adapted from R. T. Ketcham, D.D,; found in J Edwin Hartill's *Principles of Biblical Hermeneutics.*
99. Charles C. Ryrie, *Basic Thelogy*, Victor Books, 1986, p. 295.
100. Ibid. p. 343.
101. W.E. Vine, *Vine's Expisitory Dictionary of Biblical Words,* Thomas Nelson Publishers, 1985.
102. Harris, Archer, Waltke, *Theological Wordbook of the Old Testament,* 1980, Moody Bible Institure, p. 127.
103. W.E. Vine, *Vine's Expository disctionary of Biblical Words*, 1985, Thomas Nelson Publishers, p. 51.
104. Merril C. Tenney, General Editor, *Zondervan Pictorial Encylopedia of the Bible,* Zondervan Publishing House, Grand Rapids, Michigan, 1978, Vol. I p. 505.
105. W.E. Vine, Vine's *Expository Dictionary of Biblical Words*, Thomas Nelson Publishers, 1985, p. 685.
106. Ibid.

# పునాదులు

## క్రైస్తవ విశ్వాస క్షేమాభివృద్ధి

**PRESIDENT**
**TO THE TRUTH MINISTRIES OF INDIA**
POST BOX No. 93
KOTTAYAM - 686 001
KERALA, INDIA